శతజయంతి ప్రత్యేక సంచిక

# రేడియో అక్కయ్య శ్రీమతి న్యాపతి కామేశ్వరి



## రేడియో "అక్కయ్య"

# న్యాయపతి కామేశ్వరి

## శతజయంతి ప్రత్యేక సంచిక




ప్రత్యేక సంచిక సంపాదకులు

**రెడ్డి రాఘవయ్య**

శతజయంతి ఉత్సవాల సమన్వయకర్తలు

**శ్రీమతి జంధ్యాల వెంకట కామేశ్వరి**

**శ్రీ మలపాక పూర్ణచంద్రరావు**

**ఆంధ్ర బాలానంద సంఘం**

10, బాలానందం, నారాయణగూడ, హైదరాబాద్-500 027.

ఫోన్ : 27561443

బాలానందం అభివృద్ధికి అన్ని విధాలా తోడ్పడుతూ, అక్కయ్య శతజయంతి ఉత్సవాలు జయప్రదంగా జరుగడానికి కారకులైన పెద్దలందరికీ బాలానందం బాలల కృతజ్ఞతాభివందనాలు

శ్రీ పరుచూరి హనుమంతరావు
శ్రీమతి వై. లలితామూర్తి
డా॥ బాపు
డా॥ ముళ్ళపూడి వెంకటరమణ
డా॥ కె.ఇ. వరప్రసాదరెడ్డి
శ్రీ ఆత్మారామ్
శ్రీ కె. కృష్ణమోహనరావు
శ్రీ జంధ్యాల సిద్ధార్థ
శ్రీ వై. శ్రీధరమూర్తి
శ్రీ ఆనంద్
శ్రీ శ్రీరమణ
'శంకు'
శ్రీమతి శోభాశంకర్
శ్రీ కరుణాకర్
శ్రీ రెడ్డి రాఘవయ్య
'బాలి'
'సరసి'
శ్రీమతి శారదా శ్రీనివాసన్
శ్రీ జి.వి.ఎల్.ఎన్. మూర్తి
శ్రీ మహమ్మద్ రఫీ
శ్రీ సుధామ
యం.ఆర్.కె. ఆశాలత
శ్రీ జిడిగుంట రామచంద్రమూర్తి
శ్రీమతి లక్ష్మీప్రసాద్
డా॥ అనురైనీ
శ్రీమతి జయ కొలిపాక
శ్రీ పి.వి. రాఘవరావు

శ్రీ జి.ఎన్. రాఘవరావు
శ్రీ యర్రమల్లి భరణి
డా॥ జి.వి.ఎన్. ప్రసాద్
శ్రీ జి.జె. దాస్
శ్రీ బి.వి. రామారావు

మా బాలానందం కుటుంబం :

శ్రీమతి కె. సుగుణమణి
డా॥ ఎమ్. చిత్తరంజన్
డా॥ ఎమ్. పద్మినీదేవి
శ్రీమతి పి. కమల
శ్రీమతి కె. పద్మావతి
శ్రీ ఎన్.వి. అశోక్
శ్రీ వి.జి.కె. వినోద్
శ్రీమతి ఆర్. కస్తూరి
శ్రీమతి వి. వనజ
డా॥ స్వర్ణబాల
డా॥ రాంబాబు
శ్రీమతి జయలక్ష్మి
శ్రీమతి జె. లావణ్య
శ్రీ అమృతరాజు
శ్రీ బద్రీనాథ్
శ్రీమతి అరుణ
శ్రీమతి దుర్గ
శ్రీ శివకుమార్
శ్రీ వెంకట్
శ్రీమతి చెన్నమ్మ

వీరందరికి అక్కయ్య అన్నయ్యలు ఆశీస్సులు అందిస్తున్నారు.

# ఆహ్వానం

రేడియో అక్కయ్య

## స్వర్గీయ న్యాయపతి కామేశ్వరిగారి
## శతజయంతి ఉత్సవాల ముగింపు సభ



**బుధవారం 24 డిసెంబరు, 2008**

**రవీంద్రభారతి, హైదరాబాద్‌లో సా॥ 6 గంటలకు**



**ఆంధ్ర బాలానంద సంఘం**

నారాయణగూడ, హైదరాబాద్-500 027.

ఫోన్ : 27561443

ముఖ్య అతిథి :

## శ్రీ మండలి బుద్ధప్రసాద్

రాష్ట్ర పశుసంవర్థక, పాడి పరిశ్రమ అభివృద్ధి, పశువైద్య విశ్వవిద్యాలయము,
మత్స్య శాఖామాత్యులు

సభాధ్యక్షులు :

## శ్రీ రావి కొండలరావు

ప్రముఖ రచయిత, నటులు

విశిష్ట అతిథులు :

**కళాభారతి, ప్రజానటి**

## శ్రీమతి జమునా రమణారావు

అక్కయ్యగారి జ్ఞాపిక - వెండి నాణెం ఆవిష్కరిస్తారు.

## శ్రీ కె. కృష్ణమోహనరావు

**ప్రముఖ నిర్మాత - ఆర్.కె. ఫిలిమ్స్**

అక్కయ్య శతజయంతి ప్రత్యేక సంచిక ఆవిష్కరిస్తారు.

## శ్రీ పరుచూరి హనుమంతరావు

**ఛైర్మన్, ప్రగతి ఆఫ్‌సెట్ ప్రై. లిమిటెడ్**

"బాలానందం" - సంపుటి 2 "అక్కయ్య కథలు" ఆవిష్కరిస్తారు.

## పద్మభూషణ్ డా॥ కె.ఇ.వరప్రసాదరెడ్డి

**మేనేజింగ్ డైరెక్టర్ - శాంతా బయోటెక్నిక్స్ లిమిటెడ్**

"బాలగేయాలు" పిల్లల పాటల సి.డి.ని ఆవిష్కరిస్తారు.

## డా॥ రాళ్ళబండి కవితాప్రసాద్

**సంచాలకులు, ఆంధ్రప్రదేశ్ సాంస్కృతిక శాఖ**

"బాల కథామాల" బాలలు వ్రాసిన బాలకథల సంకలనాన్ని ఆవిష్కరిస్తారు.

## శ్రీమతి వై. లలితామూర్తి

**చైర్‌పర్సన్ - అల్కలి మెటల్స్ లిమిటెడ్**

బాలలకు జ్ఞాపికలు, ప్రశంసాపత్రాలు బహూకరిస్తారు.

**సాయంత్రం గం. 6-00ల నుండి 6-30 వరకు**

**రేడియో అక్కయ్య జీవిత విశేషాలతో కూడిన**

**లఘుచిత్ర ప్రదర్శన**

**బాలానందం బాలలచే సాంస్కృతిక ప్రదర్శన**

**సమయపాలన అభిలషిస్తూ అందరికీ ఇదే మా ఆహ్వానం.**

కె. సుగుణమణి — అధ్యక్షురాలు

మలపాక పూర్ణచంద్రరావు — జె.వి. కామేశ్వరి

శతజయంతి ఉత్సవాల సమన్వయ కర్తలు



శ్రీమతి కామేశ్వరి పండిత కుటుంబంలో విజయనగరంలో 1908లో జన్మించినారు. విశాఖపట్టణం క్వీన్‌మేరీస్ హైస్కూల్‌లో చదువుకున్నారు. అటు తర్వాత విజయనగరం మహారాజా కళాశాలలో గ్రాడ్యుయేషన్ పూర్తిచేశారు. అంతకుముందు కళాశాలల్లో స్త్రీలకు ప్రవేశముండేది కాదు. మహారాజ కళాశాలనుండి పట్టా పుచ్చుకున్న ప్రథమ మహిళ కామేశ్వరిగారే. ఆ కళాశాలలోనే రాఘవరావుగారు ఆమెకు సహాధ్యాయి. వారి పరిచయం పరిణయానికి దారి తీసింది. అటు తరువాత మద్రాసులోని లేడీవిల్లింగ్‌టన్ కళాశాలలో టీచర్ ట్రైనింగ్ పూర్తి చేశారు. మద్రాసులో మైలాపూర్‌లో ఉన్న "National Girls School" లో కొంతకాలం టీచర్‌గా పనిచేశారు.

ఆ తరువాత రాష్ట్రం నలుమూలలా విద్యాహీనులైన పల్లెటూరి ప్రజలకు "మాతృత్వం, పిల్లల పెంపకం" గురించి అవగాహన కలిగించేందుకు సమావేశాలు సాంస్కృతిక కార్యక్రమాలు అనేకం నిర్వహించారు.

అక్కయ్య బాలపత్రిక సహ సంపాదకురాలుగా పనిచేశారు. మదరాసు, హైదరాబాదు ఆకాశవాణి కేంద్రాలలో అన్నయ్యతో కలిసి పిల్లల కార్యక్రమాలు నిర్వహించారు. హైదరాబాదు ఆకాశవాణి స్త్రీల కార్యక్రమాలు పదవీ విరమణ చేసే వరకూ నిర్వహించారు. ఆంధ్ర బాలానంద సంఘం వ్యవస్థాపకురాలిగా రాష్ట్రస్థాయి బాలసభలు నిర్వహించారు. "బాలానందం" అనే మొట్టమొదటి పిల్లల చిత్రానికి సహనిర్మాతగా ఉండటమేకాక హెచ్.యం.వి. కంపెనీ ద్వారా పిల్లలకోసం అనేక పాటల రికార్డులు రూపొందించారు. ఆకాశవాణిలోనూ, పత్రికలలోను రంగస్థలం కోసం ఆమె బాలలకు కథలు, పాటలు నాటికలు అనేకం రచించారు.

అనేక పల్లె ప్రాంతాలలో రేడియో మహిళా మండలులు స్థాపించి, సమితులను ఏర్పాటు చేసి మధ్య, దిగువ తరగతి మహిళల అభ్యున్నతి కోసం పనిచేశారు. జిల్లాలలో "రూరల్ వెల్ఫేర్ సెంటర్ల"ను ఏర్పాటుచేసి స్టేట్ సోషల్ వెల్ఫేర్ ప్రాజెక్టుకు సమన్వయకర్తగా పనిచేశారు. దూరదర్శన్‌లో విద్యా విషయక కార్యక్రమాలు సమర్పించారు. జవహర్ బాలభవన్ రూపకల్పనలో అక్కయ్య ప్రముఖ పాత్ర వహించి ఆ ప్రాజెక్టుకు సంబంధించిన వ్యవహారాలన్నీ సిద్ధం చేశారు. ఏ కార్యక్రమ నిర్వహణకైనా చక్కని ప్రణాళిక రూపొందించి నిర్వహించడంలో అక్కయ్య సిద్ధహస్తురాలు.

అంతటి గొప్ప వ్యక్తి శతజయంతి ఉత్సవాలను జరుపుకుంటున్నందుకు మేమంతా ఎంతో గర్విస్తున్నాము.

# తొలిపలుకులు

**శ్రీమతి కె. సుగుణమణి**
అధ్యక్షులు, ఆంధ్ర బాలానంద సంఘం

20వ శతాబ్దం మన భారతదేశచరిత్రలోనే ఒక స్వర్ణ శతాబ్దం! మొదటి అర్థభాగం, సంస్కృతి, స్వాతంత్ర్య ఉద్యమదీక్షతో గడిచింది. రెండవ అర్థభాగం 'జాగృతి' పర్వంగా వెలిగింది. అందులో మహిళా జాగృతి ఎన్నదగినది. గాంధీజీ శంఖారావం విని, ఎందరో స్ఫూర్తిదాతలైనారు. వారే 'దీపమై' 'వెలుగై' దీప్తిమంతులైనారు. అందులో మన 'ఆంధ్ర' అక్షరాలలోనే ప్రథమం కాకుండా, జాగృతిలో కూడా ప్రథమురాలైంది. మన రాష్ట్రంలో 20వ శతాబ్దంలో పుట్టి, వారే సంస్థలై, వ్యవస్థలై ఒకరు మహిళలకు మరొకరు 'బాలలకు'-స్ఫూర్తిదాతలైనారు. ఫలితంగా 21వ శతాబ్దం మొదటి దశకంలో వీరిద్దరి శతజయంత్యుత్సవాలు మనం ఘనంగా జరుపుకుంటున్నాము. వారెవరు అంటే ఒకరు 'ఆంధ్ర మహిళా సభ' ద్వారా మహిళా అభ్యుదయం కోసం కృషి చేసినవారు, మరొకరు 'ఆంధ్ర బాలానంద' సృష్టికర్తలు. తల్లుల కర్తవ్య నిర్వహణకు దోహదం చేశారు దుర్గాబాయిగారు. ఆ తల్లులు కనిపెంచిన బాలలను బహుముఖ ప్రజ్ఞావంతులుగా తీర్చిదిద్దినవారు 'అక్కయ్య'గారు, న్యాయపతి కామేశ్వరిగారు! అక్కయ్యగారి మాటలు ఆబాలగోపాలాన్ని మంత్రముగ్ధులను చేశాయి. నాలుగు తరాలవారు ఈ రోజున వారి మాటలచే ప్రభావితులైనారు, అవుతున్నారు.

అక్కయ్యగారు ముద్దుముద్దుగా తేనెలొలికిస్తూ 'బాలభాష'కే వన్నెలు దిద్ది శిశుర్వేత్తి-గా వన్నెకెక్కారు. ఆనాడు రేడియోలో అక్కయ్య పలుకులే అటు మహిళా కార్యక్రమాలను యిటు బాలానంద కార్యక్రమాలను అలరించి మైమరపించారు. బాలానంద కార్యక్రమాలను నాలుగు తరాలవారు మునిమనమలతో సహా ఆనందాన్ని పంచుకునేవారు. అందులో ముఖ్యంగా అన్నయ్యగారి అనుకరణలు సముద్రహోరు, నది ప్రవాహం, ముసలితాత-ప్రహసనాలు, పశు-పక్ష్యాదుల అనుకరణలు, ఎప్పటికి మరపురావు. ఇప్పుడు కూడా 'బాలానంద' ప్రారంభం, ముగింపులు చెవులలో గుబాళిస్తూనే వుంటాయి. వారిరువురి మాటలే మంత్రాలు- వశీకరణ యంత్రాలు, గారడీ తంత్రాలు !

ఆ విజ్ఞప్తికి వస్తేనే పెదాలమీద చిరునవ్వు చిందుల తొక్కుతుంది. కళ్ళు ఆనందబాష్పాలలతో మిలమిల మెరుస్తాయి. మనస్సు ఆనందంతో పరవసించిపోతుంది. పెద్దలు పసిపాపలైపోతారు! వయస్సుతో మనస్సుకు పనిలేదు. అది ఏ 'స్థాయి'తోనైన ఒదిగిపోగలదు అని నిరూపించినవారు 'అన్నయ్య-అక్కయ్య'లు. సృజనాత్మకతో ఆసువుగా సమయానుకూలంగా, వాక్చాతుర్యతతో మాటలను సృష్టించటంలో వారికి వారే సాటి! ఆనాడు బాలానంద కార్యక్రమాలైనా, మహిళాభ్యుదమైనా రూపకల్పనలో వారికి వారే సాటి!

అంతేకాదు, వారిద్దరు దాతృత్వంలో కూడ వారికి వారే సాటి! ఆ దంపతుల జీవితాలు 'బాలానంద' కార్యక్రమాల రూపకల్పనతో ఒక 'స్వర్ణయుగం' అమృతయుగంగా ముగిసింది!

అన్నయ్యగారి శతజయంతి మాదిరిగానే అక్కయ్యగారిది కూడా న భూతో-న భవిష్యతి అన్నట్లు జరుపుకుంటున్నందుకు ఎంతగానో ఆనందిస్తున్నాను.

# సమన్వయకర్తల నివేదిక

**శ్రీమతి జె.వి. కామేశ్వరి**
**శ్రీ మలపాక పూర్ణచంద్రరావు**

మూడు సంవత్సరాల క్రితం రేడియో అన్నయ్యగారి శతజయంతి నిర్వహించినప్పుడు, ఈ ఏడు అక్కయ్యగారి శతజయంతి ఉత్సవాల కార్యక్రమం రూపొందించినప్పుడూ మేము ఎదుర్కొన్న క్లిష్టమైన పని వారిద్దర్నీ వేరు వేరు వ్యక్తులుగా విభజించడమే! ఒకే మనసు, ఒకే అభిరుచి. రెండు శరీరాలుగా జీవించిన అక్కయ్య అన్నయ్యలకు వేర్వేరు సంవత్సరాలలో శతజయంతి కార్యక్రమాలు రూపొందించడం అసంభవం అనిపించింది. ఎంతో ఆలోచించిన మీద ఏ ప్రక్రియ, ఏ విషయంవారికి 'ఎక్కువ' ఇష్టం అని, వారి అభిరుచులలో చిన్న చిన్న తేడాలకు వెతికిపట్టి ఆ పనులు చేయడం జరిగింది. ఇక్కడ 'ఎక్కువ' అన్న పదం గమనించాలి. నన్ను ఈ మధ్య ఒకరు "ఈ శతజయంతి ఉత్సవాల వలన ఏమిటి లాభం?" అని అడిగారు.

ఒక గాంధీ, ఒక కందుకూరి, ఒక గురజాడవంటి మహానుభావులు మా తరానికి ఒక చరిత్రగా మిగిలారు. వారిని గురించి, వారితో పరిచయం ఉన్నవారు, ఎరిగినవారు వ్యాసాలద్వారా, ఇటువంటి ఉత్సవాల ద్వారా మాకు తెలియచేసి ఉండకపోతే, మాతరం, తరువాత తరాలకు వారి గురించి తెలిసే అవకాశమే కలిగేది కాదు. అలా వారి ఉద్దేశ్యాలు, గొప్పతనం పరోక్షంగా తెలుసుకున్న మేము వారి ఆశయాలను కొంత మేరకు ఆచరించి సమాజంలో మంచి వ్యక్తులుగా ఎదగడానికి ప్రయత్నం చేస్తున్నాం.

అలాగే అక్కయ్య, అన్నయ్యలు లేకపోయినా వారు స్థాపించిన బాలానందం, వారి ఆశయాల మేరకు నడుపుతున్నాం. బాలానందం ఆశయం బాలలకు వినోదంతో కూడిన విజ్ఞానం అందచెయ్యడం. ఇందులో వినోదం అన్నయ్య అయితే విజ్ఞానం అక్కయ్య

బాలలు ఒక ప్రత్యేకమైన వర్గం అని, వీరు ఉత్తమ వ్యక్తులుగా తయారుకావడానికి వారికి ప్రత్యేకమైన కార్యక్రమాలు కావాలని, వారి మనోభావాలను కూడా గౌరవించాలని, వారి బాల్యం ఒక మధురమైన ఘట్టంగా రూపుదిద్దుకోవాలని పెద్దలందరికి మొట్టమొదట చాటి చెప్పింది వీరే. వీరు నాటిన విత్తనం, వృక్షమై ఆ ఫలాలను అందుకుంటూ అన్ని కార్యక్రమాలలో ఎంతో ఉత్సాహంగా పాల్గొంటున్న నేటితరం బాలలకు, వీరి గురించి వీరి ఆశయాల గురించి, ఈ ఉత్సవాల ద్వారా తెలియచేయాలన్న ఉద్దేశ్యం సమంజసమే అనుకుంటాను. ఇక ఈ ఏడాది అక్కయ్యగారి ఇష్టాలు, వ్యక్తిత్వం ప్రతిబింబించే టట్టుగా మేం చేసిన కార్యక్రమాలు వివరిస్తాను.

అక్కయ్యగారిది చాలా జాలిగుండె. ఆవిడకి కష్టాలలో ఎవరున్నా సహాయం చెయ్యాలన్న తాపత్రయం. ఇది పిల్లల్లో కూడా పెంపొందించాలని "ఆనందం" అన్న కార్యక్రమం ఈ ఏడాది పొడవునా నిర్వహించాం. "ఆదరణ" అనే శరణాలయంలో బాలలు కడుపునిండా భోజనం చెయ్యాలన్న ఉద్దేశ్యంతో ప్రతీ నెల వారికి కావలసిన సరుకులు వస్తురూపేణా బాలానందం బాలలు అందచెయ్యడం జరిగింది. తమ కంటే తక్కువ స్థితిలో ఉన్న తమతోటి బాలల ముఖంలో "ఆనందం" కనిపించాలన్నదే ఈ బాలల ఉద్దేశ్యం. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా కొనసాగించాము, ఇంకా కొనసాగిస్తాం కూడా.

ఆటపాటలతో, రుచికరమైన పిండి వంటలు తింటూ సరదాగా గడిపే సాయంత్రం "ఆనంద బజార్". అక్కయ్యకు చాలా ఇష్టమైన కార్యక్రమం. పాతతరం వారిని ఎవర్ని అడిగినా ఆనందబజారు ప్రస్థావన రాకుండా మానదు. ఈ తరం బాలలకు కూడా ఆ సరదా అందించాలని జూలై నెలలో "ఆనందబజారు" నిర్వహించాం. ఎంతో సరదాగా ఆ సాయంత్రం పిల్లలు పెద్దలు పాల్గొన్నారు.

ఈ రోజు అక్కయ్య వ్రాసిన కథలు శ్రీ పరుచూరి హనుమంతరావుగారి చలువవలన పుస్తకరూపం దాల్చి విడుదల కాబోతోంది. ఈ కథలకు పేరు పొందిన చిత్రకారులతో బొమ్మలు వేయించడం బదులుగా, 7 నుంచి 15 సంవత్సరాలలోపు బాలలతో చిత్రాలు వేయించి వారిలోని ప్రతిభని పైకి తీసుకురావాలన్న ఆశ కలిగింది. ప్రముఖ చిత్రకారులు శ్రీ కరుణాకర్, బాలి, సరసిగార్ల సహకారంతో ఆగస్ట్, సెప్టెంబర్ మాసాలలో రెండు రోజులు "కథలకి బొమ్మలు వేయడం ఎలా" అన్న అంశంపైన *Workshop* నిర్వహించాము. దీనిని ప్రముఖ చిత్రకారులు శ్రీ శంకర్ నారాయణగారు ప్రారంభించారు.

ఈ శిక్షణా శిబిరంలో అనేకమంది జంటనగరాల బాలబాలికలు పాల్గొన్నారు. అందులో అత్యుత్తమ ప్రతిభగల 14 మంది బాలలను ఎంచి ఈ కథలకు బొమ్మలు వేయించటం జరిగింది.

సెప్టెంబరులో జరిగిన ఇంకొక కార్యక్రమం "గురుపూజోత్సవం" విద్య నేర్పించే గురువులను గౌరవించాలన్నది అక్కయ్య మాకు నేర్పిన పాఠం. ఈ సందర్భంగా బాలానందంలో నృత్యం, సంగీతం, చిత్రలేఖనం నేర్పుతున్న గురువులు శ్రీ బదరీనాథ్, శ్రీ శివకుమార్, శ్రీమతి అరుణలనే కాక, గురువులకే గురువైన డా॥ చిత్తరంజన్‌గారిని ఉచిత రీతిలో సన్మానించుకుని బాలలు వారి కృతజ్ఞతలు తెలుపుకున్నారు.

అక్కయ్యకు కథలు ఇష్టం. అన్నయ్యకు నాటకాలు సరదా. అన్నయ్య శతజయంతి సంవత్సరంలో నాటికల పోటీలు నిర్వహించినట్లే. ఈసారి ఆంధ్రప్రదేశ్ బాలబాలికలకు కథల పోటీ నిర్వహించాం. ఇందులో 19 ఉత్తమ కథలను ఎంపికచేసి పుస్తకరూపంలో ప్రచురించాం. ఈరోజు అది విడుదల కానున్నది. రాష్ట్రం నలుమూలల నుండీ 227 కథలు పోటీకి వచ్చాయి. చాలా కథలు గ్రామీణ ప్రాంతాలలో నడుపుతున్న ప్రభుత్వ పాఠశాలలు, ఇంక ఇతర పాఠశాలల నుండి రావడం మాకెంతో ఉత్సాహాన్ని కలుగచేసింది. శ్రీశ్రీరమణ, శ్రీ జీడిగుంట రామచంద్రమూర్తి, శ్రీ రెడ్డి రాఘవయ్య, శ్రీమతి శారదా శ్రీనివాసన్‌గార్లు ఎంతో ఓపికతో ఈ పనికి పూనుకుని, జయప్రదంగా నిర్వహించారు. ఎంపిక చేయబడ్డ బాల రచయితలకు జ్ఞాపికలు బాలానందానికి అత్యుత్తమ సేవలు అందించిన కీ॥శే॥ పి.సూరిబాబుగారి స్మృతిలో శ్రీమతి కమలగారు ఏర్పాటు చేశారు. శ్రీమతి వై. లలితామూర్తిగారు ఈ పుస్తక ప్రచురణకు సహాయపడటమేకాక అన్ని కార్యక్రమాలలో పాల్గొన్న బాలబాలికలకు ప్రోత్సాహక బహుమతులను తయారు చేయించారు. బాలలు రచనలు చేసే స్థాయి నుండీ బాలల కోసం రచనలు చేసే స్థాయికి ఎదిగి మంచి బాలసాహిత్యాన్ని భవిష్యత్తులో అందించడానికి ఈ కార్యక్రమం దోహదపడుతుందని మా ఆశ.

అక్కయ్యకు మరీ చిన్న పిల్లలంటే ముద్దు. అందుకని వారు పాడుకునే వీలుగా అన్నయ్య రచించిన "నిజమైన" పిల్లల పాటలు C.D. రూపంలో శ్రీ చిత్తరంజన్‌గారి నిర్వహణలో రికార్డు చేయడం జరిగింది. ఈ C.D. లో పాడిన బాలలందరూ 14 సంవత్సరాల లోపు బాలలే. ఈ కార్యక్రమం రూపుదిద్దుకోవడానికి అక్కయ్యగారి మూడవతరం వారైన శ్రీమతులు లక్ష్మీ ప్రసాద్, డా॥ అనురైనీ, జయ కొలిపాక, శ్రీయుతులు పి.వి. రాఘవరావు, జి.యస్.రాఘవరావు, వై.ఎస్. భరణి, డా॥ జి.వి.ఎన్. ప్రసాద్, జి.జె.దాస్, సిద్ధార్థ్ జంధ్యాలగార్లు ఆర్థికంగా తోడ్పడ్డారు.

స్ఫూర్తిదాయకమైన అక్కయ్య జీవనగమనం గురించి భావితరాలవారికి తెలియచెప్పేటందుకు ఒక డాక్యుమెంటరీ రూపొందించాం. దీనిని అత్యంత ఆసక్తికరంగా చిత్రీకరించి, వారి సమయాన్ని, ఆర్థికపరమైన సహాయాన్ని అందించిన శ్రీ శంకు, శ్రీమతి శోభాశంకర్‌గారికి బాలానందం బాలలు సదా కృతజ్ఞతలు తెలుపుకుంటున్నారు.

అలాగే అక్కయ్య చిత్రాలను C.D. రూపంలో భద్రపరచిన శ్రీ శ్రీధరమూర్తిగారికి శ్రీ ఆనంద్‌గారికి ధన్యవాదాలు. ఇదే కాక అక్కయ్య వ్యక్తిత్వం, ఆవిడలోని మానవీయ విలువలు, బాల సాహిత్యానికి, బాలల ఉద్యమానికి, సమాజానికి చేసిన సేవ, మహిళలకు ఇచ్చిన ప్రోత్సాహం ఇవన్నీ ప్రతిబింబించేటట్టు అనేకమంది ప్రముఖులు, ఆమెను సన్నిహితంగా ఎరిగిన బాలానందం సభ్యులు వ్రాసిన వ్యాసాలతో, పంచుకున్న అనుభూతులతో కూడిన ప్రత్యేక సంచిక శ్రీ రెడ్డి రాఘవయ్యగారి నేతృత్వంలో ప్రచురించి ఈ రోజు విడుదల చేస్తున్నాము.

అక్కయ్యగారి శతజయంతి ఉత్సవాలు ఇక్కడే కాకుండా మెల్‌బర్న్ (ఆస్ట్రేలియా)లో తెలుగు వారందరూ అక్టోబర్ 2వ న ఘనంగా నిర్వహించారు. ప్రతి ఏడూ జరిగే తెలుగు అసోసియేషన్ వేడుకలలో అక్కడ తెలుగు పిల్లలందరిచే అన్నయ్య అక్కయ్యలు రచించిన నృత్యరూపకాలు, నాటికలు వేయించి, వారందరికీ అన్నయ్య అక్కయ్యల గురించి ఎన్నో విశేషాలు తెలియపరిచారు. అక్కయ్యతో వారి అనుబంధాన్ని మరొక్కమారు గుర్తుకి తెచ్చుకున్నారు. ఎంతో ఉత్సాహంగా కార్యక్రమం రూపొందించిన శ్రీమతి కృష్ణ బేతనభట్ల, రమాశ్రీ ముదుంబా, ఉమా పిల్లుట్ల, విజయ మాగంటిగార్లు నిజంగా అభినందనీయులు.

ఈ రోజు ఈ ఉత్సవాలకు "మాత్రమే" చివరి రోజు. అక్కయ్య అన్నయ్యల ఆశయాల మేరకు ఆంధ్ర బాలానంద సంఘాన్ని ఎల్లప్పుడూ నడిపించి, బాలలకు మా వంతు సేవ చెయ్యడమే మా అందరి ఆశ, ఆకాంక్ష. అందరు పెద్దల సహకారంతో ఈ మా కృషి నిరాటంకంగా జరుగుతుందని, జరుపుతామని సభాముఖంగా తెలియచేస్తున్నాను.

నమస్తే





# బాలన్నయ్య - బాలక్కయ్యకు జేజేలు

బాపు - రమణ

ఆటల్ పాటల్ కోలాటాల్
నవ్వుల్ పువ్వుల్ జువ్వల్ రవ్వల్
    తీపి గీపీ ఉప్పు ఖారం
    అన్నీ కలిపి - చిటారు కొమ్మన
        మిఠాయి పొట్లం
అందీ అందని తాయిలు పొట్లం
        యిలు పొట్లం
        లు పొట్లం
        పొట్లం
        ట్లం !

బుజ బుజ రేకుల బుజ్జారేకుల - పెళ్ళిళ్ళ
గుడు గుడు గుంచం గుజ్జన గూళ్ళ-విందుళ్ళు
ఆదివారం మా కందించే
    అన్నయ్యగారు రారండీ
    అక్కయ్య గారిని తీసుకురండీ
మీరొచ్చేదాకా - కనిపించే దాకా
మా నవ్వుల పువ్వుల తోటల్లో
    ఆటల్లో పాటల్లో కోలాటల్లో
    మీ కోసం వెతుకుతూ ఉంటాం

మీ ఆటలే ఆడుకుంటాం
మీ పాటలే పాడు కుంటాం
మా గుండెల్లో గుడి కట్టేస్తాం
మా నవ్వుల పువ్వులతో పూచ్చేస్తాం

# అక్కయ్య జీవనగమనం

## సుధామ

పూర్వ కవులు తమ కవిత్వాన్ని రాజులకు రాజాంతఃపురాలకు, శృంగారవర్ణనలకు, అతిశయోక్తులకు అంకితం చేశారన్న నిందకు - తెనాలి రామకృష్ణుడు అంతగా గురి కాదనిపిస్తుంది. తెనాలి రామకృష్ణుని 'పాండురంగ మహత్మ్యం' ప్రబంధంలోని అతడు సృష్టించిన 'అక్కయ్య' పాత్ర దానికి కారణం. ఆ కావ్యంలో ఆమె 'పేరు లేని పేరంటాలే' 'నిగమశర్మ అక్కయ్య' అంతే! కానీ అక్కయ్య నిజమైన ఆడబిడ్డ. మెట్టినింట ఎంత సమర్థురాలో, పుట్టినింట అంత ప్రేమ, సంసారాన్ని చక్కదిద్దగల మెలకువ మూర్తీభవించిన వనిత. తమ్ముడి దుర్విదగ్ధతవల్ల కలిగిన దుస్థితిని చక్కదిద్దడానికి నిగమశర్మ అక్క-భర్తతో, పిల్లలతో పిలవకనే వచ్చి, గృహపరిస్థితులను అర్థం చేసుకుని, విగళిత సన్నాహమైన గృహాన్ని యథాపూర్వ నిర్వహణా మనోహరంగా తీర్చిదిద్దడానికి చేసిన కృషిని, ఆమె ప్రేమను, గడుసుదనాన్ని, నిర్వహణా సామర్థ్యాన్ని అద్భుతంగా కథనం చేసాడు కవి. ఉన్నత గుణవిరాజితయై, ఇంత సహజంగా రూపుదిద్దుకున్న 'అక్కయ్య' పాత్ర తెలుగు సాహిత్యంలోనే ఎక్కడా లేదు. అది తెనాలి రామకృష్ణుడు మలచిన 'అక్కయ్య'.

అదిగో! అంతటి ఉదాత్తత, సహజత, ప్రేముడి, నిర్వహణా సామర్థ్యంగల 'అక్కయ్య' సజీవంగా నడయాడి, అంతకుమించిన ఘనకీర్తి కౌముదులు వెదజల్లిన-ఒక తరానికి తరంగా, చిట్టి తమ్ముళ్లను చిన్ని చెల్లాయిలను వ్యక్తిత్వవికాసంగల, విలువలు గల వ్యక్తులుగా తీర్చిదిద్దిన ఘనత ఈ అక్కయ్యది. నిగమశర్మ అక్క చెడిపోయిన తమ్ముడి సంసారాన్ని బాగుచేసి, కుటుంబాన్ని నిలబెట్టడానికి మాత్రమే కృషి చేసిందిగానీ, అసలు ఏ తమ్ముళ్లూ చెడిపోకుండా- తమ్ముళ్లయినా, చెల్లెళ్లయినా పిల్లలంతా బాగు పడాలనీ; క్రమశిక్షణతో, కార్యదీక్షతో సంస్కృతీ, సంప్రదాయాలకు విలువనిస్తూ-ఉత్తమ పౌరులుగా ఎదగాలనీ, నిరంతరం కృషి చేసింది ఈ అక్కయ్య. వ్యక్తి నిష్టమయిన నిగమశర్మ అక్కకు పేరు లేదు గానీ-ప్రబంధపాత్రగా తను ఎంత పేరు తెచ్చుకుందో, సమాజనిష్టమైన అక్కయ్య కనుక పేరుండీ - 'అక్కయ్య'గానే అమితమైన పేరు తెచ్చుకుని, తెలుగు కుటుంబాలెన్నింటిపైనో గాఢమైన ముద్రవేసి, ఖ్యాతిగాంచింది ఈ 'అక్కయ్య'. ఈ అక్కయ్యకు తోడు అన్నయ్య వున్నాడు. కొద్ది కాలం క్రితం వరకూ ఏకైక ప్రసారమాధ్యమం అయిన రేడియో ద్వారా అన్నయ్య, అక్కయ్యగా సుప్రసిద్ధులైన ఆ ఇద్దరూ న్యాయపతి రాఘవరావు, న్యాయపతి కామేశ్వరి. ఈ అక్కయ్య రేడియో అక్కయ్య.

రేడియో అక్కయ్య న్యాయపతి కామేశ్వరి. రేడియో అన్నయ్యది కేవలం పిల్లలను తీర్చిదిద్దే, వారిలోని కళలకూ, వ్యక్తిత్వానికీ మెరుగులుపెట్టే కార్యమే అనుకుంటే-అలాంటి గొప్ప పిల్లలు తయారుకావడానికి మూలాధారమైన తల్లులుగా, మహిళలను తీర్చిదిద్దిన అదనపు కార్యక్రమ సేవానిరతి, నిరంతర కృషి న్యాయపతి కామేశ్వరిగారిది. ఈఅక్కయ్యది! ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రంలో స్త్రీల కార్యక్రమాలను నిర్వహించి మాత్రమే కాదు దుర్గాబాయ్ దేశ్‌ముఖ్‌కు తోడుగా, జోడుగా సమాజంలోనూ అనేక స్త్రీ శిశు సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను నిర్వర్తించిన దక్షత, ఘనత కామేశ్వరిగారిది.

న్యాయపతి రాఘవరావు 'రేడియో అన్నయ్య' అయితే ఆయన భార్యగా న్యాయపతి కామేశ్వరి-ఆయనను 'అన్నయ్య'గా పిలిచే వారందరికీ 'వదిన' కావాలి. అలాకాకపోతే-న్యాయపతి కామేశ్వరిగారే 'అక్కయ్య' అయినప్పుడు, ఆవిడ భర్త అయిన రాఘవరావుగారు ఆవిడను అక్కయ్యగా సంభావించే వారందరికీ 'బావ' కావాలి. కానీ చిత్రం! వారిద్దరూ దంపతులే అయినా, అందరికీ వారిద్దరూ రేడియో అన్నయ్య, అక్కయ్యగానే సుపరిచితులు, సంబోధితులు. తెలుగునాట ఒక తరాన్ని తీర్చిదిద్దిన ఆదర్శదంపతులు వారు. అందరికీ అన్నయ్య అక్కయ్యగానే వందనీయులు, ఆరాధ్యులు అయ్యారు వారు. అదీ విశేషం !

ఒక నాణేనికి - బొమ్మా, బొరుసూ ఎలాగో వారిద్దరూ అలాగే! ఇద్దరూ ఒకటిగా ఏ పనితలపెట్టినా కలసి పనిచేసిన వారు. అంతేకాదు! బొమ్మా బొరుసు కలిసిన అలాంటి విలువైన స్నేహానికి నేటికి మనం చెప్పుకునే బాపు-ముళ్లపూడిలను బాలలుగా వుండగానే ప్రోత్సహించి, వారి మహోన్నత వ్యక్తిత్వానికి పునాదులు వేసినవారు ఈ అన్నయ్య అక్కయ్యే.

అన్నయ్యను కన్నయ్యలా చూసుకున్నది అక్కయ్య. అక్కయ్యే లేకపోతే అన్నయ్యకు సంసారాన్నీ, సంస్థనూ నిర్వహించగలగడం అసాధ్యమే అయిపోయేది. ఆర్థిక లావాదేవీలనుండి క్రమశిక్షణతో కూడిన, ఓ సక్రమ నిర్వహణం వరకు అన్ని కార్యాల్లోనూ ఆవిడ ప్రణాళికలే పట్టుగొమ్మలు. డబ్బంటే ఆశ, అవగాహనలేని అన్నయ్యకు దురాశ, పేరాశ పనికిరాదుగానీ-అవసరాలు తీరే మేరకు అవసరమైన డబ్బు పట్లా, తాము అనుకుని చేపట్టిన కార్యక్రమాలు చక్కని అవగాహనతో విజయవంతంగా చేసేందుకు





కావలసిన ఆసరా-ఒక నిబద్ధతతో అందించి. ఏది చేసినా నిజాయితీగా, చిత్తశుద్ధితో, అంకితభావంతో చేయగలిగేలా వెంట నిలిచింది అక్కయ్యే. ఆయన ఎంత న్యాయపతియో, ఈవిడ అంత న్యాయ'పత్ని' కూడా మరి!

న్యాయపతి కామేశ్వరిగారికి ఈ దీక్షా దక్షతలు ఆమె చిన్ననాటనే సంక్రమించాయి అని చెప్పాలి. ఆవిడ తల్లిదండ్రులు శ్రీమతి పేరి సత్యలక్ష్మమ్మ, శ్రీరామమూర్తి. 1908లో విజయ నగరంలో డిసెంబర్ నెలలో ముక్కోటి ఏకాదశి మరునాడు జన్మించింది అక్కయ్య కామేశ్వరి. ఇప్పుడయినా నయంగానీ, ఆ రోజుల్లోనూ ఆడపిల్ల పుట్టిందంటే 'అయ్యో మగపిల్లాడు కాదా' అని నిరాశచెందే కాలమేనంటూ అమ్మమ్మ-పుట్టినపిల్లకి జాతకం వేయించమన్నా, తాతయ్య 'ఆడపిల్లకి ఎందుకని' రుస రుసలాడాడనీ. కష్టపడి ఓ సిద్ధాంతి చేత అమ్మమ్మే జాతకం రాయిస్తే-అందులో పెద్దచదువులూ, పెద్ద ఉద్యోగాలూ అన్న విషయం గ్రహించి-'మొగరాయుడిలా ఆడపిల్లకివేమిటి' అంటూ ఆ జాతకం కాయితాన్ని తాతయ్య చింపేసాడని-'ఆత్మకథ'లో ముందే చెప్పుకుంది తాను.

తొలి సంతానం కావడంతో తల్లి ఆవిడని ప్రేమగా, గారాబంగా పెంచి, బడిలో వేసేవరకూ తానే గురువై ఆటపాటలు నేర్పింది. పెద్దలు వద్దంటున్నా వీధిబడి మాస్టారు మంగయ్య గారితో అక్షరాభ్యాసం చేయించింది. పలకా, బలపం పప్పు బెల్లాలూ పిల్లలకు పంచిపెట్టించింది. బడిపెరడులోని సన్నటి ఇసుకలో మాస్టారు గుండ్రటి అక్షరాలు దిద్దించారు. చిన్నప్పుడే ఎడమచేతివాటం వుండేదిట. వీధిబడిలో ఒకటో తరగతయ్యాక విజయనగరంలో బాలికల పాఠశాలలో నాల్గో తరగతి దాకా చదివి పాసయింది. విశాఖపట్నం (దొడ్డమ్మ ప్రోత్సాహంతో ఇంట్లో పోరి మరీ) వెళ్ళి యస్.యస్.యల్.సి. వరకూ చదువుకుంది. లెక్కల్లో ఆసక్తి అభినివేశం ఎక్కువగా వుండేవి. టీచర్ కావాలన్న కాంక్ష హెడ్మాస్టరుగారు లెక్కల టీచర్ రానప్పుడు బోర్డుమీద తన చేత చేయించి పిల్లలకు చెప్పించేటప్పుడే ఏర్పడింది. పెద్దయ్యాక అంతా డాక్టర్, యాక్టర్ అవుతాం అంటూంటే తాను మాత్రం ఎవ్వరు నవ్వినా టీచర్నవుతాననే చెప్పేది-విజయనగరం మహారాజా కళాశాలలో ఆడపిల్లల్ని చేర్చుకోడానికి నిర్ణయించడంతో-అక్కడ కాలేజీలో చేరి చదువుకుని బి.ఏ. పాసయింది. అలా విజయనగరం మహారాజా వారి కళాశాలలో బి.ఏ. పాసయిన మొట్టమొదటి మహిళగా చరిత్రకెక్కిన ఘనత న్యాయపతి కామేశ్వరిగారిదే. కాలేజీలోనే తనకు న్యాయపతి రాఘవరావుగారితో పరిచయం ఏర్పడి, అదే ప్రణయంగా, పరిణయానికి దారి తీసింది. రాజమండ్రి వెళ్లి బి.ఇడి.శిక్షణ పొందాలన్న కాంక్షవున్నా స్తోమతలేక నూజివీడు ఎస్టేటులో కపిలేశ్వరపురం జమీందారిణి జగదీశ్వరమ్మగారికి ఇంగ్లీషు నేర్పే అవకాశం స్నేహితురాలు సుభద్రద్వారా కలిగి ఆ ట్యూషన్ డబ్బులతో బి.ఇడి. చేద్దామని అనుకుంటూండేవారు. ఆ ఉద్యోగంలో వుండగానే 1935లో వారి వివాహం జరిగింది.

ఇక దంపతులిద్దరూ ఉద్యోగాన్వేషణలో మదరాసు వెళ్లారు. అక్కడ రాఘవరావుగారికి 'హిందూ' దినపత్రికలో ఉద్యోగం దొరికింది. కామేశ్వరి మద్రాసు లేడి విల్లింగ్‌టన్ కాలేజీలో ట్రైనింగు ఎల్.టి. పాసయి మైలాపూర్ నేషనల్ గర్ల్స్ స్కూలులో 1937 నుంచి 1945 వరకూ టీచర్‌గా పనిచేసి చిన్ననాటి కలను నెరవేర్చుకున్నారు. హైస్కూల్లో వుండగానే స్కూలు కమిటి ఇంగ్లీషు కాక తమిళ భాషలో కూడా బోధన అమలుపరచాలని చేసిన నిర్ణయం-తెలుగుకు అన్యాయం చేయడమేననీ, తాను హైస్కూలు క్లాసులకు ఇంగ్లీషు టీచరైనా-ఆ అన్యాయం సహించలేకనే, ఉద్యోగం చేయటానికి మనస్కరించక రాజీనామా చేసారంటేనే కామేశ్వరిగారిలోని భాషాభిమానాన్ని, ఉద్యమస్ఫూర్తిని గ్రహించవచ్చు.

తెలుగు భాషను నిలబెట్టాలనీ, మదరాసులో తెలుగుకు ప్రోత్సాహం అంతరించిపోకూడదనీ కలిగిన ఆలోచనే భర్త రాఘవరావుగారితోనూ పంచుకుని, ఇద్దరిదీ ఒకటే ఆలోచన, ఒకే అభిప్రాయం, ఒకే ఆశయం కావడంతో-ఇద్దరూ కలిసి తెలుగు పిల్లలను మాతృభాషలోనే విజ్ఞానవంతులు చేయడానికీ, వారిలోని కళాపాటవాన్ని ప్రోత్సహించడానికే తెలుగుపిల్లలు చదువుకోవడానికీ ప్రత్యేకంగా 'బాల' బొమ్మల మాసపత్రికను ప్రారంభించారు 1945లో. న్యాయపతి రాఘవరావుగారు సంపాదకులు, కామేశ్వరిగారు సహకారం. 'అక్కతో ఐదు నిమిషాలు' అని పత్రికలో పిల్లలతో ముచ్చటించడానికి 'బాల' లోనే శ్రీకారం చుట్టారు. 'చందమామ' పిల్లలపత్రిక 'బాల' స్ఫూర్తితోనే తదనంతరం కాలాన వచ్చింది.

1939... ఆ సమయంలోనే ఆకాశవాణిలో పిల్లల కార్యక్రమాలు 'ఆటవిడుపు' ఆదివారంతో మొదలయ్యింది. దుర్గా బాయమ్మగారు ముందు నిర్వహించేవారు. వారం విడిచివారం అలా నిర్వహించడానికి కామేశ్వరిగారు, రాఘవరావుగారు ఆహ్వానించబడ్డారు. రేడియోలో పిల్లల కార్యక్రమ నిర్వాహకులవడంతోనే కామేశ్వరిగారు 'రేడియో అక్కయ్య'గా, రాఘవరావు గారు 'రేడియో అన్నయ్య'గా పిల్లలకూ, పిల్లల తల్లిదండ్రులకూ కూడా స్థిరపడిపోయారు.

1940ల్లోనే మద్రాసులో తెలుగుపిల్లలను ఒక సంఘంగా చేర్చి భాష, విజ్ఞానం, మనోవికాసం కలిగించే కార్యక్రమాలకు రూపకల్పన చేసి బాలసంఘానికి నియమావళి నేర్పరచి, 1947లో రిజిస్టర్ చేసి-అలా 'ఆంధ్ర బాలానంద సంఘం' ఆవిర్భావానికి కారణమైనారు. ఆటలు, పాటలు, సాంస్కృతిక కార్యక్రమాలు, సినిమాలు, బాలల మహాసభలు ఇలా అన్నింటినీ ఆంధ్ర బాలానంద సంఘం ద్వారా అన్నయ్యగారికి చేదోడు వాదోడుగా నిలచి నడిపిస్తూ, అక్కయ్యగారు కేంద్ర సాంఘిక సంక్షేమ సమితి ఛైర్మన్ అయిన దుర్గాబాయమ్మగారి ద్వారా కొంత గ్రాంటు కూడా బాలానంద సంఘ నిర్వహణకు తెప్పించారు. సంస్థకు ఆర్థిక పరిపుష్టి కలగడానికి అక్కయ్య కృషే మూలం.

అన్నయ్య అక్కయ్య బాలానంద సంఘం ద్వారా చేస్తున్న కృషి, రేడియో మాధ్యమం, బాలల సమగ్రాభివృద్ధికి దోహద మయ్యాయి. ఎందరికో స్ఫూర్తిదాయకం అయ్యాయి. ఎందరి పిల్లలనో తీర్చిదిద్దాయి. 1953లో ఆంధ్రరాష్ట్రం ఏర్పడింది. అంతకుముందు 1950లో మద్రాసులో, 1954లో కర్నూలులో, 1955లో గుంటూరులో, 1956లో ఆంధ్రప్రదేశ్ అవతరించాక 1957లో హైద్రాబాద్‌లో బాలల మహాసభలు ఆంధ్ర బాలానంద సంఘం అత్యంత వైభవంగా నిర్వహించింది. అక్కయ్య పాత్ర వాటిల్లో అవిస్మరణీయమైంది.

మద్రాసులో వుండగానే అక్కయ్యగారు, అన్నయ్యగారు తమకు సొంతపిల్లలు లేకున్నా తమ వారి పిల్లలనే తమ పిల్లలుగా బంధుగణానికి ఆసరా కావడం మాత్రమే కాదు, ఎందరినో ఆదరించి పెంచి పెంపుజేసారు. అక్కయ్యలో 'అమ్మ' ఎందరిని సాకిందో! నిస్వార్థంగా వారందించిన సేవలు, కలిగించిన చేయూత కమ్మనైన మానవీయ కథలుగా చెప్పుకునేవిగా నిలచి పోయేవేమరి.

అన్నయ్యగారి చివరి చెల్లెలి భర్త పోవడంతో ఏడుగురు పిల్లలతో అతలాకుతలమైన వారి కుటుంబాన్ని అక్కయ్యగారే 'ఆడబడుచు' స్థితికివగచి, తమ ఆర్థికస్థితీ అంతంత మాత్రంగానే వున్నా, వారిని మద్రాసుకు రావించి ఆశ్రయం కల్పించారు. మాస్టర్ కుందుగా సినిమాల్లోనూ నాడు రాణించిన బాలకృష్ణారావుగారి పెద్దన్నయ్య శ్రీ జి.ఎల్. నరసింహంకు ముందు 'బాల' పత్రికలోనే ఉద్యోగం కల్పించి, ఆ తర్వాత 1948లో విజయనగరం నుంచి ఆడబడుచునూ తమ దగ్గరకే రప్పించి, ఆమెకు వైద్యం చేయించి, ఆమె కోరిక మేరకు అక్కయ్య కామేశ్వరిగారి చివరి తమ్ముడు సూరిబాబుకూ ఆమె పెద్ద కూతురు కమలతో 1950లో వివాహం జరిపించారు. పెళ్లికి రాలేని ఆమె దగ్గరకు నూతన వధూవరులను ఆసుపత్రి మంచం దగ్గరకే తీసుకువెళ్లి ఆశీర్వదింపచేసిన మానవతామూర్తి రేడియో అక్కయ్య న్యాయపతి కామేశ్వరి. 1951లో కామేశ్వరిగారి ఆడబడుచు గాదె లక్ష్మీనరసమ్మగారు సంతృప్తిగా చివరి శ్వాస వదిలారు.

అక్కయ్య మంచితనం అంతటితోనే ఆగిపోలేదు. తన చెల్లెలి పిల్లలయిన సావిత్రి, లక్ష్మణలకు విశాఖదగ్గర ఆ పల్లెలో సరియైన చదువుసంధ్యలు లేకపోవడంతో మద్రాసు తీసుకొచ్చి తమ దగ్గరే పెట్టుకున్నారు. ఆడబడుచు కొడుకు నరసింహానికి చెల్లెలి కూతురు సావిత్రితో 1954లో అక్కయ్యగారే వివాహం జరిపించారు. శ్యామల, లలిత, రామకృష్ణ (మమ్ములు), బాల కృష్ణారావు (కుందు) ఆడబడుచు పిల్లలు కాదు తన పిల్లలే అన్నట్లు మాతృమూర్తిగా సాకి విద్యాబుద్ధులు చెప్పించిందావిడే. విశాలమైన అక్కయ్య వృక్షఛాయలో సేదదీరిన వారెందరికో-ఆమెలోని మాతృహృదయం, ఆమె అపారప్రేమాదరాలు తెలుసు.

1956లో మద్రాసు నుండి హైదరాబాద్‌కు అక్కయ్య గారు అన్నయ్యగారు తరలివచ్చారు. ఆంధ్రప్రదేశ్ రాజధాని హైదరాబాద్‌కు ఆంధ్ర బాలానంద సంఘము ప్రధాన కార్యాలయమై రూపుదిద్దుకుంది. 1956 దసరా విజయదశమి రోజున శ్రీమతి దుర్గాబాయిదేశ్‌ముఖ్‌గారు నారాయణగూడాలో ఆంధ్ర బాలానంద సంఘాన్ని ప్రారంభోత్సవం చేసారు. ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రంలో అన్నయ్యగారు పిల్లల కార్యక్రమాలకు, స్త్రీల కార్యక్రమాలకు అక్కయ్య కామేశ్వరిగారు ప్రయోక్తలుగా పనిచేయడం ప్రారంభించారు. రేడియో ఇంటింటికీ ఆత్మీయం కావడానికీ, పిల్లలూ, తల్లులూ వికాసజీవనం అందుకునేందుకూ-వీరి ఆధ్వర్యంలో రూపొందిన కార్యక్రమాలే జీవనాడులయ్యాయి. రేడియోకి, పత్రికలకు, రంగస్థలానికి అక్కయ్యగారు బోలెడు కథలు, నాటికలు రచించారు. ఎందరినో రచయితలుగా, నటులుగా, కళాకారులుగా తీర్చిదిద్దారు. అనేక పల్లె ప్రాంతాల్లో రేడియో మహిళా మండలిలు ఏర్పడానికి అక్కయ్యే కారణం! పేద, మధ్య తరగతి మహిళల అభ్యున్నతికి అనిరళకృషి చేసారావిడ. నాటి ప్రసారశాఖా మంత్రి అయిన శ్రీమతి ఇందిరాగాంధీ ప్రశంసలను కూడా న్యాయపతి కామేశ్వరిగారు పొందారు. రూరల్ వెల్ఫేర్ సెంటర్లు జిల్లాల్లో ఏర్పరచి, రాష్ట్ర సాంఘిక సంక్షేమ ప్రాజెక్టు సమన్వయకర్తగా అక్కయ్యగారు వ్యవహరించారు. బొమ్మల కొలువులు, పండుగలు పబ్బాల ఉత్సవాలు, పిల్లలకూ స్త్రీలకూ సెలవుల్లో విహార

యాత్రలు... ఓహ్! అక్కయ్యగారు తలపెట్టిన ప్రతిదీ ఉత్సాహ సంరంభ సంభరితంగానే వుండేది. రాష్ట్రం నలుమూలలా నిరక్ష రాస్యులైన పల్లెటూరి ప్రజలకు 'మాతృత్వం-పిల్లల పెంపకం' గురించి అవగాహన కల్పించేందుకు సమావేశాలు, సాంస్కృతిక కార్యక్రమాలు అనేకం నిర్వహించి చైతన్యం చెంగలింపచేసినది అక్కయ్యే.

రేడియో కార్యక్రమాలు సామాన్యులకు సైతం అందుబాటు లోకి తెచ్చి, వారిలోని కళలకు మెరుగుపెడుతూ అవకాశాలు కల్పించింది అక్కయ్య. మణిమంజరి, రంగవల్లి, మహిళా సమాజం కార్యక్రమాలలో, స్టేజి కార్యక్రమాలలో ఊరారాగల ప్రతిభగల మహిళా సంఘాల సభ్యులందరికీ అవకాశాలు కల్పించి వారి ఉన్నతికి దోహదం చేసారు. విజ్ఞానవిహారయాత్రలు ఏర్పాటుచేసి స్త్రీలకు పర్యాటక అనుభూతులను అందించేవారు. ఆ రోజుల్లో 'విమానయానం' అందని మ్రాని పండు వంటిది. ఎందరి స్త్రీలకో అనుభవంలోకి రాని ఆ కలను జంటనగరాల మీదుగా విమాన ప్రయాణం చేయించి, ఆ గగనవిహార అనుభూతులను వారిచేత ప్రసారం చేయించారావిడ. దేశరక్షణ నిధికి చైనా దురాక్రమణ సందర్భంగా అక్కయ్య ఏర్పాటు చేయించిన రేడియో మహిళా సంస్థలు విరాళాలు సేకరించి ఇవ్వడం ఓ గొప్ప కార్యక్రమం.

స్వంత లాభం కొంత మానుకు
పొరుగువాడికి తోడుపడవోయ్

అన్నాడు గురజాడ. బాలానందం కార్యక్రమాలు పెరగడంతో, నిధులు చాలకపోవడంతో తమ నివాసంగా వున్న భవనాన్ని అక్కయ్యగారు బాలానందానికే ధారాదత్తంచేసి అద్దె ఇంటికి మారిపోయారు. అన్నయ్యతో ఓ పది నిమిషాలు చర్చించి అక్కయ్యగారు ఆ నిర్ణయం తీసుకున్నారు. **ఆస్తులను స్వంతానికి వృద్ధి చేసుకోవాలని చూసే వ్యక్తులున్న కాలంలో-అక్కయ్యగారు ఆ పని చేయడం ఆమె వ్యక్తిత్వానికి, త్యాగనిరతికి తార్కాణం. ఇప్పుడు బాలానంద సంఘ భవనం వారి త్యాగనిరతికి దాఖలాగా వర్థిల్లుతూ వుంది.**

ప్రతి జిల్లాలోనూ బాలల సాంస్కృతిక కేంద్రం వుండాలన్న వారి ఆశయాల మేరకే మర్రి చెన్నారెడ్డిగారు ముఖ్యమంత్రిగా వుండగా రాష్ట్రంలో జవహర్ బాలభవన్ వచ్చింది. అలాగే శ్రీ మండలి వెంకటకృష్ణారావుగారు విద్యా మంత్రిగా వుండగా అక్కయ్యగారు తన మనసులోని మాటను విశదపరచిన స్ఫూర్తితోనే-బాలల అకాడమీ స్థాపన జరిగిందని చెప్పవచ్చు.

1969లో ఆకాశవాణినుండి అక్కయ్య న్యాయపతి కామేశ్వరిగారు పదవీ విరమణ చెందారు. 1977లో హైద్రాబాద్‌లో బాలల మహాసభలు వైభవంగా జరిగిన తరువాత ఆవిడ ఆరోగ్యం కొంత మందగించడం మొదలైంది. కానీ ఏదో చేయాలన్న నిరంతన తపన, పట్టుదల ఆవిడలో వుండేవి. పిల్లలకోసం, మహిళలకోసం నిస్వార్థంగా, నిజాయితీగా సంస్థలు పనిచేయాలనీ, వారి వికాసానికై కార్యక్రమాలు జరుగుతూండా లనీ, సంఘటిత కృషిని అంత అలవరుచుకున్నప్పుడే జీవనవికాసం సాధ్యమవుతుందనీ విశ్వసించిన వారావిడ. బాలానంద సంఘం అంటే నిరంతర చైతన్యశీలమైన ఉద్యమమే గానీ నాలుగ్గోడల భవనం కాదనే వారావిడ. సంఘాలు ఏ ఆశయాలతో, ఎలా నడవాలో చేసి చూపించిన ధీమణి తాను.

అన్నయ్య అక్కయ్య ఒకరికోసం ఒకరు పుట్టారా అనేట్లుగా అందరి హృదయాలలో నిలిచినవారు. ఒకరా! ఇద్దరా!...వారితో అనుబంధం తెలుగు నేల నాలుగు చెరగులా ఎందరెందరిదో...! 1945 ఆగస్టు 15న 'బాల' పత్రిక వారిద్దరి కృషితో మొదలై 1960 వరకూ నిరాటంకంగా సాగి ఆగి బాలల అకాడమీ ఏర్పడ్డాక 1977లో తిరిగిమొదలైనా-ఎన్ని ఒడిదుడుకులతో పడుతూ లేస్తూ 1983లో నిలిచిపోయింది. కానీ బాలానంద సంఘం నిరాటంకంగా నేటికీ సాగుతూ వుంది అంటే అక్కయ్యగారి ముందుచూపే కారణం. ఆవిడ వ్యక్తిత్వం గొప్పది. "సాధారణంగా దంపతులలో ఒకరికి దాతృత్వగుణం వుంటే రెండో వారికి దాచే గుణం ఉంటుంది. వీరిద్దరూ దాతృత్వగుణం కలవారే గానీ దాచే గుణం కలవారు కాదు" అని సూరిబాబు గారన్న మాట నిజం. అక్కయ్య దాతృత్వంవల్ల సంఘంలో గొప్ప హోదాలకు ఎదిగిన వారే దానికి సాక్ష్యం. అక్కయ్య 'బాలానందం' సినిమా నిర్మాణంలో అన్నయ్యగారికి సహనిర్మాతగా చేశారు. హెచ్.యం.వి. కంపెనీ ద్వారా పిల్లలకోసం పాటలు వెలువరించారు (1952) దూరదర్శన్‌లోనూ విద్యా విషయక కార్యక్రమాలు సమర్పించారు. అనేక మహిళమండలులూ, రాష్ట్ర ప్రభుత్వం ఆవిడను ఘనంగా సత్కరించినా పొగడ్తలతో పొంగిపోయి రవ్వంతయినా అహంకరించని లక్షణం ఆవిడది. తమ 72వ ఏట 1980లో రేడియో అక్కయ్య న్యాయపతి కామేశ్వరి అస్తమించారు.

వ్యక్తులు ఉద్యమాలకు మారుపేరు కావటం అరుదైన విషయమే. బాలానంద మహోద్యమానికి అన్నయ్య వెంట అక్కయ్య అలాంటి ప్రేరక నామం.

ఆంధ్రప్రదేశ్ బాలల అకాడమీ న్యాయపతి కామేశ్వరిగారు

రచనలను 'భోగిపళ్లు' పేరిట 1981లో సంకలనం చేసింది. "పిల్లల కోసం మృదుమధురమైన రచనలు చేయడమే కాదు. వాటిని పిల్లలకు నేర్పి ప్రదర్శింపజేసి వారిని కళాస్వరూపులుగా మలచిన మహాశిల్పి ఆమె" అని నాటి రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమ శాఖా మంత్రి విజయలక్ష్మీదేవి ప్రశంసిస్తూ-"ఆమె రచనలు పరిశీలించినట్లయితే, బాలల యెడ ఆమెకుగల ఆప్యాయత, అనురాగం ప్రతి అక్షరంలోనూ కన్పిస్తుంది. పిల్లలలో పిల్లలాగా-అక్కలాగా కూడా సాహిత్యంలో యెడనెడ ఆమె సాక్షాత్కరిస్తుంది" అన్నారు.

అక్కయ్య కేవలం ఒక వ్యక్తి మాత్రమే కాదు; ఆమె ఒక మహాసంస్థ. ఆమె అస్తమయంతో ఏర్పడిన లోటు తీరుస్తూ, ఆ మహాసంస్థను మరల వ్యవస్థీకరించటానికి అందరూ ముందుకు రావాలి అన్నది కామేశ్వరి పేరునే తానూ దాల్చిన 'పాప' అక్కయ్య అన్నయ్యలకు ఆత్మీయుడైన "మలపాక" ఆశయం. అక్కయ్య సంస్మరణకు ఈ శతజయంతి సందర్భంగా జరుగుతున్న కృషి, ఆమె ఆశయదీప్తిని కొనసాగించడానికి ఏర్పరిస్తున్న ఉదాత్త కృషియే. అక్కయ్య పాటలు, కథలు, నాటికలు, ఇతర రచనలు ఈ తరం పిల్లలకు అందించగలిగితే, అక్షరరూపందాల్చిన ఆ రచనలు-మెదళ్లకు, హృదయాలకు కదలికలు కలిగించి, విలువలతో కూడిన జీవనవికాసం మార్గం పునరుజ్జీవనం చెందగలదని ఆకాంక్ష.

**అక్కయ్యకు అస్తమయం లేదు**
**బాలప్రపంచం ఉన్నంతకాలం**
**బాలసాహిత్య భావనాప్రపంచం విస్తరిస్తున్నంతకాలం-**
**తరతరాలుకూ తలుపుల్లో ఉదయిస్తూనే వుండే,**
**పలకరిస్తూనే వుండగల రేడియో అక్కయ్య,**
**న్యాయపతి కామేశ్వరి-**
**బాలానంద ఉద్యమ ప్రవాహశీలమైన గంగాఝరి** *

## మీకు తెలుసా...?

* అన్నయ్య-అక్కయ్యని 'కనసీ" అని పిలిచేవారు. అలా ఎందుకు పిలిచేవారో ఎవ్వరికీ తెలియదు. ఎవ్వరైనా అడిగినా ఇద్దరూ నవ్వేసి మాట మార్చేసేవారు. ఆ రహస్యం వారితోనే ఉండిపోయింది.

* విజయనగరం మహారాజా కాలేజిలో ఆడపిల్లలకు ప్రవేశం కల్పించగానే అందులో చేరి పట్టభద్రురాలైన మొట్టమొదటి మహిళ అక్కయ్యగారే.

* అన్నయ్య అక్కయ్య B.A. లో Class mates వారి పరిచయం అలాగే కొనసాగి చదువు పూర్తికాగానే వివాహానికి దారి తీసింది.

* ప్రేమవివాహాలు తప్పగా భావించే ఆ రోజుల్లో 1935లో కొద్దిమంది స్నేహితుల సమక్షంలో నూజివీడులో వారిద్దరూ వివాహం చేసుకున్నారు.

* వారు చేసిన రచనలలో చాలా భాగం తెల్లవారు జామున రాసినవే. వారిద్దరూ కలిసి ప్రణాళికలు రూపొందించుకున్న సమయమూ అదే.

* ఒకరి రచనలో ఇంకొకరు మార్పులు చేర్పులూ చేసుకునేవారు.

* రేడియో ప్రోగ్రాముల షెడ్యూలు వేసే సమయంలో అక్కయ్యగారు విషయం ఎంతో ముందుగానే ఆలోచించి దానికి పేరు పెట్టేవారు. అన్నయ్యగారు దానికి పూర్తి విరుద్ధం. పేరు ముందు రాసి మర్నాడు రికార్డింగ్ అంటే దాని గురించి ఆలోచించేవారు.

* ఆడవారు మొగవారితో మాట్లాడకూడదు అన్న పద్ధతి ఉండే ఆ రోజుల్లో కూడా అక్కయ్యగారు ఆడా మగా తేడా లేకుండా అందరితో ఒక్కలాగే మాట్లాడేవారు. ఆడా మగా అన్న తేడా ఉండకూడదని ఆవిడ ఎప్పుడూ అంటూ ఉండేవారు. అదే బాలానందం పిల్లలందరికీ నేర్పించారు.

* ఆంధ్ర బాలానందం సంఘం తొలి కార్యవర్గం ఏర్పడినప్పుడు అక్కయ్యగారు మొట్టమొదటి అధ్యక్షురాలు.

* అక్కయ్యది ఎడమ చెయ్యి వాటం. అన్ని పనులూ, ఆఖరున బొట్టు పెట్టుకోవడం కూడా ఎడమ చెయ్యితోనే చేసేవారు.

* అన్నయ్య easy chair లో కూర్చుని ఒక బల్లముందు పెట్టుకుని scripts, పాటలు, నాటికలు రాసేవారు. అయితే అక్కయ్య చాప వేసుకుని ఏటవాలుగా ఉన్న చిన్న బల్ల (ఆవిడ ఎత్తుకి సరిపోయినట్లు special గా చేయించుకునేవారు) ముందు పెట్టుకుని రాసుకునేవారు. ఇద్దరికీ డెస్కు దగ్గర రాసుకునే అలవాటు ఉండేది కాదు. *

# స్ఫూర్తిప్రదాత 'రేడియో అక్కయ్య' శ్రీమతి న్యాయపతి కామేశ్వరి గారు

**శ్రీమతి కె. సుగుణమణి**

"కొందరు గొప్పగానే పుడతారు-కొందరు గొప్పతనం సాధిస్తారు"

రేడియో అక్కయ్య రెండవ కోవకు చెందినవారు. అది ఎలాగో అక్కయ్య గారి జీవిత చరిత్ర చదివితే తెలుస్తుంది! అక్కయ్యగారి జన్మస్థలం విజయనగరం వారి తల్లిదండ్రులు శ్రీమతి పేరి సత్యలక్ష్మమ్మ, శ్రీరామమూర్తిగారు. ఆ రోజుల్లో స్త్రీలకు ప్రత్యేక కాలేజీలు లేకపోవటం వల్ల అక్కయ్యగారు విజయనగరం వెళ్ళి అక్కడ మహారాజా వారి కళాశాలలో చదువుకున్నారు. అక్కడే శ్రీన్యాయపతి రాఘవరావుగారు అంటే 'రేడియో అన్నయ్య' గారితో పరిచయం అయింది.

1934 సం॥లో వారిద్దరు వివాహం చేసుకున్నారు. ఆ దంపతులు 1936 సం॥లో మద్రాసు వచ్చి 'హిందూ పత్రిక సంపాదక శాఖలో అన్నయ్యగారు, నేషనల్ గరల్సు హైస్కూలులో టీచరుగా కామేశ్వరిగారు స్థిరపడ్డారు.

సరిగ్గా ఆ రోజులలోనే మన దేశంలో రేడియో ప్రసారాలు ప్రారంభించారు. పిల్లల కార్యక్రమాలు శ్రీమతి దుర్గాబాయిగారు నిర్వహించేవారు. 1939లో అనుకోని రీతిలో రాఘవరావు దంపతులను ఆ పదవి వరించింది. అది మొదలు ఆ దంపతులు వినోదం ద్వారా చిన్నారులలో విజ్ఞానాన్ని కూడా జోడించి పిల్లల వ్యక్తిత్వ వికాసానికి దోహదం చేసే కృషిని ప్రారంభించారు. బాలలను ఆదర్శపౌరులుగా తీర్చిదిద్దే ఎన్నెన్నో కార్యక్రమాలకు రూపకల్పన చేసి పిల్లలలో 'జిజ్ఞాస'ను పెంచేవారు. వారు అందించే కార్యక్రమాలు పిల్లలకే కాదు పెద్దలకు కూడ స్ఫూర్తిదాయకంగా ఉండేవి. అసలు పేర్లు మరుగునపడి 'రేడియో అన్నయ్య-అక్కయ్యలు'గా అందరి హృదయాలలోను స్థిరపడిపోయారు. ఆకర్షణీయమైన చక్కని కార్యక్రమాలు నిర్వహించి ఆ దంపతులు గొప్ప పేరు, ప్రతిష్టలు సంపాదించుకున్నారు.

ఆ రోజుల్లో నేను-భూషణంగారు ఢిల్లీ పూసా కాలేజీలో వుండేవాళ్ళం. రెండవ ప్రపంచ యుద్ధం జరుగుతున్న రోజులు. మా కాలనీ స్త్రీలంతా స్వెట్టర్లు అల్లి, డబ్బు వసూలు చేసి ప్రభుత్వానికి అందజేసేవాళ్ళం. నా మొదటి రేడియో ప్రసంగం తెలుగులో ఢిల్లీ నుండే ప్రసారమయింది. ఇంతలో మాకు మద్రాసు బదిలీ అయింది. అప్పటికి దుర్గాబాయిగారు 'ఆంధ్రమహిళ సభ'ను ప్రారంభించి 'ఆంధ్రమహిళ' అనే మాసపత్రిక కూడ నిర్వహిస్తున్నారు. అప్పటికే నేను 'గృహలక్ష్మి' 'భారతి' వగైరా పత్రికలకు వ్యాసాలు వ్రాసేదాన్ని. ఆ అనుభవంతో దుర్గాబాయిగారిని కలుసుకుని వారి 'ఆంధ్రమహిళ'కు నా సేవలు ఉచితంగా అందజేయడానికి అవకాశం యివ్వమని కోరాను. ఆనాటి నుండి (1943 సం.) ఆంధ్రమహిళా సభతో ఈనాటి వరకు నా అనుబంధం పెనవేసుకుంది. మహిళా సభ కార్యక్రమాలు స్త్రీల కార్యక్రమాలలో తెలియపరచటానికి రేడియోకి వెళ్ళేదానిని. అలా అన్నయ్య-అక్కయ్య గార్లతో పరిచయం ఏర్పడింది.

ఇంతలో దేశంలో ఎన్నో మార్పులు వచ్చాయి. శ్రీమతి దుర్గాబాయమ్మగారు ఢిల్లీకి పార్లమెంటు మెంబరుగా వెళ్ళవలసి వచ్చి, వెళ్ళటం జరిగింది.

అలాగే అన్నయ్య-అక్కయ్యగారు పిల్లలకు రేడియో కార్యక్రమాలు చేయటమే కాకుండా ప్రతి రోజు తీరిక సమయాలలో, సెలవులలో కలుసుకుని సామూహికంగా కార్యక్రమాలు చేసుకుందుకు 'బాలానందసంఘం' స్థాపించిన ఘనత ఈ దంపతులకే దక్కింది. ఆనాడు మద్రాసులో వున్న తెలుగు బాలల సమగ్రాభివృద్ధికి దోహదపడింది. 'అన్నయ్య-అక్కయ్య'గార్లు పిల్లల సమగ్రాభివృద్ధికి చేస్తున్న కృషికి ఆ బాలగోపాలం వేనోళ్ళ పొగిడేవారు. మనకు పూర్తి స్వరాజ్యం వచ్చిన తర్వాత దుర్గాబాయమ్మగారిని సెంట్రల్ సోషల్ వెల్ఫేర్ అసోసియేషన్‌కి ఛైర్మన్‌గా నియమించారు. ఆమె 'స్త్రీ-శిశు' సంక్షేమంలో పిల్లల సమగ్రాభివృద్ధికి 'అన్నయ్య-అక్కయ్య' చేస్తున్న అవిరళ కృషికి ఎంతగానో ఆనందించి 'బాలానంద సంఘా'నికి గ్రాంటు మంజూరు చేశారు. దానితో 'బాలానంద సంఘం' ద్విగుణీకృత ఉత్సాహంతో కృషి చేసి మంచి పేరు ప్రఖ్యాతులు సంపాదించారు.

మహాత్మాగాంధీ దేశానికి పట్టుగొమ్మలు 'గ్రామాలు' అన్నాడు కాబట్టి, గ్రామాలకు వెళ్ళి అక్కడ "స్త్రీ-శిశు' సంక్షేమానికి కృషి జరగాలని దుర్గాబాయమ్మగారు ప్రతి జిల్లాలో ఒక 'సలహా సంఘాన్ని' ఏర్పాటు చేసి ఒక ప్రాజెక్టు నిర్వహించాలని నిర్ణయించారు. ఆ ప్రాజెక్టుకు మద్రాసులో అక్కయ్యగారిని కన్వీనరుగా నియమించారు. ఆ కమిటీలో నన్ను ఒక మెంబరుగా తీసుకున్నారు. అందువల్ల నాకు అక్కయ్యగారితో మరీ సన్నిహితంగా సేవ చేసే అవకాశం లభించింది. మేమంతా మారుమూల కుగ్రామాలకు, ఏ వసతులు లేని 'ఇరకం' లాంటి చిన్న ద్వీపాలకు వెళ్ళి అక్కడ ప్రసూతి కేంద్రాలు, బాల్వాడీలు వగైరా నెలకొల్పటానికి పడిన కష్టాలు యిన్నీ అన్నీ కావు. ఆ గ్రామాలు చేరటానికే పడవల్లోను, చేలగట్లమ్మట బురద, బాడి,

ముళ్లపొదలలోను పడుతూ, లేస్తూ వెళ్ళేవాళ్ళం. ఆ కష్టాలు తలుచుకుని అక్కయ్యగారు, నేను నవ్వుకునే వాళ్ళం. మా సేవారంగంలో యీ ప్రాజెక్టు నిర్వహణ ఒక అపూర్వ ఘట్టం.

ఇంతలో మనకు 1956 సం.లో 'ఆంధ్రప్రదేశ్' రాష్ట్రం ఏర్పడింది. అన్నయ్యగారు మద్రాసు 'బాలానందసంఘం' విడిచిపెట్టి హైదరాబాదు వచ్చేశారు. హైదరాబాదు రేడియో కేంద్రంలో అన్నయ్యగారు పిల్లల కార్యక్రమాలు, అక్కయ్యగారు మహిళా కార్యక్రమాలకు నియమితులయ్యారు. ఎప్పటిలాగే అన్నయ్యగారు వారి స్వగృహంలోనే 'బాలానంద సంఘం' ప్రారంభించారు. శ్రీమతి దుర్గాబాయిగారిచే ప్రారంభోత్సవం చేయించారు.

ఆనాటి ముఖ్యమంత్రి నీలం సంజీవరెడ్డిగారు 'ఆంధ్ర మహిళాసభ' శాఖ హైదరాబాదులో కూడ ప్రారంభించాలని శ్రీమతి దుర్గాబాయిగారిని కోరటంతో 1958 సం॥లో మహిళా సభ శ్రీ బాబురాజేంద్రప్రసాదుగారు జ్యోతిని వెలిగించి ప్రారంభించారు. ఆనాటి నుండి నేను కూడ హైదరాబాదులో స్థిరపడటం జరిగింది.

తిరిగి అక్కయ్య-అన్నయ్యగారితో నా బాంధవ్యం మొదలయింది. నన్ను బాలానంద సంఘానికి వైస్-ప్రెసిడెంట్‌గా తీసుకున్నారు. ప్రతి రోజూ సాయంకాలం అక్కయ్యగారితో సంప్రదిస్తూ 'బాలానందసంఘం' బాగోగులు గురించి, అభివృద్ధి పథకాల గురించి చర్చించేవాళ్ళం. ఉదయం నుండి రాత్రి వరకు 'నిత్యకళ్యాణం-పచ్చతోరణం'గా పిల్లలతో కళకళలాడుతూ వుండేది.

అయితే పిల్లల కార్యక్రమాలు చేయడానికి ఒక స్టేజి, మంచి అందంగా వుండే హాలు కావాలి కదా? అవి కట్టించాలంటే డబ్బు కావాలి. అన్నయ్యగారు ఎవరినీ డబ్బు అడగటానికి యిష్టపడేవారు కారు. అందువల్ల అక్కయ్యగారు, నేను కొంతమంది దాతలను కలుసుకుని వారి సహాయంతో యిప్పుడున్న హాలు నిర్మించగలిగాము. అందులోనే యీనాటికీ ఎన్నెన్నో కార్యక్రమాలు జరుపుతున్నాము. ఎందరో పెద్దలు విచ్చేసి బాలబాలికలను ఆశీర్వదించడం జరుగుతుంది. అన్నయ్యగారి 'శతజయంతి' ఉత్సవాలు కూడ యిక్కడే ప్రారంభించాము. దిగ్విజయంగా జరిపించగలిగాము.

మద్రాసులో మాదిరిగానే యిక్కడ కూడ హైదరాబాదు రేడియో వారు అన్నయ్యగారు 'పిల్లల కార్యక్రమాలు, అక్కయ్యగారు మహిళల కార్యక్రమాలు నిర్వహించడానికి తీసుకున్నారు. అక్కయ్యగారు పిల్లల కార్యక్రమాలలో అన్నయ్యగారికి తోడ్పడుతూ, సహకరిస్తూ పిల్లలతో ఎన్నెన్నో కార్యక్రమాలు పెద్దలను కూడ ఆకట్టుకునే విధంగా చేయించే వారు. మహిళల విషయంలో చాల దూరదృష్టితో ఊహించని విధంగా కార్యక్రమాలు ప్రారంభించారు. మహాత్ముడు ఆశించింది, ప్రోత్సహించింది గ్రామసీమల అభివృద్ధి. గ్రామాలే దేశానికి పట్టుగొమ్మలు అనేవాడు. అందుచేత గ్రామీణ స్త్రీల కోసం కొన్ని ప్రత్యేక కార్యక్రమాలు రూపొందించి, నిర్మాణాత్మక అభివృద్ధి గ్రామాలలో రావాలని కలలు కనేవారు. అందుకు ఒక సలహా సంఘాన్ని ఏర్పాటు చేసి అందులో నన్ను కూడ మెంబరుగా వేశారు. ఈ శ్రమ అంతా ఎందుకంటే బాలలు చక్కటి ఆదర్శ పౌరులు కావాలంటే ప్రథమ గురువులు తల్లులే కదా. కాబట్టి గ్రామీణ స్త్రీలలో చైతన్యం తీసుకురావాలి. అందుకు Federation of Radio Mahila Mandals (A.I.R.) అని మన జంట నగరాలలో, కొన్ని గ్రామాలలోను షుమారు 50 మహిళా సంఘాలు ప్రారంభించారు. దారి, డొంక లేని కుగ్రామాలకు కూడ మేమంతా పోయి కార్యక్రమాలు చేసి స్త్రీలలో చైతన్యం తీసుకురావడానికి ప్రయత్నించేవాళ్ళం.

ఆ రోజుల్లో రేడియో కార్యక్రమాలు పండితులు, కవులు, గాయకులు, వైజ్ఞానికులకో తప్ప సామాన్యులకు అందుబాటులో లేని 'గగనకుసుమం' అని ప్రజల అభిప్రాయం. చక్కగా పాడగల, నటించగల, చెప్పగల సామర్థ్యం వుండీ 'అవకాశం' చిక్కక రేడియో దృక్పథంలోకి రాకుండా మరుగున పడిన 'మాణిక్యాల' మాదిరి వుండిపోయారు. ఈ విషయం అనుభవం వల్ల గ్రహించిన 'అక్కయ్య'గారు మహిళా సంఘాల మెంబర్లు రేడియో కార్యక్రమాలు వినటమే కాకుండా, వారి వారి అభిప్రాయాలు, అభివృద్ధికి సూచనలు అందజేస్తూ ఉండాలన్నారు. కొంతమంది ఉత్సాహంతో ముందుకు వచ్చి రేడియో 'మణిమంజరి' 'కదంబ' కార్యక్రమాలలో 'రంగవల్లి' కార్యక్రమాలలో, రేడియో వారోత్సవాలలో, యింకా స్టేజి కార్యక్రమాలలో స్వయంగా పాల్గొని రమ్యంగా నటించి ప్రేక్షకుల యొక్క, రేడియో శ్రోతల యొక్క ప్రశంసల నందుకునేవారు. పండుగలు, వ్రతాలు వగైరా వచ్చినప్పుడు మెంబర్లే కార్యక్రమాలు తయారు చేసుకుని రేడియోలో ప్రసారం చేసేవారు. ఇవేకాకుండా అక్కయ్యగారు 'విజ్ఞాన విహార యాత్రలు' అని ఏర్పాటు చేసి 'నాగార్జునసాగర్' చూపటానికి 200 మంది మెంబర్లను తీసుకు వెళ్ళారు. అక్కడ శ్రీమతి మాసుమాబేగంగారి అధ్యక్షతలో సభ ఏర్పాటు చేసి మా కార్యక్రమాల గురించి వివరించాము. ఆమె చాల ఆనందించి గ్రామీణ స్త్రీలకు అక్కయ్యగారు చేస్తున్న కృషిని మెచ్చుకున్నారు. అలాగే మరోసారి 'కిద్వాయ్ కాటేజి'కి వెళ్లాము. అక్కడ సుమారు 300 మంది స్త్రీలు పాల్గొన్నారు. ఎన్నో చిత్రవిచిత్ర కదంబ కార్యక్రమాలు జరుపుకున్నాము. శ్రీమతి





కృష్ణవేణి సంజీవయ్యగారు అధ్యక్షత వహించారు. బహుమతులు పంచి పెట్టారు.

అక్కయ్యగారు ఏర్పాటు చేసిన మరో చిత్రాతిచిత్రమైన కార్యక్రమం ఏమిటంటే ఎందరో సామాన్యులకు అందుబాటులో లేని 'విమానయాత్ర' ఏర్పాటు చేసి విమానం పట్టగలిగిన అంతమందిని తీసుకుని వెళ్ళి హైదరాబాదు, సికిందరాబాదు నగరాల మీద ఆకాశ విహారం చేయించి నూతన అనుభవాన్ని సంపాదించే అవకాశాన్ని కల్పించారు. ఈ కార్యక్రమాలన్నీ రికార్డు చేసి, రేడియో ద్వారా ప్రసారం చేసేవారు. ఈ కార్యక్రమాలన్నీ ప్రసారం చేయుదానికి శ్రీమతి శారద శ్రీనివాసన్, శ్రీమతి రత్నప్రసాద్‌వంటి రేడియో సిబ్బంది మాతో చాల సహకరించేవారు.

ఈ మాదిరి వినోద కార్యక్రమాలే కాకుండా, విజ్ఞానదాయకమైన సభలు, సమావేశాలు కూడ జరిపించేవారు. ఒకసారి Women's Programmes Chief Producer శ్రీమతి కుసుమవతి దేశ్‌పాండేగారు హైదరాబాదు సందర్శించినపుడు వారికి మా కార్యక్రమాలన్నీ వివరించాము. ఆమె యీ నూతన ప్రక్రియ గురించి తెలుసుకుని చాల ఆనందించారు. మరోసారి శ్రీమతి దుర్గాబాయిగారు కూడ ప్రశంసించారు. ఇదే మాదిరి గ్రామాల్లో కూడ రేడియో కేంద్రాలు స్థాపించమని సలహా యిచ్చారు. ఈ కార్యక్రమాలవల్ల అన్ని అంతస్థులవారు ఆనందం-వినోదం విజ్ఞానం సముపార్జించుకుంటూ, ఏకకుటుంబంలాగ, సాముదాయకంగా, సమైక్యతాభావంతో దేశపురోభివృద్ధికి పాటుపడుతూ, మరెన్నో నూతన కార్యక్రమాలు చేపట్ట దలిచాము.

ఇంతలో కలలో కూడా ఊహించని రీతిలో చైనా వారు భారతభూమిపై విరుచుకుపడ్డారు. ఆసేతుహిమాచలం భుజంగంలాగ పడగలెత్తింది. దానితో లేచింది మహిళాలోకం! ఈ క్లిష్ట సమయంలో తన కర్తవ్యాన్ని నెరవేర్చాలనుకుంది. ధన-కనక-వస్తు-వాహనాలే కాకుండా ఏ త్యాగాన్నైనా చేయుదానికి సిద్ధంగా వున్నామని ప్రపంచానికి చాటి చెప్పింది! కార్యక్రమాలన్నీ దేశరక్షణకు, అంతిమ విజయం సాధించదానికి అంకితం చేసేము!

విరాళాలు సేకరించడం, బంగారుబొండ్లు కొనడం, ఊలుతో స్వెట్టర్లు అల్లడం, ఇంటిలో పొదుపు, వంటలో పొదుపు, పెరటిలో కాయగూరల పెంపకం, ప్రథమ చికిత్స చేయుదానికి శిక్షణ పొందడం, వగైరా దేశ రక్షణ కార్యక్రమాలలో నిమగ్నమైయ్యాం. విజ్ఞానం, వినోదం అందించదానికి అక్కయ్యగారు ప్రారంభించిన 'రేడియో మహిళా సంస్థలు' యిలా విశాల దృక్పథంతో సేవలు అందించి వారి దేశభక్తిని, త్యాగ నిరతిని చాటుకున్నారు. వారు సేకరించిన విరాళాలు 'దేశరక్షణ నిధి'కి 3,4, సమావేశాలు ఏర్పాటుచేసి ప్రభుత్వానికి అందజేశారు.

శ్రీమతి ఇందిరాగాంధీగారు 1965 సం॥లో Information & Broadcasting Minister గా మన హైదరాబాదు విచ్చేసినప్పుడు రేడియో మహిళా సమాఖ్య తరుపున శ్రీమతి పొన్నమ్మ తాను పిళ్ళేగారి అధ్యక్షతను స్త్రీల సమావేశం 'యువతీమండలి'లో ఏర్పాటు చేసి ఘనంగా సన్మానించటం కూడ జరిగింది. శ్రీమతి ఇందిరాగాంధీ గారు మా కృషికి చాల ఆనందించి అనేక అమూల్య సలహాలు యిచ్చి ప్రోత్సహించారు. అలాగే శ్రీమతి దుర్గాబాయిగారు (Central Social Welfare Board Chairman) వచ్చినప్పుడు మేము చేస్తున్న కార్యక్రమాల గురించి వివరించినప్పుడు ఆమె కూడ ఎంతో ప్రోత్సహించారు.

అలాగే మరోసారి Broadcasting Minister మిస్. మసానీగారు హైదరాబాదు వచ్చినప్పుడు వారిని కూడ సన్మానించి మా కార్యక్రమాల గురించి తెలియజేశాము. ఇక్కడ ముఖ్యంగా చెప్పవలసింది మహిళా సంఘాలు ఏ కార్యక్రమాలు చేసినా A.I.R. హైదరాబాదువారు పూర్తి సహాయ, సహకారాలు అందజేసేవారు.

ఈ విధంగా అక్కయ్యగారు 1969 సం॥లో పదవీ విరమణ చేసేవరకు అటు స్త్రీల కోసం, ఇటు పిల్లల సర్వతోముఖ అభివృద్ధికి అవిరళ కృషి చేశారు. రేడియో మహిళా సమాఖ్యవారు 'ఆంధ్ర మహిళా సభలో' సన్మానసభ ఏర్పాటు చేసుకుని అక్కయ్య-అన్నయ్యలను ఘనంగా సన్మానించారు. ఆ సందర్భంలో అక్కయ్య ప్రతీ స్త్రీ కూడా ఒక క్రమబద్ధమైన జీవితాన్ని అలవరచుకుని బిడ్డలను క్రమశిక్షణలో పెంచి, ఆదర్శపౌరులుగా, దేశ గర్వము దీప్తి జెందగ - దేశ చరితము తేజరిల్లగ ధీరులు-వీరులుగా తయారు చేయాలని ఉద్బోధించారు.

ఈనాటికి అక్కయ్యగారు స్థాపించిన మహిళా సంఘాలు వారి కృషిని కొనసాగిస్తూనే వున్నాయి.

ఇలా అక్కయ్యగారు 'అన్నయ్య'గారి అర్ధాంగిగా తల్లి-బిడ్డల సేవలో చేదోడు, వాదోడుగా వుండటమే కాకుండా భావితరాల వారికి 'మార్గదర్శకులు'గా నిలిచారు. ఆ దంపతులు 'చిరస్మరణీయులు'!

వారితో కలిసి ఉడుతాభక్తితో సేవ చేయటం నా అదృష్టంగా భావిస్తున్నాను!

*







ఛక ఛక సర్కం చూడాలి సర్కం
చెంగున దూకే చక్కని సర్కం
ఏవవే సర్కం భళారె సర్కం
ఏరుసుతత్త్రేటి బంగరు సర్కం
అన్నయ్య గారి అద్భుత సర్కం
పంచకళ్యాణి సర్కం
అల్లరి సర్కం ఎల్లరి సర్కం
పిల్లు పికరు సుల్లం
ఆగడం తెలీని ఆ సుల్లానికి
అక్కయ్య గారి కళ్ళెం!
గులాబి పువ్వుల గొళ్ళెం!
మగడు తరకల గులాబి రేకలు
గిల్లి గిచ్చి కితకిత పెట్టే
సన్నా సన్నని గులాబి ముల్లులు
పిల్లల నవ్వుల పన్నీట జల్లులు
అన్నయ్యగారూ అక్కయ్యగారూ
ఎక్కు పెట్టిన నవ్వుల విల్లులు
ఎన్నో ఎన్నో ఎన్నో రంగి రంగుల
ఏమహాహా! హరివిల్లులు!

— బా. రమణ

# అమ్మను మరిపించిన అక్కయ్య

**G. Balakrishna Rao (Master Kundu)**

I feel so great and humble that I am able to go on record to express how much value and gratitude I have in my heart for Akkayya.

Akkayya and Annayya never expected any kind of expression of appreciation from anyone for whatever they have done. That is because they did everything for everyone for their own satisfaction The only thing they expected from others, perhaps was the selfless service voluntarily for the cause of children. That is why they have gone unnoticed by any government for giving any rewards or awards. Akkayya and Annayya never bothered about it.

My feelings about Akkayya are preserved in my heart only as precious memories and needed no mention in any record. But, anyway, when Balanandam is celebrating her centenary celebrations, I thought it is the correct forum to write about her so that whoever reads this article can understand how great and kind hearted she was with high moral values.

Our father ( a doctor) died in 1946 leaving our mother to the mercy of God to take care of all her 7 children. The eldest amongst us was 16 and the youngest was 2 years 9 months. All those who used to flock around our father to take his help when he was alive, distanced themselves with us after his death. Our mother with all of us shifted to Vizianagaram for survival hoping for at least some little help from our relatives there. However, even there she started struggling very hard to bring us all up as she did not get any kind of help worth mentioning. Our poverty at that time was such that she could not even pay for proper medical treatment to one of ailing sisters who died in the process. God only knows how many days our mother had starved by distributing all available food for the remaining children (all of us).

It was at that stage my maternal uncle and aunt (Annayya & Akkayya) noticed our pitiable condition and made us to shift to Chennai (then Madras) to take us under their umbrella. They themselves were just struggling financially then. Initially they have asked our eldest brother to shift to Chennai, gave him an opportunity to learn and work in their Bala Magazine. A little later, in 1948 they made our mother also to shift with rest of us. Was there any need for them to do so as they were having a quiet and normal life with what ever little they were earning and with lot of activities around them to keep them busy? But for Akkayya and Annayya, we would have been on the streets of Vizianagaram.

There is some justification for Annayya to have a soft corner for his youngest sister (our mother) and to extend his helping hand. But where was the need for Akkayya to have such soft corner for her Adapaduchu? On the other hand she could have picked up an argument with Annayya and insisted not to call us and leave us to our own fate or at the most send a little money as financial help. But, this is where Akkayya's nature and kind heart could be judged. In these days can we find any lady with such a humane attitude?

She has not only welcomed all of us into her family, but also continued to show her love and affection to all of us till the end of her life. Some time during 1949 our mother became sick due to T.B. (considered as dreaded disease during those days) due to her stress and strain to bring us up earlier and also due to lack of proper food before we shifted to Chennai. Akkayya and Annayya admitted our mother in the T.B. Sanatorium at Thambaram, Chennai. She could not be saved. Our mother died in March 1951 in the Hospital. Technically all of us have become orphans with no parents to take care of us. But Akkayya took up so much responsibility on her shoulders to take care of all of us and to make us not feel the absence of our mother at any point of time.

Our mother became so emotional for the help of Akkayya and wanted that our bondage should be more firm and secure. Therefore, before her death she expressed her last wish to Akkayya that Sri Suribabu (Akkayya's youngest brother) to be married to our eldest sister Kamala. Akkayya immediately agreed to this proposal and arranged for their marriage in 1950. As our mother was in the Hospital she could not attend the marriage. But Akkayya took the married couple in their wedding clothes minutes after the wedding to the hospital where our mother was sinking and made her to bless them to her full satisfaction. Thereafter our mother breathed her last in March 1951.

Akkayya's kind hearted nature did not end only just by taking care of us. She also found that her own sister's children (Savitri & Lakshmana) were not having proper life and education in their village in Vizag district, and made them also to shift to Chennai. Later in 1954 she also got my eldest brother (Mr. Narasimham) married to Savitri.

She got all of us admitted in schools in different classes, paid our fees, gave us clothing and what not. I still remember Akkayya taking all of us to Luz corner to select and purchase proper clothing and footwear periodically. Whenever she found any of us struggling in any particular subject, she used to sit by our side and give proper tuition.

She developed a lot of attachment towards our youngest sister (Lalitha) who was only 5 years when we shifted to Chennai. One day when Lalitha was playing in Akkayya's room around her, by accident the rod from the mosquito net fell down and its sharp edged nail pierced her head. Akkayya became panicky on seeing the blood oozing and she herself started weeping aloud and started cursing herself as if she was responsible for the accident. I am sure no mother would have felt so touchy and panicky as Akkayya did.

When my brother Ramakrishna ( mammulu) was leaving to Germany in 1963 on a scholarship to specialize in printing technology for 3 years, Akkayya was in tears and uncontrollable. She went on asking him " you are going away to a far off place. Will I see you again my dear? Will I be still alive by the time you return?" It became really difficult for every one to console her. Even my mother would not have cried so much!!!!!!!

Whenever any of us had any problem to be solved, it was Akkayya whom we approached. The simple reason was that we felt that she was our real mother and were very free with her.

All our marriages were performed by Akkayya and Annayya only. Our family grew quite big and they became a banyan tree for all of us. Akkayya was not only close to us but also to all our spouses. None of us had any secrets with Akkayya. She was involved very closely in all matters and did her best to solve our problems. She was truly our real mother. My wife Mrs. Gowri always tells everyone how her hidden talents were discovered by Akkayya and how she was encouraged by her by taking her to All India Radio and made her to participate in programmes etc. and taught her how to develop social contacts. In my house we both always discuss and recapitulate our experiences with Akkayya and Annayya. While I was in service and working at various places all over India, Akkayya was regularly in touch with us through several letters and always enquired about our welfare with lots of concern like any mother.

There was always a competition amongst all of us to get her attention. She always made us feel very special by giving equal attention.

Yet another incident that brings out the greatness of Akkayya was the day rny brother Ramakrishna got married. At the time of "Appagintalu" after the wedding, the whole bride's family were crying and became very emotional. The soft nature of Akkayya couldn't bear to see any one crying. So she herself was in tears. She could understand their worry and also could sense the sorrow of parting with their daughter. She started shouting at my brother who was just watching the whole thing normally telling him " don't stand there watching the scene! Go and assure them that you will keep her happy through out her life. Tell them that she is in safe hands and they have nothing to worry". Saying this she started crying uncontrollably. The bride's family was really stunned. They stopped crying and came upto Akkayya to console her. Later they told every one that they haven't seen such a GODLY WOMAN before and their daughter is lucky to be a part of akkayya's family. True to her words she always treated our wives like her own children. And they were all very close and comfortable with her.

Just 2 months before her death in 1980, my second son had some health problem and we had to admit him in Fever Hospital for medical treatment. My wife and I became so panicky about his health that we could not control our emotions and started sobbing everyday. Akkayya was

already ailing at that time and was not able to move from her bed as she was sinking. At that particular point of time when she was informed about our nervousness, she wrote a letter from her bed to us consoling and giving encouraging words of advice not to lose courage and that our son would be perfectly normal soon. She also spoke to a Doctor known to her and asked him to visit the Hospital to assure us that nothing was wrong with our son. Only a mother would be concerned about her children this way. Certainly Akkayya was our mother. We are all a fortunate lot. Her death followed by Annayya's death made us real orphans. Annayya also could not bear her loss and he lost interest in life, but still continued to keep himself busy with children around him, with Balanandam activities and somehow survived another 3 years. Annayya was actually half dead when Akkayya died.

28 years have passed, but still our experiences with our mother (Akkayya) and, of course, with Annayya are still fresh in our minds.

## పి. కమల

అందరూ ఆప్యాయంగా పిలుచుకునే అక్కయ్యగారితో నాకు ఎన్నో సంబంధాలు ఉన్నాయి. నేను నా 12వ ఏటనే మా తండ్రిగారిని కోల్పోయాను. అప్పటికి మేము 7గురు అక్కా చెల్లెళ్ళు, అన్నదమ్ములం. ఒక రెండేళ్లు మా అమ్మ మమ్మల్ని పోషించడానికి నానాఅవస్థలూ పడింది. ఈ రెండేళ్లలో మాలో ఒకరు మైనస్ అయిపోయారు. అటువంటి దిక్కుతోచని పరిస్థితులలో ఉన్న మమ్మల్ని మా మేనమామ, వారి సతీమణి ఆదుకున్నారు. ఆ మేనమామ అన్నయ్యగారు అత్త వారి సతీమణి అక్కయ్యగారు. ఆ time లో వారు కూడా చాలా మధ్యతరగతి కుటుంబీకులే. అప్పుడు వారు నివసించిన ఇల్లు ఒక చిన్నగది, వంటిల్లు, మేడమీద ఒక చిన్నగది. (ఈ సంచికలో ఆ ఇంటి photo ఉన్నది) మరి వారిరువురు ఏ ధైర్యంతో మా అమ్మను, 6గురి పిల్లల్ని మద్రాసుకి తీసుకెళ్ళారో అర్థం కాని విషయం. అది వాళ్ల దాతృత్వానికి ఒక నిదర్శనం. మేనమామగా అన్నయ్యగారు ముందుకివచ్చినా అక్కయ్యగారు అంగీకరించటం ఒక గొప్ప విషయం. ఇక్కడ ఆశ్చర్యపోవలసిన విషయం ఏమిటంటే అక్కయ్యగారే ముందు చొరవ తీసుకుని అన్నయ్యగారిని తన నిర్ణయానికి ఒప్పించటం. ఆమె జాలి మనస్సుకి ఇంతకన్నా ఉదాహరణ అక్కరలేదు. ఆమెది గొప్ప మనస్సు. ఇక మమ్మలందర్నీ స్కూళ్లలో చేర్పించి, మా ఆలనపాలన చూసి, మంచి బుద్ధులు, అలవాట్లు నేర్పించి తమ సొంత పిల్లలుగా చూసుకున్నారు. మాకు అనుకోకుండా కలిగిన ఈ అదృష్టాన్ని అనుభవించటం మొదలుపెట్టిన కొన్ని నెలలకే మా అమ్మకూడా జబ్బుతో మంచం పట్టింది. అప్పటికి నా వయసు 16 ఏళ్లు. మా అమ్మ ఇంక బ్రతకదని తెలియటంతో, ఆమె అవసానదశలో ఆమెకు కొంతైనా తృప్తిని ఇయ్యాలన్న ఉద్దేశంతో, అక్కయ్యగారు తనే తల్లి అయి పెంచి పెద్దచేసిన తన తమ్ముడికి (శ్రీ సూరిబాబుగారు) నన్నిచ్చి వివాహం జరిపించారు. నన్ను పెంచి, నన్ను కన్యాదానం చేసి నాకు 'తల్లి' అయ్యారు. నా భర్త శ్రీ సూరిబాబుగారిని పెంచిన తల్లి కాబట్టి నాకు 'అత్తగారు' అయ్యారు. నా మేనమామ భార్యగా "అత్త", నా భర్తకు తోబుట్టువుగా "ఆడబడుచు" అయ్యారు. అంతటి మహావ్యక్తితో నేను ఇన్ని సంబంధాలు కలగటం నా అదృష్టం అని చెప్పటానికి గర్విస్తున్నాను.

ఇక అక్కయ్యగారికి ఆడపిల్లలంటే చాలా ఇష్టం. ఆ సరదాలన్ని ఆమె నా మీద తీర్చుకున్నారు. నా పెళ్లి, సీమంతం అన్నీ చాలా grandగా చేసేరు. నాకు మా పాప (కామేశ్వరి) పుట్టినప్పటికి నా వయస్సు 18 ½ సంవత్సరాలు. పాప పుట్టాక జరపవలసిన అన్ని శుభకార్యాలూ ఎంతో శ్రద్ధగా చేసేరు. నా సీమంతం, పాప పుట్టిన తదుపరి జరిగిన అన్ని శుభకార్యాలకీ శ్రీమతి కందా పాపాయమ్మగారు అక్కయ్యగారికి ఎంతో సహకారం అందించారు. ఈ సందర్భంలో ఆమెను తలుచుకోవటం నా విధి. అక్కయ్యగారి పెంపకంలో నాకు అమ్మలేని లోటు అస్సలు కనిపించలేదు. నాకు పుట్టిల్లూ, అత్తగారిల్లు ఒకటే అవటంతో చిన్నతనం ఆనందంగా గడిచింది. ఇక నేను మద్రాసు వచ్చిన కొత్తల్లో అందరిలాగే రేడియో పిల్లల ప్రోగ్రాంల లోనూ, బాలానందం కార్యక్రమాలలోనూ పాల్గొన్నాను. అప్పటి మా batch friends అందరూ ఇప్పటికీ కలుస్తూనే ఉంటాము. వల్లూరి సావిత్రి, శకుంతల, గిడుగు సావిత్రి, పాపాయమ్మ, దువ్వూరి రాధ, కల్పకం, కందా కల్పకం, వావిలికొలను కృష్ణ కుమారి, వింజమూరి లక్ష్మి ఇలా చెప్పాలంటే చాలా మంది. మేము ఎప్పుడు కలుసుకున్నా మా పాతరోజులు తలుచుకుంటూ ఎంతో ఆనందంగా గడుపుతాము. నా పిల్లల, మనవల పెళ్లిళ్లకి కూడా వాళ్లు రావటం నాకెంతో ఆనందం కలిగించింది. ఇంత మంచి జీవితం ప్రసాదించిన అక్కయ్యగారికి నేనెప్పుడూ ఋణపడి ఉంటాను. శ్రీ సూరిబాబుగారు Air Force లో ఉద్యోగరీత్యా మొత్తం India తిరిగేరు. వారితో పాటు నేను. మా పాప నెలల పిల్లగా ఉన్నప్పుడు వారిని France పంపించారు. అప్పుడు నేను మా పాపను తీసుకుని మద్రాసు అక్కయ్యగారి వద్దకు వచ్చాను. వారు తిరిగి రావటానికి సుమారు 9 నెలలు పట్టింది. వారు వచ్చిన వెంటనే నేను పాపను తీసుకుని వెళ్లిపోవటానికి సిద్ధపడ్డాను. 9 నెలలూ పాపతో అలవాటు

అవటంతో అందరూ, ముఖ్యంగా అక్కయ్యగారు చాలా బాధపడ్డారు. అప్పుడు నేను శ్రీ సూరిబాబుగారు ఆలోచించుకుని మా ఇద్దరి ఆనందంకోసం అందర్నీ కష్టపెట్టటం ఇష్టంలేక పాపను వారి వద్ద వదిలిపెట్టి అంబాలా (పంజాబు) నేను వెళ్ళిపోయాను. మొదట్లో పాపని వదిలిపెట్టి ఉండటం కష్టమనిపించేది. అందుకే ప్రతీనెలా 3 రోజులు రైలు ప్రయాణం చేసి పాపదగ్గర 10,15 రోజులుండి తిరిగివెళ్లేదానిని. అంతేకాకుండా అక్కయ్యగారు retire అయ్యే సమయానికి నేను నా సంసారం wind up చేసి వారి దగ్గరకు వచ్చి వారికి సహాయపడ్డాను. అప్పటినుండి బాలానందం కార్యక్రమాలు చూసుకుంటూ నాకు తోచిన సహాయాన్ని వారికి అందించాను. వారి ఆఖరి ఘడియలలో నేను వారి వద్దనే ఉన్నాను. వారుపోయిన తరువాత బాలానందం క్లిష్ట పరిస్థితులలో ఉన్నప్పుడు, వారు స్థాపించి పట్టాల మీద పెట్టిన "బాలానందం బండిని" పట్టాలు తప్పకుండా జాగ్రత్తగా నేను, శ్రీ సూరిబాబుగారు, శ్రీమతి సుగుణమణిగారు, శ్రీమతి పద్మావతిగారు, శ్రీ యన్.వి.అశోక్ వంటి వారి సహకారంతో జాగ్రత్తగా నడిపించి, అక్కయ్యగారి దగ్గర తర్ఫీదు పొందిన సమర్ధవంతురాలైన మా పాపకూ, బాలానందంలో పుట్టి పెరిగి, అన్నయ్య, అక్కయ్యల భక్తుడయిన నా అప్తుడు మా మలపాక పూర్ణచంద్రరావులకి అప్పగించేను. ఇప్పుడు వాళ్లిద్దరూ ముందుండి బాలానందంని ఎంతో అభివృద్ధిలోకి తెచ్చి, పూర్వ వైభవాన్ని తీసుకుని వచ్చి చక్కగా నడిపిస్తున్నారు. ఈ బాలానందం అభివృద్ధిలో నా భాగస్వామ్యం ఉండటం నాకెంతో గర్వంగా ఉంటుంది. అన్నయ్య, అక్కయ్యలకి ముద్దుబిడ్డ ఈ బాలానందంకి సేవచేసి వారికి మనశ్శాంతిని కలిగించాననిపిస్తుంది. నా ముగ్గురు పిల్లలూ కూడా అక్కయ్యగారి నీడలో పెరిగి, మంచి విద్యా బుద్ధులతో సమాజంలో మంచిపేరు తెచ్చుకుని పిల్లాపాపలతో బాగా వృద్ధిలోకి వచ్చారు. అదంతా అక్కయ్యగారి చలవ అని నిస్సందేహంగా చెప్పగలను. ఇక నేను అక్కయ్యగారి వద్ద పెరగటం వలన నేను జీవితంలో ఊహించలేని మంచి గుర్తింపు అనుభూతులు కలిగాయి. నా పెళ్లికి శ్రీ చిత్తూరు వి. నాగయ్యగారు వచ్చి, మమ్మల్ని ఆశీర్వదించి మాకు రెండు వెండి గ్లాసులు బహుకరించేరు. అవి ఇప్పటికీ నా వద్ద ఉన్నాయి. ఇక శ్రీ K.S. Prakash Rao గారు అప్పట్లో అక్కయ్య, అన్నయ్యలతో కలిసి ఒక పిల్లల చిత్రం తీసారు. అదీ కాక వారు బాలానందానికి Vice President గా ఉండేవారు. ఆ time లోనే నా పెళ్లి, మా అమ్మ పోవటం జరిగాయి. నేను మొదటిసారి కాపురానికి (Delhi) వెళ్లేటప్పుడు వారు నాకు steel plates (అప్పుడే కొత్తగా stainless steel వచ్చింది) side plates ఇంకా ఎన్నో వస్తువులు కొని ఇయ్యటమేకాక, నేను వెళ్లేటప్పుడు station కి వచ్చి నన్ను రైలెక్కించి సాగనంపారు. ఇప్పటికీ వారిచ్చిన కంచాలలోనే నేను అన్నం తింటున్నాను. ఇక ఈ ఊర్లో 1974లో జరిగిన All India Childrens Conference అలనాటి మంత్రివర్యులు శ్రీ మండలి వేంకట కృష్ణారావుగారి ఆధ్వర్యంలో జరిగాయి. ఆ సమయంలో వారితో కలిసి పనిచేసే అదృష్టం నాకు కలిగింది. మొత్తం cash వారు నా చేతికిచ్చి నన్ను జమా, ఖర్చులూ చూడమన్నారు. మేం వారితో ఎంతో చనువుగా మెలిగేవారం. అది నాకెంతో గొప్పగా అనిపించేది అన్నయ్యగారు పోయినప్పుడు అందరికంటే ముందు వారే వచ్చి నన్ను ఓదార్చారు. వారి కుమారుడు, మంత్రివర్యులు శ్రీ బుద్ధప్రసాద్‌గారు ఇప్పటికీ ఆ అనుబంధాన్ని కొనసాగిస్తున్నారు. మావారు (శ్రీ సూరిబాబుగారు) పోయారని తెలియగానే మా ఇంటికివచ్చి నన్ను పలకరించి వెళ్లేరు. ఇలా వ్రాయాలంటే ఎన్నో ఎన్నో సంఘటనలు. ఇవన్నీ జీవితంలో ఊహించని సంఘటనలు. ఎక్కడో అనాధలుగా ఉన్న మమ్మల్ని ఆదుకుని, సమాజంలో ఎంతో కొంత గుర్తింపు కలగజేసి, ఇంతటి చక్కటి జీవితాన్ని ప్రసాదించిన వారిరువురికీ, ముఖ్యంగా అక్కయ్యగారికి నేనెప్పుడూ ఋణపడి ఉంటాను.

**వై. లలిత**

అందరూ అక్కయ్య అన్నయ్య అని పిలవబడే న్యాయపతి కామేశ్వరి, రాఘవరావుగార్లు నాకు మాత్రం అమ్మా, నాన్న అనే చెప్పాలి. నాకు 3 $\frac{1}{2}$ సంవత్సరాల వయసులోనే కన్నతండ్రి చనిపోవడంతో ఆయన ఎలా ఉంటారో తెలియదు. నా తల్లి నాకు జడవెయ్యడంగాని స్నానం చేయించడంకాని, టిఫిన్ డబ్బా కట్టి స్కూల్‌కి పంపడంకాని గుర్తుండే వయసు రాకముందే, మా నాన్నగారు పోయిన తరువాత అంటే, నాకు 6 సం॥ వయసులోనే అమ్మ చనిపోయింది. నేనూ మా అక్కయ్యలు, అన్నయ్యలు మొత్తం 6 మంది మా మేనమామ అత్తలైన అన్నయ్య అక్కయ్యల గూటికి చేరుకున్నాం. మేము వీరి దగ్గరికి వచ్చే సమయానికి మా అమ్మ బ్రతికి ఉన్నా, ఆమె జబ్బుతో hospital లో ఉండటంవలన అమ్మ ప్రేమ ఏమిటో తెలియదనే చెప్పాలి. కాని ఆ ప్రేమని, అనుభూతులని నేను మా అత్త అయిన అక్కయ్య ద్వారా పొందానని గర్వంగా చెప్పగలను. వారితో ఉన్న అనుబంధం ఇలా చిన్న వ్యాసంలో రాయాలంటే కష్టమే అయినా రెండు మూడు మరపురాని సంఘటనలు వ్రాస్తాను.

నేను ఎప్పుడూ అక్కయ్యగారి వెనకవెనకే తిరుగుతూ ఉండే దాన్ని. ఒకరోజు అక్కయ్యగారు పందిరిమంచం దుప్పటి

దులుపుతూ ఉంటే, పైన కర్రకి తగిలి, దానికి ఉన్న మేకుతో సహా వెనకేఉన్న నా తలలో గుచ్చుకుపోయింది. బాగా రక్తం కారడంతో నన్ను hospital కి మా పెద్దన్న తీసుకువెళ్ళడం, కట్టు కట్టించి ఇంటికి తేవడం నాకు బాగా గుర్తు. నేను hospital నుంచి వచ్చేవరకూ, వీధిలో గట్టుమీద కూర్చుని అక్కయ్యగారు తనని తను నిందించుకుంటూ ఏడుస్తూనే ఉన్నారట. అప్పటికే అనారోగ్యం మొదలైన మా అమ్మ అక్కయ్యగారిని ఓదార్చటానికి ధైర్యం చెప్పి ఎంతో కష్టపడిందట. చాలా ఏళ్ళదాకా నన్ను దగ్గర తీసుకున్నప్పుడల్లా "నువ్వు నా చేతిలో చచ్చిపోవాల్సింది" అని బాధపడేవారు.

అక్కయ్యగారికి ప్రతీ పని చాలా పద్ధతిగా చేయడం అలవాటు. అలాగే ఇంటి ఖర్చులు, రాబడి వ్రాయడం, balance సరిగ్గా ఉందా అని ఏరోజుకారోజు account వెయ్యడం కరెక్టుగా చేసేవారు. ఒకసారి 4,5 రోజులు వరుసగా ఒక కాణీ (ఆ రోజుల్లో కానులు ఉండేవి. ఇప్పటి 2 పైసలకి సమానం అన్నమాట) తక్కువ వస్తూ ఉండేది. జాగ్రత్తగా అందర్నీ పరిశీలించిన మీదట నేనే అది తీసుకుంటున్నానేమో అన్న అనుమానం వచ్చింది. కాని అడిగి నా చిన్నమనస్సుని కష్టపెట్టడం ఆవిడకి ఇష్టం లేదు. అందుకని తెలివిగా ఒకరోజు సాయంత్రం నన్ను ప్రక్కన కూర్చోపెట్టుకుని "లలితా! నాకు చాలా ఆకలి వేస్తోంది. ఇంట్లో ఏమీలేవు. ఏం చెయ్యాలో తోచకుండా ఉంది" అని ఆకలి నటించారు. అయ్యో! అత్తకి ఆకలి వేస్తోందే అన్న తపనతో "ఉండు అత్తా! ఇప్పుడే తేగలు తెస్తాను. చాలా బాగుంటాయి" అంటూ అక్కయ్యగారి table లో డ్రాయరు నుంచి "కాణీ" తీసుకుని బయటకు పరిగెట్టి రోజు నేను కొనుక్కునే ముసలావిడ దగ్గర రెండు తేగలు వొల్పించి తెచ్చి ఇచ్చాను. అప్పుడు ఆవిడ అవి చేతిలో పట్టుకుని చాలా అమాయకత్వం నటిస్తూ "నువ్వెప్పుడైనా తిన్నావా?" అని అడిగారు. "ఓ రోజూ తింటానుగా" అని నా సమాధానం. "మరి నీకు డబ్బులెక్కడవీ" అని అనునయంగా అడిగారు. "నీ డ్రాయర్లో ఉంటాయిగా" అని అమాయకత్వంతో ధైర్యంగా చెప్పాను. అప్పుడు అక్కయ్యగారు నన్ను దగ్గరికి తీసుకుని ఒళ్ళో కూర్చోపెట్టుకుని "అలా చెప్పకుండా తియ్యవచ్చా? అయినా రోడ్డుమీద అమ్మేవి తింటే అక్కడ తిరిగే బస్సులు, ట్రామ్‌లు, కార్లు వాటి దుమ్ము ఇంకా ఈగలు అవీ దీని మీద పడుతూ ఉంటాయిగా అప్పుడు మనం తిన్నామనుకో! అదంతా మన కడుపులోకి వెళ్ళి జబ్బు చేస్తుంది. ఇవి రెండూ తీసికెళ్ళి చెత్తలో పడెయ్యి నీకేమైనా కావాలంటే నాతో చెప్పి డబ్బులు తీసుకుని మంచి వస్తువులు మంచి shop లో కొనుక్కో" అని ఆ రెండు తేగలు నా చేత చెత్తలో పడేయించారు.

చెప్పకుండా డబ్బు తీసుకోవడం చెడ్డపని అని తెలియని వయసులో ఉన్న నాకు ఒక్క తిట్టుకాని, దెబ్బకాని వేయకుండా ఎంతో గుణపాఠం నేర్పారు. ఈనాటికీ రోడ్డుమీద open గా అమ్మే వస్తువులు కొనాలంటే అక్కయ్యగారి మాటలే జ్ఞాపకం వస్తూ ఉంటాయి. అవి నా మనసులో అంత బలంగా హత్తుకు పోయాయి.

అక్కయ్య ఒక్క office కి తప్పిస్తే, వేరే ఎక్కడికి వెళ్ళినా ఎవరో ఒకరు వెంట ఉండాల్సిందే. ఎక్కువగా నన్నే వెంట తీసుకుని వెళ్ళేవారు. అలా ఆవిడ వెంట తిరుగుతూ అలనాటి ముఖ్యమంత్రులు శ్రీ నీలం సంజీవరెడ్డి, శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి, శ్రీ బూర్గుల రామకృష్ణారావు, శ్రీ అంజయ్య, మంత్రులైన శ్రీ మండలి కృష్ణారావు, శ్రీ C.D. దేశ్‌ముఖ్‌గార్లు ఇంకా పెద్దలు శ్రీ తెన్నేటి విశ్వనాధం, Dr. దుర్గాభాయి దేశ్‌ముఖ్, శ్రీమతి కందా పాపాయమ్మ, శ్రీమతి జి. వరలక్ష్మి, శ్రీమతి సావిత్రి, శ్రీమతి సూర్యకాంతం, శ్రీమతి భానుమతి, శ్రీ K.V. రెడ్డి, చక్రపాణి, భరణి రామకృష్ణ, K.S. ప్రకాశ్‌రావుగార్ల వంటివారిని నేను కలిసే అవకాశం రావటం, బాలానందం లలితగా, అక్కయ్యగారి లలితగా గుర్తింపురావడం, రేడియో మహిళా మండలి తరుపున శ్రీమతి ఇందిరాగాంధీగారికి పూలదండ వేయడం ఇవన్నీ మధురానుభూతులు.

బాలానందం ద్వారా పరిచయమైన కుటుంబాలు దువ్వూరివారు, కందావారు, గిడుగువారు, మామిడన్నవారు, వల్లూరివారితో నేటికీ స్నేహబంధం కొనసాగుతూనే ఉంది. అక్కయ్యగారితో తిరుగుతున్న రోజులలోనే శ్రీమతి దుర్గాబాయిగారు నన్ను చూసి ఏం చేస్తున్నావని అడగగా, B.Sc., results కోసం ఎదురుచూస్తున్నానని చెప్పాను. ఊరికే ఇంట్లో ఎందుకు, ఆంధ్ర మహిళా సభకురా అని అన్నారు. అలాగ ఆంధ్ర మహిళా సభలోచేరి, అక్కయ్య నేర్పించిన శ్రద్ధ, క్రమశిక్షణతో పనిచేసి, తరువాత AMS Arts & Science కాలేజిలో 30 సంవత్సరాలు ఉద్యోగం చేసి retire అయ్యాను. జీవితంలో మంచి పేరు తెచ్చుకున్నాను.

నా పసితనం నుంచి మొదలైన అక్కయ్యతో అనుబంధం ఆవిడ మరణించేవరకూ ఎన్నో అనుభూతులతో గడిచింది. మా అన్నదమ్ములూ, అక్కచెల్లెళ్ళని చేరదీసి, మాకంటూ ఒక వ్యక్తిత్వం ఏర్పరిచి, సంఘంలో ఒక మంచి వ్యక్తులుగా తీర్చిదిద్దిన మా అత్తామామలు అక్కయ్య అన్నయ్యల ఋణం తీర్చుకోలేనిది.

## కొలిపాక శ్యామల

అది 1946 సంవత్సరం. అమ్మా నాన్న 7గురు పిల్లలం. ఇది మా కుటుంబం. అప్పటివరకూ కష్టం అంటే ఏమిటో తెలియకుండా గడిచింది. మా పెద్దన్నయ్యకి 16 సంవత్సరాలు. ఆఖరి చెల్లెలికి 3 సంవత్సరాలు. మిగతా వాళ్ళం మధ్యలో. నాకు 7 సంవత్సరాలు. బరంపురంలో మా నాన్నగారు పేరు మోసిన డాక్టర్. డబ్బు, హోదాకి కొదవ లేదు.

ఒక్కసారి అంతా తారుమారయింది. మా నాన్నగారు హఠాత్తుగా మరణించారు. అతి చిన్నవయస్సులో భర్తని పోగొట్టుకుని, దాచుకున్న డబ్బు బంధువులు స్నేహితులనుకునే రాబందులు కాజేసి, అంతవరకూ భర్త చాటు భార్యగా, లోకజ్ఞానం లేని మా అమ్మ దిక్కుతోచక అతిదయనీయంగా విజయనగరం బంధువుల పంచ చేరింది. అక్కడ్నించి ఒక రెండేళ్ళు మేం అనుభవించిన బాధలు, అవమానాలు భగవంతుడికే తెలియాలి. ఇంతలో వైద్య సదుపాయం కలుగ చేయలేక మా చెల్లెలు రోజా మరణించింది. తన అంత్యక్రియలు చేయడానికి మా అమ్మ ఎన్నో పడరాని పాట్లు పడింది.

ఇవన్నీ జరుగుతున్న సమయంలో లోకానికి అన్నయ్య అక్కయ్యలైన మా మేనమామ - అత్త రూపంలో భగవంతుడు మాకొక దిక్కు చూపించాడు. ఆ సమయంలో వారే వారి జీవితం అతి తక్కువ జీతాలతో గడుపుకుంటున్నారు. కాని మా పరిస్థితి ఇంత దారుణంగా ఉందని తెలియగానే అక్కయ్య అన్నయ్య మమ్మల్నందర్నీ మదరాసు వచ్చేయమనడం, మా అమ్మ 6 మంది పిల్లలతో మదరాసు చేరుకోవటం జరిగింది. "ఉన్నది అందరం కలిసి తిందాం కాని ఆవిడ పడుతున్న కష్టాలు నేను చూడలేను" అన్న అక్కయ్య (మా అత్త) మా చీకటి జీవితాల్లో ఒక్కసారి వెలుగు నింపింది. ఏ తల్లి తండ్రీ సొంతబిడ్డలని కూడా అంత బాగా చూసుకోలేరేమో. వారు మమ్మల్ని అక్కున చేర్చుకున్నారు. ఇది జరిగిన కొద్ది కాలానికే 38 సం॥ వయసులోనే మా అమ్మకూడా మరణించింది. ఇక మేమందరం అచ్చంగా అక్కయ్య పిల్లలం అయిపోయాం.

వారిద్దరూ మా అందరికీ ఒక అద్భుతమైన ప్రపంచాన్ని చూపించారు. కలలో కూడా ఆశించనివి ఎన్నో అనుభూతులు, అవకాశాలు మాకు కల్పించారు. "మా అమ్మా నాన్నే ఉంటే" అన్న ఆలోచన మా ఎవ్వరికీ ఒక్కరోజు కూడా కలుగలేదంటే మమ్మల్ని ఎంత చక్కగా వారు పెంచారో అర్థం అవుతుంది. అవును! వారిద్దరే మాకు తెలిసిన అమ్మా నాన్నా!

పిల్లలో ఉన్న ప్రతిభని ఎలా గుర్తించాలి, దాన్ని ఎలా పైకి తేవాలి అన్నది వారికి తెలిసినట్టు బహుశా ఎవరికీ తెలియదేమో. మాలో ఉన్న నటనాశక్తి, పాటలు పాడే ప్రతిభను అందరికి తెలిసేటట్టు ఎన్ని అవకాశాలో కల్పించారు. ఇవన్నీ ఒక ఎత్తైతే అక్కయ్యగారి పెంపకంలో మేమందరం ఒక మంచి వ్యక్తిత్వాన్ని అలవరచుకున్నాం. ఈ రోజున మేం 6 మంది ఇంత ఉన్నతస్థితిలో ఆనందంగా ఉన్నామంటే అది మా అత్త నేర్పిన పాఠాలు, పెంచిన తీరు. తను నమ్మినది చెయ్యడం, ఒక మంచి పని చేయడానికి వెనుకాడకపోవడం, బాధ్యతలకి భయపడక ధైర్యంగా నెరవేర్చడం, ఒడిదుడుకులున్నా వాటిని జీవితంలో ఒక భాగంగా అంగీకరించి సమస్యలు పరిష్కారం చేసుకోవడం, ఉన్న దానితో తృప్తిపడి జీవితం ఆనందంగా గడపడం ఇవన్నీ మా అత్త నేర్పిన జీవితపాఠాలు. ఆవిడ మాకే కాదు, బాలానందంలో భాగమైన ప్రతి ఒక్కరికీ ఒక ఆదర్శం.

మళ్ళీ మేము కోల్పోయిన బాల్యం మరింత ఆనందంగా అనుభవించాం. అక్కయ్య అన్నయ్యల పిల్లలుగా బాలానందంలో పేరు తెచ్చుకుని, ఎంతోమంది గొప్పవాళ్ళని కలుసుకున్నాం. టెన్సింగ్‌నార్గే గారిని కలుసుకున్న రోజు ఈ రోజుకీ నాకు బాగా గుర్తు. ఎవరెస్ట్ శిఖరం మొట్టమొదటిసారిగా ఎక్కి ప్రపంచంలో అందరి అభినందనలు అందుకున్న వారు బాలానందం చూడటానికి రావడం, ఆయన పక్కన నిలబడి మేం Photo తీసుకోవడం, వారితో మాట్లాడటం ఆ రోజు ఎంతో గర్వంగా అనిపించింది. అలాగే రాధాకృష్ణన్, సంజీవరెడ్డిగారిలాంటి పెద్దలు, K.S.ప్రకాశ్‌రావు, భానుమతీ రామకృష్ణగారి లాంటి ప్రముఖ వ్యక్తులతో ఎంతో సన్నిహితంగా మెలిగాం. ఎన్నో నాటకాలు, రేడియో కార్యక్రమాలు, ఎన్నెన్నో సినిమాలలో నటించాం.

మాతో స్నేహం చేసిన ఎంతో మంది బాలానందం సభ్యులను ఈ రోజుకీ కలుసుకుంటున్నాం. మేమందరం ఎప్పుడూ చెప్పుకునే కబుర్లు అలనాటి బాలనందం, అక్కయ్య అన్నయ్యల గురించే. వెనక్కి తిరిగి చూసుకుంటే నా జీవితంలో మా అత్త (అదే అక్కయ్య) ప్రభావం ఎంత ఉందో అనిపిస్తుంది. ఆవిడ నేర్పించిన పాఠాలు ఆమె వ్యక్తిత్వం. మా మీద ఉంచిన నమ్మకం ఇవన్నీ మమ్మల్ని ముందుకు నడిపించాయి. మావారి ఉద్యోగ రీత్యా దేశంలో అనేక రాష్ట్రాలలో నివసించినా, కొత్త స్నేహితులని సంపాదించడం, ప్రతీ చోటా చక్కగా adjust అయిపోవడం, అక్కడివారి సాంప్రదాయాలు, ఆచారాలు, భాష నేర్చుకుని కలిసిమెలిసి ఉండటం ఇవన్నీ ఆవిడ పెంపకం వలన వచ్చిన

గుణాలే. మావారు Air Force లో ఉన్నప్పుడు అన్ని associations లో ముఖ్యపాత్ర వహించి ఎన్నో కార్యక్రమాలు జరిపించాను.

అత్త ప్రభావం నా మీదే కాక నా ఇద్దరు కూతుళ్ళ మీదా ఎంతో ఉంది. అమెరికాలో ఉన్న వాళ్ళిద్దరూ కూడా "అమ్మమ్మ"ని చూసి, ఎంతో చక్కగా చదువుకుని ఎంతో వృద్ధిలోకి వచ్చారు. "ఆడపిల్లలు మొగపిల్లలతో సమానం" అని నమ్మిన అక్కయ్య వారికి ఆదర్శంగా నిలిచారు.

ఈనాటికీ వారిని తెలిసినవారు నాకు పరిచయం కాగానే మొదట వారు నాకు చెప్పేది. వారి మీద అక్కయ్య అన్నయ్యల ప్రభావం గురించే. అలాంటప్పుడు "వారిద్దరూ పెంచిన అమ్మాయిని నేను" అనుకోగానే చాలా గర్వంగా అనిపిస్తుంది.

అత్తా మామలైన అక్కయ్య అన్నయ్య మాకే కాక మా తరువాత పుట్టిన కుటుంబ సభ్యులందరికీ ఒక ఆదర్శంగా నిలిచారు. ఇప్పుడు మా కుటుంబంలో నాలుగో తరం మొదలైంది. వారిద్దరూ నేర్పిన పాఠాలు, నమ్మిన ఆశయాలు ఒక తరం నుండి ఇంకొక తరానికి నిరంతరంగా అందచెయ్యడం జరుగుతుందని నా గట్టి నమ్మకం.

అత్త జన్మించి 100 సంవత్సరాలు పూర్తి అయ్యాయి. ఈరోజుల్లో పిల్లలు వేటివైతే చాలా మామూలుగా తీసుకుంటున్నారో, అవి అక్కయ్య తరంలో ఎంత కష్టమో, వాటన్నిటినీ ఆవిడ ఎలా అధిగమించి ఒక ఉన్నతమైన వ్యక్తిగా నిలబడ్డారో అని ఆలోచిస్తే నాకు నిజంగా నమ్మశక్యం కాదు.

**ఆవిడ మా అందరి జీవితాలకు ఒక పెద్ద వెలుగు.**

*

## మా ఇంటి పనిపిల్ల

**అక్కయ్య**

వస్తుంది తెల్లారగట్ట
పడుతుంది చీపురు కట్ట
కడుపులో ఆకలి
ఊడుస్తుంది వాకిలి
పని చేస్తేనే కూడు
లేకపోతే కడుపుమాడు
అంట్లు తోమి గిన్నెలు కడిగి
బట్టలు ఉతికి గదులు వూడ్చి
నా స్నానానికి
నీళ్ళుతోడి అందిస్తుంది
పాపాయి పీతిగుడ్డలు
ప్రీతితో గుంజుతుంది
పాపం ! ఆ అమ్మాయిని
మా అమ్మ కసురుతుంది !
కసిరినా తిట్టినా
భరిస్తుంది మా పనిపిల్ల !
మేము గొప్పవాళ్లం
పాపం అది బీదపిల్ల !
తలకు నూనెలేదు
చింపిరి జుట్టు
మాసిన బట్టలు
చింకి జాకెట్టు చిరుగు పరికిణీ
ఆ అమ్మాయిని చూస్తే నాకు జాలి
ఆమెకు పండక్కి కొత్త బట్టలు కొనాలి



## పరీక్షలు

**అక్కయ్య**

పరీక్షలొచ్చాయ్రోయ్
పరీక్షలొచ్చాయ్రోయ్
నవమాసంబులు
నవ్వుచుకేరుచు
నీటుగాను చదివాం
మరిమరి
గోటుగాను చదివాం
చదివినదంతా - ఎంతవరకు మన
సొంతము చేశామో - కొలిచే ॥ప॥

శ్రద్ధపూని నీవు - నీ
బుద్ధి బలముతోడ
పరీక్ష పత్రములన్నియు రాసీ
పూర్తిగ జయమును పొందుటకదుగో ॥ప॥

# AKKAYYA - HER LIFE IS AN INSPIRATION

***By G.L.Narasimham***

**(Known as Buchibabu in Chennai Balanandam Circles)**

## My contact with Radio Akkayya Garu

*I am the nephew of Radio Annayya Garu (sister's son born in 1930) and my wife Savitri is the niece of Akkayya Garu (sister's daughter). We were very closely associated with them for several decades. Further all our family stayed with them only and were brought up by them as parents from 1946 due to premature death of my father at Berhampur (the birthplace of Radio Annayya Garu). Up to 1939 only vague remembrances, narratives by my mother and grand mother and some by Annayya Garu and Akkayya Garu themselves during our interaction with them on family matters and some as hearsay from other relatives. From 1940 to 1946 there was more interaction with them due to frequent mutual visits. From 1947 till the formation of A.P. in 1956, I lived as a permanent family member with them at Chennai. After 1956 till the death of Akkayya Garu and later Annayya Garu our association with them at Hyderabad was more family based rather than Balanandam due to my different vocation. Small errors may be there in the exact years and dates which may be ignored.* ***The purpose of this contribution is to bring to the forefront how kind, humane, disciplined Akkayya Garu was and how she practiced the human values.*** *Whatever Akkayya Garu did Annayya Garu was also a participant and hence it would be a repetition of Annayya Garu's story except their childhood. Hence readers who knew and read about Annayya Garu should bear with repetition of some incidents.*

## Akkayya Garu's childhood, education and marriage

Akkayya Garu was born at the fag end of 1908 at Vizianagaram in A.P. Her father Peri Ramamurthy Sastry Garu was a traditional vedic scholar and was being consulted for various vedic events. Her mother Peri Ramalakshmi was a traditional housewife and had no formal education except for a few Telugu alphabets and numerals.

Akkayya Garu was the eldest in her family. Being a girl child and as per normal practice those days they were all of the view that education for girls was a taboo beyond learning Telugu alphabet and a few numerals. They performed her alphabet initiation in the 5th year and she was sent to a road side school and was taught a few Telugu alphabets. She was a left hander from the beginning and had very legible and neat hand writing. She was keen to study further and so went to a girl's school for her 4th class and then her elders have almost decided to stop her education further. Her mother one day for some festival prepared all the food stuffs and the material needed for puja and was waiting for her father to come home and tell her the time when she should start the puja.. Then Akkayya Garu brought the "panchangam" and asked her mother to see herself and start the puja. Her mother said she is not literate enough to see such books and fix and so she has to wait. When questioned she said that girls do not get educated and their job is basically to look after the household duties. Later in that summer her maternal aunt (mother's elder sister) who was working as an elementary school teacher near Visakhapatnam visited them and Akkayya Garu found her reading some books and she was able to even read the panchangam. She then asked her aunt how she is able to do that while her mother says that girls are not allowed to get further education. Her aunt said every one if given an opportunity could study further without gender considerations. She said she wants to study further and her aunt asked her mother to send Akkayya Garu with her so that she could study further. Her mother could not say "no" but at the same time the thought of separation haunted her. Akkayya Garu insisted on going and went with her to Vizag where she was put in a Hostel and admitted in a school despite a strong protest from her grand father. **Thus she proved that gender discrimination in education is not needed and was of the opinion that all should study and she pursued this till the end of her life.**

**2.** While in school one day her teacher placed a placard at the back of a student who was her hostel mate

reading as ASS and that student was very upset and in tears. Akkayya Garu felt bad and asked the teacher to remove it from her back and instead put it on her own back. Then all other students also made a similar demand. The teacher then said if all of them were so upset they should see that the girl studies well and also gets good marks. They all agreed and from then all of them used to study together clearing doubts from each other. They continued this practice till all of them passed their SSLC. **She was thus convinced that all should act together and help each other and not be selfish.**

3. After the secondary education she along with her two other room mates were discussing what they intend to do further as they were not admitting girl students in their College at Vizianagram and there were no separate colleges for girls. One of them left for Kakinada where there was co-education. The other one was saying that she would go to Madras (now Chennai) and study medicine there while Akkayya Garu wanted to become only a teacher and she had no finances to go elsewhere and study. Then her mother asked her either to stop further study or join a training institute to become a primary grade teacher. Then to their great relief they read an announcement in the newspapers that their College in Vizianagram would admit girl students also from that year. Then those two and another one from Berhampur joined the College. There they completed their Intermediate. The other two left for their further studies in different fields while Akkayya Garu continued her graduation from that college only as a solitary girl student. Thus she became the first ever lady graduate from that College in Vizianagram. For her finances she used to teach a few other students in the secondary levels including some in the palace and thus financed her education. After the graduation she wanted to go for her B.Ed in Rajahmundry and so on the recommendation of her friend at Kakinada she went to Nuzvid together with her mother to teach English to the Zamindarini of Kapileswaram and save money to finance her B.Ed, and later even called her younger brother Suribabu (Balanandam members knew him) and admitted him in school there. This shows how determined she was to achieve her goal despite stiff opposition from family to discontinue studies and get married. **She used to say to us that firm determination is necessary to reach any goal despite any opposition.**

4. While she was in Nuzvid she got married to Annayya Garu at the fag end of 1934 who incidentally was her class mate from Intermediate in Vizianagaram. She used to admire Annayya Garu for his intelligence and skills including music, dramatics, oratory and his badminton and carroms and at the same time very disciplined and hard working. She once commented that it is neither a love marriage nor an arranged one, but more of understanding the other person and the compatibility. This marriage met with stiff opposition from both families due to different sub sects. They just ignored all of them and got married and lived a happy life till death. Every relative admired them later and started visiting them and even sought their advice. Here again she proved by example that it is compatibility between two people which is important rather than all other considerations. There was thus no question of any dowry or even a big marriage festival lasting five days which was the practice those days. **So she showed by example that understanding and compatibility are more important than any other factors in marriages.**

**Move to Madras in 1935 and life there till 1956**

5. While they were in Nuzvid in 1935, her mother fell sick and died. From then Akkayya Garu took upon herself the responsibility of bringing up Suribabu (her youngest brother). They then moved over to Chennai in 1936 in search of a job for Annayya Garu and Akkayya Garu to pursue her goal of becoming a trained teacher. After a search for a month Annayya Garu could get a job in the daily newspaper "Hindu" in their editorial department which gave them a foot hold. Then they heard that Annayya Garu's youngest brother is sick in Berhampur and he should be shifted to Chennai for further treatment. They immediately took upon that responsibility and went to Berhampur and brought the patient brother of Annayya Garu to Chennai. It is then I met Akkayya Garu at Berhampur for the first time and I vaguely remember that I was very fascinated with her eloquence in speaking and story telling skills both in English and Telugu and also her personality and liked her company. Hence I also went with Akkayya Garu to Madras for a few months stay. Due to the sick patient who was in the Hospital needing attention, Akkayya Garu gave up joining the

Teachers training course that year and Annayya Garu's brother died at the very beginning of 1937. It is only thereafter she joined the teacher's training and became a qualified teacher in 1938. **Here again she showed by example that looking after a sick person in need is more essential rather than own personal pursuits.**

6. She joined the National Girls High School in Mylapore (which I understand is now known as Lady Sivaswami Iyer College) as a teacher in English. She was a very popular teacher. The medium of instruction was in English with Tamil or Telugu as the second language subjects. In 1939 All India Radio invited her to conduct children's programs in Telugu. Very soon even Annayya Garu was also asked to conduct the programs and they both used to run them together since then very successfully. It was then they were known as Radio Annayya and Radio Akkayya by which they were very popularly known till their death. All India Radio used to pay them a remuneration of Rs. 25 per programme and they used to spend all that money in entertaining the children after the programme in the Radio canteen there itself. Though they did not have their own children, they were more than pleased with so many children around them all the time. They also used to invite all children to their home for festivals and thus it was the beginning of Balananda Sangham in 1940 (originally known as Radio Club). **For them children (even if not their own) and their welfare were more important than their own personal welfare which they maintained till their death.**

7. In 1945 summer her school managing committee decided to introduce Tamil also as a medium of instruction from that academic year and stop Telugu totally. They even served notices on Telugu students to leave. Akkayya Garu even though she was an English teacher vehemently opposed this proposal and wanted them to introduce even Telugu as a medium of instruction. When they did not agree, she resigned her job in protest. Then both Akkayya Garu and Annayya Garu decided that they should do something to ensure that Telugu language should also be protected and they decided to start a children's magazine in Telugu and Akkayya Garu devoted full time and thus the first exclusive children's monthly magazine in Telugu "BALA" came into being. They invested all their savings into this venture. It was a great success. From then they were known as Bala Annayya and Bala Akkayya. Annayya Garu also resigned his job in Hindu in 1946 and both devoted their full time to the magazine besides their weekly Radio programs and Balanandam. **Here again she together with Annayya Garu proved that children should not be allowed to forget their mother tongue and all should co-operate to promote this cause.**

**8.** On the home front in 1946, my father died all of a sudden and there were seven children with the eldest being myself only 16 besides my mother. Despite their own monetary problems, they decided to give full support to the family and moved every one to Vizianagram and get them educated. As Annayya Garu's eldest sister was there with her family they thought she would be of some moral support. Since I was still in the College I continued in Berhampur. In 1947, I moved over to Madras and joined their magazine as an employee to lend financial support to the rest of the family in Vizianagram. Annayya Garu was keen that I should not join their establishment but instead find some other employment elsewhere as it would augment our family resources. Akkayya Garu did not agree and said that I should join their establishment BALA and not work elsewhere at such a young age. They soon found that the education of children at Vizianagaram is getting disturbed with no proper guidance and they were also in dire need of funds. My mother also was not keeping good health due to starvation and was staying in a shackle without even proper ventilation and a leaky roof. A sister of mine died in Vizianagram due to lack of proper medical assistance for financial reasons. Then they immediately decided to shift all the family to Madras and stay with them as joint family and they would take care of their needs in full and also get them properly educated despite any financial problems. **With that move in 1948 they really became our parents.** I continued to work in BALA. Here it was Akkayya Garu's initiative which helped us. In the same year in 1948, Akkayya Garu sister's son also moved over to Madras to continue his education from his village in Nakkapalli. Thus the family swelled to 10 persons as against just two. **This is one more example of how she gave utmost importance to children's education even if they are not her own children and tried to make them good citizens of the country.**





**9.** In 1947, Balanandam was formally launched as an Association and became Andhra Balananda Sangham. A dolls exhibition (bommala koluvu) was arranged in 1947 with the initiative of Akkayya Garu. Children and parents brought their dolls and thus it was a community event. From then all the Balanandam activities were in full swing on a daily basis. All the film producers were picking up children from Balanandam only for their movies.

**10.** In 1950, Annayya Garu's sister (my mother) fell seriously sick due to the earlier starvation at Vizianagram and was admitted into a Hospital and her end was nearing. Then Akkayya Garu felt that my sister Kamala should get married as my mother would be happy that at least one of her children got married during her life time. So she performed the marriage of my sister Kamala and the groom was Akkayya Garu's own brother Suribabu. We took the couple from the venue direct to the Hospital in the traditional clothes to seek the blessings of my mother and thus satisfied a sickly patient on the death bed. **Once again she considered bringing a smile on the face of the sinking patient is more important than rituals and festivities.**

**11.** In 1951, her younger sister fell sick and Akkayya Garu rushed there and she was admitted in a Vizag Hospital but her sister died there after a month or so. In 1952 her sister's husband wrote to her saying that he is finding it difficult to get his children educated due to lack of finances and also proper female guidance and asked if he could send his second daughter (Savitri whom I later married) for further education. Akkayya Garu immediately agreed as it was a matter of providing education to a girl child. Thus there was another addition to the large family. In the same year in 1952, my sister Kamala gave birth to a daughter who is J.V.Kameswari (present Secretary of Balanandam). This child was left behind with Akkayya Garu by her parents Kamala and Suribabu due to their own frequent transfers. Akkayya Garu as usual was ready to take up the additional responsibility of bringing up an infant child. Savitri and my second sister Shyamala lent a helping hand in bringing up the infant child. Despite the enlarged family and the financial problems, both of them never allowed Balanandam to suffer and it was in full swing. In 1952 the association was formally registered under the Societies Registration Act. Our house was thus buzzing with children all the time and the kitchen was working on 24 hour basis. All articles, stories of Akkayya Garu would reveal that she was always trying to propagate human values, culture, and discipline and also develop their latent talents together with the language skills. Annayya Garu of course was also there. Thus it was a unique combination. In household and financial matters Akkayya Garu was in the forefront. Hence we were always looking to Akkayya Garu as our sole guardian and mother in all matters. I do not remember even a single instance when she lost her temper with all of us. I was her personal assistant in all household, magazine and financial matters. When it comes to taking a collective decision in any matter, my vote was always with Akkayya Garu. In the Radio programs the children were always seated in Akkayya Garu's lap before the microphone as they found motherly love there and were then ready to speak. We also were joking that all would love to sit in Akkayya Garu's lap as it was very smooth and was like a human cushion. **Thus they were mending the children with love and not allow them to go haywire.**

**12.** In 1953/54 when Smt. Durgabai Deshmukh was the Chairperson of Central Social Welfare Board at Delhi, she requested Akkayya Garu to be the convener for a Child and Women's welfare project under the auspices of Andhra Manila Sabha to be undertaken in Sullurpet Taluk in Nellore District. The purpose is to start women and child welfare activities in remote places and establish Primary Health care centers and also some Balwadis. Akkayya Garu chose the villages of Irakam, Venadu, Vatambedu and Sriharikota most of which then were accessible only by local boats. To reach those places it is risky and unsafe for health. It was also not that safe for women to go there. Yet she used to go there undergoing all difficulties and set up those centres and also ran them successfully. Smt. Sugunamani garu, Smt.Gajjela Leela Garu and Smt. Hymavathy Garu were the members of the Committee and all of them took active part in that. Sometimes they were stuck in those places for want of transport back to Tada and stayed there in most unhygienic conditions. They encountered lot of problems from all including even the beneficiaries. Yet they successfully established six centers comprising of maternity centres and Balwadis. I was the clerk of that project based in Chennai. This is an example on Akkayya Garu's

concentration on women's welfare together with that of child welfare. **Here again these ladies proved that with firm determination and boldness, they could also accomplish tasks which were difficult even for men. Akkayya was the motivating factor and inspired all of them.**

**13.** In 1956, Sri Burgula Ramakrishna Rao Garu who was the Chief Minister then visited Chennai. He visited Andhra Balananda Sangham and invited Annayya Garu and Akkayya Garu to move over to Hyderabad to start children's activities there. In a matter of few minutes they decided to move over to Hyderabad leaving Madras Balanandam in safe hands of Sri D.G. Sarma Garu and Smt Jogulamba Garu with a few more committed members. But on the personal side they had to wind up their own venture Bala and Bala Press and also start Balanandam from a scratch at Hyderabad but they never hesitated for a moment to accept the request of Sri Burgula Ramakrishna Rao Garu. That involved lot of sacrifice. For me it meant losing my employment. So I asked them to reconsider the matter. Annayya Garu said that for him the welfare of children and an enlarged state with Telugu speaking people was more important than the family and the finances. But what moved me was a sentence of Akkayya Garu. She said to me if we say No, it would be selfish on our part. Had we said "NO" when you wanted to move over to Chennai, how you all would have felt and how different it would have been. She very carefully avoided the word "worse" but instead used "different". Immediately I consented. **For them giving consideration to the welfare of the society was more important than personal benefits.**

**Shift to Hyderabad at the end of 1956.**

**14.** In September 1956 all of them moved over to Hyderabad. I also moved over to Hyderabad in January 1957 after winding up our establishment at Chennai and joined another vocation. When they came to Hyderabad they were allocated a house in 10, C.I.B. Special Quarters on hire purchase basis. Both of them told Sri Burgula Ramakrishna Rao Garu that they wanted the house to be allocated to Balananda Sangham and not to them personally. It seems they told him that for them children's cause is more important than their own personal matters. Since it was not possible to change allocations as they desired, she insisted that they could add President of Balananda Sangham so that they could later transfer to Balanandam after the hire purchase instalments are paid. They would in the meanwhile stay there in a portion as tenants and pay the hire purchase instalments by way of rent to Balananda Sangham. That premises is where Balanandam is presently located. **So here is a couple who denied a house when offered but paid rent to it and made the institution the owner. In short it was a supreme sacrifice.** Later when Sri Sanjeeva Reddy Garu became the CM, they were again offered a house in Sanjeeva Reddy Nagar which they again refused as it is far off from Balanandam. It is a known fact that when they died they did not even have a house of their own.

**15.** After they moved over to Hyderabad, my contact with them has been only family wise as I was involved in a different vocation. However my wife acted as Secretary of Balanandam for two years. Akkayya Garu was frequently visiting our house and spending with us two or three days. We also used to visit her at least four or five times a week. When she fell sick and needed a surgery, she chose to spend about two months in our house as a post surgical recovery period. She used to spend a lot of time with my two children especially with my daughter. During this period when they were becoming old, both of them expressed to us their desire to visit Bhadrachalam, Tirupati and Vizag. Annayya Garu having been born on Sri Ramanavami Day had a long cherished desire of visiting Bhadrachalam where he had never been before in his life time. Akkayya Garu had a desire to visit Vizag as it was there she was educated in her childhood. Tirupati was for pilgrimage like every one else. Hence I volunteered to take them in our car to these places. We accomplished this pleasant task and both of them were very happy. Both of them were later recollecting these memories whenever we met. As far as I could recollect, these trips were only the ones which they undertook for their own personal reasons. On one of the birthdays of my daughter, she sent a greeting cum blessing letter to my daughter referring to human values, ethics and morals and how she was particular about our language, our state and also our country and culture. My daughter preserves this as a treasure even today. This letter is reproduced elsewhere in this souvenir. She performed the marriages of my brothers and sisters. Ever since we moved over to stay with

them she was our mother in all matters. Due to my association with Akkayya Garu since 1936 till her death in 1980, I was very close to both of them. There was no matter which I decided without consulting her and seeking her advice. At all our family functions from a small birthday to a wedding she was at the helm of affairs and was in the forefront. Her death was a serious blow to my own family members as well as to my sisters and brothers and their families. Whenever we recall our past memories during family meets, we invariably think of her. I cannot imagine what would have been our fate if she has not volunteered to bring all of us to her fold and bring us up as her own children. Those feelings cannot be expressed in words. All of us owe our existence to that great couple. Both of them were our parents.

In conclusion all that I can express is the importance she has given to human values, ethics, morals and discipline and which she followed them implicitly before asking others to practice. A great lady indeed! When she died in 1980 and which was followed by Annayya Garu in 1984 all they left behind were only a few clothes and a small supply of stationery. They never aspired for any awards or recognitions. They never had a car during their entire life time and were commuting in cycle rickshaws till the end nor did they possess any other assets. They never stayed in any house which was their own. But they had left behind several thousands of children and their sweet memories. **To sum up all that I can say is that Akkayya Garu has bestowed on all of us including several other children motherly love, cared for all of us and shared with all of us whatever little she had. May her tribe increase.**

★

RADIO AKKAYYA'S LETTER TO HER GRAND NIECE LAKSHMI FOR HER BIRTHDAY.
IT CONVEYS A PROFOUND MESSAGE.

చిరంజీవి లక్ష్మికి
పుట్టినరోజు ఆశీస్సులు

హైదరాబాదు
22-12-1977

డిసెంబరు 22వ తేదీ నేడే!
నీ పుట్టినరోజు పండుగ ఈనాడే!!
ఎంతో వెలుగు నిండిన పండుగ
అమ్మమ్మకు ఆనందము నిచ్చు పండుగ
అందుకొనుము నా ఆశీస్సులు మెండుగ!

చక్కని చుక్కవై! ఇంటికి లక్ష్మివై
విద్యావతివై, విజ్ఞానవతివై,
అమ్మకు నాన్నకు ముద్దు బిడ్డవై
అక్కకు అనురాగపు చెల్లెలివై
జనము మెచ్చ బాలికా మణివై
వర్ధిల్లుమమ్మా లక్ష్మీ - మా మహాలక్ష్మీ!

నీవు పుట్టినది తెలుగు దేశం
నిన్ను కన్నది తెలుగు తల్లి
తీయని మాటను, కన్నతల్లిని
మరువకుమా ఎప్పటికినీ

సాంప్రదాయపు తెలుగు సంస్కృతి
వికాస భాగ్యము విస్తరింపగ
లక్ష్మీ - మా మహాలక్ష్మీ!

కాబోవు నీవు పెండ్లి కుమార్తెవు
అవబోవు నీవు గృహలక్ష్మివి
పుట్టినింటికి, మెట్టినింటికి
పేరు ప్రఖ్యాతులు తేవమ్మా
అందరి మెప్పును పొందవమ్మా
లక్ష్మీ - మా మహాలక్ష్మీ!

నే పంపిన ఈ చిన్ని కానుకను
అందుకొనుమమ్మా మాలక్ష్మీ
చిన్న కానుక నీ కిష్టమైనది
కానుక విలువ తక్కువే అయినా
ప్రేమ విలువ ఎక్కువే కదా!

ఆయురారోగ్యములతో
సకల సౌభాగ్యములతో
చిరంజీవివై, చిరకాలము వర్ధిల్లుమా
ఇదియే నీకు నా ఆశీస్సులు!
పుట్టినరోజు పండుగకు శుభాశీస్సులు!!
+ + + + + + + + +

అమ్మమ్మ
(న్యా - కామేశ్వరి)
22-12-1977

# అక్కయ్య శతజయంతి సందర్భంగా
# బాలానందం సభ్యుల నివాళి

ఆమని విరితోట పూలనవ్వులు
అరుదైన బాల్యానికి దారిచూపు దివ్వెలు
కామేశ్వరి అక్కయ్య శతజయంతి వేడుకలు
అందరము అర్పింతము నీరాజనాలు

నివాళులు ఇవే నివాళులు

అతివ గడప దాటలేని
ఆనాటి రోజులలో
కళాశాల ప్రవేశించి
ఘనముగ విద్యను నేర్చిన

ఆమే మా కామేశ్వరి అక్కయ్య
అన్నిట అన్నయ్యకు ఆమె బాసట

స్థిరమైన ఆలోచన
సిద్ధముగా ప్రణాళిక
పరుల మేలు కోరునట్టి
పవిత్రమౌ త్యాగనిరతి

అన్నీ కలసిన ఆమే అక్కయ్య
అన్నయ్యకు అన్నిట మేలు కలయిక

కనులలోన చిరుకోపం
మోముపైన దరహాసం
మనసునిండ మమకారం
మాటలోన అధికారం

అన్నీ కలసిన ఆమే అక్కయ్య
అన్నయ్యకు అన్నిట మేలు కలయిక

భావాన్ని వెలిబుచ్చే
భవ్య అక్షరమ్ము వలె
ఆలోచన అన్నయ్యది
ఆచరణలు అక్కయ్యవి

అరుదైన ఆ జంటకు
వందనాల చందనాలు
వందనం అభివందనం
జోతలు మా జోతలు

డా॥ యం.పద్మినీదేవి





# రేడియో అక్కయ్య

**బాలాంత్రపు రజనీకాంతరావు**

ఆకాశవాణి, హైదారాబాదు రేడియో కేంద్ర ప్రసారాలలో రేడియో అక్కయ్య అంటే శ్రీమతి న్యాయపతి కామేశ్వరి ! రేడియో అన్నయ్య అంటే శ్రీ న్యాయపతి రాఘవరావు. రేడియో కార్యక్రమాలలో అక్కయ్య అన్నయ్యలే ! అక్కయ్యా, బావాకారు.

కామేశ్వరిగారు ఆనాడు మొదటిలో ఒక మద్రాసు పాఠశాలలో ఉపాధ్యాయిని. రాఘవరావుగారు హిందూ ఆంగ్ల దినపత్రికలో ఉపసంపాదకులు! రేడియోలో చేరకముందు వీరిద్దరికీ పెండ్లి అయింది. ఆ పెండ్లి వల్ల ఆ దంపతులకు సంతానము ఎవ్వరూ కలగలేదు. కాని, ఆమె తమ్ముడికి కలిగిన సంతానమొక పక్కా రాఘవరావుగారి చెల్లెలికి కలిగిన సంతానమింకొక పక్కా వారికి తమ యింటిలో దిద్ది తీర్చ వలసిన సంతానంగా ఉపకరించింది-అంతేకాదు, ఈ పిల్లలకు తోడు వారు తీరికగా ఇంటిలో నడిపే బాలానంద సంఘంలోని ఇరుగుపొరుగు ఆడామగా పిల్లలు రేడియో పిల్లల కార్యక్రమంలో పాల్గొనడానికి వచ్చే ఆడా మగా పిల్లలూ, వాళ్లల్లో కథలు చెప్పేవాళ్లూ, పాటలు పాడేవాళ్ళు, నాటకాలు ఆడేవారూ అందరూ తమ పిల్లలుగానే భక్తి శ్రద్ధలతో మసలుకొనేవారు.

పిల్లలను ఆకర్షించే కొంటెతనమూ, చిలిపితనమూ రేడియో అన్నయ్యగారి వద్ద పుష్కలంగా ఉంటే, వాళ్లని అంటే పిల్లలని అవసరం అయితే గదమాయించడానికీ బుద్ధులు చెప్పడానికీ, దండన విధించే ఉపాధ్యాయినిగా ప్రవర్తించేవారు అక్కయ్యగారు.

అక్కయ్యగారు విధించే దండనని అమలుపరిచే ఉపాయశాలి అన్నయ్యగారు. అలా అమలుపరచడంలో ఆయన, అక్కయ్యగారు కూడా అప్పుడు శిక్ష అమలుకు లోనయే శిష్యులతోపాటు ఆనందించేవారు. అలా అందరినీ ఆనందింప చెయ్యడం అన్నయ్యగారి ప్రత్యేక సుగుణం. ఆ ఆనందంలో పాల్గొన్న అక్కయ్యగారు అన్నయ్యగారి యోగమంత్ర (తంత్ర) మహిమకి లొంగిపోవడం అభిలషణీయమైన క్రీడాకారధర్మం! (స్పోర్ట్స్‌మన్ షిప్)

దోషి అనిపించుకుని అక్కయ్యగారు విధించిన శిక్షకి లొంగిపోవడం అలా అనిపించుకున్న శిష్యుడికి ప్రత్యేక ధర్మం! ఆ శిక్షద్వారా దోషిత్వం మచ్చుమాసిపోయి, పశ్చాత్తాపమూ పెరిగిపోయేవి, మంచితనమూ పెరిగిపోయేది.

'ది హిందూ' ఆంగ్ల దినపత్రిక ఉపసంపాదకుడైన న్యాయపతి రాఘవరావుగారు - మద్రాసు మహిళా పాఠశాలలో ఉపాధ్యాయినియైన కామేశ్వరిగారిని వివాహం చేసుకుని న్యాయపతివారి కోడల్ని చేశారు. ఆల్ ఇండియా రేడియో వారు పిల్లల కార్యక్రమాల నిర్వహణకోసం రాఘవరావుగారిని బుక్ చేసినపుడు పిల్లల కార్యక్రమంలో అక్కయ్యపాత్ర నిర్వహణ కోసం రాఘవరావుగారి బృందంతో వచ్చి పాల్గొనేవారు. ఆ తర్వాత, ఆవిడని స్త్రీల కార్యక్రమ నిర్వహణకోసం బుక్ చేసినపుడు కార్యక్రమ నిర్వాహకురాలుగా వ్యవహరించవలసి ఉన్నప్పటికీ, అక్కయ్య అనే వ్యవహారం స్థిరపడిపోయింది. ఈ అన్నయ్య అక్కయ్యల అనుబంధం - వారి వివాహం కంటే కూడా ఎక్కువ సన్నిహితమైపోయి పనులు నిర్వహించేస్తూండేది. అదొక విచిత్రం కదూ !

*

# వీరు పెట్టిన భిక్షే

**భావరాజు వి. సత్యమూర్తి**

యాభై ఏళ్ళ కిందట రేడియో అన్నయ్యగారు, రేడియో అక్కయ్యగారు మళ్లీ 'బాల' పత్రికని హైద్రాబాదులో ప్రారంభించారు. అప్పట్లో నేను నైజాం కాలేజీలో చదువుతుండేవాడిని. ఒక రోజున బాలానంద సంఘం ఆఫీసుకి వెళ్లాను. అన్నయ్యగారు, అక్కయ్యగారు పిల్లలతో ఏదో డ్రామా రిహార్సల్స్ చేయిస్తున్నారు. అక్కయ్యగారు హాల్లోంచి బయటకి వచ్చి 'ఏంటిలా వచ్చేవ్?' అనడిగారు. నేను 'బాల' పత్రికకి కార్టూన్లు వేసి తీసుకొచ్చేనండి అన్నాను. అక్కయ్యగారు అవి తీసుకుని లోపలికి వెళ్లారు. కాస్సేపయ్యాక అన్నయ్యగారు నేనున్న గదిలోకి వచ్చి 'బాగున్నాయ్... నువ్వు మొన్న ఎక్స్‌మెంబర్స్‌డే నాడు ఆటవిడుపు ప్రోగ్రాంలో మౌతార్గన్ వాయించేవు కాదూ...కార్టూన్లు కూడ వేస్తావన్న మాట...బాగుంది...పత్రికలో కార్టూన్ ప్రింట్ చేయడానికి, కార్టూన్స్ ఈ సైజుల్లో వెయ్యాలి...కార్టూన్స్ వేసేముందు కొలతలు ఇలా తీసుకుని, కొంచెం పెద్ద సైజులో వేస్తే, రెడ్యూస్ చేసినప్పుడు ఆ బొమ్మలు షార్ప్‌గా వస్తాయి' అంటూ పత్రికలో బొమ్మలు వేయడానికి సైజులు ఎలా తీసుకోవాలో చాలా ఓపిగ్గా వివరంగా చెప్పారు. అన్నయ్యగారు క్షణం తీరిక లేకుండా బిజీగా ఉంటూ కూడ...నాకు ఓపిగ్గా అన్నీ చెప్పినందుకు నాకు చాలా సంతోషమనిపించింది.

ఆ ప్రకారం కార్టూన్స్ వేసి మర్నాడు తీసుకెళ్ళాను. అవి బాగున్నాయని బాలలో ప్రచురించారు. ఒకరోజున కథలకి బొమ్మలు వేస్తావా? అన్నారు 'వేయగలనండి' అన్నాను. అప్పటినుంచి కథలకి, బొమ్మలు, అట్టమీది బొమ్మలు వేసేవాడిని. అట్టమీద బొమ్మలకి అక్కయ్యగారే ఐడియాలు ఇచ్చేవారు. ఒక రోజు అక్కయ్యగారు 'సరదా-విరదా' 'రాము-సోము' బొమ్మల కథలకి ఇతని చేత బొమ్మలు వేయిద్దామండి అని అన్నయ్యగారితో అన్నారు. అవి పుస్తకరూపంలో కూడా వచ్చాయి. అలా నేను బొమ్మలు వేయగలగటం, గ్రాఫిక్స్ డిజైనర్‌గా కాగలగడం అంతా రేడియో అక్కయ్యగారు, రేడియో అన్నయ్యగారు ఇచ్చిన ప్రోత్సాహమే కారణం. ఇది వారు పెట్టిన భిక్షే.

*

# నివాళులు

(పాత సంచికల నుండి పునర్ముద్రణ)

## తియ్యని జ్ఞాపకాలు....

**డాక్టర్ అయ్యగారి వీరభద్రరావు**

"నాలుగు దశాబ్దాల బాలానంద ప్రగతి" అనే సంచికను ప్రచురించాలని ఉద్దేశ్యం ఉందనీ, దాన్ని సోదరి కామేశ్వరి నిర్యాణ ప్రథమ వర్థంతి నాటికి వెలువరించదలచామనీ, ఆ సంచికలో ప్రచురించడానికి, నా వద్దనుంచి ఒక సందేశాన్ని కోరుతూ మిత్రులూ, సోదరసమానులూ, రాఘవరావుగారి నుంచి ఉత్తరం రాగానే, నా మనస్సు సుమారు 40 సంవత్సరాలు వెనక్కు పరిగెత్తింది.

అది 1940వ సంవత్సరమనుకుంటాను; నేను ఆలిండియా రేడియో మద్రాసు కేంద్రంలో ప్రోగ్రాము విభాగంలో ఒక డైరెక్టరుగా వున్నాను. ఉంటూ, తెలుగు విభాగంలో నాటకాలూ, స్త్రీల కార్యక్రమాలూ, పిల్లల కార్యక్రమాలూ చూస్తూ నిర్వహిస్తూ వుండేవాణ్ణి. అందులో నా అభిమాన విభాగాలు నాటకాలూ, పిల్లల కార్యక్రమాలూ యివి కాకుండా పాఠశాలల కార్యక్రమాలు కూడా నేనే చూస్తూ ఉండేవాణ్ణి. ఒకరోజు మధ్యాహ్నం రెండు గంటలవుతుందేమో. నేను నా ఆఫీసులో బల్లదగ్గర పని చూసు కుంటూ ఉండగా, ఎవరో వచ్చి, నా కోసం అంటే నన్ను కలుసుకోవడానికని "ఒక ఆమె" స్టూడియో బిల్డింగ్‌లో కాచుకుని కూర్చున్నారని" చెప్పారు. సరే, అట్టివారికి శ్రమ కలిగించి, నా వద్దకు పిలిపించడంకన్న, నేనే వారి వద్దకు వెళ్ళడం భావ్యమని వెంటనే నేను ఆ చోటికి వెళ్ళాను. అక్కడ ఒక ఆమె, కొంచెం బెదురుగా, ఒక సోఫాలో కూర్చుని ఉండడం చూసి, యింకెవరూ అక్కడ లేకపోవడంవల్ల, ఆవిడే ఆ అగంతకురాలయి ఉంటుంది అనుకుని, నన్ను నేను పరిచయం చేసుకొని, "వచ్చిన పని ఏమిట"ని అడిగాను. ఆమె యిలా చెప్పింది. అతినమ్రతతో బిడియంతో-

"నేను మైలాపూరులోని నేషనల్ బాలికా పాఠశాలలో ఉపాధ్యాయినిగా ఉంటున్నాను. రేడియోలో పిల్లల కార్యక్రమాలలో పాలు పంచుకోవాలని చాలా కుతూహలంగా ఉంది. అది ఎలా సాధ్యమవుతుందో నాకు తెలియదు. ఎలాగైనా సరే అటువంటి అవకాశం నాకు ఎలా కలగడానికి వీలవుతుందో మీ నుంచి తెలుసుకోవాలని వచ్చాను" అని. ఆమె ముఖంలో కనిపించిన ఆత్రత, సిన్సియారిటీ నాకు చాలా ఆశ్చర్యాన్ని కలిగించాయి. ముగ్ధుణ్ణి చేశాయి. రేడియో కార్యక్రమాల్లో పాల్గొనేటందుకు స్త్రీలను ఆకర్షించడానికి యింకా నానా అవస్థలూపడుతూ ఉన్న రోజులవి. అంతవరకు అంటే 1938వ సంవత్సరంలోనూ కొంత కాలం తర్వాతకూడా, పిల్లల కార్యక్రమాలను నిర్వహించడానికి ఎవరూ ముందుకురాక, తప్పనిసరిగా రచనలు ఎక్కువగా నేనే చేసి, మా అమ్మాయినీ యింక ఒకరిద్దరు ఎరిగివున్న పిల్లలను సహాయంగా తీసుకొని, యిప్పుడు ప్రముఖ ఫిల్మ్ ప్రొడ్యూసరు, శ్రీ పేకేటి శివరాం సాయంతో కొన్నాళ్లు యీ కార్యక్రమాలు నేనే నడిపాను.

ఆ తర్వాత స్వర్గీయ దుర్గాబాయి, వారి బృందావన్ బాలికలతో, కొన్నాళ్లు కార్యక్రమాలు నిర్వహించారు. అప్పటికి యింకా యీ పిల్లల కార్యక్రమాలు ఒక స్థాయికి చేరుకోలేదు. అటువంటి పరిస్థితులలో ఒక వనిత, అందులో ఒక ఉపాధ్యాయిని, తానే పిల్లలకు సమావేశపరచి రచనలు కూడా చేసి, కార్యక్రమాలు నిర్వహించడానికి అమితమయిన ఉత్సాహంతో ముందుకు రావడం, నాకు చాలా సంతోషాన్ని కలిగించింది.

"అమ్మా రచనలు చెయ్యాలి, పిల్లలను సమకూర్చాలి, వాళ్ళను తీసుకురావాలి, తిరిగి తీసుకెళ్లాలి. వారిచేత మాట్లాడించాలి. యివన్నీ మీరు ఒక్కరూ చేయగలరా?" అని ఒక చిన్న సందేహంలాంటి ప్రశ్న వేశాను. అప్పటికే ఆమె మొదటి బిడియంపోయి చాలా ధైర్యమూ ధీమావచ్చాయి. "ఓ తప్పకుండా, యిందులో మావారి సాయంకూడా నాకు చాలా ఉంటుంది." అని చాలా ఉత్సాహంతో ధైర్యంతో భరోసా ఇచ్చారు. ఆ "మావారే" మన రాఘవరావు.

తరువాత ఎన్నో విషయాలు ముచ్చటించుకున్నాము, చర్చించుకున్నాము. "ముందు కొద్ది కార్యక్రమాలను మీరు వచ్చి చూడండి. కొన్ని రచలను తయారు చేయండి"-అని సూచనలిచ్చి-ఆనాటికి పంపివేశాను. ఆమె ఎంత ఉత్సాహంతో తిరిగి వెళ్లారో, అంతకు రెట్టింపు ఉత్సాహంతో, ఆశతో నేను తిరిగి నా స్థానానికి తిరిగి వచ్చాను.

ఆ తరువాత కథ అప్రస్తుతం. ఆనతికాలంలోనే మా "బాలానంద" కార్యక్రమానికి ఒక అండ దొరికింది. ఆ దంపతు లిద్దరూ తమతమ ఉద్యోగాలకు రాజీనామాలిచ్చి, పూర్తిగా రేడియో కార్యక్రమాల నిర్వహణలో నిమగ్నులయ్యారు! మా రేడియో "బాలానంద" కార్యక్రమ నామధేయమే యీ "బాలానంద సంఘా"నికి ఆ తర్వాత "ఆంధ్ర బాలానంద సంఘానికీ ప్రాతిపదిక అయింది. అని సగర్వంగా చెప్పుకోగలము. ఆ సంఘం దినదినాభివృద్ధి గాంచి ఒక మహోన్నత సంస్థగా రూపొంది, యీనాటికి ధినదినప్రవర్ధమానంగా శాఖోప శాఖలుగా విస్తరిల్లి, రసభరితమయిన ఫలాలను అందిస్తూ, సన్మానింపబడుతూన్న ఒక వృక్షానికి ఆదిలో విత్తనం నాటినప్పుడు తోటమాలికి గునపం అందించిన మేరకు కూడ ఒక విధమయిన తృప్తి, గర్వము కలగడంలో ఆశ్చర్యమేముంది? అలాంటి అనుభూతే నాదీని.

నాటికీ, నేటికీ ఏనాటికీ బాలల సేవలో, శిక్షణలో, తృప్తిని సంతరించుకుంటూ, ఆంధ్ర సంస్థలలో తలమానికంగా యీ బాలానంద సంఘం, కలకాలం వర్థిల్లాలని ఆశిస్తున్నాను. *

## అక్కయ్యగారు

**తురగా జానకి రాణి**

అక్కయ్యగారు అంటే ఒకే ఒక్క వ్యక్తి మనందరికి గుర్తుకు వస్తారు–న్యాయపతి కామేశ్వరిగారు. ఆమె కంఠం వింటే చాలు–చిన్నపిల్లలకి మిఠాయి తింటున్నంత ఆనందం. మహిళలకు 'ప్రియబాంధవి' పలుకరిస్తున్న సంతృప్తి. రేడియోలో బాలానంద సంఘంలో బాల పత్రికలో అన్నిటిలో ఆమె అక్కయ్యే. ముఖ్యమంత్రులు, గవర్నర్లు, మంత్రులు, రాష్ట్రపతులు సైతం ఆమెను అక్కయ్యగారూ! అనే పిలిచేవారు. తమ్ముళ్ళనీ, చెల్లాయిలనీ, పసిపిల్లవాడిలా ఏడుస్తున్న 'అన్నయ్య'గారిని వదిలి మొన్న సాయంత్రం ఆమె సుదూర లోకానికి వెళ్ళిపోయారు.

మూడు దశాబ్దాలకాలం పిల్లలు, స్త్రీల రేడియో కార్యక్రమాలు మదరాసు, హైదరాబాదు కేంద్రాలనుండి సమర్పించి, ఆశేష ఆంధ్ర ప్రజానీకం హృదయంలో పెద్ద చోటు సంపాదించుకొన్నారు ఆమె. పత్రికల్లోను, పుస్తకాల్లోను, రంగస్థలం మీదా, సినిమాల్లోనూ వినోద విజ్ఞానాల్ని కమ్మని గోరుముద్దలుగా చేసి పిల్లలకు అందించిన వ్యక్తి ఆమె. తాము చేపట్టిన ప్రతి కార్యక్రమాన్ని ఒక పేరంటంలాగ, పెళ్ళిలాగ సంబరపడిపోతూ, సందడిగా జరిపించేవారు. అందులో ఒక్క పొరబాటు ఒక్క అపశ్రుతి–ఏది వచ్చినా విలవిలలాడే కళా హృదయం ఆమెది.

చిరునవ్వుతో నలుగురినీ ఆకర్షించి, సుతిమెత్తని కబుర్లతో నచ్చచెప్పి, పట్టుదలతో ప్రభుత్వాధికారులతో కూడా వాదించి, ఆంధ్ర బాలానంద సంఘాన్ని పేరెన్నికగన్న సంస్థగా రూపుదిద్దిన ఘనత ఆమెదే. రేడియో మహిళా సంఘాలను సంఘటితపరచి దేశం మొత్తాన హైదరాబాదుకి గొప్ప పేరు సంపాదించిపెట్టారు.

బాలోద్యమ ప్రారంభకులుగా, బాలసాహిత్య సృష్టికర్తలుగా పిల్లలరేడియో, రంగస్థల కార్యక్రమాలకు ఒక వరవడిని దిద్దిన నేతలుగా న్యాయపతి రాఘవరావు, కామేశ్వరమ్మ దంపతులకి తొలిపూజ జరపాలి తెలుగువారు. వారు పిల్లలకు చేసిన సేవకు ఋణం తీర్చుకునే ప్రయత్నం ఏదీ మన తెలుగుదేశం చేయలేదనే సిగ్గుతో ఒప్పుకోవాలి. ఒక పద్మశ్రీగానీ, ఒక కళాప్రపూర్ణ డాక్టరేటు బిరుదులు గానీ ఆమెకు యిచ్చుకునే భాగ్యం మన ప్రభుత్వానికీ విశ్వవిద్యాలయాలకు కలుగకుండానే వెళ్ళిపోయారు అక్కయ్యగారు.

*(ఆంధ్రపత్రిక సౌజన్యంతో 27-10-80)*

## ANDHRA BALANANDA SANGHAM (Regd.)

FOUNDED IN 1940
REGISTERED AT MADRAS IN 1947
AT HYDERABAD IN 1956

**FIRST ADVISORY BOARD MEMBERS**

Sri D. Narasaraju, Advocate General
Sri Khasa Subbarao, Editor, "Swatantra"
Sri B. N. Reddy, Film Producer
Sri Narla Venkateswararao, Editor, Andhra Prabha
Sri D. V. Krishna Sastri, Poet
Sri Chittor V. Nagaiah, Film Actor
Sri Kakumanu Nageswara Rao, Artist
Smt. C. Ammanna Raja, M.L.A.
Dr. Giri, Giri's Museum.
Sri V. E. S. Gupta, Bharat Scouts & Guides

**FIRST EXECUTIVE COMMITTEE, AT MADRAS (1947)**

**Smt. Nyayapathi Kameswari, President**
Sri K. S. Prakasa Rao, Film Producer, Vice-President
Sri K. Hanumantha Rao, Head Master, Vice-President
Sri N. Raghava Rao, General Secretary
Sri M. Ravindranath Tagore, Joint Secretary
Smt. D. Jogulamba, Joint Secretary
Sri G, L Narasimham, Treasurer

**Members**

Smt. T. Ahalya Devi
Sri C. N. Prasad
Sri M. Umamaheswara Rao
Sri K. Krishnamacharya
Kumari V. Lakshmi
Kumari Valluri Savitri
Master T. Mohan
Chi. D. Kalpakam.

* * *

# అక్కయ్య - గొప్ప ప్రసారకర్త

**గొల్లపూడి మారుతీరావు**

నా చిన్నతనంలో నాలాంటి వేలాదిమంది రేడియో అన్నయ్య, అక్కయ్యలకు అభిమానులం. మా యింట్లో రేడియో ఉండేది కాదు. పక్క యింటి శ్రేష్టి గారింట్లో రేడియోలో పిల్లల కార్యక్రమాన్ని - వారి యింటి అరుగు కిటికీ ఊచలకి వేలాడుతూ వినేవాడిని. శ్రవ్య మాధ్యమంలో -'బొమ్మ'ని కళ్ళకి కట్టే ప్రక్రియని అంత సమగ్రంగా, సాకల్యంగా, సాధికారికంగా సాధించినవారు మరెవరూ లేరని చెప్పగలను. ముఖ్యంగా ఆకాశానికి నిచ్చెనలు వేసి, ఆలోచనలకు రెక్కలు విప్పుకునే పసివారి మనస్సుల్లో ఆ కార్యక్రమాలు అమృతవర్షం కురిపించేవి.

మరో పన్నెండు సంవత్సరాలకి నేను హైదరాబాదు ఆకాశవాణిలో చేరాను. అప్పటికి అన్నయ్యగారు రేడియోలో పనిచేస్తున్నారు. కాని యిదేమిటి! అక్కయ్యగారు మహిళా కార్యక్రమాల విభాగంలో వున్నారు? అని ఆశ్చర్యపోయాను. వారిల్లు - ఆంధ్ర బాలానంద సంఘం - నారాయణగూడాలో వుండేది. నేను బర్కత్‌పురాలో వుండేవాడిని రోజూ రేడియో స్టేషన్‌కి నా స్కూటర్‌తో వారిని వెంబడిస్తూండేవాడిని. ఆనాటి హైదరాబాదు రిక్షాలలో మఠం వేసుక్కూచుని చెరో రిక్షాలో ఆఫీసుకి వచ్చేవారు. ఎక్కువగా అక్కయ్యగారిని పిల్లల కార్యక్రమాల జోలికి రానిచ్చేవారుకాదు అన్నయ్యగారు. అందుకు కారణం కేవలం ఆమె ఆరోగ్యమే. కాని అక్కయ్యగారి మనస్సెప్పుడూ పిల్లల కార్యక్రమాల మీద వుండేది. ఓసారి చిన్నపిల్లల కార్యక్రమాన్ని అన్నయ్యగారు నిర్వహిస్తున్నప్పుడు నేనూ, అక్కయ్యగారూ అనౌన్సరు బూత్‌లో వున్నాం. కార్యక్రమాన్ని చూసి ఆనందిస్తూనే ఉన్నట్టుండి కళ్ళనీళ్ళు పెట్టుకున్నారు అక్కయ్యగారు "నన్ను ఈ కార్యక్రమాల వేపు రానివ్వరు - నా ఆరోగ్యాన్ని గురించి భయపడుతూ" అన్నారు. ఆ కార్యక్రమాల పట్ల ఆమె అనారోగ్యం ఏ మాత్రం ముసుగువెయ్యని సందర్భమది.

అక్కయ్యగారి మహిళా కార్యక్రమానికి ఎన్నో రచనలు చేసినా బాగా గుర్తున్నవి-గొప్ప ప్రచారాన్ని సాధించిన సీరియల్స్-రెండు. ముప్పాళ రంగనాయకమ్మగారి 'బలిపీఠం', యద్దనపూడి సులోచనారాణిగారి 'సెక్రటరీ'. మొదటి సీరియల్‌లో సులోచనరాణి నటించారు. రెండింటిలోనూ శారదా శ్రీనివాసనే ముఖ్య భూమిక. ఒక విధంగా ఆమె అక్కయ్యగారికి దన్నుగా నిలిచేవారు. బలిపీఠం ఆదివారం మధ్యాహ్నం మహిళా కార్యక్రమంలో ప్రసారమయ్యేది. నేనెప్పుడూ డ్యూటీలో వుండేవాడిని. ప్రసారం అవుతూనే ఎవరో శ్రోతనుంచి ఫోన్ వచ్చేది-అక్కయ్యగారికి. ఆ ఫోన్‌లో మాట్లాడుతూనే అక్కయ్యగారు కళ్ళనీళ్ళు పెట్టుకునేవారు. బలిపీఠం ప్రసారానికీ ఆ రోజుల్లో ఆవిడకి పరిచయస్తులైనవారి నిజజీవితానికీ ఏదో లంకె వుండేది. ఏమయినా నేనూ, శారదా ఆమెని ఓదార్చేవాళ్ళం. అంత సున్నితమయిన హృదయం అక్కయ్యగారిది. ఆ రోజుల్లో బలిపీఠం మహిళా కార్యక్రమంలో ఓ చరిత్రగా చెప్పుకోవచ్చు.

ఓసారి అన్నయ్యగారు 'దంత వేదాంతం' నాటకంలో నా అల్లుడయ్యారు. మరోసారి నా 'అనంతం'లో పోలీసు. అన్నిటికీ అక్కయ్యగారు ప్రేక్షకులు. ఆ రోజుల్లో నాకు ఒకటి రెండు 'దొంగ' బదిలీలు అయినప్పుడు- ఆ దంపతులు నన్ను వారింటికి పిలిచి విందు చేశారు. అన్నయ్యగారు ఓ పాట రాసి పాడారు. దాన్ని యివాళ మిగుల్చుకోలేకపోయాను.

వృత్తిగా మహిళా కార్యక్రమాలు నిర్వహించినా ఆమె మనస్సులో మొదటి తాంబూలం చిన్న పిల్లల కార్యక్రమానికే. అది ఆమె స్వభావంలో సరళత్వానికి మచ్చుతునక. ఆ కార్యక్రమాల్ని విని ఆనందించే మొదటి శ్రోత ఎప్పుడూ అక్కయ్యగారే.

దరిమిలాను నాకు హైదరాబాదు నుంచి విజయవాడ బదిలీ అయింది 1968లో. ఆ తర్వాత వినడమేగాని-అన్నయ్య గారినీ, అక్కయ్యగారినీ మళ్ళీ కలుసుకునే అవకాశం రాలేదు.

వ్యక్తిగతమయిన ఆర్ద్రతనీ, అభిమానాన్ని ఓ ఉద్యమం లాగ కొన్ని తరాల శ్రోతలకు పంచిన - అతి సమగ్రమయిన ప్రసార కర్తలుగా అన్నయ్యగారినీ, అక్కయ్యగారినీ నేను పేర్కొంటాను. ఇది మాధ్యమపరంగా నేను చెప్పే మాట. వ్యక్తులుగా-పిల్లలు లేని ఆ దంపతుల కుటుంబం పెద్దది. గొప్పది. ఉన్నతమయినది. నిత్యనూతనమయినది. అందులో ఎందరో రచయితలు, కళాకారులూ, నటులూ, అధికారులూ, ఉద్యోగులూ-మరెందరికో చోటుంది.

**ఓ వ్యక్తి స్మృతి నూరు సంవత్సరాలు సజీవంగా నిలవడానికి ఏం కావాలి? ఆ వ్యక్తి జీవితంలో జీవలక్షణం కావాలి. జీవుని వేదన కావాలి. నడవడికలో నిప్పులాంటి నిజాయితీ కావాలి. అన్నిటికీ మించి గుండెలు నింపే ఆర్ద్రత కావాలి. వెరసి 'రేడియో అక్కయ్య' కావాలి.** *

# అక్క కాదు అమ్మే నాకు

**తురగా జానకీరాణి**

1956 మే నెలలో అనుకుంటాను నారాయణగూడలోని బాలానందం ఎదురుగా నిలబడి రిక్షావాడికి డబ్బులు యిస్తున్నారు కామేశ్వరిగారు. నేను ఎదురు వరుసలో వస్తూ రిక్షాదిగి, రోడ్డు దాటి వెళ్లి 'తెలంగాణా రచయిత మహాసభలలో నేను సినారెగారి వెన్నెలవాడ నృత్య దర్శకత్వం చేస్తున్నాను, రండి' అని కరపత్రం యిచ్చాను. ఆవిడ చిరునవ్వుతో అల్లాగే అన్నారు. నా పేరు అడిగి తెలుసుకున్నారు. ఆ కార్యక్రమానికి ఆవిడ వచ్చినట్టు లేదు. రాత్రి ఎనిమిది గంటలకు అది. అప్పట్నుంచే నేను బాలానందానికి వెడుతూ వుండేదాన్ని. పిల్లలతో నాట్యాలు చేయించేదాన్ని. అవి అన్నీ యిన్నీ కాదు, ఎన్నో ! అంతేకాక నేనంటే ప్రత్యేకం అభిమానంగా వుండేవారామె.

రేడియో కార్యక్రమాలలో నేను అప్పటికి పాల్గొంటూ వుండేదాన్ని. స్త్రీల కార్యక్రమం, నగరవాణి, సాహిత్య కార్యక్రమాలు, నాటకాలు చాలా వాటిల్లో నాకు ప్రమేయం వుండేది. ముఖ్యంగా నేను డ్రామా ఆర్టిస్టును కావటంవల్ల చాలా నాటికలలో పాల్గొనమని నాకు పిలుపు వచ్చేది. నాకు అదే యిష్టం కూడా. కానీ అక్కయ్యగారు నా 'ఇండెక్సు కార్డు' తన దగ్గర పెట్టుకొని, డ్రామా వారికి అందకుండా, స్త్రీల కార్యక్రమానికి పిలుస్తుండేవారు అన్నీ 'లైవ్' కార్యక్రమాలే.

నా దస్తూరీ అప్పటికీ యిప్పటికీ చాలా అధ్వాన్నం. నేను ఏది వ్రాసినా ఆమెకు అసలు అర్థమయ్యేది కాదు. ఆమె ఎడం చేత్తో వ్రాసినాగానీ ముత్యాలకోవలాంటి అక్షరాలు. ఉదయం పూట ఆమె యింట్లో చిన్న బల్ల దగ్గర కూర్చుని కార్యక్రమ వివరాలు వ్రాసుకునేవారు. నేనొకసారి సరోజినీ నాయుడు గురించి ప్రసంగం వ్రాసుకుని తీసుకువెళ్లాను. అది కూడా సగమే. ఆమె చదవడానికి ప్రయత్నించారు. "భారత కవికోకిల సరోజినీనాయుడుగారు"-అంతే. అక్కడ ఆగిపోయారు. నాకు కాగితం యిచ్చేసి 'బాగుందమ్మా-బాగుంది. మధ్యాహ్నం వస్తున్నావుగా!" అన్నారు. అంత నమ్మకం నాలో ఆమెకి.

ఇంకోసారి 'వంటల్లో కల్పించుకునే భర్త'-అని ఒక ప్రసంగం యిచ్చారు. సరే యథాప్రకారం నేను పన్నెండున్నరకి ప్రసంగం తయారుచేసుకుని వెళ్లాను. దానిలో ఒక చోట 'మా వంటవాడు నాయరు'-అంటూ ప్రస్తావన వచ్చింది. అది నిజానికి కృష్ణశాస్త్రిగారి భార్య రాజహంసగారు చెప్పిన ఉదంతం. వంటవాళ్ళు యిష్టమొచ్చినట్టు నూనె వాడేస్తారు అని చెప్పడం అన్నమాట. 'మా వంటవాడు నాయరు' అని నేను ప్రారంభించగానే అక్కయ్యగారు కంగారుగా చేతులు చూపిస్తూ నన్ను ఆపడానికి ప్రయత్నించారు. నాకేమిటో అర్థంకాక చదువుకుంటూ పోయాను. ఆమెకు చెమటలు పట్టాయి. ఆ తర్వాత చెప్పారు, అప్పటి స్టేషనుడైరెక్టరుగారి పేరు నాయర్‌గారు అని. ఎన్నో ప్రసంగాలు, రూపకాలు, నాట్యాలు, మహిళా కార్యక్రమాల ప్రారంభోత్సవం ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీర్సులో జరిగింది. దానిలో నా డ్యాన్సు, రావు బాలసరస్వతి రికార్డు. ఆ తోటలో నొకటి ఆరాధనాలయము-చేస్తాను అన్నాను. తీరా ఆ రికార్డు దొరకలేదు. ఒంటిగంటకి రాయప్రోలు జానకీదేవిగారు వెన్నెల వాడలోంచి 'రాడేమే నా ప్రియుడు' అనే పాట పాడతారు, దానికి చెయ్యమన్నారు. ఒకటిన్నర గంటల ప్రోగ్రాములో లైవ్ అది చేశాను. రవీంద్రభారతి స్త్రీల కార్యక్రమాల విషయంలో చాలా శ్రద్ధ. గొబ్బెమ్మ పూల అలంకారం, పూర్ణమ్మ కలశం అలంకారం తనే చెయ్యాలి. అలాగే Snow White సిండ్రిల్లా నాటకాల విషయంలో దుస్తులు, అలంకరణ అన్నీ Style గా చేసేవారు.

'1956-66' దశాబ్ద సంచిక నేనూ, మావారు కృష్ణ మోహన్‌రావుగారు ఎడిట్ చేశాం. అప్పటికీ యిప్పటికీ 'నేను-బాలానందం' అనే శీర్షిక మరుపురాకుండా నిలిచిపోయింది. బ్రహ్మానందరెడ్డిగారు రిలీజు చేశారు ఆ సంచికను. రవీంద్ర భారతిలో ప్రోగ్రాము అప్పుడు వందన సమర్పణకు మొదలైన వాటికి నన్ను ముందుకు లాగేవారు. అన్నయ్యగారు అవకతవకగా అన్నీ మర్చిపోయి మాట్లాడుతారని ఆమె అనుమానం. నాట్యాలు, కోలాటాలు, టాబ్లోలు ఎన్నో. పిల్లలకు బాగా తిండి పెట్టాలని ఆమె నమ్మకం. ఇడ్లీలూ, పెరుగన్నం తెప్పించి ప్రతి ఒక్క పిల్లకీ ఆకులో వేసి యిచ్చేవారు. చిన్నపిల్లను కూడా దానికి యిష్టమేమిటో అడిగి తెలుసుకునేవారు.

దశాబ్ద ఉత్సవాల తర్వాత నన్ను కౌగిలించుకొని 'మన మంతా ఒకే కుటుంబం అయిపోయాం జానకీరాణీ' అని ఉద్వేగంగా మాట్లాడారు. మా ఉషని కడుపుతో ఉన్నప్పుడు నాకు చీరపెట్టి ఆదరించారు. ఆమెకి మెత్తగావున్న పుల్కాలంటే యిష్టంగా తినేవారు. నిండైన విగ్రహం. చిరునవ్వులు చిందే గుండ్రని ముఖం. అతి మధురమైన కంఠధ్వని.

మావారు పోయినప్పుడు ఆ సాయంత్రం మా యింటికి వచ్చేశారు. అక్టోబరు 2వ తేదీ కార్యక్రమానికి వచ్చినవాళ్ళంతా వచ్చేశారు. నిర్ఘాంతపోయి కలవరపడిపోతూ ఎంతో దుఃఖ





పద్దారు. ఆ తర్వాత నా రేడియోలో చేరిక. ఆమె కార్యక్రమాలు విని నవ్వుతూ మాట్లాడమ్మా, నీ మనసులో ఏమి వున్నాగానీ- అని చెప్పారు. మా డైరెక్టరు పుర్లెల వెంకటేశ్వర్లుగారి దగ్గరకి వచ్చి 'జానకీరాణీ ఎంతో బాగా చేస్తోంది కార్యక్రమాలు' అని చెప్పి వెళ్లారు. ఎంత ఔదార్యం! అమ్మమ్మ కథలు అని చెప్పమంటే వచ్చి ఎంతో ప్రేమగా చెప్పారు. అమ్మమ్మగారు తాతయ్య కబుర్లు.

నేను కార్యక్రమాలు చేసేదాన్నిగానీ ఆ మాధుర్యం, ఆ తీపి అంతగా వుండేవికావు. సైంటిఫిక్‌గా చేసేదాన్ని. ఆమె అల్లా కాదు. ప్రత్యక్షరం చాలా జాగ్రత్తగా చూసి ఉపయోగించే వారు. అల్లాంటి వ్యక్తి మరొకరు పుట్టబోరు. ఉగాదినాడు ఆనందబజారు-పెడితే ఎంతో జాగ్రత్తగా అన్నీ సమర్థించుకునే వారు. అందర్నీ పలుకరించి ఎటువంటి చదువురాని వారని గానీ గౌరవించి, వారిలోని ప్రతిభను గుర్తించేవారు. గొప్ప నిర్వహణా సామర్థ్యం ఆమెది.

అన్నయ్యగారు నన్ను "మీరు" అని సంబోధించేవారు. అక్కయ్యగారు మాత్రం "నువ్వు" అనేవారు. అదేమిటండీ అక్కయ్యగారు నాకంటే పెద్దవారు అంటే "మగవాళ్లు అల్లానే పిలవాలి" అన్నారు. ఆరేళ్ల పాపగా ఉన్నప్పుడు మదరాసు ఎగ్మూరులో నేను ఆకాశవాణి పిల్లల ప్రోగ్రాంకి వెళ్లేదాన్ని 1942-43 సంవత్సరాల్లో అయితే ఎంత చెప్పినా ఇద్దరికీ కూడా గుర్తుకురాలేదు.

కుటుంబాన్ని ఒక్క త్రాటిమీద నడిపిన ఆమె సమర్థత ఎంతో మెచ్చుకోదగినది. మంచి-మర్యాద, మాట-మన్నన అన్నీ తెలిసినవారు అక్కయ్యగారు. మానవత్వం మూర్తీభవించిన మహిళ.

నాకు మాత్రం ప్రత్యక్షంగా గురుస్థానంలోనివారు ఎందు కంటే ఆమె పాత్రలోనే ఇరవై ఏళ్లు జీవించాను కనుక. అశ్రు నయనాలతో ఆమెకు నా కార్యక్రమంలో శ్రద్ధాంజలి ఘటించాను.

సుమారు యాభై ఏళ్ల అనుబంధం అది. జ్ఞాపకాలు ఎన్నో !

*

## అక్కయ్య, రావూ...?

**అక్కయ్య ప్రథమ వర్ధంతి సంచికలో**
**శ్రీ ముళ్ళపూడి రమణ**

రేడియో అక్కయ్యకి

బుడుగు నమస్కరించి వ్రాసేది.

చిన్న పిల్లలందర్నీ దేముడు తనే దగ్గరుండి పెంచాలను కున్నాట్ట- కానీ పాపం అన్ని చోట్లా వెళ్ళడానికి టైము చాలక అమ్మల్నీ నాన్నల్నీ తన ఏజెంట్లుగా పంపించాట్ట-ఇలాని బామ్మ చెప్పిందిలే. మళ్ళీనేమో పిల్లలకి అన్నంపెట్టి బళ్లో పడేసి పెంచెయ్యడం చాలదు గదా. అసలు పెంచడం అంటే ఈ పెద్దవాళ్ళకి తెలీదుగదా పాపం. కుంచెం బోల్డు ఖదలు పాటలూ ఆటలూ జోకులూ చెప్పాలిగదా - వాళ్ళని నవ్వించాలి గదా! ఆడించాలి గదా. అందుకోసం దేముడు అన్నయ్యల్నీ అక్కయ్యల్నీ పంపించాట్ట. అయితే మామూలు అన్నయ్యలూ అక్కయ్యలూ వాళ్లా తమ్ముళ్ళనీ చెల్లాయిలనీ ఏడిపించుతారు గానీ ఆడించరు గదా. వాళ్ళకి సిగరెట్టులు తేడానికీ లా లెటర్సులు తీసుకెళ్ళి రెండు జెళ్ళ సీతల కివ్వడానికీ-వాళ్లు రోడ్డుమీద వెళ్తుంటే ఈల వేసిపెట్టడానికి మాత్రం 'దామ్మా తమ్ముడూ' 'దామ్మా చెల్లాయి' అంటారు. ఉత్తప్పుడేమో 'పోరా న్యూసెన్సూ' అని నెత్తిమీద వీపుమీద ప్రైవేటు చెప్పేస్తారు. అలాంటి వాళ్ళకి ప్రైవేటు చెప్పటానికోసం, దేవుడు మెద్రాసులో మిమ్మల్నీ రేడియో అన్నయ్యనీ పంపించాట్ట. అప్పుడు ఆ రోజుల్లో మెద్రాసులో పుట్టిన పెరిగిన తెలుగు పిల్లలు ఎంత లక్కీయో గదా. మీరు మాకెన్ని ఖదలు చెప్పారో-మా చేత ఎన్ని చెప్పించారో, ఎన్ని పాటలు పాడించారో-ఎన్ని నాటకాలు ఆడించారో-ఎన్ని టిఫిన్సులు చాక్లెట్సులూ బుక్సులూ బొమ్మలూ కొనిపెట్టారో గదా. ఇంట్లో అమ్మలూ నాన్నలూ అక్కలూ అన్నలూ బళ్లో మేస్టర్లూ ఆ రోజులసేపు మా బుర్రలమీద వీపుల మీద చెవిలమీద చెప్పిన ప్రైవేట్లన్నీ మర్చిపోయేలా-ఆదివారంనాడు మీరిద్దరూ మమ్మల్ని ఆడిపించే వాళ్లుగదా. మీ చుట్టూ పరిగెట్టి మేమెన్నో దాగుడు మూతలాడుకున్నాం గదా. ఆడుతూ పాడుతూనే బోల్డు చదువు పాఠాలు కూడా మాజిక్కులా నేర్చేసుకున్నాం గదా. అబ్బ! ఎంత చక్కగా ఉండేది అప్పుడు! ఇప్పుడు ఈ చిన్నచిన్న బుడుగులకీ సీగాన పెసూనాంబలకీ మీ ఖదలు చెప్తె నమ్మటంలేదు. కొయ్ కొయ్ అంటున్నారు. అన్నీ పచ్చి ఖదలు అంటున్నారు. వాళ్ళని నమ్మించటానికైనా మళ్ళీ రావా అక్కయ్యా! అన్నయ్య నీ కోసం బెంగపెట్టుకున్నాడు. అన్నయ్యచేత మళ్ళీ మాకు పాటలూ ఖదలూ చెప్పించడానికేనా రా అక్కయ్యా.

ఇట్లు
బుడుగు

# మరపురాని అక్కయ్యగారు

**పాలగుమ్మి విశ్వనాథం**

కొందరు వ్యక్తుల వల్ల వారు పనిచేసే సంస్థల పేరు ప్రతిష్టలు పెరుగుతాయి. కొందరు ఆ సంస్థలలో చేరి, ఎదిగి అనుభవం గడించుకుని సంస్థల పేరు నిలబెడతారు. మొదటి కోవకు చెందుతారు కామేశ్వరమ్మ, రాఘవరావు దంపతులు. "రారండోయ్! రారండోయ్! పిల్లల్లారా రారండోయ్!" అని మధ్యాహ్నం రేడియోలో వినిపించగానే చిన్నా పెద్దా అంతా రేడియో సెట్ల ముందు చేరేవారు. బాలవాణి ఇంటింటా వినిపింపచేసి, ఆకాశవాణిలో బాలల కార్యక్రమాలకి ప్రత్యేక స్థానం సంపాదించిపెట్టిన ఘనత రాఘవరావు, కామేశ్వరమ్మ దంపతులకే దక్కుతుంది. వారి అసలు పేర్ల కంటే రేడియో అన్నయ్య, రేడియో అక్కయ్య అనగానే వెంటనే మెరుపు మెరిసినట్లు, ఆ జంట మన జ్ఞాపకాల తెరలు ప్రక్కకు తీసేసి సాక్షాత్కరిస్తారు చిద్విలాసంతో. రాఘవరావుగారు, కామేశ్వరమ్మగారు ఒకరి కొకరు ఎప్పుడు పరిచయం అయ్యారో తెలియదుగాని, ఆ శుభముహూర్తం బాల ప్రపంచానికి ఒక వరంగా పరిణమించింది.

ఆ దంపతులతో నా మొదటి పరిచయం అప్పటి మద్రాసు నగరంలో పిల్లల పత్రిక "బాల" వెలువడినప్పుడు, మైలాపూర్‌లో వారిల్లు వెతుక్కుంటూ వెళ్ళి 'బాల' మొదటి సంచిక అప్యాయంగా చేత్తో పట్టుకుని, తీసుకువచ్చి మా అన్న పిల్లలకు ఇచ్చాను. అప్పుడప్పుడు మా అన్న పిల్లలను, ఆకాశవాణి కేంద్రానికి తీసుకు వెడుతుండేవాణ్ణి, పిల్లల కార్యక్రమాలలో పాల్గొనడానికి.

తర్వాత 1957 నుంచి, సుమారు ఒకటిన్నర దశాబ్దాలు, ఆకాశవాణి, హైదరాబాద్ కేంద్రంలో అన్నయ్య, అక్కయ్యలకి సన్నిహితంగా పనిచేసే అవకాశం లభించింది.

ఆ జంటలో ఏ ఒక్కరినీ విడదీసి ప్రత్యేకంగా చెప్పడం కష్టం. వారి ధ్యేయం, ఆదర్శాలు, అభిప్రాయాలు ఒక దానికొకటి పెనవేసుకుని ఒకే దిక్కుగా, ఒకే గమ్యం కోసం జీవితాలను అంకితం చేసిన ధన్యజీవితం వారిది. బాలల మనోవికాసానికి వారు తీర్చిదిద్దిన అనేక కార్యక్రమాల పరంపర వల్ల ఆకాశవాణి సుసంపన్నం అయింది.

ఆదివారం, ఆకాశవాణి ఆవరణ అంతా 12 గంటల నుంచి, పిల్లలతోటి వారి తల్లితండ్రులతోటి మహా కోలాహలంగా ఉండేది. అక్కయ్యగారు శనివారం 12 ఏండ్లలోపు బాలబాలికలకు "బాలానందం" కార్యక్రమం, ఆదివారం అన్నయ్యగారు 12 ఏండ్లు పై నిండిన పిల్లలకు 'బాలవినోదం' కార్యక్రమం అన్నయ్యగారు నిర్వహించేవారు.

అక్కయ్యగారు 'బాలానందం' కార్యక్రమంలో పిల్లలకి కథ చెప్పడం ఓ ప్రత్యేక ఆకర్షణ. అప్యాయంగా పిల్లల్ని చుట్టూ కూర్చోపెట్టుకుని, కథలో తర్వాత ఏం జరుగుతుందో అనే ఉత్సుకత తగ్గకుండా అక్కయ్యగారు కథ చెప్పే తీరు అనితర సాధ్యం. వయస్సుతో నిమిత్తం లేకుండా అక్కయ్యగారి కంఠంలో శ్రోతల్ని ఆకట్టుకొనే లక్షణం చివరిదాకా ఒక్కలాగే ఉంది. దైనందిన వ్యవహారాల్లో కూడా, అపరిచిత వ్యక్తులు అక్కయ్యగారితో అయిదు నిమిషాలు మాట్లాడితే చాలు, ఎంత కాలంగానో తెలిసి ఉన్న ఆత్మీయులతో మాట్లాడుతున్నంత చనువు ఏర్పడి పోయేది. ఆ దంపతులకి మరో లక్షణం ఉండేది. ప్రతిభను ఇట్టే పసిగట్టి, ఆ ప్రతిభావంతుల్ని ప్రోత్సహించి (మోటివేట్ చేసి), తాము చేపట్టిన కార్యక్రమాలలో భాగస్వాములు అనే భావం కలగచేసి, చిత్తశుద్ధితో పనిచేసే కార్యకర్తలను తయారు చేయగలగడం, అల్లా అన్నయ్య అక్కయ్యలకు నమ్మినబంటుల్లా పనిచేసేవారు ఎందరో తయారయ్యారు.

ఈ దంపతుల కార్యదీక్ష, వారి సౌజన్యం వారి చుట్టూ ఎంతో బలగాన్ని సంపాదించిపెట్టింది. జి.పి.ఎస్. నాయర్ అప్పుడు స్టేషన్ డైరెక్టర్‌గా ఉండేవారు. ఆయన విజయవాడ, హైదరాబాద్ ఆకాశవాణి కేంద్రాల అభివృద్ధికి ఎంతగానో కృషి చేశారు. ఆయనకు హైదరాబాద్ నుంచి వేరే చోటికి బదిలీ అయ్యింది. ఆ సందర్భంగా అన్నయ్య, అక్కయ్యలు, నాయర్ దంపతులకి వీడ్కోలు విందు ఏర్పాటు చేశారు. స్థలం ఎక్కడ అంటే రాజేంద్రనగర్‌లో అగ్రికల్చరల్ యూనివర్సిటీకి దగ్గరలో ఉన్న 'కిద్వాయ్ గార్డెన్స్'లో. ఆ వీడ్కోలువిందు వీడ్కోలు ఉత్సవంలా జరిగింది. అన్నయ్య గారితో బాల ప్రపంచం అంతా అక్కడ ఉంది. అక్కయ్యగారి వెంట హైదరాబాద్, చుట్టు పక్కల ఊళ్ళలో ఉన్న మహిళా మండలి సభ్యులంతా ఉన్నారు. కిద్వాయ్ గార్డెన్స్ కళకళలాడుతూ కన్నులపండుగగా తయారయింది. అన్నయ్యగారు ఉంటే ఇంకా ఆటపాటలకి లోటేముంది. ఉదయం పది గంటల నుంచి సాయంత్రం 6 గంటల దాకా (భోజన విరామసమయం తప్ప) ఆటపాటలతో కిద్వాయ్ గార్డెన్స్ మ్రోగిపోయింది. నాయర్ దంపతులు ఇల్లాంటి వీడ్కోలు ఎక్కడా చూడలేదు. ఆవేళ ఆయన తన్మయత్వంతో మాట్లాడారు. ఆకాశవాణి ఇంటింటా వినిపింపజేసి, "ఆకాశవాణికి ఇంతమంది



శ్రోతలను, అభిమానులను సంపాదించిపెట్టిన అన్నయ్య, అక్కయ్య జంటకు జోహార్! నేను ఇల్లాంటి వీడ్కోలు ఉత్సవం ఎక్కడా చూడలేదు. ఇల్లాంటి కార్యకర్తలు ఆకాశవాణికి ఉండడం ఆకాశవాణి అదృష్టం. ఆకాశవాణి తరఫున నా తరఫున కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను" అంటూ ఎంతో వినమ్రతతో అన్నయ్య, అక్కయ్యలను అభినందించారు.

అన్నయ్య, అక్కయ్యలది మార్గం-ధ్యేయం ఒకటే అయినా పనిచేసే తీరులో తేడా ఉండేది. వినీలాకాశంలో విచ్చలవిడిగా విహరించే మనస్తత్వం అన్నయ్యగారిది. ఆయనకు తన కార్యక్రమాల గురించి ఆదుర్దాగాని, ఇది ఎలా జరుగుతుందో అనే సందేహాలుగాని ఉండేవి కావు. అప్పటికప్పుడు ఒక కార్యక్రమాన్ని రూపొందించే సామర్థ్యం అన్నయ్యగారికుండేది. పాటలుగాని, నాటికలుగాని అవలీలగా వ్రాసే ప్రతిభా పాటవాలు అన్నయ్యగారివి. ఇంక అక్కయ్యగారి తత్వం వేరు. తను చేయబోయే కార్యక్రమాల గురించి ముందుగా ఆలోచించేవారు. సన్నిహితులతో సంప్రదించేవారు. ఫలానా సందర్భానికి ఎవరిచేత మాట్లాడిద్దాం? ఆయా రంగాల్లో ప్రముఖులైన వ్యక్తులు ఎవరు? పలానా పండగకి 'సంగీతనాటిక' ఉంటే బాగుంటుందేమో! ఇలా మూడు నెలల ముందర నుంచీ ప్రతి విషయమూ కూలంకషంగా ఆలోచించి నిర్ణయించేవారు. ప్రతి చిన్న విషయానికి ఎంతో శ్రద్ధ తీసుకునేవారు.

ఆ దంపతులిద్దరికీ నా మీద ఎంతో ఆదరాభిమానాలు ఉండేవి. ఒకే కుటుంబంలా పనిచేసేవాళ్ళం. విజయవంతంగా నడిచిన బాలల, స్త్రీల కార్యక్రమాలలో పాలుపంచుకునే అదృష్టం నాకు ఎంతగానో లభించింది. ఆ దంపతులు హైదరాబాద్ ఆకాశవాణి కేంద్రంలో 1956 అనుకుంటా అడుగుపెట్టేసరికే, నేను అక్కడ పనిచేస్తుండేవాడిని. వారు చేరిన ఆ మొదటి రోజుల్లో "విశ్వనాధంగారూ! స్వాతంత్ర్య దినోత్సవం వస్తోంది కదా!మనం ఏం చేద్దాం" అని అడిగారు అక్కయ్యగారు. ఆ హాలులోనే చివర కూర్చున్న వ్యక్తిని చూపిస్తూ "ఆయన్ని అడుగుదాం" అన్నా. ఆయన కృష్ణశాస్త్రిగారు. ఆయన కూడా కొత్తగా ఆకాశవాణికి ప్రయోక్తగా చేరారు. అక్కయ్యగారు అనుమానంగా చూస్తూ "ఆయన వ్రాస్తారా?" అన్నారు. అప్పటికే "రాయని భాస్కరుడు" అని శ్రీశ్రీ ముద్దుగా కృష్ణశాస్త్రికి ఇచ్చిన బిరుదు ఉండనే ఉంది. "ఆ విషయం నేను చూస్తాను రండి-రండి వెడదాం" అని కృష్ణశాస్త్రి దగ్గరికి చేరాం ఇద్దరం. అక్కయ్యగారు చిరునవ్వుతో నమస్కరిస్తూ "మీరు స్త్రీల మీద దయ ఉంచి, మా స్త్రీల కార్యక్రమానికి రాబోయే స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఏదైనా వ్రాసి ఇవ్వాలి" అని అడిగారు ఆయన చిరుమందహాసంతో "అల్లాగే" అన్నారు. అక్కడ నుంచి నేను ఆయన వెంటబడ్డా అప్పులాడిలా. ఆయనకూ నాకూ ఇది అలవాటే కాబూలీవాడైనా ఎప్పుడైనా 'అప్పు' వదులుకుంటాడేమోనని, విశ్వనాధం 'పాట' చేతిలో పెట్టేదాకా నిద్రపోనివ్వడు-అనేవిషయం అయనకే తెలుసు. 'మణికింకిణి' అనే రమ్యమైన నాటిక వ్రాసి ఇచ్చారు శాస్త్రిగారు.

కింకిణీ !మణి కింకిణీ!
ఆగవా ఒక కథ ఏదేని ఆలపించిపోదుగాని !
నిలువు నిలు చిరపథికురాలా
నిలిచి మన స్వాతంత్ర్య కథలను
నీవు విన్నది నీవు కన్నది నేడు వినిపించెదవు గానీ!

అనే పాటతో ఆరంభం అయి ఎంతో రక్తిగా నడుస్తుంది ఆనాటిక. అల్లాగే మరోసారి వినాయక చవితి పండుగకు, అన్నయ్యగారు, అక్కయ్యగారు పక్కనే నేను, కృష్ణశాస్త్రిగారిని చుట్టుముట్టాము. అన్నయ్యగారు "శాస్త్రిగారూ! వినాయకచవితి పిల్లల పండుగ -కనుక మీరు మా పిల్లలకి, ప్రతి వినాయకచవితికి పాడుకునేలా మంచి పాట వ్రాసి ఇవ్వాలి" అంటూ తమ అప్లికేషన్ ముందు పెట్టేరు. వెంటనే అక్కయ్యగారు అడ్డుపడి "శాస్త్రిగారూ, స్త్రీలు కనకుండా పిల్లలు ఎక్కడి నుంచి వచ్చారండీ! అందుకు ముందుగా వచ్చే మా స్త్రీల కార్యక్రమానికి మీరు ముందుగా మంచి పాట వ్రాసి ఇవ్వాలి" అని స్త్రీల కార్యక్రమం యొక్క ప్రాముఖ్యతని గుర్తు చేస్తూ, అన్నయ్యగారికి పోటీగా నిలబడ్డారు. శాస్త్రిగారు నవ్వుతూ ఇద్దరికీ కూడా చెరో పాట ఇచ్చారు నాలుగు రోజుల తర్వాత! శాస్త్రిగారి ప్రతిభ ఎల్లాంటిదంటే, స్త్రీలకు ప్రత్యేకంగా నప్పే పాట

వందనం గిరినందినీ ప్రియనందనా!
వందనం మునిబృందహృదయ స్పందనా!
వందనం కరివదన కరుణా సదన నీ పద
కమలముల కడవందనం...
అయ్యకడ ఐశ్వర్యమడిగి-అమ్మకడ సౌభాగ్యమడిగి
నెయ్యమున నీ చరణదాసుల కియ్యవా దేవాదిదేవా"

అంటూ స్త్రీల కార్యక్రమానికి పాట వ్రాశారు.

ఇంక అన్నయ్యగారికి

భలే ఎలకసవారీ ఎలాగెక్కుతావు
ఛలో అంటూ ప్రతీయింట ఎలా తిరుగుతావో
భలేవాడవీవు"

అంటూ బాలల కార్యక్రమానికి వ్రాసి ఇచ్చారు.

ఈ రెండు పాటలు కూడా బహుప్రచారం పొంది, ఎన్నోసార్లు ప్రసారం అయ్యాయి. ఒకసారి సంక్రాంతి సందర్భంగా అక్కయ్య

శాస్త్రిగారిచే వ్రాయించిన నాటిక.

"రండమ్మ హంసలు రామచిలకల్లు
పండక్కి మా యిల్లు పచ్చతోరణము
ఆ హంసలెవరమ్మ? ఆ చిలుకలెవరే
హంసలే మా యింటి ఆడబడుచుల్లు
చిలకలే మా యింటి చిట్టికోడళ్లు
పండక్కి మా యిల్లు పచ్చతోరణం...

అంటూ సంక్రాంతి ముచ్చటలతో నాటిక ఉత్సాహంగా నడుస్తుంది. మరోకసారి శ్రావణమాసం-ఆ ముత్తైదువలు కంటికి కట్టేట్లు అద్భుతమైన పాట వ్రాసి ఇచ్చారు శాస్త్రిగారు.

అపుడవురా నిజమేనా? అవునా ఈ రాకలు ముత్తైదువలేనా!
విరిగి ఇంద్రధనుసు నేలకొరిగేనా ఒరిగేనా
విరితీగకు నడకవచ్చి ఓరిగేనా అరిగేనా
సరిసరి శ్రావణమాసపు వరలక్ష్మిని కొలువ
పురులువిప్పి నెమలి గుంపు తరలేనా! తరలేనా ॥

అని ఒక రేడియో వారోత్సవాల సమయంలో ఆహ్వానితుల సమక్షంలో, ఆకాశవాణి ఏర్పాటుచేసిన స్త్రీల కార్యక్రమానికి పైన ఉదాహరించిన పాట వ్రాశారు శాస్త్రిగారు. అక్కయ్యగారు 'మన కార్యక్రమానికి ప్రత్యేకంగా స్వాగతగీతం ఉండాలంటూ, మల్లవరపు విశ్వేశ్వరరావుగారిచే స్వాగతగీతం వ్రాయించారు.

స్వాగతం! స్వాగతం! సదస్సులకిదే వందనం
ఆకాశవాణిదే ఆహ్వానం! మహిళల రేడియో మహోత్సవం
సాదరమ్ముగా సాభిమానముగ అరుదెంచిన మా
సదస్సులకిదే వందనం
శ్రోతలకిదే అభివందనం ॥

అక్కయ్యగారు ఎప్పుడూ స్త్రీల కార్యక్రమాలు వ్యక్తిత్వం, వాటి ప్రత్యేకత చాటుతూ ఉండాలనీ, స్త్రీల కార్యక్రమాలలో ప్రసారమయ్యే ప్రతి అంశము, స్త్రీల ప్రయోజనాలకి ఉపకరించేలా ఉండాలనీ తాపత్రయపడుతుండేవారు. స్త్రీల కార్యక్రమాలలో ప్రసారమయ్యే ప్రతి పాట కూడా, స్త్రీలకి సంబంధించిన పాటగా ఉండాలని ప్రత్యేకశ్రద్ధ తీసుకునేవారు. అక్కయ్యగారి అభిప్రాయానుసారంగా దాశరథిగారు ఒక ఉగాదికి, 'ఉగాది'ని స్త్రీతో పోలుస్తూ మంచి పాట వ్రాశారు.

గగనాన నిండింది పసుపు
హవానాన నిండె కుంకుమము
ఆకాశ భూదేశ మైక్యమైనట్లు
పసుపు కుంకుమలతో పడతి వచ్చేను
వచ్చెనమ్మ ఉగాది పడతి వచ్చేను
వెచ్చవెచ్చని మావివిరులు తెచ్చేను

లోకమంతా పూలకోక ధరియించెను
కోకిలా ముత్తైదుకొసరి కూసెను
పూలతో ఉగాది పొలతినారాధించి
ఏడాది పొడుగునా పాడుకొందమ్మా ॥

ఆ రోజుల్లో, నిత్యజీవితంలో కూడా ఆలోచనలన్నీ ఆకాశవాణి మీదకే పరుగిడుతుండేవి. నిత్యనూతనంగా, కార్యక్రమాలు ఉత్సాహం సడలకుండా ఉండాలంటే ఏమేమి చెయ్యాలి? అనే ధ్యాసే ఎప్పుడూ ఉండేది. అక్కయ్యగారితోటి, అన్నయ్యగారి తోటి ఆత్మీయంగా మాట్లాడుకునే సందర్భాల్లో, అనేక విషయాలు మీదకి సంభాషణ దూసుకుపోతుండేది. ఒకసారి నేను మాట్లాడుతూ, "నిత్యజీవితంలో కొందరు వ్యక్తులు అపురూపంగా తారసపడుతుంటారు. పదిమందితో కలిసిపోయి ఆనమాలు లేకుండాపోయే వాళ్లలా కాకుండా, పదిమందికి ప్రత్యేకంగా కన్పిస్తారు. వాళ్ళు ఒకలాగ అర్థంకారు, చెప్పలేని ఆకర్షణ ఏదో వాళ్లలో ఉంటుంది. మా చిన్నతనంలో మా ఊళ్లో ఒకావిడ ఉండేది. ఆవిడని 'పాటల శేషమ్మ' అని పిలిచేవారు. ఆవిడ అందరి ఇళ్ళకీ వెడుతుండేది. కొత్త పాతలేకుండా, వరసుల కట్టేసి ఆప్యాయంగా మాట్లాడుతుండేది. ఎవరి ఇళ్ళల్లో అయినా సరే, వాళ్ల పనుల్లో సాయం చేస్తుండేది. ఆవిడ ఎప్పుడూ ఆనందగా, అడుగడుగునా పాట పాడుతుండేది. ఆవిడ పాటల పుట్ట. ఎవరింటికి వెడితే వాళ్లు చిన్నా పెద్దా అంతా చుట్టూ చేరేవారు. ఇంటి కోడలు కాస్త ఆలస్యంగా లేచి పళ్లు తోముతూ కనిపిస్తే వెంటనే

పగడాల రాయెక్కి కోడలు పలువరస తోమింది కోడలు
ముత్యాల రాయెక్కి కోడలు మునిపళ్లు తోమింది కోడలు
నలుపైన రాయెక్కి కోడలు నాలికా గీసింది కోడలు

అంటూ అడుగుడుగునా హాస్యం తొణికిసలాడే పాటలు పాడు తుండేది అని పాటల శేషమ్మగారి జ్ఞాపకాలు మాట్లాడుతూ, "శ్రీ సూర్యనారాయణ మేలుకో" అనేపాట మొదలు, రాత్రి పాడుకునే లాలిపాటల ద్వారా ఎన్నెన్నో పాటలు పాడుతుండేది" అంటూ జ్ఞాపకం వచ్చిన పాటల పల్లవులు ఏవో పాడేను. అంతే ఆ మర్నాడు, అక్కయ్యగారు మీ పని అయిందన్నట్లు "విశ్వనాథంగారూ! చూశారా మీ పేర "పాటల శేషమ్మ" సంగీత రూపకం షెడ్యూలు చేసేసాను. ఒక దాంతో సరిపోదు. అది సీరియల్ అయిదారువారాలు రావాలి. ఆవిడ పాడే పాటలు జ్ఞాపకం చేసుకుని వ్రాయడం మొదలుపెట్టండి. వచ్చే నెలనుంచి ప్రసారం!" అని ఉత్తరువు జారీచేశారు అక్కయ్యగారు. "పాటల

శేషమ్మ" సంగీత రూపకం 6 వారాలు నడిచింది. అందులో సాంప్రదాయ స్త్రీగేయాలు ఎన్నెన్నో వస్తాయి. శ్రోతల ఆదరాభిమానాల్ని ఎంతగానో అందుకున్న రూపకం "పాటల శేషమ్మ" అల్లాగే నాచేత ఎన్నో నాటికలు ఊహాచిత్రాలు వ్రాయించారు. కోణార్క్ దేవాలయంమీద కన్పించే మృదంగ వాదిని, కిన్నెరవాదిని చిత్రాల ఆధారంగా ఆనాడు స్త్రీలు కళారంగంలో ఎంత ఉన్నత స్థితిలో ఉన్నారో, ఆనాటి సంగీత కళ స్ఫురణకుతెచ్చే ఊహా చిత్రం "కిన్నెరవాదిని" మధ్యతరగతి సాంసారిక జీవితాలలో తొణికిసలాడే హాస్య సన్నివేశాలు, స్త్రీల సంవాదగేయాలు ఇవన్నీ అక్కయ్యగారికెంతో ఇష్టం. "వదిన లందరు వచ్చిరి" అనే నాటిక "అందితే అన్నయ్యతో వియ్య మందాలి" "అడితే వదినతో జగడమాడాలి" అని ఆరంభం అయి చమత్కార సంభాషణలతో నాటకం నడుస్తుంది.

"గాదె నిండితే ఉగాది" "యెంకిఅలక" "కిన్నెరసాని" "ఉప్పొంగిపోయింది గోదావరి" మొదలగు నాటికలెన్నో అక్కయ్యగారు నా చేత వ్రాయించారు. అనేక సందర్భాలలో స్త్రీల కార్యక్రమాలలో సంగీతనాటికలు ప్రసారం అవుతుండేవి. దాశరథిగారు వ్రాసిన యశోధర నాటికలో "తథాగతా ప్రజా హితా" అనేపాట "రావేమిరా" అన్న పాట ఎంతో ప్రచారం పొందాయి. నారాయణరెడ్డిగారి "హరిచరణదాసిమీరా" "వసంత లక్ష్మి" "దివ్వెలమువ్వలు", శశాంక వ్రాసిన "పచ్చతోరణం" నాటికలోని పాటలు. ఇంకా ఎన్నెన్నో స్త్రీల కార్యక్రమాలలో ప్రసారం అయి, బహుళ ప్రచారం పొందాయి. శ్రోతల కోరికపై ఈ సంగీత నాటికలలోని పాటలు, తిరిగి తిరిగి ప్రసారం అవుతుండేవి. శారదా అశోకవర్ధన్ పాట "మనసాయెరా మాధవా" అన్న పాట ఎన్నిసార్లు ప్రసారం అయిందో !

అక్కయ్యగారు మహిళామండలి కార్యక్రమాల షెడ్యూలు ఓ నోట్‌బుక్‌లో ప్రతి అంశం గురించి విపులంగా వ్రాసుకునే వారు. నేను అప్పుడప్పుడు ఆ నోట్‌బుక్ తిరగేస్తుండేవాడిని. అందులో ఒకటి నాకంటబడింది. "పండ్లరసాలు, వాటితో షరబత్‌లు, స్క్వాష్‌లు తయారుచేసి ఎట్లా నిల్వచేసుకోవచ్చో" ఆ విషయం గురించి ఎవరిచేతనో ప్రసంగం. చటుక్కున ఒక ఆలోచన వచ్చి "అక్కయ్యగారూ! ఈ ప్రసంగానికి ముందు, ఆయా కాలాల్లో వచ్చే పండ్ల మీద ఒక పాట పాడించి తర్వాత ఈ ప్రసంగం వస్తే బాగుంటుందేమో" అన్నా. అక్కయ్యగారు ఎగిరి గంతేసినంత సంతోషంతో "అద్భుతంగా ఉంటుంది. పాట ఉందా?" అన్నారు. "లేదు. మనకి ఇంకా టైం ఉంది, ప్రక్క గదిలో ఉన్న నాయని సుబ్బారావుగారిచేత వ్రాయిద్దాం" అని ఇద్దరం నాయని సుబ్బారావుగారి దగ్గరికి వెళ్ళాం. ఆయన మంచి పాట వ్రాసి ఇచ్చారు.

పండ్లోయమ్మ పండ్లు - వరాలాంటి పండ్లు
రండీ చూడండి - కొనండీ తినండీ ॥

రకరకాల మామిడిపండ్లు - రమ్యమైన తాజాపండ్లు
సన్నాకులు, కలకటేర్లు-జహంగీర్లు, బెనిషాన్లు ॥పం॥

రకరకాల నిమ్మపండ్లు - రమ్యమైన తాజాపండ్లు
గజనిమ్మ, మంచినిమ్మ - కమలాలు, నారింజాలు ॥పం॥

ఆపిల్సు, బొప్పాయిలు, అంగూరు, దానిమ్మా
సపోటాలు, జామపండ్లు, పనస, పంపరపనస ॥పం॥

ఈ పాట ఎంతో ప్రచారం పొందింది. ఇల్లాంటి పాటలు, చిరకాలం నిలిచే పాటలు ఎన్నెన్నో, అక్కయ్యగారి మహిళా మండలి కార్యక్రమంలో ప్రసారం అయ్యేవి. అక్కయ్యగారి కార్యదీక్ష, మంచి అభిరుచి, తరగని ఉత్సాహం, ఆమె తలపెట్టిన ప్రతి కార్యక్రమంలోనూ వ్యక్తం అవుతుండేది.

ఆకాశవాణి ఉజ్వలంగా వెలిగిపోతున్న ఆ రోజుల్లో, ఆకాశవాణి ఉన్నతికి కృషి చేసిన మహామహుల సరసన, నేను కూడా ఎంతో కొంత చేయగలిగాననే తృప్తి నాకు లభించింది. ముఖ్యంగా ప్రాచీన బాలసాహిత్యం అంతా తరిచి, మంచి మంచి పాటలు పిల్లలచే పాడించే అదృష్టం నాకు లభించినది. కొంత కాలం 'బాలవినోదం' కార్యక్రమంలో 'సంగీతశిక్షణ' అంశం ఉండేది. అనుశృతంగా వస్తున్న పాతపాటలే కాకుండా, రాయప్రోలు సుబ్బారావుగారు, చింతా దీక్షితులగారు, మల్లవరపు విశ్వేశ్వరరావుగారు, నార్ల చిరంజీవి మొదలగు కవులు బాలల కోసం వ్రాసిన పాటలు ఎన్నో!

ఆ తియ్యటి రోజులు జ్ఞప్తికి తెచ్చే "అక్కయ్యగారి శతజయంతి" ఉత్సవ సందర్భంగా ఆ ఆదర్శ దంపతులను తలచుకుంటూ, నాలోంచి దూసుకువచ్చిన పాట

బాలల రాజ్యం బావుటా ఎగరేసిందెవరయ్యా
బాలవాణి ఇంటింటా వినిపించిందెవరయ్యా
అన్నయ్యా అక్కయ్యా ॥

ఆటల పాటల నాటికలు - అబ్బో! ఎన్నో వేడుకలు
పిల్లల నవ్వుల విందులు - పరవశించు తలితండ్రులు
అందరికీ ఆనందం - అందించే బాలానందం, మా
అన్నయ్యా మరి అక్కయ్యా - మాకు ఇచ్చినా వరమయ్యా

భావిపౌరులే బాలలనీ - బాలవాక్కులే బ్రహ్మావాక్కులనీ
నిజముగ నమ్మిందెవరయ్యా! నిజమని చెప్పిందెవరయ్యా!
బాలలకోసం జీవితమంతా ధారపోసినది ఎవరయ్యా !
మరపురాని మా అన్నయ్య... మరువలేని మా అక్కయ్యా!! *



శేషమ్మ" సంగీత రూపకం 6 వారాలు నడిచింది. అందులో సాంప్రదాయ స్త్రీగేయాలు ఎన్నెన్నో వస్తాయి. శ్రోతల ఆదరాభిమానాల్ని ఎంతగానో అందుకున్న రూపకం "పాటల శేషమ్మ" అల్లాగే నాచేత ఎన్నో నాటికలు ఊహాచిత్రాలు వ్రాయించారు. కోణార్క్ దేవాలయంమీద కన్పించే మృదంగ వాదిని. కిన్నెరవాదిని చిత్రాల ఆధారంగా ఆనాడు స్త్రీలు కళారంగంలో ఎంత ఉన్నత స్థితిలో ఉన్నారో. ఆనాటి సంగీత కళ స్ఫురణకుతెచ్చే ఊహా చిత్రం "కిన్నెరవాదిని" మధ్యతరగతి సాంసారిక జీవితాలలో తొడికిసలాడే హాస్య సన్నివేశాలు, స్త్రీల సంవాదగేయాలు ఇవన్నీ అక్కయ్యగారికెంతో ఇష్టం. "వదిన లందరు వచ్చిరి" అనే నాటిక "అందితే అన్నయ్యతో వియ్య మందాలి" "అడితే వదినతో జగడమాడాలి" అని ఆరంభం అయి చమత్కార సంభాషణలతో నాటకం నడుస్తుంది.

"గాదె నిండితే ఉగాది" "యెంకిఅలక" "కిన్నెరసాని" "ఉప్పొంగిపోయింది గోదావరి" మొదలగు నాటికలెన్నో అక్కయ్యగారు నా చేత వ్రాయించారు. అనేక సందర్భాలలో స్త్రీల కార్యక్రమాలలో సంగీతనాటికలు ప్రసారం అవుతుండేవి. దాశరథిగారు వ్రాసిన యశోధర నాటికలో "తథాగతా ప్రజా హితా" అనేపాట "రావేమిరా" అన్న పాట ఎంతో ప్రచారం పొందాయి. నారాయణరెడ్డిగారి "హరిచరణదాసిమీరా" "వసంత లక్ష్మి" "దివ్వెలమువ్వలు". శశాంక వ్రాసిన "పచ్చతోరణం" నాటికలోని పాటలు. ఇంకా ఎన్నెన్నో స్త్రీల కార్యక్రమాలలో ప్రసారం అయి. బహుళ ప్రచారం పొందాయి. శ్రోతల కోరికపై ఈ సంగీత నాటికలలోని పాటలు. తిరిగి తిరిగి ప్రసారం అవుతుండేవి. శారదా అశోకవర్ధన్ పాట "మనసాయెరా మాధవా" అన్న పాట ఎన్నిసార్లు ప్రసారం అయిందో !

అక్కయ్యగారు మహిళామండలి కార్యక్రమాల షెడ్యూలు ఓ నోట్‌బుక్‌లో ప్రతి అంశం గురించి విపులంగా వ్రాసుకునే వారు. నేను అప్పుడప్పుడు ఆ నోట్‌బుక్ తిరగేస్తుండేవాడిని. అందులో ఒకటి నాకంటబడింది. "పండ్లరసాలు, వాటితో షరబత్‌లు. స్క్వాష్‌లు తయారుచేసి ఎట్లా నిల్వచేసుకోవచ్చో" ఆ విషయం గురించి ఎవరిచేతనో ప్రసంగం. చటుక్కున ఒక ఆలోచన వచ్చి "అక్కయ్యగారూ! ఈ ప్రసంగానికి ముందు, ఆయా కాలాల్లో వచ్చే పండ్ల మీద ఒక పాట పాడించి తర్వాత ఈ ప్రసంగం వస్తే బాగుంటుందేమో" అన్నా. అక్కయ్యగారు ఎగిరి గంతేసినంత సంతోషంతో "అద్భుతంగా ఉంటుంది. పాట ఉందా?" అన్నారు. "లేదు. మనకి ఇంకా టైం ఉంది, ప్రక్క గదిలో ఉన్న నాయని సుబ్బారావుగారిచేత వ్రాయిద్దాం" అని ఇద్దరం నాయని సుబ్బారావుగారి దగ్గరికి వెళ్ళాం. ఆయన మంచి పాట వ్రాసి ఇచ్చారు.

పండ్లోయమ్మ పండ్లు – వరాలాంటి పండ్లు
రండీ చూడండి – కొనండీ తినండీ ॥

రకరకాల మామిడిపండ్లు – రమ్యమైన తాజాపండ్లు
సన్నాకులు, కలకటేర్లు–జహంగీర్లు, బెనిషాన్లు ॥పం॥

రకరకాల నిమ్మపండ్లు – రమ్యమైన తాజాపండ్లు
గజనిమ్మ, మంచినిమ్మ – కమలాలు, నారింజాలు ॥పం॥

ఆపిల్సు, బొప్పాయీలు, అంగూరు, దానిమ్మా
సపోటాలు, జామపండ్లు, పనస, పంపరపనస ॥పం॥

ఈ పాట ఎంతో ప్రచారం పొందింది. ఇల్లాంటి పాటలు, చిరకాలం నిలిచే పాటలు ఎన్నెన్నో, అక్కయ్యగారి మహిళా మండలి కార్యక్రమంలో ప్రసారం అయ్యేవి. అక్కయ్యగారి కార్యదీక్ష, మంచి అభిరుచి, తరగని ఉత్సాహం, ఆమె తలపెట్టిన ప్రతి కార్యక్రమంలోనూ వ్యక్తం అవుతుండేది.

ఆకాశవాణి ఉజ్వలంగా వెలిగిపోతున్న ఆ రోజుల్లో, ఆకాశవాణి ఉన్నతికి కృషి చేసిన మహామహుల సరసన, నేను కూడా ఎంతో కొంత చేయగలిగాననే తృప్తి నాకు లభించింది. ముఖ్యంగా ప్రాచీన బాలసాహిత్యం అంతా తరిచి, మంచి మంచి పాటలు పిల్లలచే పాడించే అదృష్టం నాకు లభించినది. కొంత కాలం 'బాలవినోదం' కార్యక్రమంలో 'సంగీతశిక్షణ' అంశం ఉండేది. అనుశృతంగా వస్తున్న పాతపాటలే కాకుండా, రాయప్రోలు సుబ్బారావుగారు, చింతా దీక్షితులగారు, మల్లవరపు విశ్వేశ్వరరావుగారు, నార్ల చిరంజీవి మొదలగు కవులు బాలల కోసం వ్రాసిన పాటలు ఎన్నో!

ఆ తియ్యటి రోజులు జ్ఞప్తికి తెచ్చే "అక్కయ్యగారి శతజయంతి" ఉత్సవ సందర్భంగా ఆ ఆదర్శ దంపతులను తలచుకుంటూ, నాలోంచి దూసుకువచ్చిన పాట

బాలల రాజ్యం బావుటా ఎగరేసిందెవరయ్యా
బాలవాణి ఇంటింటా వినిపించిందెవరయ్యా
అన్నయ్యా అక్కయ్యా ॥

ఆటల పాటల నాటికలు – అబ్బో! ఎన్నో వేడుకలు
పిల్లల నవ్వుల విందులు – పరవశించు తలితండ్రులు
అందరికీ ఆనందం – అందించే బాలానందం, మా
అన్నయ్యా మరి అక్కయ్యా – మాకు ఇచ్చినా వరమయ్యా

భావిపౌరులే బాలలనీ – బాలవాక్కులే బ్రహ్మావాక్కులనీ
నిజముగ నమ్మిందెవరయ్యా! నిజమని చెప్పిందెవరయ్యా!
బాలలకోసం జీవితమంతా ధారపోసినది ఎవరయ్యా !
మరపురాని మా అన్నయ్య... మరువలేని మా అక్కయ్యా!! *

# నేనెప్పుడూ అక్కయ్యగారి "పాప"నే

**కామేశ్వరి (పాప)**

ఆవిడ తెలుగు వారందరికీ "అక్కయ్య", తను పెంచిన మేనళ్ళులు మేనకోడళ్ళందరికీ "అత్త" వారి పిల్లలందరికీ "అమ్మమ్మ" కానీ అవిడని "అమ్మా" అని పిలిచింది మాత్రం "నేనొక్కదాన్నే". నేను పుట్టగానే ఆవిడ తమ్ముడైన మా నాన్న నాకు "కామేశ్వరి" అని తన పేరు పెట్టినా, ఇంట్లో మొట్టమొదటి చంటిపిల్లగా నన్ను "పాప" అనే పిలిచారు. ఈ రోజుకీ నన్ను అదే పేరుతో ఎక్కువగా అందరూ పిలుస్తున్నారు. మా అమ్మకి చాలా చిన్న వయసు కావటం వలననేమీ మా నాన్న ఉద్యోగ రీత్యా దేశం మొత్తం తిరగడంతో కాని, ముఖ్యంగా అక్కయ్య నాతో పెంచుకున్న బంధం (attachment) వలనకాని, నేను మొదట్నించి ఆవిడ పెంచిన పాపనే. నా వివాహం జరిగేవరకూ నన్ను వదిలి తనుకాని, తనని వదిలి నేను కాని ఉండటం చాలా చాలా అరుదుగా అదీ చాలా కొద్ది రోజుల కోసమే సంభవించేది. బహుశా ఈ బంధంతోనే నాకు తనని "అమ్మా" అని పిలిచే అలవాటయిందనుకుంటాను. తను ఏ సభలో మాట్లాడినా తన కొంగు పట్టుకుని నేను పక్కనే ఉండాల్సిందే. ఎక్కడికి వెళ్ళినా వెంట ఉండాల్సిందే ఎందుకంటే ఆవిడని వదిలి నేను ఉండేదాన్నికాను. అందువల్లనే "అక్కయ్యగారి పాప" అన్న గుర్తింపే నాకు ఎక్కువ. ఆవిడ కూడా ఒకరోజు నన్ను శాశ్వతంగా వదిలి వెడతారన్న ఆలోచన ఒక్కనాటికీ వచ్చేది కాదు. తను నా జీవితంలో శాశ్వతంగా ఉండిపోతుంది అనుకునే అమాయకత్వంతో, జీవితంలో కష్టం అంటే తెలియని నాకు నిజంగా ఆవిడ మరణించాక మామూలు మనిషిని కావటానికి కొన్ని సంవత్సరాలు పట్టింది.

ఇప్పటికీ బాలానందంకి ఏ చిన్న పని చేసినా, ఏదో ఆవిడని చూసుకుంటున్న అనుభూతి నాది. **నా నుంచి ఏదీ ఆశించక, నన్ను నన్నుగా ప్రేమించింది ఆవిడ ఒక్కరే !**

అక్కయ్య ఉత్తరాలు కూడా కథలలాగే వ్రాసేవారు. నాకు 10 సంవత్సరాల వయసు ఉన్నప్పుడు బహుశా మొట్టమొదటి సారేమో, ఏదో ఆకాశవాణి కాన్ఫరెన్స్‌కి నన్ను వదిలి ఢిల్లీ వెడుతూ, రైలులో ఆవిడ నాకు వ్రాసిన ఉత్తరం ఇది. ఇందులో సంగతులు నాకు అన్నయ్యగారికీ !! అక్కయ్య చేతి వ్రాత ముత్యాలే !!



రాత్రంతా వాళ్ళకి ఒకటే భయం. "భయం లేదమ్మా, నేను ప్రక్కనే [illegible] పలుకుతాను" — [illegible] ఉన్నాను, ఎప్పుడు [illegible] ఇప్పటి వరకూ నేను [illegible] చెప్పేను. నా [illegible] ఉంది. రాత్రి, తలుపు వేసుకుని ఉన్నాను. [illegible] పాపం, వాళ్ళకి నిద్ర పట్టక [illegible] తలుపు కొట్టి పిలిచారు. సరే అని నేను వెళ్ళి [illegible], 4, 5 సార్లు తలుపు [illegible] రాత్రి వాళ్ళ దగ్గర [illegible] నిద్ర పట్టింది. [illegible] 6 $\frac{1}{2}$ గంటలకు [illegible] 7 గం॥ 10 ని[illegible] [illegible]

[illegible] SCREEN లో [illegible] [illegible]

[illegible]

[illegible]

[illegible] Asst. Producer Shetty [illegible]

[illegible]

~~[illegible]~~. Blitz పేరు కూడా విన్నాను.
[illegible] ఉన్నాను. [illegible]
[illegible] 12 గంటలకు "[illegible]"
[illegible] భోజనం వస్తుంది. [illegible] భోజనం చేశాను.
[illegible], [illegible], [illegible]
[illegible] తీసుకున్నాను,
[illegible], చిన్న చిన్న
[illegible], పత్రిక [illegible]
[illegible] ప్రారంభించాను.

[illegible],
[illegible] Script [illegible], [illegible]
[illegible].
[illegible].

[illegible].
[illegible] Blitz [illegible].

[illegible] 4 గం॥ 15 ని॥ [illegible]. [illegible]
[illegible].
[illegible].
[illegible] 4-40 ని॥ [illegible]
[illegible],

మనం ఇంత వరకూ [illegible] [illegible] [illegible] వ్రాశాను.
మళ్ళీ, వర్షం పోయి, 4½ కి [illegible] [illegible] [illegible]
[illegible] [illegible] [illegible] [illegible].

[illegible] [illegible], [illegible] [illegible] చెప్పిన film [illegible]. [illegible]
[illegible] [illegible] [illegible], [illegible] [illegible] [illegible]
[illegible], [illegible] [illegible], [illegible], [illegible].

21-7-62 రా॥ 8 గం॥ 4
శనివారం.

5 నిముషాలకు
7 గం॥ ~~[illegible]~~ [illegible] [illegible]. [illegible] [illegible] [illegible]
[illegible] [illegible] [illegible]. [illegible] [illegible] [illegible]
[illegible] [illegible] [illegible] [illegible] [illegible] నిలబడ్డాను.
[illegible] [illegible] [illegible] [illegible] [illegible]
[illegible] [illegible] [illegible]. [illegible] [illegible]
[illegible] [illegible]. [illegible] [illegible]. [illegible]
[illegible] [illegible] [illegible] [illegible], [illegible] [illegible]
[illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible]
[illegible]. [illegible] [illegible] [illegible] [illegible]
[illegible]. [illegible] [illegible] [illegible] [illegible] [illegible]
[illegible], [illegible] [illegible]. [illegible] [illegible]
[illegible] [illegible], [illegible] [illegible] [illegible].

[illegible].
21. 7. 62 శనివారం
రా॥ 12 గం॥లు.

[illegible] Seminar [illegible] [illegible] [illegible] [illegible].

22-7-62 ఆదివారం

[illegible]

నేను, [illegible] [illegible]

23-7-62 సోమవారం

[illegible]

. . .

బాలానందసంఘం, Women's Section ల Record, Script [illegible] busy [illegible] బాలానందసంఘం [illegible]

[illegible]

# అక్కయ్య - కార్యనిర్వహణా సామర్థ్యం

**శ్రీమతి శారదా శ్రీనివాసన్**

అక్కయ్యగారిని తలుచుకోగానే అన్నయ్యగారు వచ్చి పక్కనే నిలబడతారు. అలాగే అన్నయ్యగార్ని తల్చుకుంటే పక్కనే అక్కయ్యగారు వచ్చి నిలబడతారు. వాళ్ళను విడివిడిగా తలుచుకుని, వారితో గడిపిన మధుర క్షణాల విశేషాలు ప్రత్యేకంగా వ్రాయటం కష్టమే. అవును మరి. వాళ్ళ జీవితాలు అంతలా కలగలిసిపోయాయి.

ఇద్దరి జీవితలక్ష్యం ఒకటే-పిల్లల ఆనందం, సంతోషం. అదే వాళ్ళ ఆనందం సంతోషం. ఒకరికొకరు తోడుగా వుండి అభిప్రాయాలు, ఆలోచనలు కలబోసుకుని కార్యక్రమాలు నిర్వహించేవారు.

మద్రాసులో బాలపత్రిక నిర్వహణలోనైతేనేమి, ఆల్ ఇండియా రేడియోలో పిల్లల కార్యక్రమాల నిర్వహణలోనైతేనేమి అక్కయ్యగారు అన్నయ్యగారికి చాలా తోడ్పడేవారు. చిన్నతనంలో మాకు సందేహమొచ్చేది. రేడియో అక్కయ్య, రేడియో అన్నయ్య, బాలక్కయ్య, బాలన్నయ్యలు వేరువేరా లేక ఒకరేనా-ఇదే ప్రశ్న ఎవరో ఒకరు బాలలో అడుగుతూనే వుండేవారు. వారిద్దరూ అప్పట్లో మాకు ప్రత్యక్షంగా కనబడకపోయినా, మా ముఖాల్లో హృదయాల్లో ఆనందాలు విరబూయించేవారు.

ఇక్కడ హైదరాబాదులో వాళ్ళిద్దరినీ కలుసుకోడం నాకు ఒక మహత్తర క్షణమైతే వాళ్ళ గైడెన్స్‌లో పనిచెయ్యటం, నేర్చుకోవడం ఒక అదృష్టం. అక్కయ్యగారు బాలానందంలో కథ చెబుతుంటే చెవులు దోరబెట్టుకుని వినేదాన్ని. చీమ కథ, ఇల్లలుకుతూ పేరు మరచిన ఈగ కథ - ఇలా ఎన్ని కథలో విన్నాను. ఆవిడ గొంతు ఎంత తీయగా, కమ్మగా వుండేదంటే పెద్దలు, పిన్నలు కూడా కథ వింటూ నాగస్వరం వింటూ ఊగే నాగుపాములా ఊగేవారు. ఆ స్వరం ఎంత తీయనైనదో అంత బలమైనది కూడా. నా మీద అక్కయ్యగారి ప్రభావం బాగా వుంది. కథ చెప్పటానికి అక్కయ్యగారి పద్ధతే ఎంచుకున్నాను. "ఎంచుకున్నాను" అనటం కంటే ఆ పద్ధతి మీద వున్న ఇష్టము, ప్రేమవల్ల అది నన్ను ఆవహించింది అని చెప్పచ్చు. తర్వాత నేను కూడా బాలానందంలో పిల్లలకు కథలు చెప్తూ వచ్చాను. అన్నయ్యగారూ, అక్కయ్యగారూ retire అయ్యాక కొన్నాళ్ళు 'బాలానందం' నిర్వహిస్తుండేదాన్ని. అన్నయ్యగారు phone చేసి ప్రత్యేకంగా చెప్పేవారు-కార్యక్రమం బావుంటోంది. నువ్వు బాగా నిర్వహిస్తున్నావు - అని. ఎన్నో ఏళ్ళు వాళ్ళ guidance లో నేర్చుకోవటంవల్ల, అన్నయ్యగారి మెప్పుని పొందే భాగ్యం నాకు కలిగింది. సాక్షాత్తు పిల్లల కార్యక్రమాలకి ఆది గురువులైన ఆ దంపతుల మెప్పుని పొందటం భాగ్యం కాక మరేమిటి? ఈ కథలు చెప్పే ఒరవడిలోనే కొన్నాళ్ళ తరువాత రాత్రి తెలుగు వార్తలకు ముందు ఐదు నిమిషాల పాటు 'అనగా అనగా'-అన్న శీర్షికన పిల్లలకి రోజూ ఒక కథ చెప్పేదాన్ని. ఆ కార్యక్రమం చాలా popular అయింది. కథ బాగా చెప్తున్నానని phone calls, ఉత్తరాలు చాలా వచ్చేవి. నిజానికి ఆ credit అంతా అక్కయ్యగారికే.

స్త్రీల కార్యక్రమాల నిర్వహణలో కూడా ఎంతో జాగ్రత్త తీసుకునేవారు అక్కయ్యగారు. ఏదీ ఆషామాషీగా తీసుకునేవారు కాదు. ప్రతి అక్షరం time చేసుకుంటూ వ్రాసుకునేవారు. నేను, సావిత్రి, దుర్గ మధ్యమధ్యలో పాటలు పాడేవాళ్ళం. 'ముచ్చట్లు'- లాగా సంభాషణలు వ్రాసి చదివించేవారు. ఆవిడకు 'చిన్న నోట పెద్దమాట' ఇష్టముండేదికాదు. Family Planning గురించి పెళ్ళికాని మా చేత చెప్పించటం ఆవిడకిష్టం వుండేది కాదు. ముఖ్యంగా ఆవిడ Voice maturity ని observe చేసేవారు. కార్యక్రమం ముందు తమాషాలు, jokes, వేళాకోళాలు పనిమీద ఏకాగ్రతను చెడగొడతాయని అసలు ఇష్టపడేవారు కాదు. మమ్మల్నే కాదు. ఆ సమయంలో అన్నయ్యగారినైనా సరే గట్టిగా కోప్పడేవారు.

కార్యక్రమం మొదలవగానే "ఈరోజు మన (కార్యక్రమంలో) రంగవల్లిలో"-అంటూండగానే ఆవిడ ఆ studio లో వున్న ఇంత మంది జనాన్ని-అంటే పాట పాడేవాళ్ళు, orchestra కళాకారులు announcer booth లో వున్న announcer ఎవరూ ఆవిడ కంటికి కన్పించేవారు కాదు. కేవలం ఆ mike నే చూస్తూ మాట్లాడేవారు. అప్పుడు ఆవిడ కళ్ళముందు radio set ముందు కూర్చుని programme ని వింటున్న వేలమంది స్త్రీలే వుండేవారు. వాళ్ళతోటే నేరుగా కూర్చుని మాట్లాడుతున్నట్లు అనుకునేవారు. Programme మీద అంత dedication అంత ఆరాధన

వుండేవి ఆవిడకి. ఈ పద్ధతి కూడా నన్ను ఆకర్షించి, నాలో ప్రవేశించింది.

ఎన్నో ఏళ్ళుగా ఇద్దరూ కలిసి పిల్లల కార్యక్రమాలను, పిల్లల పత్రిక బాలను, నిర్వహించిన అన్నయ్య, అక్కయ్య ఇక్కడ ఈ హైదరాబాదులో కార్యక్రమాల విభజనవల్ల వేర్వేరు కార్యక్రమాలు చేసేవారు. స్త్రీల కార్యక్రమాలు అక్కయ్యగారు, పిల్లల కార్యక్రమాన్ని, అన్నయ్యగారు నిర్వహించేవారు. ఐతే సహాయ సహకారాలు మాత్రం అంటే - ఈవిడ కార్యక్రమాలకు ఆయన, ఆయన కార్యక్రమాలకు ఈవిడ సహాయపడటం జరుగుతూనే వుండేది.

అక్కయ్యగారు అనుకున్న పనిని, పట్టుదలతో సాధించే వారు. ఆవిడ చాలా disciplined. ప్రతి step ని ఆవిడ plan చేసేవారు. ఉదాహరణకి ఏదైనా పనిమీద ఒక station directorని చూడాలన్నా, లేదా ఒక chief minister ని కలవాలన్నా తను వాళ్ళనించి ఆశిస్తున్న పనిని కచ్చితంగా వాళ్ళకి చెప్పగలిగేవారు. వాళ్ళకు No అనే అవకాశం లేకుండా విషయాన్ని present చేసేవారు. అందుకే ఆవిడ వట్టి చేతులతో తిరిగి వచ్చేవారు కాదు. అన్నయ్యగారూ, అక్కయ్యగారు కలిసే వెళ్ళినా (ఎప్పుడూ కలిసే వెళ్ళేవారు) విషయాన్ని, present చెయ్యటం మాత్రం అక్కయ్యగారి బాధ్యతే. అందులో అన్నయ్యగారు భోళాశంకరుడే. ఇందులో అంతా తెలుసుకోవాల్సిన ముఖ్యమైన విషయం ఒకటుంది. ఏమిటంటే ఆ వెళ్ళేది సాధించుకొచ్చేది తమ స్వార్థం కోసం, తమ పనులకోసం కాదు. బాలానందం కోసం, బాలల కోసం, ఇంకా పోతే నాలాంటి ఇతరుల కోసం.

నేను 1959 Mayలో A.I.R. లో join అయ్యాను. ఒక ఆరు నెలలపాటు monthly contract మీద పనిచేశాక మరి contract లేదన్నారు. నేను విజయవాడ వెళ్ళిపోబోయే ముందు అందరి దగ్గరా autograph తీసుకుంటూ అన్నయ్యగార్ని అడిగితే ఆయన ఓ బొమ్మ వేసి ఇచ్చేశారు. అక్కయ్యగారు మాత్రం 'నువ్వు మళ్ళీ వస్తావు' అంటూ ఇవ్వలేదు. నేను విజయవాడ వెళ్ళిపోయాను. ఆవిడ, అన్నయ్యగారు ఓరోజు plan చేసి మా station director, G.P.S. Nair గారి దగ్గరకువెళ్ళి, మేము అంటే నేను, దుర్గ తమ కార్యక్రమాలకి (స్త్రీల, పిల్లల) ఎంత అవసరమో మేం లేకపోతే ఆ కార్యక్రమాలు నడపటం తమకు ఎంత కష్టమో గట్టిగా చెప్పి ఆయన చేత 'ఉం' అనిపించి గాని వదలలేదు. బైటకి వచ్చి శ్రీనిగారితో నాకు telegram ఇప్పించడం, మర్నాడే నేను బయలుదేరి వచ్చి join అయిపోవటం జరిగింది.

హైదరాబాదులోను, ఇంకా రాష్ట్రంలోని ఇతర ఊళ్ళలోను, అక్కడ ఉత్సాహవంతులైన స్త్రీల సహకారంతో రేడియో మహిళామండల్స్‌ని స్థాపించి వాటిని ఫెడరేషన్ ఆఫ్ రేడియో మండల్స్‌గా చేశారు. ఒకసారి హైదరాబాదులో ఒక పెద్ద సభని organise చేస్తే ఆ మండల్స్‌నుండి (దాదాపు 100 మండల్స్) మెంబర్స్ హైదరాబాదు సభకు హాజరయారు. వాళ్ళందరికీ బోర్డింగ్ లాడ్జింగ్ అన్నీ ఏర్పాటు చేశారు. చాలా బాగా ఆ సభని organise చేశారు. అలాగే ఒకసారి హైదరాబాద్‌లోని కిద్వాయ్ గార్డెన్స్‌లో పిక్నిక్ ఏర్పాటు చేస్తే ఊళ్ళోనే ఉన్న చాలా మహిళా మండల్స్ నుంచి స్త్రీలు, పిల్లలు వచ్చారు. వీళ్ళందర్నీ కిద్వాయ్ గార్డెన్స్ చేర్చేందుకు కొన్ని బస్సులు ఏర్పాటుచేసి అందరం అక్కడకు వెళ్ళి రకరకాల కార్యక్రమాలు చేసి అక్కడే సాయంత్రందాకా గడిపి - భోజనాలు, టిఫిన్లు, కాఫీలు అన్నీ, అక్కడే - ఆ కార్యక్రమాలన్నీ రికార్డు చేసి, వాటిని తరవాత ప్రసారం చేశాము. ఇలా రేడియోస్టేషన్‌లో కూడా కొన్ని స్టేజి మీద కొన్ని, స్టూడియోలోన, కార్యక్రమాలు నిర్వహిస్తుండేవారు. స్వేచ్ఛగా స్త్రీలు బైటికి వచ్చి ఆ కార్యక్రమాల్లో పాల్గొనటానికి చాలా ఉత్సాహపడేవారు. వరలక్ష్మీపూజ స్టూడియోలో మంత్రోక్తంగా చేశారు. అలాగే రైల్వేస్టేషన్‌లోని 'వెయిటింగ్ రూమ్' అని ఒక చిన్న నాటిక వ్రాసి అది రేడియోస్టేషన్ ఆవరణలోనే ప్రదర్శించారు. అందులో నేనూ, సావిత్రి, అక్కయ్యగారు, పెద్ద పాప, చిన్నపాప అందరం చాలా సరదాగా పాల్గొన్నాం.

అక్కయ్యగారు టైమ్‌ని చాలా కచ్చితంగా పాటించేవారు. దాని వలన మేమందరం కూడా ఎలాంటి మార్పులేకుండా సరియైన సమయానికే ఉండేవాళ్ళం. ఒక పనిని ఉదాహరణకి ఒక నాటకాన్ని, నిర్వహించటం నాకు అప్పగించినా, తన బాధ్యత తీరిపోయింది అనుకునేవారు కాదు. నాతోపాటు తనూ సమయానికి వచ్చి artists అందరూ వచ్చారా లేదా చూసుకుని, rehearsals మొదలుపెట్టాక seat కి వెళ్ళిపోయేవారు. మధ్య, మధ్య artists కి కాఫీలు తెప్పించటం మరేమన్నా కావాలేమో కనుక్కోటం, చేసి వాతావరణాన్ని ఉల్లాసంగా ఉండేలా చేసేవారు. ఇలా చెప్పుకుంటూపోతే అక్కయ్యగార్ని గురించి, ఆవిడలోని గుణాలు మనం కూడా అనుసరిద్దాం అనిపిస్తుంది, అనుసరిస్తాం కూడా.

*

# My Life with Akkayya

***B. V. Lakshmi Prasad - Sydney, Australia***

When my sister Papakka (Kameswari) asked me to write few lines about my experiences with akkayya garu i had no clue of how to write and what to write, My relationship with akkayya garu goes beyond balanandam. Akkayya garu's brother Suribabu and niece Kamala are my parents. My mother along with her three brothers and two sisters were taken into akkayya-annayyas care in their childhood as they lost their parents. Though my uncles and aunts lived in separate homes after their marriages, akkayya was still the head of the family and anchor of our family. I along with my parents , sister papakka and my brother Raghav rao (babi) were the fortunate few who lived under the same roof with akkayya garu and annayya garu. For us home and balanandam were one and the same. So, it was like having balanandam activities all the time. Akkayya garu was the organiser both at home and balanandam where as annayya garu was the creative person. We used to have lot of fun with annayya garu playing games, we used to go to akkayya for all help with homework when we were young and later with all our teenage problems .

At home front what comes to my mind is our shopping episodes for clothes or jewellery with akkayya. It was a big and long event in our place. It used to be a full day activity. My uncle Buchibabu used to send us the car, then we went to the shops and akkayya being so meticulous about every thing would examine each and every bit of fabric if it is clothes we were buying and it used to take even longer if it is jewellery..we used to come back home usually by evening and then annayya garu being typical male never showed much interest in our shopping. Akkayya used to really get upset with him. When annayya realised his mistake he used to start appreciating all the purchases with tongue in cheek remarks which used to irritate akkayya. Many times he used to make more blunders by saying the wrong things by making her more upset. It used to be real fun watching both argue and make up like any other normal couple would do.

Akkayya used to be very particular about minute details even in balanandam. When I think of akkayya and balanandam the first thing that comes to my mind is Ananda bazaar. We used to have this during ugadi. It was Fun fair. It had lot of games etc and the most popular one was the lucky dip of eatables. Needless to say this was totally organised by akkayya. It used to be really hard to resist all the mouth watering eatables which were contributed by talented members. Akkayya was totally involved right from planning, organising, fixing up the prices and collecting all the eatables.. This was the best stall of anandabazar while annayya was busy organising games like "adding a tail to the monkey kind of games!!!!!....

She was very close to my husband Seshaprasad. My husband comes from Karnataka and speaks Kannada. This did not create any problem in the family. Both akkayya and annayya welcomed him whole heartedly into our family and treated him with love.

There are so many memories and events both at home and balanandam which I cannot list here. We were very fortunate few who had close contact with both akkayya and annaya both at home and balanandam..we learnt a lot because of our association with them. We could mix with people and had no problem adjusting in any environment. We developed social skills. This particularly came very handy for me personally as I moved to Australia with my husband and children in 1981 and adjusted very well in our adopted country. This could not have been possible without the lessons that were taught by my aunt and uncle Many times when I sit alone and think about the past I always wonder how our lives would have turned out if akkayya-annayya had not taken care of my mother and her brothers/ sisters during their childhood. We may not have had all the opportunities we have had and exposure to the world which was made possible by our upbringing by akkayya - annayya. My only regret was that akkayya garu died just before I came to Australia. In my family I was the first person to leave india to go abroad to live. I always feel she would have really enjoyed knowing about this far away land and all my experiences here but then again I am sure she is still guiding us in spirit.

I thank balanandam for giving me this opportunity to put my thoughts on paper and I along with my husband Seshaprasad wish the centenary celebrations a grand success. *





# తీపి అనుభవం....అక్కయ్య, అన్నయ్యలతో...

వరలక్ష్మి అనంతభొట్ల, న్యూయార్క్

'రేడియో అక్కయ్య' శ్రీమతి న్యాయపతి కామేశ్వరమ్మగారి స్మారకంగా సావనీర్ ప్రింట్ చేస్తున్నారని, ఆర్టికల్ రాసి య్యిమని చి.న్యాయపతి రాఘవ నాతో అన్నారు. మొదటినించీ రాఘవ, విజయలంటే నాకు ప్రత్యేకమైన అభిమానం. వారి యింటి పేరులోనే ఆ ప్రత్యేకత వుంది. మాకు పరిచయం, స్నేహం ఏర్పడటానికి కారణం ఆ ఇంటి పేరే...

శ్రీ రాఘవరావు అన్నయ్య, శ్రీమతి కామేశ్వరమ్మ అక్కయ్యలతో, చిన్నతనంలో నాకు ముఖాముఖీ పరిచయం లేని మాట వాస్తవం. కానీ వారి రేడియో ప్రోగ్రాములు మాత్రం చిన్నప్పటినించీ వినేదాన్ని, (బాలానంద సంఘం గురించి విన్నాను...కానీ మద్రాసు వెళ్లి ప్రోగ్రాం చూడను వీలుకాలేదు)

మీరు నమ్మరు...ఆ రోజుల్లో ఇంట్లో రేడియో వుండటమే మహా అరుదు. అలాంటి రోజుల్లో మద్రాసు కేంద్రం నించీ ప్రసారమయ్యే పిల్లల కార్యక్రమం వినే అవకాశం చాల మందికి ఉండేదికాదు. మా ఇంట్లో ఒక రేడియో వుండేది. అది, అన్ని పార్ట్స్ కొని అసెంబిల్ చేసిన రేడియో. అంటే పైన కవర్‌లేకుండా ఓపెన్‌గా, పార్ట్స్ అన్ని కనిపిస్తూ వుండేది. ఆదివారం వస్తే బాలానందం ప్రోగ్రాం మిస్ అవుతానేమో అనే భయంతో నిద్రలేచి, ప్రక్కింటి పిల్లలను పోగేసుకుని, రేడియో పెట్టమని అన్నయ్యను వేధించుకొని తినేదాన్ని...ఆ రేడియో పెట్టటం అన్నయ్యకే తెలుసు. నాకు రాదు.

'రారె చిన్ని పిల్లలార, రారె చిట్టి తల్లులార' దగ్గరనించి, 'పోదామా యిక పోదామా' వరకు వినాల్సిందే. రాఘవరావు మృదువుగా 'అక్కయ్య' అని కామేశ్వరమ్మగార్ని సంబోధించేవారు. ఆమె మృదుమధురంగా 'అన్నయ్య' అంటూ సంబోధించేవారు. 'అక్కయ్య' అంటే మరి ఆయన తమ్ముడవ్వాలి...'అన్నయ్య' అంటే ఆమె చెల్లెలవ్వాలి-ఈ సంబోధనలు నా 'చిన్ని' బుర్రకు ఆ రోజుల్లో అర్థమయ్యేది కాదు. వారిద్దరు ఒకరికి ఒకరు ఏమవుతారు? ఇది భేతాళ, విక్రమార్క ప్రశ్న నాకు... తర్వాత కొంత కాలానికి మా పెద్దవారు అనుకోగా, వారిద్దరూ భార్యాభర్తలని తెలిసి, నేను మరింత విస్తుపోయాను. తర్వాత వారు నెల్లూరులో స్టేజ్‌ప్రోగ్రాం యిచ్చినప్పుడు నేరుగా చూడటం జరిగింది.

అక్కయ్య మధురమైన గొంతు, ఆప్యాయత, ప్రేమ, ఆ మాటలలోని మృదుత్వము (ఒక్కోసారి చాలా ఖచ్చితంగా కూడా వుండేది) భావ సంపద మరువలేనిది. ఆ తియ్యని మాటలు, ఈ చరాచర శబ్దతరంగాలలో తేలి ఆకాశంలో శాశ్వతంగా నిలిచివుంటుంది.

సంగీతమైనా, మాటలైనా, మంత్రములైనా, వాయు తరంగాలలో మిళితమైపోతాయి కదా! అవి శాశ్వతం. అందుకే 'ఎల్లప్పుడూ మంచిని మాట్లాడాలి' అంటారు. ఏ శబ్దమైనా, వాయువులో కలిసి, ఆకాశం వరకు వ్యాపించిపోతాయి.

అక్కయ్య అన్నయ్యలు బోధించిన నీతి కథలు, చిన్న చిన్న పాటలు, హాస్యనాటికలు, రేడియో శబ్దతరంగాల ద్వారా ఆకాశాన్ని చేరి శాశ్వతంగా నిలిచాయి. అంతేకాదు...ఆనాటి చిన్నపిల్లల హృదయాలలో, ఆ కథలు శాశ్వత ముద్రవేసుకొని జీవితకాలంలో, వాటి ప్రభావంవల్ల సత్యం పలుకుతూ, న్యాయంగా జీవిస్తూ, ధైర్యంగా ముందుకు సాగిపోవటం జరిగింది. ప్రతి చిన్న హృదయంలో వారు నాటిన విత్తనాలు పెరిగి పెద్దది అయి మహావృక్షమై, వారేకాక వారి పిల్లలు, మనవల వరకు వ్యాపించింది. ఆనాటి రేడియో (బాలానందం, ఆటవిడుపు) పిల్లలు పెద్దవారై, దేశదేశాలలో వున్నా, మనవలు పుట్టినప్పటికీ, కలిసినప్పుడు మాత్రం చిన్నపిల్లలమై, పాత రోజులలోకి వెళ్లిపోవటం జరుగుతోంది.

బాలానంద సంఘం మద్రాసు నుండి హైద్రాబాద్‌కు వెళ్లిపోయాక 'ఆటవిడుపు' అనే పేరుతో మద్రాసులో రేడియో ప్రోగ్రామ్స్ జరిగేవి. నేను, మమ్ములు అన్నయ్య ప్రోగ్రాముకు వెళ్లేదాన్ని. మా అక్కయ్య కొడుకులతో కలిసి. చిన్ననాటి స్నేహితురాలు భార్గవిటాగెట్‌ను, బాలానంద సంఘం బాలబాలికలు ఎవ్వరూ మరువలేరు. మా స్నేహం 45 సం॥లు. మహాసంతోషంగా గడిచింది. ఎప్పుడూ కలిసినా చిన్ననాడు చెట్టాపట్టాలేసుకొని, రేడియో స్టేషన్‌లో గడిపిన రోజులు నెమరేసుకొనేవారం. కాంటిన్‌లో కూర్చొని చెప్పుకున్న కబుర్లు, మళ్లీ మళ్లీ చెప్పుకొనేవారం. తను నన్ను వదలి వెళ్లిపోయి 4 నెలలైంది.

నేను చాలా రోజులు ఆటవిడుపు కార్యక్రమాలను నిర్వహించేదాన్ని. తాతయ్యగారితో కలిసి ప్రతి సంవత్సరం ఒక రోజు పాత మెంబర్ల దినోత్సవం ( Ex-మెంబర్లు) జరుపుకునేవారం. ఆ రోజు, పిల్లలు, పెద్దల ప్రోగ్రాం చూడటానికి కూర్చొన్నారు. పాత మెంబర్లమైన మేము శ్రీ గొల్లపూడి మారుతీరావుగారు వ్రాసిన నాటకాన్ని వేయటానికి మైకు చుట్టూ కూర్చొని వున్నాం. మధ్యలో తాతయ్య కూర్చొన్నారు.

'హలో తాతయ్య బాగున్నావా?' అంటూ తియ్యని కంఠం వినిపించింది. అన్నయ్య, అక్కయ్య ఇద్దరూ ప్రోగ్రామ్‌కు వచ్చి కూర్చొన్నారు. అదే మృదుమధుర కంఠం... ఇంత వయస్సు వచ్చినా ఇద్దరి కంఠంలో మార్పులేదు. నా సంతోషానికి మేర లేదు. ఒక్క క్షణం మాటరాలేదు. తాతయ్య అపరిమిత ఆనందంతో, అన్నయ్య ఎప్పుడొచ్చారు? అన్నయ్య కులాసానా అంటూ చమత్కరించారు. అక్కయ్య మాట్లాడుతుంటే అదే





మాధుర్యం. లావణ్యం ఆ గొంతులో వినిపిస్తోంది. ఎంతో వృద్ధులైయ్యారు...పిల్లలను. పెద్దలను. ఆప్యాయంగా చేతితో స్పర్శిస్తూ పలకరించారు. నా ఆనందం ఇంతా, అంతా కాదు. వారి ఆదర్శాలతో, నీతి కథలతో, పెరిగి పెద్దై మళ్లీ నేను అలాగే పిల్లలకు నీతితో కూడిన నాటకాలు వ్రాసి, రేడియోలో వేయించగల్గటం, నా అదృష్టం. ఆనాడు వారు మా కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రావటం మా అందరి భాగ్యం అనుకొన్నాను.

అక్కయ్య, అన్నయ్య మీరు చిరస్మరణీయులు, కీర్తిశేషులు.

✽

# అక్కతో 5 నిమిషాలు

('బాల'నుండి పునర్ముద్రణ)

చిట్టిచిట్టి చెల్లాయిలూ, తమ్ముళ్లూ !

మీ కందరికి బడులు తెరిచారుగా! మీరందరూ కొత్త క్లాసులోకి వచ్చారు. అప్పుడే మీరందరూ కొత్త పుస్తకాలు కొనుక్కోవడం, వాటికి చక్కగా అట్టలు వేసుకోవడం, ఎంతో హడావిడిగా ఉంటున్నారు. అయితే ఒక సంగతి. ఇప్పుడు పరీక్షపాసై, కొత్త క్లాసులోకి వచ్చి, ఎంత సంతోషంగా ఉన్నారో, ఆ మాదిరిగానే ఈ సంవత్సరం అంతా కూడా ఉండాలి. మీరు ఏ రోజు పాఠాలు ఆరోజు శ్రద్ధగా చదువుకొని, ఇచ్చిన హోంవర్కు ఎప్పటికప్పుడు చేసుకొని, క్లాసులో మంచి మార్కులు తెచ్చుకోవాలి. ప్రతిరోజూ వేళకు తప్పక బడికి వెళ్ళాలి. ఈ మంచి అలవాట్లు ప్రతి తమ్ముడికీ, చెల్లాయికీ చాలా అవసరం.

ఇంకో సంగతి మీరు గుర్తుంచుకోవాలి. ఏమిటంటే- మీకు బడిలో క్లాసు టైమ్‌టేబుల్ ఇస్తారుగా! ఈ క్లాసు టైంటేబుల్ మీకు ఎంత ముఖ్యమో, ఇంటి దగ్గర మీ దినచర్య టైంటేబుల్ అంత ముఖ్యం. దీని ప్రకారంగా మీరు ఇంటిదగ్గర ఏ వేళకు చేయవలసిన పని ఆ వేళకు క్రమం తప్పకుండా, శ్రద్ధగా చేసుకుంటే, అది ముందు ముందు మీ జీవితంలో ఎంతో లాభిస్తుంది.

మీకు తెలియడానికిని ఒక టైంటేబుల్ మాదిరికి రాస్తున్నాను.

ఉదయం : 6 గంటలకు నిద్రలేచుట. 6 గంటలనుండి 7 గంటల వరకు కాలకృత్యములు తీర్చుకొనుట.

7 గంటలనుంచి 8-30 క్లాసు పాఠాలు, హోంవర్కు చూచుకొనుట.

8-30 నుంచి 9 గంటల వరకు భోజనం, తరువాత బడికి వెళ్ళుట.

సాయంత్రం : 4 గంటలకు బడినుంచి వచ్చాక

కాళ్ళూ చేతులు, ముఖము కడుగుకొని స్కూలు డ్రెస్సు వదిలి, ఇంటి దుస్తులు వేసుకొని పాలో, ఫలహారమో తీసుకొనుట.

5 గంటలనుంచి 6-30 వరకు బయట ఆడుకొనుట, లేదా బాలానంద సంఘానికి వెళ్ళి, బాలల పత్రికలు చదువుట.

7 గంటల నుంచి 8 గంటలవరకు పాఠాలు చదువుకొనుట. 8 గంటల నుండి 9 గంటలవరకు భోజనం, విశ్రాంతి. ఇది ఒక రకమైన ఇంటి టైంటేబుల్.

ఆదివారం సెలవురోజున ఇంటి శుభ్రత, ఎక్కడ వస్తువు లక్కడ నీటుగా సర్దుకొనుటలో అమ్మకు సహాయపడాలి. సాయంత్రం స్నేహితులతోగాని, అమ్మా నాన్నతోగాని, ఎక్కడికైనా వెళ్ళి ఆనందించాలి. అప్పుడే మీ శరీరారోగ్యము, మానసిక ఆరోగ్యము బాగుంటుంది.

సరే-ఈ సంగతి ఇలా ఉండనీయండి. ఈ మధ్య మన గోపీ ఎక్కడా కనబడ్డంలేదు? ఎందుకు రావడం లేదా అని వారింటికి కబురు చేశాను. చేస్తే, తెలిసిన విషయం ఏమిటంటే-బడులు తెరవగానే, గోపీ తన పాత పుస్తకాలను ఒక అబ్బాయికి అమ్మేసి, ఆ వచ్చిన డబ్బుతో వీధిలో అమ్మే ఈగల మిఠాయి, బెల్లంతో ఉడికించిన దుంపముక్కలు, పీచుమిఠాయి, ఇంకా ఏవేవో కొనుక్కొని తిన్నాడు ఏమైందీ? గోపీకి జ్వరం వాంతులు కడుపునొప్పితో చాలా బాధపడ్డాడు. వాళ్ళమ్మ వెంటనేవెళ్ళి డాక్టరుకి చూపించింది. డాక్టరు పరీక్షచేసి, 'ఇదంతా అజీర్తివలన వచ్చింది. వీధిలో ఏవేవో చిరుతిళ్ళు కొనుక్కొని తిన్నట్టున్నాడు. ఇంకా నయం. అబ్బాయిని వెంటనే తెచ్చారు గనుక సరిపోయింది. లేకపోతే ప్రమాదమే' అన్నాడు.

గోపీ తాను చేసిన తప్పు తెలుసుకొని "ఇంకెప్పుడూ ఈగలమిఠాయి కొనుక్కొని తినను" అని ఏడుస్తూ చెప్పాడు. డాక్టరు గోపీని సముదాయించి, మందులిచ్చి వెళ్ళిపోయాడు.

ఇప్పుడు గోపీ ఆరోగ్యంగానే ఉన్నాడు. రేపో ఎల్లుండో ఇక్కడికి వస్తాడేమోలెండి, ఇంతకీ చెప్పొచ్చేదేమిటంటే, మీరందరూ కూడా ఇంట్లో అమ్మకీ నాన్నకీ తెలియకుండా వీధిలో చిల్లరతిళ్లు కొనుక్కుని తినకండేం? గోపీలాగ బాధపడవలసి వస్తుంది. మీరెప్పుడూ ఆరోగ్యంగా ఉండాలి. ఆరోగ్యమే మహాభాగ్యమన్నారు పెద్దలు. మీకు కూడా తెలుసు.

మీ

'బాలక్కయ్య'

✽

# THE TREND SETTERS

***By Varun Peri,* (13 Years) Melbourne, Australia**

***(Read by him during Centenary Celebrations in Melbourne)***

It all began in 1939. It was a time when children were not considered as a special entity or had an identity of their own. There was this couple Nyayapathi Raghava Rao and Kameswari who later were popular as Radio Annayya and Akkayya felt that it was not fair. They made the elders aware that children are very special. They made all the grown ups realize for the first time that children need their own age appropriate literature to read and need a platform to exhibit their talent. The elders were also told that children need to be encouraged to read, perform and acquire skills in fine arts to develop themselves as good human beings and good citizens. They said the children are important members of family. So they should be allowed to express their opinions freely. Their opinions and interests should be given importance. Children should have a stress free and a happy childhood. They repeatedly said that this is very important in developing their over all personality.

They did not stop by just giving speeches. They started children's programs in All India Radio. They have started a magazine called "Bala". It was the first ever children's magazine. They started a children's organization called "Andhra Balananda Sangham". It was the first ever exclusive children's organization.

The whole generation of elders suddenly started to think. The children of those days were very excited. The parents encouraged them. It was a big children's movement which is still very active in our state.

Many stalwarts of today like Bapu, Ramana, P.Suseela, Shavukaru Janaki, Krishna kumari, Veena Chittibabu to name a few were products of Bala and Balanandam. Akkayya and Annayya were the ones who encouraged them and Introduced them around. They owe their very beginnings to them.

Thousands of others benefited by following akkayya and annayya's ideals and had a wonderful childhood. It helped them to become very successful in their lives as akkayya and annayya gave equal importance to education. Akkayya was the FIRST WOMAN GRADUATE in those days.

They had vision and were much ahead of their times. Their ideals are never outdated as even today our children in Andhra Pradesh are still following their footsteps.

**I gathered all this information from my parents and from the articles written about Akkayya and Annayya.**

Unfortunately, my generation of children have not seen them. But our parents almost all of them have directly or indirectly were influenced by them. Even today, when ever I overhear two people of my parents generation talk, invariably the topic of annayya and akkayya comes up especially when it is about their childhood. They were a part of many of our parent's childhood.

**On a personal note, I AM A VERY PROUD BOY TODAY. You all must be wondering why! I AM THE GREAT GRAND SON OF AKKAYYA AND ANNAYYA.They were not alive when I was born. But I called them "photo ammama and photo tata" when I was young.**

But I lived in Hyderabad for a couple of years some time ago. Then I participated in all balanandam activities. Then I started to know about them both. I realized how great they were through the conversations I heard between my elders and other ex child members of balanandam. Some times I envied them too for their lovely, stress free and enjoyable childhood. Then again I was proud that I belong to akkayya and annayya's family.

Three years back Balanandam celebrated 100 birth centenary celebrations of Annayya in Ravindra Bharathi, the biggest auditorium in Hyderabad. I believe they had a record attendance in that decade for a non filmy function!! That should tell you about their popularity even today!

This year it is Akkayya's birth centenary. What I hear from Hyderabad is that it is going to be even a bigger celebration.

I am really happy to be a part of centenary celebrations happening in this far away land, Melbourne.

I am sure Akkayya and Annayya will continue to bless not only our generation but the future generations too. ★





# అక్కయ్య - అన్నయ్య బాలసాహిత్యం ఒక పరిశీలన...

**రెడ్డి రాఘవయ్య**

పాలు ఉన్నాయి..నీళ్లు ఉన్నాయి..పాలల్లో నీళ్లు కలిపితే వాటి రెంటినీ విడదీయటం కష్టం..అలాగే నీళ్లల్లో పాలు కలిపినా అదే పరిస్థితి ఎదురవుతుంది..అలాంటివే అక్కయ్య అన్నయ్యలు బాలలకోసం చేసిన రచనలు..ఏ రచన చేసినా రచన క్రింద వారి పేరుంటే అది ఎవరి రచనలో గుర్తించగలం...పేర్లు తీసివేస్తే ఇక చెప్పవలసిన పని లేదు...పాలు-నీళ్ల బాపతే!

వారు బాలానంద సంఘాన్ని స్థాపించి దానికే జీవితాన్ని అంకితం చేశారు..అలాగే రేడియోలో బాలలకోసం బాలానందం నడిపారు..బాలపత్రికను ఆబాలగోపాలం మెచ్చుకునేలా నడిపారు..ఇవాళ బాలలపత్రికలని గొప్పలు చెప్పుకుంటున్న కొన్ని పత్రికలు 'బాల'స్థాయిని అందుకోలేకపోతున్నాయి.. కారణం బాలలో ఉన్నన్ని శీర్షికలు..ఈ పత్రికలలో లేకపోవటమే! అలాగే ఈ పత్రికలన్నీ కథలకే ప్రాధాన్యం ఇస్తున్నాయి. కాని...వివిధ రకాల శీర్షికలు నిర్వహించ లేకపోతున్నాయి...ఆ కథల్లో కూడా బాలల మనస్తత్వాన్ని ప్రతిబింబించే కథలు పూజ్యం...

వారికి పిల్లలు లేకపోయాను...ఇరుగుపొరుగు పిల్లల్లోనే తమ పిల్లల్ని చూచుకున్నారు...బాలానందంద్వారా వారిని చేర దీశారు...కలం పట్టించి కథలు రాయించారు...కథలు చెప్పటం నేర్పి కథలు చెప్పించారు. వివిధ పాత్రలతో నాటికలు రాసి బాలలచేత ఆయాపాత్రల వేయించి రంగస్థలంమీద ఆడించారు.. గజ్జెకట్టించి గలగలా నాట్యంలో నడకలు నేర్పారు...స్వరలయలు కూర్చి...పిల్లలచేత పాడించారు. బాలలచేత కుంచె పట్టించి, రకరకాల వర్ణాలతో చిత్రాలు వేయించి వారు భవిష్యత్తులో చిత్రకారులుగా కీర్తి శిఖరాలనందుకోవటానికి సహకరించారు... సినిమాలలో వేషాలువేయించి సినిమా కళాకారులుగా తీర్చి దిద్దారు...ఇవన్నీ బాలలు చేస్తూ ఉంటే ఆ బాలల్లో బాలలై పరవశించిపోయారు...కొందరు బాల్యదశ గడిచిపోగానే వ్యక్తిత్వాన్ని సంతరించుకొని బాల్యాన్ని మరచిపోతారు...కాని అక్కయ్య-అన్నయ్యలు అలా కాదు...ఆ జన్మాంతం బాలల్లో బాలలై ఆడారు...పాడారు...కథలు చెప్పారు...వింతలూ విడ్డూరాలు ఎన్నో తెలియజెప్పారు.

వారు నిర్వహించిన బాలల పత్రికకుగాని...నిర్వహించిన రేడియో కార్యక్రమాలకుగాని ఎన్నో రచనలు చేశారు...వాటిల్లో ముఖ్యమైనవి నాటికలు...ఆపైన కథలు...తరువాత పాటలు.. అన్నయ్య ఒక్క అడుగుముందుకు వేసి పాట కథలు రాశారు...

బాలలో అన్నయ్య లటుకూ-చిటుకూ నిర్వహించి హాస్యాన్ని పంచిపెట్టారు...అక్కయ్య "అక్కతో ఐదు నిమిషాలు" నిర్వహించి ఎన్నెన్నో మంచి విషయాలు చెప్పి బాలల వ్యక్తిత్వ వికాసానికి కృషి చేశారు...బాలానందం ధ్యేయం "వినోదం... విజ్ఞానం...వికాసం" వినోదం కూడిన రచనలు అందించి దానితో విజ్ఞానాన్ని అందించటానికి కృషిచేశారు...అలా వినోదం-విజ్ఞానం ద్వారా బాలల వికాసానికి తోడ్పాటునందించారు.

వారిద్దరూ కలసి రేడియో కార్యక్రమాలు నిర్వహించారు. అప్పుడు "రేడియో అక్కయ్య-రేడియో అన్నయ్య"గా పేరు పొందారు. అలాగే బాలలపత్రిక నిర్వహించారు. "బాలక్కయ్య -బాలన్నయ్య"గా వాసికెక్కారు...చందమామ అందరికీ "మామ" అయినట్లు...వీరిరువురూ అంటే "న్యాయపతి కామేశ్వరి - న్యాయపతి రాఘవరావు"గార్లు బాలలందరికీ "అక్కయ్య - అన్నయ్యలు"గానే సుపరచితులయ్యారు.

బాలపత్రికలో రాసినప్పుడు రేడియోలో బాలానందానికి రాసినప్పుడు అక్కయ్య-అన్నయ్యలు వేరువేరుగా రచనలు చేశారు.. కాని కొన్ని పుస్తకాలుగా ప్రచురించబడిన నాటికలు సంకలనాలలో రచన:బాలన్నయ్య-బాలక్కయ్య-అనే వుంటుంది. ఉదాహరణకు బాలగమ్మత్తు నాటికలు సంకలనం చూడండి...ఇది "బాల ప్రచురణ - మదరాసు-4" పేరు 1952లో మొదటిసారి ప్రచురించబడింది...దీనిలో "జబ్బుకుదిరింది" "ఇంటిమందు" అనే రెండు నాటికలున్నాయి...దీని రచన "బాలన్నయ్య - బాలక్కయ్య" అనేవుంది...అట్లాగే "చిట్టినాటికలు" సంకలనంలో "సిండ్రిల్లా-పిల్లిమెడలో గంట" కూడా జంట రచయితల రచనే!

విశేషమేమిటంటే నాటిక రాసినా, కథ రాసినా, హాస్యానికి ప్రాధాన్యమివ్వటం...ఇది ఇరువురి రచనల్లోనూ కొట్టవచ్చినట్లు కనిపిస్తుంది. 'బాల' పత్రికపెట్టిన తరువాత...రెండవ సంచికలో అంటే సెప్టెంబరు 1945 సంచికన్నమాట. దానిలో "దోమా-కోతి" కథ ఉంది...దీనిని రాసింది అక్కయ్య...

ఈ కథలో దోమ ఉంటుంది...అది కంచికి వెళ్లి మంచివాడిని పెళ్లి చేసుకోవాలనుకుంటుంది. బయలుదేరుతుంది. దారిలో మొదట ఏనుగు వస్తుంది...ఏనుగు నన్ను పెళ్లి చేసుకో

అంటూ ఆ ఏనుగును దాని ఆకారాన్ని వక్రంగా వర్ణించి ఎగతాళి చేస్తుంది...పోతూ ఉంటే ఒంటె ఎదురవుతుంది. ఒంటె కూడా పెళ్లిచేసుకోమంటుంది...దానినీ దాని ఆకారాన్నీ వక్రంగా వర్ణించి ఎగతాళి చేస్తుంది...ముందుకు వెళ్లగా గుఱ్ఱం కనిపిస్తుంది...గుఱ్ఱం కూడా పెండ్లి చేసుకోమంటుంది...దానిని కూడా ఎగతాళి చేస్తుంది...అలాగే కాకీ పెండ్లి చేసుకోమని అడుగుతుంది...దానినీ ఎగతాళిచేసి పోతూ ఉంటుంది. కోతి కనిపిస్తుంది. చివరకు కోతిని పెండ్లి చేసుకుంటుంది.

కోతి అంగడికివెళ్లి వస్తాను వంట చేయమంటుంది...కాని దోమ వంట చేయకుండా పాట పాడుకుంటూ వంట సంగతి మరచిపోతుంది. కోతివచ్చి బెదిరిస్తే...దోమ కోతిముక్కులో దూరి దానికి బాధ కలిగిస్తుంది. కోతి తుమ్మగానే దోమ క్రింద పడిపోతుంది...దానితో దోమ నడ్డివిరిగింది...అక్కడితో దోమ గర్వం అణిగింది" అని కథ ముగుస్తుంది...

కథ ఆద్యంతమూ...చక్కగా హాస్యాన్ని అందించేలా రాశారు అక్కయ్య..ముందుగా పెండ్లి చేసుకోమని అడిగిన ఏనుగును..."హుహహ ఎంత బాగుందీ? ఏనుగుట! ఏడుమూళ్ళ తొండమట తనేనట! పెండ్లాడాలట! అయ్యో! బతుకో బతుకు నిన్ను నేను పెళ్లాడనుపో!" అని ఎగతాళి చేస్తుంది.

అలాగే ఇతర జంతువులకు కూడా వాటి వాటి రూపాలతో ఎగతాళి చేస్తుంది...ఈ ఎగతాళితో హాస్యాన్ని ఎంతో బాగా చొప్పించారు అక్కయ్య...చివరకు దోమ పాడుకునే పాటలో కూడా హాస్యాన్నే అందించారు.

అన్నయ్యరాసిన "జిప్పీరావుగారి కుప్పిగంతులు" కథ కూడా ఇదే విధంగా హాస్యాన్ని అందిస్తూ సాగుతుంది...అక్కయ్య కథలో దోమ ఉంటే అన్నయ్య కథలో "జిప్పీ" ఉంటుంది...జిప్పీ అంటే చింపాంజీ కోతి అన్నమాట...

కథలో ముఖ్యమైన విషయం...జిప్పీరావుగారికి దేశాలన్నీ తిరిగిచూడాలని కోరిక కలుగుతుంది. దారిలో వెళుతున్న కప్పను అడుగుతుంది..."నన్ను మీ వీపుమీద కూర్చో నిస్తారా?"అని...కప్పను "కప్పాచారిగా...పరిచయం చేస్తారు అన్నయ్య...జిప్పీరావు పేరులాగానే ఇది గమ్మత్తుగా లేదూ?

కాని కప్పాచారిగారు చిన్నవారుగా! అందుకుని జిప్పీరావు గారి కోర్కెను నిరాకరిస్తుంది...దారిలో కనిపించిన తాబేలు జిప్పీరావుగారిని మోయటానికి ఇష్టపడుతుంది...తన వీపుగట్టిగా ఉన్నదని ఎక్కించుకుంటుంది...వారలా వెళుతుండగా కంగారూ ఎదురవుతుంది...

కంగారూ కడుపులో ఉన్న సంచిలో బుల్లబ్బాయిని చూచి ఆశ్చర్యపోతుంది..చింపాంజీ..పిల్లాడిని దిగమని తాను సంచిలో కూర్చుంటుంది...కంగారు గంతులువేస్తూ పరుగెడుతుంది కదా! ఆ గెంతులకు జిప్పీరావుగారు దభాలున క్రిందపడిపోతారు...

దానితో జిప్పీరావు నాలుగు చక్రాలబండి తెచ్చి కంగారు మెడకు బండికి ఉన్న త్రాడు కడుతుంది...త్రాడు ఇంకోవైపు బండికి కట్టింది. బండిని లాగుతూ కంగారూ కదిలింది...దారిలో ఒక రాయి బండిని అడ్డుకుంటుంది...బండి బోల్తా కొడుతుంది... దానితోపాటు జిప్పీరావుగారు కుప్పిగంతులేస్తారు .. జిప్పీరావుగారి నడ్డి విరుగుతుంది..

అక్కయ్యరాసిన దోమ–కోతి కథలో కూడా కోతిముక్కు లోంచి పడిన దోమకు నడ్డివిరుగుతుంది..అలాగే, జిప్పీరావుగారి కుప్పిగంతులో బండిలోంచి క్రిందపడ్డ జిప్పీరావు గారినడ్డి కూడా విరుగుతుంది... ఇలా ఇద్దరి కథల్ని పరిశీలించి చూస్తే ఎన్నో విశేషాలు కనిపిస్తాయి.

అన్నయ్య పురుషపాత్రలతో కొన్ని నాటికలు రాశారు. అలాగే అక్కయ్యకూడా అంతా అందరూ ఆడపిల్లలున్న నాటిక రాశారు...అన్నయ్య రాసిన "మడతకుర్చీ" నాటికలో అందరూ మగపిల్లలే ఉంటారు. అలాగే అక్కయ్య రాసిన "ఇద్దరు లలితలు" అందరూ ఆడపిల్లలే ఉండే నాటిక. అచ్చయిన "ఇద్దరు లలితలు" నాటిక రెండవ పేజీలో పుస్తకం టైటిల్‌క్రింద...(బ్రాకెట్లో 'అంతా ఆడపిల్లల నాటిక) అని వివరణ ఇస్తారు...

అన్నయ్య మడతకుర్చీ నాటికలో "మహారాజు, మంత్రి, కొత్వాలు, సేవకుడు, చాటింపువాడు, భిషక్‌రత్న, డాక్టరు, భూత వైద్యుడు, షాహుకారు, ఒకటో పెద్దమనిషి, రెండో పెద్ద మనిషి, బిచ్చకుర్రవాడు" మాత్రమే పాత్రలు...

అక్కయ్యరాసిన "ఇద్దరు లలిత"లో తల్లి, నాన్నమ్మ, లలిత (కూతురు) లచ్చి (పనిమనిషి) పక్కింటిపిన్ని, ఐడి టీచరు" అందరూ ఆడవారే! ముందుమాటలో ఈ నాటికను ఎందుకు రాశారో అక్కయ్యగారు ఇలా చెబుతారు.

"స్త్రీపాత్రలేని నాటికలు, మాకు కావాలని మగపిల్లలు అడుగుతారు...మగవేషం లేని నాటికాలు కావాలంటూ ఆడపిల్లలు అడుగుతారు...కేవలం ఆడపిల్లల పాత్రలతోనే నాటికలు కావాలన్న కోరికే యీ "ఇద్దరులలితలు" అన్న నాటికను వ్రాయుటకు ప్రేరణ".

**ఈనాడు వ్యక్తిత్వం వికాసమంటూ పిల్లలకూ, పెద్దలకూ బోలెడన్ని పుస్తకాలు వస్తున్నాయి... ఈ పనిని అన్నయ్య-అక్కయ్య గారు 1945లోనే చేశారు... బాలబాలికల్లో వ్యక్తిత్వ వికాసం కలిగించటానికి ఎంతో ప్రయత్నించారు... దానితో అన్నయ్య "రామూ-సోమూ" పాత్రలను సృష్టించారు. అక్కయ్య "సరళా-విరళ" అంటూ రెండు పాత్రలను సృష్టించారు.**

అన్నయ్య మగపిల్లల్లో వ్యక్తిత్వ వికాసానికి పునాదులు వేస్తే, అక్కయ్య ఆడపిల్లల్లో వ్యక్తిత్వ వికాసానికి పునాదులు వేశారు. 'బాల' రెండవ సంచికలో అన్నయ్య రామూ-సోమూలను పరిచయం చేస్తే అక్కయ్య మూడవ సంచికలో "సరళ-విరళ"లను పరిచయం చేసారు.

పిల్లల్లో మంచి అలవాట్లు ఉండాలి... చెడ్డ అలవాట్లు ఉండకూడదు. మంచి అలవాట్లు ఉంటే మంచి జరుగుతుంది... చెడ్డ అలవాట్లు ఉంటే చెడు జరుగుతుంది... అని బాలలకు మంచి చెడ్డలగురించి తెలియజెప్పి... వారిలో మానసిక వికాసానికి బీజంవేసి... తరువాత వారి వ్యక్తిత్వం వికసించటానికి ఇరువురూ తమ తమ పాత్రలద్వారా బాగా ప్రయత్నం చేశారు.

ఇవి బొమ్మల కథలుగా... చిన్న చిన్న విషయాలతో చెప్పటం అభినందించదగ్గ విషయం... 1945 సెప్టెంబరు సంచికలో వచ్చిన అన్నయ్య "రామూ-సోమూ"ను చూద్దాం.

"రాము, బడికి వెళ్లేటప్పుడు తలుపుదగ్గరగా వేసి మరీ వెళతాడు" అంటూ అతడు చేసే మంచి పనిని తెలియచెబుతాడు. అలాగే సోమూను గురించి చెబుతూ... "సోము బడికి వెళ్లేటప్పుడు తలుపు దభాలున తెరిచి, మూయకుండానే వెళ్లిపోతాడు" అని ఉంటుంది. ఇక్కడ ఆ ఇద్దరూ చేసే పనుల్లోని వ్యత్యాసాన్ని గమనించవచ్చు.

ఇలా నాలుగు సంఘటనలతో రామూ సోములమధ్య వ్యత్యాసాన్ని కళ్లకు కట్టినట్లు చూపెడతారు... "రాము రోడ్డు మీద ఒక ప్రక్కగా నడుస్తాడు"-సోము "రోడ్డుమీద పరుగెత్తుకుంటూ వెళ్తాడు." రాము రోడ్డు దాటేటప్పుడు "జాగ్రత్తగా ఇటూ- అటూ చూసుకొని మరీ దాటుతాడు." కాని సోము మాత్రం "రోడ్డు దాటేటప్పుడు ఇటూ అటూ చూసుకోకుండా రోడ్డు మధ్యగా పరుగెడతాడు.

రాము, ఏమీ అపాయం లేకుండా హాయిగా బడికి వెళ్తాడు.."సోము, బళ్లకీ, కార్లకీ మధ్యగా చిక్కుకొని పడిపోతాడు-ఏడుస్తాడు.." ఈ విధంగా ఇంకా కొన్ని మంచి-చెడ్డలను చెబుతారు అన్నయ్యగారు.

ఇక అక్కయ్యరాసిన 'సరళా-విరళా'లను పరిశీలిద్దాం...

"సరళ, పొద్దున్నే లేచి జడవేసుకొని బొట్టుపెట్టుకొని కలకలలాడుతూ ఉంటుంది.."

"విరళ, జడవేసుకోకుండా మాసిన బట్టల్తో, అసహ్యంగా ఉంటుంది".

"సరళ, తన పుస్తకాలూ, వస్తువులు అన్నీ శ్రద్ధగా సర్దుకొని ముచ్చటగా ఉంచుకుంటుంది."

"విరళ, తన పుస్తకాలూ, వస్తువులూ ఇష్టం వచ్చినట్లు ఇంట్లో పడవేస్తుంది."

"సరళ, తన పాఠాలు శ్రద్ధగా చదువుకొని వేళకు బడికి వెళ్తుంది."

"విరళ, అంటే వాళ్లమ్మకీ-నాన్నకీ ఎంతో చికాకు."

ఈ విధంగా ఇద్దరి మధ్యా వ్యత్యాసాలు చూపిస్తూ ఉంటాయి. మిగతా బొమ్మ కథలు కూడా!

మొదట చెప్పుకున్నట్లు అక్కయ్య అన్నయ్య రచనలు విడదీసి పరిశీలించటం కష్టమైన పనే !

అక్కయ్య, అన్నయ్యల గురించి ప్రసిద్ధ రచయిత అంతటి నరసింహంగారు ఇలా అంటారు ఒక గేయంలో

**"ప్రణాళికలు అక్కయ్యవి...**
**అమలు చేయుటన్నయ్య పని**
**పార్థసారథక్కయ్య**
**పార్థుడేమో అన్నయ్య"**

"బాలల పసిహృదయాలల్లోనే భగవంతుడున్నాడనీ, ఆ బాలలకు సేవచేస్తే భగవంతుని సేవించినట్లేనని, ప్రతిఫలాపేక్ష లేకుండా ఆ బాలలకు ఆదర్శభావిపౌరులుగా తీర్చిదిద్దే బాధ్యత ముఖ్యంగా స్వచ్ఛంద సేవకులపైనే ఆధారపడి ఉందనటం అతిశయోక్తి కాదు" అంటారు అక్కయ్య. "తెలుగుదేశంలో బాలల ఉద్యమం" అనే వ్యాసంలో. (1974లో ప్రచురించబడిన అఖిల భారత తెలుగుబాలల మహోత్సవం ప్రత్యేక సంచిక నుండి-)

తాము నమ్మిన ఆశయాలకనుగుణంగా స్వచ్ఛందంగా బాలల సేవకే జీవితాన్ని అంకితం చేసిన న్యాయపతి దంపతులు ధన్యులు.

*

# మన అక్కయ్య

**శ్రీమతి రతన్ ప్రసాద్ (రేడియో చిన్నక్క)**

అక్కయ్యగారు...మా అక్కయ్య, అహ మన అక్కయ్య ఆమె అందమైన నవ్వు, ఆప్యాయంగా చూసే చల్లని చూపు, మధురమైన పలకరింపూ, మాట తీరూ అవన్నీ తలుచుకుంటూంటే మనసు పరవశించిపోతుంది.

ఆకాశవాణిలో ఆ రోజులు, ఆమెతో కలిసి పని చేసే రోజులు, ఆనాటి అనుభూతులూ నెమరు వేసుకుంటూంటే అదో అందమైన స్వప్నంలా మిగిలిపోతాయి.

పండగలు వచ్చాయంటే ఒకటే సందడి. స్టూడియోలో లైవ్ ప్రోగ్రామ్స్ ఏర్పాటు చేసేవారు.

ఉగాది వేడుకలు, సంక్రాంతికి పిల్లలకు భోగిపళ్ళు, వరలక్ష్మి వ్రతం, శ్రీరామనవమి ఒకటేమిటి పండగలన్నీ యధావిధిగా జరిపించేవారు. స్టూడియో నిండిపోయేది వచ్చే పేరంటాళ్లతో. నిత్యకల్యాణం పచ్చతోరణంలా ఉండేవి ఆ రోజులు.

రంగవల్లి, మహిళా సమాజం నిర్వహించే అక్కయ్యగారు నా చేత కలంపట్టించి ఎన్నో రచనలు వ్రాయించేవారు. వారి హయాంలో ఎన్నో కథలు వ్రాశాను. అంతేకాకుండా రంగవల్లిలో 'వన్నెల విసనకర్ర సలహాలు' శీర్షికన స్త్రీలకు పనికి వచ్చే అంశాలను గురించి చెప్పేదాన్ని. చైనావార్ సందర్భంగా 'హంస సందేశం' శీర్షికన యుద్ధభూమిలో వున్న సైనికునికి – భార్య వ్రాసే ఉత్తరాలు, ఆ ఉత్తరాలకు సమాధానం ఇచ్చే సైనికుని మనోగతం...ఎప్పటికప్పుడు తాజా యుద్ధవార్తలు వ్రాయడం... అవి భార్య చదువుకోవడం...వ్రాసి, నేనే చదివేదాన్ని. ఆ లేఖలు శ్రోతల్ని ఎంతగానో ఆకట్టుకునేవి.

'అమ్మ ఒడిలో' శీర్షికన మూడేళ్ల చిట్టి చిట్టి పిల్లలకు లేత లేత కథలు చెప్పేదాన్ని. పిల్లలూ పెద్దలూ కూడ ఆసక్తిగా వినేవారుట. ఈ శీర్షికల నిర్వహణలో నాకు ఎంతో స్వేచ్ఛనిచ్చి ప్రోత్సహించేవారు అక్కయ్యగారు. ఈ విషయాలు ఎప్పటికీ మర్చిపోలేను.

మనలో మనమాట - అక్కయ్యగారు ఎంత శాంత స్వభావులో అందరికీ తెలుసు. అయితే ఒక్కోసారి చటుక్కున కోపం వచ్చేది (కారణం ఏదైనాగాని) అన్నయ్యగారు రెచ్చగొడితే ఉక్రోషం ముంచుకొచ్చేది. ఇద్దరూ వాదించుకునేవారు. అది చిలికి చిలికి గాలివాన కాకముందే-అన్నయ్యగారు...అసలే అందమైన రూపం-దానికి తోడు చిలిపితనం...తెలివిగా- కొంటెగా నవ్వేస్తూ ఏదేదో చెప్పేసి అక్కయ్యగార్ని ప్రసన్నులను చేసేసేవారు. అక్కయ్యగారు కళ్లు తుడుచుకుంటూ అలవోకగా నవ్వేసేవారు. ఆ సుందరదృశ్యం మనోహరం.

కమల, సూరిబాబు, శ్యామల, లలిత, కుందు, రామకృష్ణ మొదలైన కుటుంబ సభ్యులతో సమానంగా నన్నూ చూసుకునే వారు అక్కయ్యగారూ, అన్నయ్యగారు.

మా మధ్యలో పాప (చిన్న కామేశ్వరి) గిరగిరా తిరుగుతూ ఆడుకుంటూండేది. అలాంటి అందమైన 'బాల' ఈనాడు 'బాలానందం' నిర్వహణ బాధ్యతలు స్వీకరించి అక్కయ్యగారి పేరు నిలుపుతూ ఆదర్శవంతంగా - అందరికీ ఆప్తురాలిగా ఉండడం మనందరికీ గర్వకారణం. మా ఆశీస్సులు ఆ అమ్మాయికి ఎప్పుడూ వుంటాయి.

అన్ని విధాలా బాలానంద కార్యక్రమాల్లో తనవంతు సేవ చేస్తున్న శ్రీమతి సుగుణమణిగారు, మలపాక పూర్ణచంద్ర రావులు అభినందనీయులు. వారికి అక్కయ్యగారి అన్నయ్యగార్ల దీవెనలు ఎప్పుడూ వుంటాయి.

అక్కయ్యగార్ని గురించి ఎంత వ్రాసినా తక్కువే ! ఇంకా ఎన్నో ఎన్నో విషయాలూ, సంఘటనలు, సన్నివేశాలూ వున్నాయి. తరగని జ్ఞాపకాల దొంతర !

చిన్నక్కగా నన్ను ఆశీర్వదించి, ఇంతదాన్ని చేసిన అక్కయ్యగారి ఋణం ఈ జన్మలో తీర్చుకోలేనిది. *

**తొలి తెలుగు బాలల చిత్రం "బాలానందం" ప్రకాష్ ప్రొడక్షన్స్ బ్యానర్‌లో అక్కయ్య అన్నయ్యలకు అత్యంత సన్నిహితుడైన కె.యస్.ప్రకాశరావుగారు అక్కయ్య అన్నయ్యలు సహనిర్మాతలుగా నిర్మించారు. ఈ పూర్తి నిడివిచిత్రం 1954 లో విడుదల అయింది. ఇందులో పూర్తిగా పిల్లలే నటించారు. పెద్దలెవ్వరూ లేరు. నటించిన బాలలందరూ ఆంధ్ర బాలానంద సంఘం సభ్యులే.**

*With Best Compliments from*



# RK
## FILM ASSOCIATES

on the occasion of the
Birth Centenary Celebrations
of "RADIO AKKAYYA"
Smt. Nyayapathi Kameswari garu

**K. KRISHNA MOHAN RAO**
Producer

**K. RAGHAVENDRA RAO**
Director

# నాకు తెలిసిన 'అక్కయ్య' గారు

**డి. వెంకట్రామయ్య**

వ్యక్తిగత జీవితాల్లో నీతి, నిజాయితీలూ, విద్యలో ప్రమాణాలూ, సమస్త కళల్లోనూ సమున్నతమైన విలువలూ నానాటికీ అడుగంటుతున్న ఈ రోజుల్లో, పేరు ప్రఖ్యాతులూ సిరిసంపదలూ సంపాదించటానికి అర్హతలూ అనుభవాలూ కనీసం కఠోరశ్రమ–ఇలాంటివేమీ అవసరం లేని ఈ అనర్థపు కాలంలో–గత కాలపు మహనీయుల్ని మరోసారి స్మరించుకుని తమతమ రంగాల్లో వారు కనబర్చిన అసాధారణ ప్రజ్ఞా పాటవాలను మరొక్కమారు మననం చేసుకోవలసిన అవసరం వుంది.

అలా స్మరించుకోదగిన అసాధారణ వ్యక్తులు, అసమాన ప్రతిభావంతులు–కీర్తిశేషులు న్యాయపతి రాఘవరావు (రేడియో అన్నయ్య) న్యాయపతి కామేశ్వరి (అక్కయ్య) దంపతులు. అక్కయ్యగారికిది శతజయంతి సంవత్సరం. ఆమె వ్యక్తిత్వపు విలువలు తూకంవేసి ఆమె ప్రతిభా సామర్థ్యాలను కొలబద్దలతో కొలిచే అర్హత నాకు లేదు. అయినప్పటికీ రేడియోలో నాలుగైదేళ్ళు ఆమెతో పనిచేసిన అనుభవం నాకుంది గనుక ఆమె గురించి నాలుగు మాటలు రాయటానికిది మంచి సందర్భం అనుకుంటాను.

1963లో ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రంలో నేను చేరినప్పుడు స్థానం నరసింహారావు; మునిమాణిక్యం నరసింహారావు; నాయని సుబ్బారావు; బాలాంత్రపు రజనీకాంత రావు; బుచ్చిబాబు; భాస్కరభట్ల కృష్ణారావు; పాలగుమ్మి విశ్వనాథం; మంచాల జగన్నాథరావులాంటి మహామహులంతా అక్కడ పని చేస్తుండేవారు. ఈ జాబితాలో ఎక్కడైనా చేర్చదగిన మరో ఇద్దరు మహావ్యక్తులు అన్నయ్యగారూ అక్కయ్యగారూ కూడా అప్పటికే ఆకాశవాణికి అరుదైన అలంకారాలుగా భాసిస్తున్నారు.

ఆ రోజుల్లో ఆకాశవాణి అక్షరాలా అసలు సిసలు కేంద్ర ప్రభుత్వ సంస్థ. నూటికి నూరుపాళ్ళూ ప్రభుత్వానుకూల ప్రచారానికి మాత్రమే ఉపకరించే ప్రసారసాధనం. ప్రస్తుతం 'ప్రసారభారతి' అనే పేరుగల 'స్వతంత్ర ప్రతిపత్తి' గల సంస్థ అధీనంలో నడుస్తున్నప్పటికీ 'ఆకాశవాణి', 'దూరదర్శన్'ల ప్రధాన వ్యవహార సరళి మాత్రం ఇప్పటికీ మారలేదు. అధికారంలో వున్నా ప్రభుత్వానికి అనుకూలమైన డబ్బామోతలు ఇప్పటికీ పెద్దగా తగ్గలేదు. అది వేరే కథ. అందువల్ల అప్పట్లో గ్రామ వాసులు, కార్మికులకుద్దేశించిన కార్యక్రమాలైనా మహిళల కార్యక్రమాలైనా ఆఖరుకు పిల్లల కార్యక్రమాలైనా కూడా అంతో ఇంతో ప్రభుత్వ విధానాల ప్రచారం ఉండాల్సిందే. నేను రేడియోలో చేరిన కొత్తలో కొన్నాళ్ళు దేశభక్తి హోరు (చైనాతో జరిగిన యుద్ధ ప్రభావం) జోరుగా వుండేది. పొద్దున 'వందేమాతరం'తో ప్రారంభించి, రాత్రి 'జనగణమన'తో ప్రసారం ముగిసేదాకా ఎక్కడ వీలు దొరికితే అక్కడ ఈ 'దేశభక్తి' చొరబడేది. ('చొప్పించబడేది' అనాలేమో) ఆ తర్వాత కొన్నాళ్ళు 'పొదుపు' గురించిన ప్రచారం; అటు పిమ్మట మరికొంత కాలం కొన్నేళ్ళపాటు 'కుటుంబ నియంత్రణ'! పిల్లల కార్యక్రమాల్లో కూడా కుటుంబ నియంత్రణ ఆవశ్యకత గురించిన అంశాలుండేవి !

ఇటువంటి ప్రచారాత్మకమైన అంశాలు ఎన్ని వున్నా ఆనాటి ఆకాశవాణి కార్యక్రమాలు చాలమటుకు శ్రోతల్ని ఆకర్షించేవి, అలరించేవి. అందుక్కారణం – ఆనాడు ఆయా కార్యక్రమాలు రూపొందించి, నిర్వహించి, సమర్పించిన ప్రతిభా మూర్తులే. అటువంటి ప్రతిభావంతుల్లో అగ్రగణ్యులైన వారే అన్నయ్యగారు, అక్కయ్యగారూ.

పిల్లల కార్యక్రమాల విషయంలో అన్నయ్యగారికెంత పేరుండేదో మహిళల కార్యక్రమాల విషయంలో అక్కయ్యగారికీ ఇంచుమించు అంత పేరూ వుండేది. 'బాలానందం', 'బాల వినోదం' వంటి కార్యక్రమాలకొచ్చే పిల్లలకే కాదు–ఆ కార్యక్రమాలు వినే శ్రోతలందరికీ ఆకాశవాణిలో ఆయనతో పాటు పని చేసే యావన్మంది సిబ్బందికీ న్యాయపతి రాఘవరావుగారు 'అన్నయ్యగారే'! అలాగే 'రంగవల్లి' 'మహిళా మండలి' వంటి కార్యక్రమాల్లో పాల్గొనే మహిళలకు మాత్రమే కాదు–శ్రోతలందరికీ ఆకాశవాణిలో అందరికీ న్యాయపతి కామేశ్వరిగారు అక్కయ్యగారే ! తెలుగురాని అధికారులూ, ఆంధ్రేతర కార్యక్రమ విభాగాల్లో పనిచేసేవారూ కొద్దిమంది పేరుతో పిలిచేవారేమోగాని మిగతా అందరికీ ఆమె అక్కయ్య గారే, ఆయన అన్నయ్యగారే. ఇది కేవలం సంబోధనలకి సంబంధించిన విషయం కాదు. ఆయా కార్యక్రమాలరూప కల్పనలో నిర్వహణలో కొన్ని దశాబ్దాలపాటు వారిద్దరూ చేసిన నిర్విరామకృషికీ వారు కనబర్చిన నిరుపమాన ప్రతిభకీ నిదర్శనిమది.

అయితే–కార్యక్రమాల రూపకల్పన, నిర్మాణ నిర్వహణ వ్యవహారాల్లో అన్నయ్యగారి ధోరణి వేరు; అక్కయ్యగారి శైలి వేరే. పిల్లల కార్యక్రమాల నిర్వహణ విషయంలో అన్నయ్యగారు అన్ని విధాలా పిల్లల్లో కలిసిపోయి అలవోకగా అతి

సునాయాసంగా ఆ కార్యక్రమాలు నడిపేవారు. ఆ కార్యక్రమాల్లో అధికభాగం 'లైవ్'గా నడపటమంటే మాటలుకాదు. కాని మాటలు, పాటలు, పద్యాలు, వాయిద్యాలు, సౌండ్ ఎఫెక్టులూ అన్నిటితోనూ అన్నయ్యగారు ఆటలాడుకునేవారు. ఏది కావాలన్నా అప్పటికప్పుడు సృష్టించేవారు !

అక్కయ్యగారు అలాకాదు. కార్యక్రమ నిర్వహణలో సమర్పణలో ఆమె చాలా 'సీరియస్'గా వుండేవారు. ఒక స్క్రిప్ట్ సకాలానికి అందకపోయినా ఒక 'టాకర్' రావల్సిన సమయానికి రాకపోయినా ఎంతో ఆదుర్దాకీ ఆందోళనకీ గురయ్యేవారు. తమ కార్యక్రమం అంతా అనుకున్న ప్రకారం నడిచి ప్రసారం పూర్తయ్యేవరకూ ఎంతో కొంత టెన్షన్‌తోనే వుండేవారు. కార్యక్రమ నిర్మాణదక్షతలో ఆమె తక్కువేమీ కాదు. అయితే ఆ పనిలో అక్కయ్యగారి ధోరణి ఇలా వుండేదని చెప్పటమే నా ఉద్దేశ్యం. తనదైన ధోరణిలో ఆమె రూపొందించిన, నిర్వహించిన అనేకానేక కార్యక్రమాలు ఆ రోజుల్లో విశేషమైన ప్రజాదరణ పొందాయి. ప్రభుత్వ సంస్థ కావటంచేత ఆకాశవాణికున్న పరిమితులన్నిటినీ అధిగమించి, మహిళలకి వినోదాన్నీ విజ్ఞానాన్నీ అందించే వినూత్న కార్యక్రమాలెన్నింటినో అక్కయ్యగారప్పట్లో ప్రసారం చేసేవారు. ఆధునిక సమాజంలో స్త్రీ జాతి పురోగమనానికి తోడ్పడే అంశాలెన్నో ఆ కార్యక్రమాల్లో వుండేవి.

నేను రేడియోలో చేరిన నాలుగైదు సంవత్సరాలకే అక్కయ్యగారూ అన్నయ్యగారూ రిటయిరయినట్లు జ్ఞాపకం. తోటి ఉద్యోగుల్లో చిన్నాపెద్దా అన్న తేడా లేకుండా అందరితోనూ ఎంతో కలుపుగోలుగా వుండేవారు-అన్నయ్యగారు. బహుశా అందువల్లనే కావచ్చు-అప్పటికి చాలా చిన్నవాణ్ణయిన నాకు అన్నయ్యగారితో వున్నంత చనువూ సాన్నిహిత్యమూ అక్కయ్యగారితో వుండేవి కావు. అయినా నాబోటి చిన్నవాళ్ళ పట్ల కూడా ఎంతో ఆదరాభిమానాలు కనబర్చేవారు అక్కయ్యగారు.

అక్కయ్యగారి కోరిక మీద యద్దనపూడి సులోచనారాణిగారి ప్రసిద్ధ నవల 'సెక్రటరీ'ని రేడియోకి సీరియల్ నాటికగా రాశాం-నేనూ గొల్లపూడి మారుతీరావుగారున్నూ. అక్కయ్యగారి కార్యక్రమాల కోసం మరో రెండు మూడు నాటికలు కూడా రాశాను గాని అవేమిటో ఇప్పుడు గుర్తులేదు.

ఉద్యోగధర్మంగా రేడియోలో మహిళాకార్యక్రమాలు నిర్వహించటమేకాదు - బయటకూడా బాలల, మహిళల సంక్షేమానికుద్దేశించిన ఎన్నో కార్యక్రమాలకీ, అటువంటి కార్యక్రమాలు నిర్వహించే సంఘాలకీ, సంస్థలకీ అక్కయ్యగారి సలహాలూ సహకారమూ లభించేవి.

'ఆంధ్ర బాలానంద సంఘం' ఆవిర్భవించి ఎన్ని సంవత్సరాలైందో నాకు తెలీదుగాని, ఇప్పటికీ ఆ సంఘం పేరు వినగానే అన్నయ్యగారితో పాటు అక్కయ్యగారి పేరు కూడా తల్చుకోకుండా ఉండగలమా? ఆ సంఘాన్ని పెంచి, పోషించి, వివిధ విధాల వికసింపజెయ్యడంలో అక్కయ్యగారి పాత్రను విస్మరించగలమా?

అందుకే ఈ శతజయంతి సందర్భాన న్యాయపతి కామేశ్వరిగారికి - నాకు తెలిసిన ఆనాటి అక్కయ్యగారికి వెయ్యినొక్క నమస్కారాలు. ★

## ఉగాది

**అక్కయ్య**

స్వాగతమూ - స్వాగతమూ
స్వాగతమూ
తెలుగు పిల్లలము
ప్రేమను జూపుచు
పాడుచు పిలిచే - స్వాగతము
కొత్త బాటలన్ గనుచున్
కొత్త ఊహలను గొనుచున్
కొత్త ఆటలన్
కొత్త పాటలన్
కొత్త వింతలను
కరుణతో జూపుము ॥స్వాగ॥

## వెలుగువాక

**పద్మినీ చిత్తరంజన్**

ఆ దూర తీరాలలో
ఆనంద లోకాలలో
అక్కయ్య కొలువుండి నేడు
ఆశీస్సులిడే మనకు చూడు ॥ఆ దూర॥

అన్నయ్య అక్కయ్య ప్రేమతో
నాటారు ఒక చిన్న మొలక
నేడాయె అది వెల్లువాక
బాలలకు ఆనందసీమ ॥ఆ దూర॥

ఆ మొలక అభివృద్ధినందె
అక్కయ్య అమరత్వమందె
ఏలోకమున తాను ఉన్నా
మనపైన తన చూపు అన్నా ॥ఆ దూర॥

# అక్కయ్య - అన్నయ్యలతో నా పరిచయం నా జీవితంలో ఎప్పటికీ మరువలేని మధురజ్ఞాపకం


యద్దనపూడి సులోచనారాణి


1958 అప్పటికి నా వయస్సు 18 సంవత్సరాలు. అప్పటికే నాకు పెళ్లి అయి రెండేళ్లు అయింది. నేను S.S.L.C. పాస్ అయేంతవరకూ మా పుట్టింట్లో వుండి 1958లో ప్రప్రథమంగా హైదరాబాద్ మా అత్తవారింటి వచ్చాను. నేను పుట్టిన వూరు చాలా పల్లెటూరు. అయినా రేడియో, వార్తాపత్రికల ప్రపంచం నాకు బాగా తెలుసు. నేను హైదరాబాద్ వచ్చేసరికే, 'చిత్రనళినీయం' 'పెళ్లిప్రయాణం' 'రాధపడిన బాధ' మొదలైన కథలు ఆంధ్ర పత్రిక వీక్లీలో పడి, 'యద్దనపూడి సులోచనా రాణి'గా పేరు సంపాదించుకున్నాను.

అప్పటివరకూ నేను నా తల్లిదండ్రులని వదిలి ఒక్క పూట కూడా ఎక్కడా వుండలేదు. ఆ సంవత్సరమే అమ్మ పోయింది. మనసంతా దిగులు. పెరిగిన ఊరు, కుటుంబాన్ని, ముఖ్యంగా మా యిల్లు-ఆయింట్లో నాకు ప్రత్యేకంగా వుండే నా గది, నా పుస్తకాలు, రేడియో, కథలు వ్రాసే చిన్న బల్ల వదిలిరావటం రూట్స్‌ని తెంపుకున్నట్టే విషాదంగా వుండేది. అరేంజిడ్ మేరేజ్ అవటంవల్ల, నా భర్త, మా అత్తగారు, వదినగారు, పిల్లలు అంతా కొత్తవారే ! వదినగారింట్లో వుండే వాళ్ళం. పల్లెటూరి నుంచి వచ్చాను. బస్తీపోకడలు తెలియవు. పుస్తకాలు-పేపర్లు తెగచదవటం, రేడియో వినటం ఇదే నా లోకం. ఇక్కడ ఆ వసతి లేదు. కానీ నా అదృష్టం-మా ఆడబడచు కూతుళ్ళు, కుసుమ-ప్రమీల నాకంటే కొద్దిగా చిన్నవారయినా, నాతో కలిసిపోయారు. వాళ్ళిద్దరూ స్కూలు నుంచి వచ్చిన తర్వాత బాలనందంకి వెళ్లి ఆటలు-పాటలు నేర్చుకునేవారు. మా అత్తగారు నన్నుకూడా వాళ్లతో వెళ్ళమని ప్రోత్సహించారు.

నేను మొదటిసారి వెళ్లాను. నా మేనకోడళ్ళు నన్ను అత్తయ్యగా పరిచయం చేసారు. వచ్చిన ప్రతిఒక్కరిని అత్యంత ఆదరాభిమానాలతో, హృదయానికి చేర్చుకున్నట్టు అక్కయ్య-అన్నయ్య మాట్లాడేవారు. పిల్లలతో-ఆటలతో పాటలతో అదే సంతోషమైన ప్రపంచం. అందులో మొదటగా కాలుపెట్టిన నాకు ఆనందం కల్గించింది. కుసుమ-ప్రమీలారాణి-మిగతా బాలానందం సభ్యులతో నేను బాలానందం ప్రోగ్రామ్‌కి రేడియో స్టేషన్‌కి వెళ్లేదాన్ని. ఆ రేడియో స్టేషన్ నాకు చాలా అద్భుతమైన ప్రపంచంగా వుండేది. అదే నెలలో నా కథ 'ఐ లవ్ యూ' ఆంధ్రపత్రిక వీక్లీలో పడింది. రేడియో స్టేషన్‌లో నా పూర్తి పేరు చెప్పినపుడు అందరూ ఆనందాశ్చర్యాలతో చూసి 'యద్దనపూడి సులోచనరాణి' నువ్వా అనటం నాకిప్పటికీ గుర్తుంది. ఎవరో అక్కయ్యగార్కి-అన్నయ్యగార్కి నా గురించి చెప్పారు. అక్కయ్యగారు ఆనందంగా నన్ను దగ్గరకు తీసుకుని 'మాకు చెప్పనే లేదేమిటి' అంటూ గుండెలకి హత్తుకున్నారు. ఆ క్షణంలో నా వాళ్లని వదిలి వచ్చిన వెలితి ఏదో కరిగిపోయింది. నేను ఆ దంపతుల యిద్దరికీ అభిమాన పాత్రురాలిని అయ్యాను. అక్కయ్యగారు తన ప్రోగ్రామ్‌లో నన్ను తీసుకోసాగారు. తర్వాత రేడియోలో నేను వ్రాసిన కథ చదవమని ఎగ్రిమెంట్ వచ్చేలా చేసారు. 'పొరపాటు' అనే చిన్న కథ చదివాను. అది అందరి ప్రశంసలకి గురి అయింది. అది విన్న గోపీచంద్‌గారు 'యువ'కి కథ వ్రాయమని అడిగారు. సంతోషంతో నా మనసు పురివిప్పిన నెమలి అయింది. రేడియో స్టేషన్‌లో డ్రామా ఆర్టిస్ట్‌గా సెలెక్ట్ అయ్యాను. అక్కయ్యగారి మహిళల ప్రోగ్రామ్‌లో ప్రసారం చేసిన అనేక సీరియల్స్‌లో ముఖ్యపాత్ర పోషించాను.

రేడియో స్టేషన్‌వారిచ్చిన చెక్‌ని తీసుకువెళ్లి స్టేట్‌బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్ (మెయిన్ ఆఫీసు)లో మార్చుకుని, డబ్బులు తీసుకుని మెట్లు దిగి వస్తూంటే, నా మనసు సంతోషంతో ఎలా డాన్స్ చేసింది, శీతాకోకచిలుకలా ఎలా ఆనందంగా ఎగిరిందీ నాకిప్పటికీ గుర్తు. ఆ జ్ఞాపకం కొంచెం కూడా వాడలేదు. ఇప్పుడు నేను కారులో చాలాసార్లు యాబిడ్స్ ఆ బ్యాంక్ ముందునుంచి వెడుతూవస్తుంటే, అన్ని సంవత్సరాల క్రిందట ఆ 18 సంవత్సరాల అమ్మాయి తూనీగలా ఆ మెట్లు దిగటం ప్రతీసారి కళ్ళకి కట్టినట్టే గుర్తు వస్తుంది. అక్కయ్యగారు-అన్నయ్యగారు నాకు కొండంత అండ అన్పించేది. ఉత్సాహంగా రేడియో నాటికల్లో పాల్గొనేదాన్ని. మహిళా కార్యక్రమాల్లో వ్యాసం చదివేదాన్ని, మనసంతా సంతోషపు పరవళ్ళు. నాకు అక్కడే వి. యస్. రమాదేవి పరిచయం అయ్యారు. ఇద్దరం కలిసి రేడియో నాటక సప్తాహంలో Live Drama లో అక్కాచెల్లెళ్లుగా వేసాం.

మరో స్నేహశీలి, నాకెంతో యిష్టం అయిన శ్రీమతి తురగా జానకీరాణిగారు నాకు బాలానందంలో పరిచయం అయారు. ఆమె చాలా అందంగా వుండేవారు. కళ్ళు అప్పటికీ యిప్పటికీ తేజస్సుతో, మిలమిలా మెరుస్తూ వుంటాయి. ఆంధ్ర యువతీ మండలి హాలులో బాలానందం యానివర్సరీ రోజున

ఒక Dance Drama లో నా చేత Dance చేయించాలని చాలా ఉత్సాహ పడ్డారు. నేను Dancer గాబాగుంటానని ఆవిడ అభిప్రాయం. కానీ నాకు లేదు. నాచేత అభినయం చేయించటానికి నేర్పటానికి చాలా కష్టపడ్డారు. నాలుగు రోజులు శ్రమించి 'నావల్ల కాదులే' అని విరమించుకున్నారు.

బాలానందం అక్కయ్య-అన్నయ్య చుట్టూ యింతమంది టాలెంటెడ్ వాళ్ళం వుండే వాళ్ళం. అందరికీ అవకాశాలు. కొన్ని సంవత్సరాలు బాలానందం కార్యవర్గంలో కూడా పని చేసాను. వాళ్ల దగ్గరికి వచ్చిన ఏ ఒక్కరి ముఖం చిన్నబోకూడదని తపన పడేవారు. నాలాంటి ఎంతమందికో తల్లీ తండ్రి అయ్యారు.

పల్లెటూరు నుంచి వచ్చాను. ఫోన్ గురించి సినిమాలో చూడటమే తప్ప యివతల తెలియదు. బాలానందంలో మొట్ట మొదటిసారిగా చూసాను. దాన్ని చేత్తో యిష్టంగా ఒకసారి తాకాను. అన్నయ్యగారు చూసారు. దగ్గరకి వచ్చి ఎలా ఫోన్ చేయాలో నా చేయిపట్టి నంబర్లు తిప్పి రేడియోస్టేషన్‌లో వున్న అక్కయ్యగారికి చేయించారు. 'నేను సులోచనారాణిని' అని ఫోన్‌లో ప్రప్రధమంగా అన్నాను.

ఇలా ఎన్నెన్నో తీపిగుర్తులు. బహుశా వారిని చిన్నప్పుడు చూసిన అనుభవం - అంతకు ముందు మా యింటిదగ్గర నా తల్లిదండ్రులు 'నా కోసం అనే స్వార్థం' కాకుండా, పేదరికంలో వున్న బంధువుల్ని, చివరికి యింట్లో వుండే నౌకర్లతో సహా ఆత్మీయంగా చూడటం వల్లనేమో, నాకు ఎల్లప్పుడూ, అంధులకి-నిస్సహాయులకి, వృద్ధులకి-పేదలకి సాయం చేయాలని నా మనసు తహతహలాడ్తూ వుంటుంది. నా YSSR Foundation ద్వారా ఉడతా భక్తిగా, నాకు చేతనైన సాయం చేస్తున్నాను. ఈ సేవే నేను నా తల్లితండ్రులకి నాకెంతో అభిమానులైన అక్కయ్య-అన్నయ్యలకి నేను యిచ్చే చిరుసేవా పూలగుత్తి అని మనసారా నమ్ముతున్నాను. *

# అక్కయ్యా! ధన్యజీవివమ్మా

**శ్రీమతి వల్లినాయకి**

శ్రీమతి అక్కయ్యా! మీరు, శ్రీ అన్నయ్యగారు ఏ లోకాన వున్నా ఇక్కడి మీ తమ్ముళ్ళూ చెల్లాయిలని ఆశీర్వదిస్తూనే వుంటారని ఆశిస్తున్నాను. ఒక కవి అన్నట్లు పోయినోళ్ళు అందరూ మంచోళ్ళూ, ఉన్నోళ్ళు పోయినోళ్ళ తీపి గురుతులూ. కాబట్టి మేమంతా మీ తీపిగురుతులం.

తల్లికి తొలి సంతానం ఆడపిల్ల పుడితే మిగతా సంతానానికి ఆమె అక్కయ్య. తల్లిలాంటి మరి మీరో! ఆంధ్ర జనానీకానికంతటికి అక్కయ్య, మరెందరికో మార్గదర్శకులు. నేను విజయవాడ పిల్లల కార్యక్రమాలు చేసే రోజుల్లో మీరు చిన్నపిల్లల్ని రేడియోలో పలకరించే తీరు నన్నెంతో ఆకర్షించి మిమ్మల్ని ఆదర్శంగా తీసుకునేదాన్ని. మా స్త్రీల కార్యక్రమంలో కూడా మీరే మాకాదర్శం.

నా వివాహమై హైదరాబాదు వచ్చాక నేను కూడా బాలానంద సంఘం పెట్టి పిల్లల చేత రేడియోలో ప్రోగ్రాము లిచ్చేందుకు మీరు నన్నెంత ఉత్సాహపరిచేవారో. నా జీవితంలో మరువలేను. నేను రాసిన (రేడియోకి) స్క్రిప్టు మీరు ఓపికగా చదివి నాకు తప్పొప్పులు సరిచేసేవారు. నేను మీరు "బాల పత్రిక నడిపేటప్పటి నుండి మీ పత్రికకు కథలు వ్యాసాలు పంపేదాన్ని.

అంత చిన్నప్పటినుంచి మీతోను మా అన్నయ్యగారితోను రేడియో ద్వారా పరిచయం. అంతేకాక ఇక్కడి రేడియోలో మిమ్మల్ని అన్నయ్యగార్ని ముఖతః కలిసినపుడు మేము పొందిన ఆనందం ఇంతా అంతాకాదు. నాకే కాదు. నా పిల్లలకి, నా మనుమలకి కూడా మీ ఇద్దరు అక్కయ్యా అన్నయ్యలే. మీరు చిన్న పిల్లలతో ఎంత తియ్యగా మాట్లాడేవారో, పెద్దవాళ్ళమైనా మాతో కూడా అట్లాగే మాట్లాడేవారు. మీరు రాసిన "ఇద్దరు లలితలు" నాటికల పోటీలలో. మా సంఘం బాలలచేత వేయించి మెప్పు పొందేను. అన్నట్లు అక్కయ్య మరిచేను. మేము అప్పట్లో లాలాపేటలో ఉండేవాళ్ళం. నేను "త్యాగరాయనగర్ బాలానంద సంఘం" అని ప్రారంభించి పిల్లలకు సాంస్కృతిక కార్యక్రమాలు నడిపేదాన్ని. "త్యాగరాయనగర్ మహిళా మండలి" అని కూడా స్థాపించాను. నా అదృష్టమేమంటే అక్కయ్యా! ఈ రెండు సంఘాలను మీ ఇద్దరి చేతుల మీదుగా ప్రారంభించటం నేనెప్పటికీ మరువలేను. నిజంగా అక్కయ్యా! మీరిద్దరూ ధన్యజీవులు. కీర్తిశేషులంటే మీరే. ఆంధ్ర బాలానంద సంఘం అనగానే మీ ఇద్దరే జ్ఞాపకమొస్తారు. మేము ఎన్నటికీ మిమ్మల్ని మరువలేము.

**ఎప్పటికీ మీ చెల్లి - వల్లి (రేడియో)**

# బాలల ఉద్యమాలు
# అన్నయ్య ఆలోచన అక్కయ్య ఆచరణ

**జి. రామకృష్ణారావు (మమ్ములు)**

సుబ్బారావుగారు ఉద్యోగం, ఉల్లాసం తప్ప ఇంటి విషయాలు ఎప్పుడూ పట్టించుకోడు. ఆయన భార్య సుగుణ అన్ని విషయాలు చూసుకుంటుంది. ఒక రోజున సుగుణ చిన్ననాటి స్నేహితురాలు వచ్చిందని ఉదయంనించి సాయంత్రం వరకు ఆమెతోనే గడపటానికి వెళ్లింది. ఆ రోజు ఆదివారం. సుబ్బారావుగారు యింట్లోనే ఉన్నాడు. అతనికి కావలసినవన్నీ తయారుచేసే వెళ్ళింది సుగుణ. ఒక్క అన్నం మాత్రం కుక్కర్లో వండుకోవడం సుబ్బారావు వొంతు. టీవీ చూస్తూ కూర్చున్న సుబ్బారావుకి మధ్యాహ్నం పన్నెండయేటప్పటికి ఆకలి వేసింది. అన్నం వండడానికి వంటింట్లోకి వెళ్లాడు. బియ్యం ఎక్కడుందో తెలియదు. కుక్కర్లో ఎన్ని నీళ్లు పోయాలో తెలియదు. బియ్యం ఎంత పెట్టాలో తెలియదు. బియ్యంలో ఎన్ని నీళ్లు పోయాలో తెలియదు. వెంటనే సుగుణ సెల్‌ఫోన్ నంబరు కలిపాడు. విషయం చెప్పాడు. సుగుణ చెప్పేవి కాగితం మీద వ్రాసుకోవడం మొదలుపెట్టాడు. కుక్కర్లో గ్లాసుడు నీళ్ళు, బియ్యం ఒక గ్లాసుడు. అందులో రెండున్నర గ్లాసుల నీళ్లు కడిగిన తరువాత పోయాలి. గిన్నె మూతపెట్టి కుక్కర్లో పెట్టి మూత మూసి స్టౌమీద పెట్టాలి. మూడుసార్లు కుక్కరు కూత వచ్చాక స్టౌమీద కాస్సేపు ఉంచితే అన్నం తయారవుతుంది.

వ్రాసుకున్న ప్రకారం అన్నీ చేశాడు. ఎంతసేపటికీ కుక్కరు సౌండు రాదు. అన్నం తయారు కాదు. ఒక గంట సేపయినా ఫలితం లేదు. ఇక లాభం లేదని హోటలు కెళ్లి భోజనం చేసేశాడు. సాయంత్రం సుగుణ వచ్చాక విషయం చెప్పాడు. ఆమె వంటింట్లోకి వెళ్లి చూసింది. సుబ్బారావు కాగితం మీద వ్రాసుకున్నట్టే చేశాడు కాని అన్నం ఉడకలేదు. అందుకు కారణం సుగుణదే తప్పు! "స్టౌ వెలిగించాలి" అని చెప్పలేదు. అందుకే సుబ్బారావు గారు స్టౌ వెలిగించలేదు. అన్నం ఉడకలేదు !!

**ఈ కథలో సుబ్బారావు పాత్ర అన్నయ్యగారిది, సుగుణ పాత్ర అక్కయ్యగారిది.**

అన్నయ్యగారు చిన్నప్పటి నుంచి హాస్యప్రియుడు. మాటలలో చేతలలో చిలిపితనం,కల్లాకపటం లేని అమాయకత్వం, ఇతరులను ఎప్పుడూ నొప్పించని హుందాతనం, అందరినీ క్షణాలలో ఆకట్టుకోగల ఆకర్షణ శక్తి - యివన్నీ ఆయనలోని సహజ గుణాలు. వీటికి తోడు మేధస్సులో బాల్య జీవితంలోని మధురం, ఆ మధురాన్ని అందరికీ పంచాలనే ఆలోచనలు ఆయన్ని ఒక ప్రత్యేక వ్యక్తిగా, శక్తిగా రూపొందించాయి. ఆయనకి బాల్యం, యవ్వనం, వృద్ధాప్యం శారీరకంగా మార్పులు తెచ్చాయి గాని, మానసికంగా ఆయన ఎప్పుడూ బాలుడే! ఎప్పుడూ బాలల గుర్చే ఆయన ఆలోచన, తపన. నిమిషానికొక గేయం, గంటకొకపాట, రోజుకొక నాటిక వ్రాసి వాటికి కావలసిన సంగీతాన్ని సమకూర్చి పిల్లలకు నేర్పి వారిచే ప్రదర్శింపచేయగలిగే అపూర్వ సామర్థ్యం ఆయన సొంతం. అంతేకాదు. పిల్లలు కూడా బాల సాహిత్య సృష్టికర్తలు కావాలి. బొమ్మలు వేయగలగాలి, పాటలు పాడగలగాలి, నటులు కావాలి. ప్రయోజకులు కావాలి. అదీ ఆయన ఆశయం, అందుకే ఆయన జీవితం.

ఇన్ని ఉన్నా మన పై కథలో సుబ్బారావులాగా వీటిని సమర్థవంతంగా అందరికీ అందించడం ఆయనకు చేతకాదు. ఎందుకంటే ఆ ప్రక్రియ డబ్బుతో కూడినపని. ఆయనకు డబ్బుతో సంబంధం లేదు. డబ్బుమీద ఆయనకు ఆశలేదు. డబ్బంటే అవగాహన లేదు. "ధన మూలం ఇదం జగత్" అనే విషయం ఆయనకు తెలియదు.

మరి ఆయన సృష్టించిన సాహిత్యం, ఆయన ఊహించిన బాలల ఉద్యమాలు మరుగున ఉండిపోవలసిందేనా?

ఈ ప్రశ్నకు సమాధానం 1934లోనే భగవత్సంకల్పాన దొరికిపోయింది. ఆ సంవత్సరంలో శ్రీ న్యాయపతి రాఘవరావు (అన్నయ్య), శ్రీమతి న్యాయపతి కామేశ్వరి (అక్కయ్య)గార్ల వివాహం జరిగింది.

అక్కయ్యగారు మితభాషిణి. ఎంతో ముందుచూపు గల వ్యక్తి. వెన్నలాంటి మనసు గల మెతకమనిషి. ఇతరుల కష్టాలు చూడలేని సున్నితమైన హృదయంగల గొప్ప జీవి. సంస్కృతి, సాంప్రదాయాలకు విలువనివ్వాలనే భావం ఆమెది. వెకిలి చేష్టలు, ఇతరులను కించపరిచే వ్యాఖ్యలు ఆమెకు నచ్చవు. క్రమశిక్షణ, కార్యదీక్షకు ప్రాధాన్యత నివ్వాలని ఆమెకు గట్టి నమ్మకం. ప్రతి విషయం పథకం ప్రకారం, పద్ధతి ప్రకారం నడవాలనే విశ్వాసం ఆమెది.

ఈ గుణాలు, అన్నయ్యగారి వ్యక్తిత్వంతో జత కలిస్తే అది ఒక సంపూర్ణ కార్యక్రమంగా రూపొందుతుంది. సరిగ్గా అదే జరిగింది.

అక్కయ్యగారికి కూడా పిల్లలంటే ఎంతో యిష్టం. వారి ఆట పాటలకు, చదువు సంస్కారాలకు పెద్దలు పాటు పడాలి. ముఖ్యంగా బడిలో గురువులు, ఇంట్లో తల్లులు ఈ పనికి పూనుకోవాలి అని పదే పదే చెప్పేవారు. చెడు అలవాట్లు, సహవాసాలు బాలలలో చోటు చేసుకోకుండా ఉండాలంటే వాళ్లకి బాలసంఘాలు ఏర్పాటు చేసి వారు తరచు కలుసుకొనేలా చూడాలి. మంచి మంచి కార్యక్రమాలు జరుపుకోవాలి. ఆ సంఘాల ద్వారా విజ్ఞానం, వినోదం పొందాలి. లేకుంటే వారికి దారితప్పే స్వేచ్ఛ కలిగి మొత్తం సమాజానికే ప్రమాదం ఏర్పడుతుందని ఆమె ఆరాటం. అందుకే బాలసంఘాలు ఏర్పడాలని అన్నయ్యను ప్రేరేపించి 1940లోనే బొమ్మల కొలువులని, దసరా ఉత్సవాలని కొందరు పిల్లల్ని వారి తల్లుల్ని ప్రోత్సహించారు.

మద్రాసులో మైలాపూరు, త్యాగరాయనగర్, జార్జిటౌన్‌లలో కలుసుకొనే పిల్లల్ని, వారి తల్లిదండ్రుల్ని చిన్న చిన్న బృందాలుగా ఏర్పాటు చేసి వారి చేత డాన్సులు, పాటలు, ఆటలలో ప్రదర్శనలు యిప్పించి ప్రోత్సహించేవారు. ఆ పిల్లలందరూ శని ఆదివారాలలో రేడియో ప్రోగ్రాములలో పాల్గొనేవారు. ఒక్క మద్రాసుకే ఈ కార్యక్రమాలు, ఈ ఉద్యమం పరిమితం కాకూడదని 'బాల' పత్రిక ద్వారా బాలలు ఎలా నడుచుకోవాలి, వారి బాధ్యతలు ఏమిటి వారు సంఘాలు ఎలా స్థాపించాలి, ఎవరి సహాయం తీసుకోవాలి అనే విషయాలు ఆంధ్రదేశానికంతా ప్రచారం చేసేవారు. బాలలో "అక్కతో ఐదు నిమిషాలు" అనే శీర్షికలో అక్కయ్య బాలబృందాలన్నిటినీ కలిపి "ఆంధ్ర బాలానంద సంఘం" అని నామకరణం చేశారు. ఊరురూ అటువంటి సంఘాలు ఏర్పాటు చేస్తే వాటి వివరాలు బాలలో ప్రచురించేవారు. 1948-49లో ఒక నెల బాల పత్రికలో "అక్కతో 5 నిమిషాలు" ఈ ప్రచురించిన ఈ క్రింది పంక్తులు అక్కయ్యగారి ఆరాటానికి అద్దం పడుతుంది.

**"చిట్టి చెల్లాయిలూ! చిట్టి తమ్ముళ్లూ ! ఈ నెల మీకు ఒక మంచి సంగతి చెప్పాలి. ఏమిటో తెలుసా! ఢిల్లీలోని సెంట్రల్ సోషల్ వెల్ఫేర్ బోర్డువారు ఆంధ్ర బాలానంద సంఘానికి 10,000 రూపాయిలు విరాళమిస్తామన్నారు. ఈ బాలసంఘం బాలలకు చేస్తున్న సేవకు ఫలితంగా ఈ విరాళం ఇస్తున్నారు. మన ఆంధ్రదేశంలో బాలల సంక్షేమ సంస్థలు బాగా పనిచేస్తే వారు కూడా కేంద్ర సంక్షేమ సంఘము వారిని విరాళం కోరడానికి అర్హత కలుగుతుంది.**

**మనకి ఈ నెలలో సంక్రాంతి పండుగ వస్తోంది. ఈ సంక్రాంతికి మద్రాసు ఆంధ్ర బాలానంద సంఘము వారు ముగ్గుల పోటీ పెడుతున్నారు. చిట్టి పొట్టి బాలికలు చిన్నారి బాలికలు, పెద్ద బాలికలు - మూడు తరగతులుగా ఈ పోటీలో పాల్గొంటారు. బాగా పెట్టిన ముగ్గులకు బహుమతులు పంచుతారు. మదరాసులోని బాలలు ఆయా ప్రాంతాల శాఖా కార్యదర్శులను అడిగి వివరాలు తెలుసుకోవాలని సంఘ కార్యదర్శి కోరుతున్నారు.**

**ఆంధ్రదేశములోని ఇతర గ్రామాలలోని బాలసంఘాలు ఈ సంక్రాంతికి ముగ్గుల పోటీలు పెడితే ఎంతో బాగుంటుంది.**

**మీకు నా సంక్రాంతి జేజేలు - "అక్కయ్య"**

ఈ విధంగా ఒక్క మదరాసులోనే కాక ఊరూరా సంఘాలు ఏర్పడాలని, వారు విరాళాలు పొందే అర్హత సంపాదించాలని, పోటీలు, ఇతర కార్యక్రమాలు జరపాలని పత్రిక ద్వారా ఉత్తేజపరచారు. ఆమె ఆశలు కాగితాల మీదకే పరిమితం కాకుండా ఆచరణలో చూపించేరు. ఈ బాలానందం కార్యక్రమాల కోసం నిర్దిష్టమైన ప్రణాళికలతో సమాజంలోని స్త్రీలను సమావేశపరచారు కార్యదీక్షగల దంపతులను సమాయత్త పరచి వారికి తీయని మాటలతో బాధ్యతలను అప్పగించారు. శ్రీమతి జోగులాంబగారు, శ్రీ శర్మగారు, శ్రీ కేశవులుగారు, శ్రీమతి కమలాదేవిగారు, శ్రీమతి ధనలక్ష్మిగారు, శ్రీమతి శకుంతలమ్మగారు, శ్రీమతి రుక్మిణమ్మగారు, శ్రీమతి కందా పాపాయమ్మగారు, శ్రీ భీమశంకరంగారు, శ్రీ దువ్వూరి నరసరాజుగారు, శ్రీమతి సుగుణమణిగారు- వీరందరూ అక్కయ్యగారికి ఆప్తులు. వీరి ద్వారా ఆమె ఆశయాలు నెరవేరడానికి తరచూ సమావేశాలు జరిపించారు. వీరికి తోడుగా శ్రీ రవీంద్రనాథ్ ఠాగూర్, శ్రీ నాగేంద్రప్రసాద్, శ్రీ నరసింహం, శ్రీ కోకా రాఘవరావు, శ్రీ కె.యస్. ప్రకాశరావుగారు వంటి వారు కార్యక్రమాల నిర్వహణ, సంఘ కార్యకలాపాలు చూడడానికి అక్కయ్యకి చేదోడు వాదోడుగా ఉండేవారు.

అన్నయ్య దగ్గర అయిదు నిమిషాలు నవ్వుతూ కబుర్లు చెప్పి వీరంతా అక్కయ్య దగ్గర గంటల పాటు కార్యక్రమాల నిర్వహణ గూర్చి చర్చించేవారు. ప్రభుత్వాల ప్రోత్సాహం గూర్చి చర్చించేవారు. ప్రభుత్వాల ప్రోత్సాహం ఎప్పుడూ అంతంత మాత్రంగానే ఉండేది! ఇప్పుడూ అంతే!! వాటిమీద ఆధారపడ కూడదని అక్కయ్యగారి దృఢనిశ్చయం. దానికి తగినట్లే అనేక మంది పెద్దలు కార్యక్రమాలకు సరిపోయే విరాళాలు అందించే వారు.

ఈ బాలానంద సంఘం బాలలు అక్కయ్య దగ్గర క్రమ శిక్షణ, అన్నయ్యదగ్గర కళానైపుణ్యం పొందినవారు కావడంతో సినీ ప్రముఖులంతా వారి కోసం సత్సంబంధాలు పెట్టుకొనే వారు. బాలానందం బాలలు ఎలా నడుచుకోవాలి, వారిని సినీరంగస్థులు ఎలా చూచుకోవాలి అనే విషయాలు అక్కయ్య

గారు నిర్మొహమాటంగా ఇటు తల్లిదండ్రులకు అటు సినీ ప్రముఖులకు చెప్పేవారు. అందుకే బాలానందం బాలలు సినీ రంగంతో ఎంతో గౌరవమర్యాదలు, ఆత్మీయత పెంచుకున్నారు.

పిల్లలు విహారయాత్రలు వెళ్లి నలుగురితో కలిసి సంఘీభావం అలవాటు చేసుకోవాలి. వారి ఆటపాటలతో అందరినీ అలరించాలి. అయితే యివన్నీ మోతాదుకి మించకూడదు. క్రమశిక్షణారాహిత్యం ఉండకూడదు అని అక్కయ్య చెప్పేవారు.

ఒకసారి కాకినాడ ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థులు బాలానందం బాలల కార్యక్రమాలు వారి వార్షిక ఉత్సవాలలో భాగంగా ఏర్పాటు చేశారు. మద్రాసునుండి కొంతమంది బాలలతో అన్నయ్య అక్కయ్య బయలుదేరారు. కాకినాడ చేరగానే అక్కడి విద్యార్థులంతా అన్నయ్య చుట్టూ చేరి నవ్వుకుంటూ కబుర్లు చెప్పుకుంటున్నారు. ఈలోగా అక్కయ్య గారు "మీ విద్యార్థులంతా అన్నయ్యగారితో కబుర్లు చెప్పుకుంటూ కూర్చుంటే కుదరదు. కొందరు నాతోరండి. ముందు మా పిల్లలకు గదులు, భోజనవసతులు ఇతర ఏర్పాట్లు నాకు చూపించండి" అంటూ అనేటప్పటికి వాళ్లు ఒక్కసారిగా ఉలిక్కిపడి "అక్కయ్యగారూ మీ చేతిలో పిల్లలుంటే ఎక్కడికెళ్లినా భద్రంగా ఉంటారు. ఒక్కలోటూ రానివ్వం" అంటూ పరుగులు తీసి అన్నీ సరిచూశారు.

నెల్లూరు బాలల మహాసభలో, కర్నూలు బాల మహాసభలో, గుంటూరు బాలమహాసభలలోనూ అక్కయ్యగారు స్వయంగా దగ్గరుండి మొత్తం కార్యక్రమాలలో ఏ లోటూ రాకుండా చూసేరు. శ్రీ సంజీవరెడ్డిగారు, శ్రీ సంజీవయ్యగారు, శ్రీ తెన్నేటి విశ్వనాథంగారు కార్యక్రమాల రూపురేఖలు, ఏర్పాట్లు అక్కయ్యతో చర్చించాకే అమలుపరిచారు.

1956వ సంవత్సరంలో ఆంధ్రప్రదేశ్ ఏర్పడినప్పుడు అక్కయ్య అన్నయ్యలను హైదరాబాదు వచ్చి యిక్కడ బాలానంద సంఘాలు ఏర్పాటు చేసి తద్వారా బాలల కార్యక్రమాలు జరిపించాలని కీ॥శే॥ బూర్గుల రామకృష్ణారావుగారు, మిగిలిన పెద్దలు కోరారు. దాంతో అన్నయ్య అక్కయ్య మద్రాసు నుంచి హైదరాబాదుకి తరలివచ్చారు. వారు ఉండడానికి, కార్యక్రమాలు జరిపించడానికి నారాయణగూడలో అక్కయ్యగారికి వాయిదా పద్ధతిలో ఒక యిల్లు కేటాయించారు. ఆ యింట్లో ఉంటూ అక్కయ్య బాలానంద కార్యక్రమాల నిర్వహణకు పూనుకున్నారు. దీనికి సారధి స్టూడియోస్ అధినేత శ్రీ సి. ప్రసాద్, ప్రదాంబ దంపతులు, శ్రీ రంగాచారి శ్రీమతి పేరిం దేవమ్మగార్లు ఇంకా అనేకమంది తోడ్పడారు.

ఇక్కడ ఒక విషయం చెప్పాలి. స్వంత విషయానికి వస్తే డబ్బుల విషయంలో అన్నయ్య ఎంత అమాయకులో అక్కయ్య అంతే! "స్వంత లాభం కొంత మానుకో" అని కవులు సూచిస్తే "స్వంత లాభం అంతా మానుకో" అనేది అక్కయ్య విషయంలో తేలింది. బాలానందం కార్యక్రమాలు పెరగడంతో, నిధులు చాలకపోవడంతో అక్కయ్యగారు ఆ భవనాన్ని బాలానందానికి ధారాదత్తం చేసి అద్దె యింటికి మారిపోయారు. ఇప్పుడు "బాలానందం" ఉన్న భవనం అదే ! ఈ ప్రక్రియ అంతా అక్కయ్య, అన్నయ్యలకు కేవలం పది నిమిషాల చర్చతో ముగిసింది !! ఆస్తులు వారికి అంతటి తృణప్రాయం !!

హైదరాబాదులో అక్కయ్యగారికి శ్రీమతి సుగుణమణి గారు, శ్రీమతి కమల, శ్రీ సూరిబాబు, శ్రీమతి పేరిందేవిగారు రోజువారీ కార్యక్రమాలలో సహాయపడ్డారు. వార్షిక పోటీలు, అందులో గెలుపు పొందినవారికి బహుమతి ప్రదానం ఎంతో ప్రోత్సాహాన్ని యిచ్చాయి. ఇతర కార్యక్రమాలు కూడా బాగానే జరుగుతున్నా మదరాసు ఉన్నప్పటి తేజాన్ని తీసుకురాలేక పోతున్నాయని అక్కయ్య భావన. ఆంధ్రప్రదేశమంతా బాలల ఉద్యమస్ఫూర్తి కొరవడుతోందని అనిపించింది. అన్నయ్యతో తన ఆవేదన విన్నవించారు. ఆయన కూడా అవునన్నారు. ప్రభుత్వాలు ఏదో విధంగా పూనుకుంటేనేగాని ఈ ఉద్యమం జిల్లాలకు విస్తరించడం కష్టమవుతుందనిపించింది. వెంటనే ఇద్దరూ అప్పటి ముఖ్యమంత్రి శ్రీ మర్రి చెన్నారెడ్డిగార్ని కలిశారు. విషయం చెప్పారు. "ప్రతి జిల్లాలోనూ బాలల సంస్కృతి నిలయం ఉండాలి. వాళ్లని సక్రమంగా మంచి మార్గాన నడిపించడం మీ బాధ్యత కాదా? మా ఇద్దరి వలన అవుతుందా?" అని ప్రశ్నించారు. ఆయన విద్యావంతుడు. వెంటనే స్పందించారు. "నెహ్రూగారి పేరిటముందు హైదరాబాదులో మీరు కోరుతున్న కేంద్రం ఏర్పాటు చేద్దాం. దానికి కావలసిన పథకాన్ని ఇవ్వండి" అన్నారు. వెంటనే "జవహర్ బాలభవన్"కి కావలసిన ప్రణాళిక సిద్ధం అయింది. చకచకా పనులు జరిగి ఆయన ముఖ్యమంత్రిగా ఉన్నపుడే "బాల్‌భవన్" రూపుదిద్దుకుంది. అది ప్రభుత్వం నడిపే ప్రప్రథమ బాలల కేంద్రమయింది. అక్కయ్య సంతోషపడ్డారు. కాని అన్నయ్యకు ఇంకా ఏదో కొరత కనుపించింది.

బాలల కోసం రచయితలను, చిత్రకారులను ప్రోత్సహించే సంస్థ ఏదీ? రచనలను ముద్రించి పిల్లలకు అందించే కేంద్రం ఏదీ? అని ప్రశ్నించారు. అక్కయ్య అవునన్నారు. ఆ విషయం తీవ్రంగా ఆలోచింపసాగారు. ఆ సమయంలో ప్రభుత్వాలు మారాయి. ప్రభువులు మారారు. విద్యా, సాంస్కృతిక శాఖలకు శ్రీ మండలి వెంకటకృష్ణారావుగారు మంత్రిగా నియమితులయ్యారు.

ఆయనలో సంస్కృతి, ముందుచూపు, కార్యదీక్ష ఎన్నో మంచి సుగుణాలు. అక్కయ్య అన్నయ్యలను కలిశారు. పరిచయం

మైత్రిగా మారింది. వారి కుటుంబమంతా బాలానందంతో సంబంధాలు ఏర్పరుచుకున్నారు. అక్కయ్య తన మనసులోని మాట చెప్పారు. బాలలకోసం రచించే రచయితలకు, చిత్రకారులకు ఒక ఎకాడమి ఉండాలన్నారు. మంత్రిగారు వెంటనే ఆ కార్యక్రమాన్ని చేపట్టి బాలల ఎకాడమీని ఏర్పాటు చేశారు. దానికి అన్నయ్యను సెక్రటరీగా నియమించారు. 1977లో ఆ ఎకాడమీ ఆధ్వర్యాన్న బాల మహాసభలు ఎంతో వైభవంగా జరిపించారు.

అప్పటికే అక్కయ్యగారి ఆరోగ్యం అంతంత మాత్రంగా ఉండేది. ఇంకా ఏదేదో చేయాలి. జిల్లాలలో కేంద్రాలు ఏర్పడాలి. స్త్రీలు-తల్లులు-ఎక్కువ శ్రద్ధ చూసి బాలసంఘాలు నెలకొల్పాలి. స్వచ్ఛందంగా ఈ కార్యక్రమాలు నడిపించ గలిగాలి. ప్రభుత్వాలు, ప్రభుత్వాధికారులు, స్కూలులో చేసే కార్యక్రమాలు హృదయ స్పందనతో జరిపేవిగా అనిపించవు. ప్రభుత్వాలు నిధులు సమకూర్చి, మహిళలు నడిపే బాల సంఘాలను ప్రోత్సహించాలి. బాలసంఘాలు లేకపోతే "పిల్లలు మరబొమ్మలుగా మారిపోతారు. కలిసిమెలిసి జీవించడం మరచి పోతారు. విపరీతపు చేష్టలు చేస్తారు" అనే అవేదన ఆమె చివరి వరకు - 1980వ సంవత్సరంలో ఆమె తుది శ్వాస వరకు ఉండిపోయింది.

ఆమె దృష్టిలో బాలానంద సంఘం ఏవో నాలుగు గోడల మధ్యలో ఉండే సంస్థకాదు. అది ఒక ఉద్యమం. ఏదో ఇద్దరు వ్యక్తుల చుట్టూ జరిగే కార్యక్రమం కాదు. ఆ వ్యక్తుల స్ఫూర్తితో ఊరూరా తల్లిదండ్రులు, సమాజసేవకులు చేపట్టవలసిన బాధ్యత. అందుకు అనుగుణంగానే తనకంటూ చిల్లిగవ్వకూడా మిగుల్చుకోకుండా సంఘాలు ఎలా నడపాలి, ఎవరు నడపాలి, ఎందుకు నడపాలి చేసి చూపించారు. ఒట్టి మాటలు కట్టిపెట్టి, గట్టి మేలు తలపెట్టారు.

గాంధీజీకి నోబెల్ శాంతి పురస్కారం ప్రదానం చేయడాని ఏవో సాంకేతికపరమైన అడ్డంకులు ఎదురయ్యాయట!! అది సంతోషదాయకం. ఎందుకంటే యుగపురుషుణ్ణి పురస్కారాలతో బంధించడం అసంభవం. అలాగే అన్నయ్య అక్కయ్యలను ఏ పురస్కారాలు తాకలేదు. అదీ సంతోషదాయకమే ! నిస్వార్థ పరులకు పురస్కారాల బంధం ప్రతిబంధకం !

బాలల ఉద్యమాలు రూపురేఖలు అన్నయ్య సృష్టి
ఆచరణ పైనే అక్కయ్య దృష్టి *


## A wide range of Life Insurance Products for a better today and a worry free tomorrow

PLANS TO SUIT EVERY NEED

**Shri Life**
Endowment Plan with Profits

**Shri Nidhi**
Money Back Plan

**Shri Raksha**
Special Endowment Plan

**Shri Vidya**
Child Protection Plan

**Shri Vivah**
Marriage Endowment Plan

**Shri Plus**
Unit Linked Insurance Plan

**Shri Vishram**
Unit Linked Plan

**Shri Plus(SP)**
Single Premium Unit Linked Insurance Plan

**Shri Labbh**
Single Premium Plan

**Shri Vikash**
Double Bonanza Plan

Shriram Life INSURANCE
Your partner for prosperity
SHRIRAM LIFE INSURANCE COMPANY LIMITED
(A joint venture with Sanlam Life Insurance Ltd., South Africa)
Regd. Admin. Office : 3-6-478, Anand Estates, Liberty Road, Himayath Nagar, Hyderabad - 500 029. PH : 23434466-72. FAX : 23434444



**Live the Shriram Life**

# రేడియో అక్కయ్య నాటికలు

**రావికొండలరావు**

1948లో కొంతకాలం మద్రాసులో వున్నాను. అప్పుడు నాకు 15-16 ఏళ్లు. ముందుగా 'బాల' పత్రిక ఆఫీసుకి వెళ్లాను. నావి, చిన్నచిన్న రచనలు అప్పటికే 'బాల'లో పడ్డాయి. ఇంకేవో కూడా రాసి పట్టుకెళ్లాను స్వయంగా ఇవ్వొచ్చునని, అన్నయ్య గార్నీ అక్కయ్యగార్నీ కలుసుకోవచ్చనీ. లజ్ కార్నర్‌లో మేడ ఎక్కి 'బాల' ఆఫీసుకి వెళ్లగానే, ఎదురుగా అక్కయ్యగారే కూచుని వున్నారు. నమస్కారం పెట్టి నేనెవరో చెప్పుకుని, రాసిన రచనలు అందించాను. అన్నయ్యగారు లేరు. 'తీరిగ్గా నీ రచనలు చూస్తాను' అన్నారు నవ్వుతూ. ఏ వూరు నుంచి వచ్చాను? ఏం చేస్తున్నాను? మద్రాసులో ఎక్కడ వుంటున్నాను? - అన్నీ వివరంగా అడిగారు. చెబుతూ వుంటే నిదానంగా విన్నారు. "అక్కయ్యగారూ! నేను స్కూలు నాటికల్లో నటించాను. రేడియోకి రావచ్చునా?" అని అడిగాను. రమ్మన్నారు. ఎలా రావాలో, ఎన్నింటికి రావాలో చెప్పారు.

ఆ ఆదివారం నాడు వెళ్లాను. అన్నయ్య గారున్నారు. ఎందరో పిల్లలు-అంతా సందడిగా వుంది. అక్కయ్యగారు రాసిన నాటికలు పిల్లలచేత చదివిస్తున్నారు. నేను వచ్చానని, అవకాశం వుంటే ఏదైనా చదువుతాననీ అన్నాను. ఒక రాక్షసుడి పాత్రలాంటి దనుకుంటాను-గంభీరంగా చదవాలి-అన్నారు. చదివాను. బాగుందన్నారు. ఆ రోజు కార్యక్రమం జరుగుతూ వుంటే - (ఆ రోజుల్లో అన్నీ 'లైవ్' కార్యక్రమాలే-రికార్డింగులు లేవు) తాతయ్య చదవడం వినిపించింది. తాతయ్య అంటే, ముసలాయన ఎవరో అనుకున్నాను. కాదు! అప్పుడే తెలిసింది ఆయన పేరు ఉమా మహేశ్వరరావుగారని. అలాగే ప్రయాగ నరసింహశాస్త్రిగారు మొద్దబ్బాయి చదివారు. "ఇదా సంగతి!" అనుకున్నాను. అన్నయ్యగారు తాను రాసిన పాటలు పిల్లలచేత పాడించారు. అలా, నా తొలి అనుభవం జరిగిపోయింది. అక్కడినుంచి వరుసగా, కొన్నాళ్ల పాటు రేడియోకి వెళ్లాను.

అక్కయ్యగారి చిన్నచిన్న నాటికలు, నీతులతో సందేశాలతో వుండేవి. ముఖ్యంగా సంభాషణలు. చాలా సరళంగా పిల్లలు పలికేలాగా, పిల్లలకి అర్థమయేలాగా వుంటాయి. అలా రాయడం అందరికీ సాధ్యం కాదేమో! ఆ స్ఫూర్తితోనే నేను అటుతర్వాత పిల్లల నాటికలు రాసి, 'ఆంధ్రపత్రిక' వీక్లీకి ఇచ్చాను. ఐదారు నాటికలు వేశారు. పిల్లల పాత్రలతోనే రాశాను. అలా, అక్కయ్య గారి నాటికల శైలి నాకు స్ఫూర్తి ఇచ్చాయి.

ఎక్కువ పాత్రలు, పెద్ద కథ లేకుండా హాయిగా సాగి పోతాయి అక్కయ్యగారి రచనలు. కొన్ని నాటికలు పిల్లలు ప్రదర్శించడానికి అనుకూలంగా వున్నాయి. స్కూలు పిల్లలు చక్కగా ప్రాక్టీసుచేసి, ప్రదర్శించవచ్చు. సాంఘికాలు, జానపదాలు, చరిత్రలు, పురాణకథలూ అన్నీ నాటికల రూపంలో రాశారు అక్కయ్యగారు.

కొన్ని 'నీతిచంద్రిక'లోని కథలు కూడా నాటికలుగా రాశారు. చీమ-పావురం లాంటివి. ఇవి రేడియోకి మాత్రమే పనికొచ్చినా, తక్కినవి చక్కగా ప్రదర్శించుకోవచ్చు. 'బడులు తెరిస్తే' అన్న నాటికలో స్కూలుక్లాసులో వున్న బెంచి చెప్పిన మాట ఎంతో బావుంటుంది. పిల్లలు స్కూళ్లు తెరిచాక తరగతికి వెళ్తారు. క్లాసులో వున్న బెంచి, పిల్లల్ని పిలిచి చెబుతుంది. వాళ్ల తండ్రులు, తాతలూ ఇవే బెంచీలమీద కూచుని చక్కగా చదువుకున్నారని, వాళ్ల అన్నయ్యలు వచ్చిన తర్వాత, తమ మీద బ్లేడులతో చెక్కి, గాయపరిచారని బెంచీలు కూచుని చదవడానికి గాని, ఇష్టం వచ్చినట్టు అక్షరాలు చెక్కి పాడు చెయ్యడానికి కాదనీ, మీరు అలా చెయ్యవద్దనీ చెబుతుంది. "తప్పకుండా. మా అన్నయ్యల తరుపున మేము క్షమాపణలు చెప్పుకుంటున్నాం. ఇంక ఎప్పుడూ బెంచీలమీద అక్షరాలు చెక్కం" అంటారు పిల్లలు. ఇలా, స్కూల్లో పిల్లలు చేసే చేష్టల్ని తప్పు అని చెబుతూ రాసినవీ వున్నాయి. చదువులమీదా, అల్లరి చేసే పిల్లలమీదా, అబద్ధాలాడే వారి మీదా ఇలా అన్నీ బుద్ధులు చెప్పే నాటికలు. 'మర్యాద రామన్న' అనే అబ్బాయి రాజుగారు చెప్పలేకపోయిన న్యాయాన్ని ఎలా చెప్పగలిగాడు-అన్నదే వుంది. ధ్రువుడు, ప్రహ్లాదుడు మొదలైన బాలభక్తుల కథలు కూడా నాటికలుగా రాశారు అక్కయ్యగారు. చిన్నచిన్న జంతువుల మీద ప్రేమ చూపించాలనీ, వాటిని హింసించకూడదనీ కూడా చెప్పారు. "మంచి గురువు"లో జంతువులు, పక్షులూ పాత్రలు. ఇదొక తమాషా నాటిక. సింహం తన బిడ్డకి చదువు చెప్పించాలని గురువుకోసం చూస్తుంది. జంతువులన్నీ "మేం చెబుతాం...మేం చెబుతాం" అని ఎగబడతాయి. ఇక, సింహం ఏదో మిషమీద పనికిరారని, పక్షుల్లో పెద్ద పక్షయిన రాబందుని ఎన్నుకుంటుంది. రాబందు సింహంపిల్లకి చదువు నేర్పుతుంది. విద్యాభ్యాసం అయిన తర్వాత, సింహం తన పిల్లని పరీక్షిస్తే అది అన్నీ పక్షులకి సంబంధించిన విషయాలే చెబుతుంది. "కోడి కొక్కొరోకో అనును" "నెమలి కేక వేయును" - అని అన్నీ అవే చెబుతుంది. సింహం ఆశ్చర్యపోయి, "సింహం పిల్లకి పక్షి పాఠాలా!" అని అడుగు తుంది. జంతువులన్నీ "యథా గురు - తథా పాఠం" అంటారు. సరైన గురువును చూసుకోవాలనీ, మంచి పాఠాలు నేర్చుకోవా లనీ, ఈ సరదా నాటికలో వున్న నీతి బావుంటుంది. ఇల్లు-నిత్యం తీరుగా, కళకళలాడుతూ వుండాలని అలా వుంటే లక్ష్మీదేవి ఆ ఇంట్లో వాసం చేస్తుందనీ చెప్పిన నాటిక "లక్ష్మీప్రసన్నం".

ఇలా, నాటికలన్నీ హాయిగా చదువుకోడానికీ, కొన్ని వెయ్యడానికీ బాగున్నాయి. అన్నింటినీ ఇక్కడ విశ్లేషించడం కంటే-చదివితే ఎంతో ఆనందిస్తారు.

ఇవాళ, పిల్లలకంటూ ప్రత్యేకంగా నాటికలు ఎవరూ రాయడం లేదు. పిల్లల్లో వున్న నటనాసక్తి కనిపించడానికి అవకాశం లేకుండా పోతోంది. పిల్లల ప్రతిభను టీవీల్లో దుర్వినియోగం చేస్తున్నారు. వాళ్లచేత, చక్కటి పాటలు పాడించే ఛానెల్సు వున్నా-కొన్ని మాత్రం పిల్లల చేత, పిచ్చిపాటలకి పిచ్చిగంతులు వేయిస్తున్నాయి. అలాకాకుండా-అక్కయ్యగారి నాటికల్ని పిల్లల చేత ప్రాక్టీసు చేయిస్తే, స్కూళ్లలో ప్రదర్శించవచ్చు. టీవీల్లో పిల్లల కార్యక్రమాలు వుంటే, వారి ప్రతిభనూ ప్రదర్శించవచ్చు. విజ్ఞులు ఆలోచించాలి.

*

# సాంస్కృతిక న్యాయపతులు - న్యాయపతి దంపతులు

**డా॥ పోతుకూచి సాంబశివరావు**

తెలుగుదేశంలో బాలల ఉద్యమానికి జీవం పోసిన ప్రథములు, ముఖ్యులు న్యాయపతి రాఘవరావు, న్యాయపతి కామేశ్వరి. రేడియో అన్నయ్య, రేడియో అక్కయ్యలుగా ప్రఖ్యాతి గాంచిన వీరు అనేకమంది బాలలతో సాంస్కృతిక చైతన్యం కలిగించారు. ఆకాలంలో బాలానందం కార్యక్రమాలు రేడియోలో వింటూంటే కుటుంబాలన్నీ ఎంతో ఆనందించేవారు. తమ కుటుంబంలో ఎవరైనా బాలబాలికలు రేడియో కార్యక్రమంలో న్యాయపతివారి ఆధ్వర్యంలో పాల్గొంటే అది కీర్తి కిరీటంలా భావించేవారు.

నేను ఆలిండియా రేడియోలో హైద్రాబాదు వచ్చాక 1948 తర్వాత హైద్రాబాదు దక్కన్ రేడియో, ఆలిండియా రేడియోలో అనేక కార్యక్రమాలలో నాటకాలలో సాహిత్య భాగంలో పాల్గొన్నాను. ఆ కాలంలో నాకు న్యాయపతి దంపతుల పరిచయం జరిగింది. రచయితగా, కార్యకర్తగా ఖ్యాతి గడించ కున్నా నన్ను న్యాయపతి దంపతులు చాలా గౌరవించేవారు. న్యాయపతి దంపతులు విజయ రహస్యం వారి మందహాసాలు, కల్మషం లేని చిన్నపిల్లల నవ్వులే వారి వదనాలలో తొణికిసలాడేవి. పిల్లలకు రేడియోలో, రంగస్థలంమీద నాటికలు వ్రాసి, పిల్లలచే నటింపజేసి, సమాజానికి ఉత్తేజం కలిగించిన బాల సాహిత్య రచయితలు వారు. ప్రతీ సంవత్సరం వారు బాలల సాంస్కృతిక పండుగలు నిర్వహించేవారు - అనేక కుటుంబాలు వారికి వెన్ను దన్నుగా ఉండేవారు. ఆంధ్ర బాలానందం స్థాపించి అనేకమంది బాలలకు సాంస్కృతిక రంగంలో నూతన ఉత్తేజం కలిగించారు.

నా రేడియో కార్యక్రమాల జీవితంలో నేను గౌరవించిన ప్రముఖుల్లో స్థానం నరసింహారావు, న్యాయపతి దంపతులు ఉండేవారు. వీరిని తరచు రేడియో ప్రాంగణంలో, సభల్లో కలిసేవాడిని. మా నవ్యసాహితీ సమితి సభల్లో ఆలోచనల్లో వారు పాల్గొన్నారు.

న్యాయపతి దంపతులుకు సంతానం లేదు. కాని ఎప్పుడూ చిరునవ్వులతో వెలిగేవారు. తరుచు వారిలో వారు శృంగారహాస్యం పండించుకుంటూంటే వినేవారికి ఎంతో ఆనందం కలిగేది. అందరి బాలల్ని తమ పిల్లలుగానే భావించేవారు.

ఛలోక్తులు మధ్య బ్రతకడమేకాక వారిమీద ఎవరైనా ఛలోక్తులు వేస్తే వారు బాగా ఆనందించేవారు. నేను ఆ రోజుల్లో "పోతుకూచీయం" అనే ఆటవెలది శతకాలు వ్రాశాను. అందులో ఒక పద్యం వారి గురించి కూడా వ్రాశాను.

ఆ రోజుల్లో వారు ఇద్దరు రిక్షాలో రేడియో స్టేషనుకు రావడం నేను చాలాసార్లు చూశాను-వారి అన్యోన్యం, స్థూలకాయాలు దృష్టిలో పెట్టుకుని ఒక పద్యం వ్రాశాను.

"ఆమె లావు మనిషి ఆయన మరి లావు
ఇద్దరెక్కి రొక్క చిన్న రిక్ష
రిక్షవాడు వేడె శ్రీరామరక్ష
పోతుకూచి మాట పొల్లుబోదు"

ఈ పద్యం ఒకసారి న్యాయపతి దంపతులకు వినిపించాను. వారు పకపక నవ్వుకుని ఎంతో ఆనందించారు. ఆ దంపతులు ఒకరిపై ఒకరు ఛలోక్తులు విసురుకున్నారు. 'నాకంటే నువ్వే లావు' అంటూ ఒకరికొకరు ఎంతో హాస్యం విరజల్లి ఆనందించారు.

వారు వ్రాసిన నాటికలు చాలా ప్రసిద్ధికెక్కాయి. స్వయంగా పిల్లలకు తర్ఫీదునిస్తూ నటింపజేయడం వారికి ఎంతో తృప్తి కలిగించేది. నాటికలు రిహార్సల్స్ చేస్తూ బాలబాలికల ఆహార పానీయాదులు కూడా వారే స్వయంగా పర్యవేక్షించేవారు. తల్లి తండ్రులకన్న ఎక్కువగా వారి ఆధ్వర్యంలోని పిల్లలను సాకేవారు.

తెలుగు సాంస్కృతిక రంగంలో వారికి విశిష్ట స్థానం వుంది. వారి మరణానంతరం చాలా ప్రముఖులు కూడా బాలల రేడియో కార్యక్రమాలు నిర్వహించారు. తురగా జానకీరాణి, శారదా శ్రీనివాసన్ మున్నగువారు. అయితే న్యాయపతి దంపతులతో చారిత్రిక స్థాయి పొందడం సాధ్యం కాలేదు కదా! వీరి కృషివల్లనే రాష్ట్ర ప్రభుత్వం బాలభవన్, ఇంకా ఎన్నో ఇతర సంస్థలు ప్రారంభమై అనేక బాలల కార్యక్రమాలు చేస్తున్నారు. బాలల కోసమే జీవించిన వీరు అమరజీవులయ్యారు.

*



# భావితరం సూచికలు - అక్కయ్య కథలు

**అమ్మిన శ్రీనివాసరాజు**

ఆ బాలగోపాలానికి రేడియో అక్కయ్యగారు సుపరిచితురాలు. పిల్లల్ని ఆకట్టుకోవడంలో అందె వేసిన చేయి. కమ్మని కంఠంతో మధురమైన మాటల తోటలో రేడియో శ్రోతల్ని పాలించిన మాలిని కలబోస్తే కనిపించే వినిపించే విధుషీమణి "శ్రీమతి న్యాయపతి కామేశ్వరి". అఖిలాంధ్రుల రేడియో అన్నయ్య న్యాయపతి రాఘవరావుగారి ధర్మపత్ని కామేశ్వరిగారు. ధర్మేచ, అర్థేచ, కామేచ, అనేగాక బాలల సేవేచలోనూ "నాతిచరామి" అని ప్రతినబూని ఆయన చేసే బాలసాహితీ సేవ మొత్తంలో తాను "అర్థాంగి"గా నిలిచింది. వీరు ప్రతిష్టాత్మకంగా పిల్లలకోసం తీర్చిదిద్దిన "బాల" మాసపత్రిక కోసం, అలాగే బాలానంద కార్యక్రమాల కోసం ఎన్నో పసందైన కథలు, నాటికలు, గేయ నాటికలు, గేయాలు, నవలలు, సీరియళ్లు అనేకంగా వెలువరించారు. పేరుకు ఆకాశవాణి ఉద్యోగమే అయినా అవిశ్రాంతంగా కృషి చేసింది మాత్రం బాలల మనోవికాసం కోసం, బాలసాహితీ అభివృద్ధి కోసం.

బాల సాహిత్యానికే ఒక ప్రతిష్టాత్మకతను తెచ్చిపెట్టిన ఈ పుణ్యదంపతుల సేవలు సదా గుర్తుండిపోతాయి. ప్రసార మాధ్యమాన్ని దృష్టిలో వుంచుకుని ఎక్కువగా సాగిన అక్కయ్యగారి రచనాఝురి అంతా ముఖాముఖి ముచ్చట్లాడినట్టుగా వుండటం ఒక ప్రత్యేకత.

బుల్లిబుల్లి మాటలతో బోలెడంత విజ్ఞానాన్ని ఎంతో సామాజిక చైతన్యాన్ని, నైతిక సౌందర్యాన్ని పుణికిపుచ్చి కథలుగా అల్లిన కామేశ్వరి గారి కథన రీతి బహుదా ప్రశంసనీయం. రాసి కన్నా వాసికే ప్రాధాన్యత అక్కయ్యగారి కథల్లో ఎక్కువగా అగుపిస్తుంది. ప్రతి కథ చదువుతుంటే చదివినట్లు వుండదు వింటున్న అనుభూతి కలుగుతుంది. అదే అక్కయ్యగారి శైలి ప్రత్యేకత. ఒక రకంగా ఇది అన్నయ్యగారి నుండి అలవడి వుండవచ్చు ఎందుకంటే "బాల" పత్రిక నిర్వహణలో వీరు "జంటకవులు" కనక !!

ఏది ఏమైనా కామేశ్వరిగారి కథలు నిడివిలో క్లుప్తత విలువల్లో విశాలత నిండివుంటాయి. అంతేగాక సుమారు అరవై సంవత్సరాల పూర్వం వ్రాయబడ్డ ఈ కథల్లో భావితరం బాలల మార్పులను ఆశించడం ఆమెలో గల సామాజిక స్పృహకు చిహ్నం. ఆనాటి విద్యార్థుల, పిల్లల స్థితిగతులను బహు సూక్ష్మంగా పరిశీలించి చాలా ముందు చూపుతో వ్రాసిన ఈ కథల ఆశయాల్లో కొన్ని నేడు నెరవేరివుండటం ఆ బాలసాహితీ మహనీయురాలు శతజయంతికి ఘననివాళిగా భావించవచ్చు.

ఆ కోవకు చెందిందే అక్కయ్యగారు వ్రాసిన **"అనగా అనగా ఆకలి కథ"** కడుపేదరికంతో ఆకలి బాధతో వుండి స్కూల్లో "అన్నందొంగ"గా మారిన శేఖర్ అనే పిల్లాడి కథ ఇది. ఇంట్లోని పేదరికంతో అన్నం లేక ఉన్న కొద్ది అన్నం కొడుక్కి పెట్టి బడికి పంపించి పస్తులుండే కన్నతల్లి. ఒక్కోరోజు అది కూడా లేకపోతే పస్తులతోనే బడికి వచ్చిన - శేఖర్ ఆకలి బాధతో తోటివారి కారియర్‌ల్లోని పదార్థాలు కొద్దికొద్దిగా దొంగిలించి ఆకలి తీర్చుకుంటూ ఒకరోజు దొరికిపోయి ఆకలితో దొంగగా మారానని పశ్చాత్తాపపడతాడు. అయినా "చదువుకుని పెద్దాడినై ఉద్యోగం చేసి డబ్బు సంపాదించి అమ్మకి ఇస్తే అప్పుడు కడుపు నిండా అన్నం పెడుతుంది" అంటూ తనలోని ఆత్మవిశ్వాసం చూపెడతాడు శేఖర్. అతడిలోని ఆవేదనకు కలత చెందిన స్నేహితులు, దయాహృదయాలతో ఆ రోజునుండే అందరూ తలాకాస్త అన్నం కూడబెట్టి శేఖర్ ఆకలి తీర్చడమే గాక ఆ బడిలోని మరికొందరు అలాంటివారిని తెలుసుకుని, వారి ఆకలి తీర్చడానికి టీచర్ల సహకారంతో ముందుకొచ్చిన పిల్లలు, విజ్ఞానవినోద ప్రదర్శనలు ఏర్పాటు చేసి, పెద్దల వద్ద నుండి విరాళాలు సేకరించి ఆ సొమ్ముతో ఆ బడిలోగల శేఖర్ లాంటి పేదపిల్లల ఆకలిబాధలు తీర్చే మంచిపని చేయడం, అలాగే ప్రతి ఏడాది అలాంటి పనులు చేసి పేదపిల్లలను ఆకలికి దూరం చేసి ఆదర్శ పాఠశాలగా పేరు పొందడం ఈ కథలోని ఇతివృత్తం.

**కరుణరసంతో నిండిన ఈ "....ఆకలి కథ" లో పిల్లల్లో పరోపకారం పెంపొందించి సంఘ సేవాభావం నిలపడమేగాక పేద విద్యార్థుల ఆకలి తీర్చే భోజన పథకం స్వంతంగా ఏర్పరచుకుని నేటి "మధ్యాహ్న భోజన పథకానికి" ఆలోచనాబీజం ఆనాడే నాటారని చెప్పాలి.**

పరాయి సంస్కృతిలో పడి స్వంతతనాన్ని కోల్పోవడం చివరికి జంతువులకూ ఇష్టముండదనే చక్కని సత్యాన్ని చెప్పిన కథ **"కోతి చేష్టలు"**

లక్ష్యం నెరవేర్చే ప్రయత్నంలో స్వకార్యం కన్న పరోపకారం ప్రధానం అనుకోవడం ఉత్తమగుణంగా తీర్చిదిద్దిన **"చంద్రం"** కథ పరోపకార బుద్ధి పిల్లల్లో పెంపొందించడానికి పెద్దలు ఎలాంటి శ్రద్ధాసక్తులు చూపించాలో వివరిస్తూ పరోపకార గుణంతో నిస్వార్థంగా వ్యవహరించిన "చంద్రం"ను ఆ ప్రాంత రాజు ఎలా గౌరవించి భృతి కలిగించింది చక్కని శైలితో చెప్పడం ఎంచక్కా వుంది.

తనలోని లోపం కన్నా ఎదుటివారి లోపం చూసి తెగ మురిసిపోవడం మానవుల సహజగుణం ! అందుకేనేమో "తనకు లేకపోయినందుకు కాదు. ఎదుటివారికి ఉన్నందుకు నా బాధంతా" అనే సామెత పుట్టుకొచ్చింది. మానవుని పురోగతికి తెలివితేటలు అవసరం అయితే ఆ తెలివి ఏ ఒక్కరి సొత్తూ కాదు. అందరిదీ ! అయితే ఆ తెలివితేటలు సందర్భోచితంగా అప్పటికప్పుడు ప్రదర్శించేవారు తెలివైనవారిగా పరిగణించ బడతారు. అలాంటి సందర్భోచిత తెలివితేటలు లేనివారి జీవితం ఎలా వెనుకబడుతుందో "తాత-అవ్వ" పాత్రలద్వారా చిత్రించిన కథ **"తాతా-అవ్వ కథ"**

పిల్లల లేతమనస్తత్వాలకు తగ్గట్టుగా పెద్దవాళ్ల ప్రయత్నాలు ఆలోచనలు పనిచేసినపుడు ఎలాంటి మొండిఘటాలైన పిల్లల్లో అయినా మార్పు తీసుకురావడం ఏమంత కష్టం కాదని చెప్పే **"అమ్మమ్మ బహుమానం"** కథ. ఇది పెద్దల కోసం వ్రాసిన పిల్లల కథ అనవచ్చు. బహుమతిని ఎరగా చూపిస్తూ క్రమంగా "లింకు" అనే పిల్లవాడితో శుభ్రతను అలవర్చిన అమ్మమ్మ తీరు పెద్దలందరికీ ఆచరణీయం.

ఆడసంతానం అంటే అసహ్యించుకునే రోజులు పోవాలని అరవైఏళ్లకు పూర్వమే చెప్పిన మరో ముందు చూపు కథ **"అమ్మమ్మ కథ"** పేరుతో పొంతనలేని ఈ కథలో వంశ కీర్తిప్రతిష్టలు చక్కబర్చడానికి ఆడవాళ్లు కూడా తీసిపోరనే నగ్నసత్యాన్ని చెప్పింది. కరుణ తన సేవాగుణం అనే మంచితనంతో తనకే గాక తన తోబుట్టువులకు కూడా సుమార్గం ఏర్పర్చి ఉభయులకు ఆనందాన్ని అందించింది కాబట్టి స్వయంకృషితో ఎవరికి ఎవరూ తీసిపోరు అనే విలువైన విషయం విడమర్చి చెప్పింది. నగల పట్ల స్త్రీలకు వుండే సహజ ఆకర్షణ అనే విషయం కథలో ప్రధాన మలుపుగావుంది. పేరు మాత్రం అయోమయంగా అర్థం లేకుండా కథనానికి అతక్కుండా పెట్టడం రచయిత్రి ఆలోచనా తీరుకే వదిలేయాలి. బహుశా అమ్మమ్మ చెప్పిన కథ అనే ఉద్దేశంతో అలా పెట్టివుండవచ్చు. కామేశ్వరిగారు ప్రతి కథలోనూ పేరుకు అంతగా ప్రాముఖ్యత ఇవ్వలేదనే చెప్పాలి.

అందరూ కల్సి అనందాన్ని అనుభవించడంలో దాగివున్న అనుభూతిని అందంగా చెప్పిన కథ **"నాలుగు ఏనుగుల కథ"** సంఘీభావం సమైక్యతాశక్తి ద్వారా కలిగే విలువలు వివరిస్తూ ఆ భావనలు పిల్లల్లో అలవర్చే లక్ష్యంతో వ్రాసిన ఈ కథ వనభోజనాల కార్యక్రమంలో దాగివున్న విశాలభావాల్ని తేటతెల్లం చేసింది.

అదృష్టం అంటే ఎక్కడో లేదు. మనకున్న వనరులను మనం ఒక ప్రణాళికతో క్రమంగా వినియోగించుకోవడంలోనే అదృష్టం అంతా ఇమిడివుందని విడమర్చి చెబుతూ, ఎంత కష్టాల్లో అయినా పెద్దవారి మాటల్లోని అంతర్యాల్ని అర్థం చేసుకుంటూ ఆచరించాలనే వాదన కూడా జతచేసి చెప్పిన **"ఇల్లు ఇరకాటం"** కథ. అభివృద్ధికి నిరోధం అధిక జనాభా కాదని, వెనుకబాటుతనానికి అసలు కారణం ప్రణాళికా రూపకల్పనా లోపమే అనే భావిజీవిత లక్ష్యం గుర్తు చేసింది ఈ కథ.

ఇలా చెబుతూ పోతే అక్కయ్యగారి ప్రతి కథ ఒక భావి జీవిత దిక్సూచిగా నిలుస్తోంది. సరళమైన పదజాలంతో, సామాజిక విషయాలకు వైజ్ఞానిక వినోద అంశాలు జోడించి అల్లిన అందమైన కథలు అక్కయ్యగారి కథలు. వాటిలోని కథాంశాలు సర్వకాల ఆచరణీయాలు అనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు.

కథల్లోని పాత్రల పేర్లు ముచ్చటగా మూడక్షరాల పేర్లతో ఒక ఒరవడితో సాగుతూ కథలకు పొదిగిన ఆణిముత్యాల్లా అమిరాయి. ఇలా వివరిస్తూ వుంటే అక్కయ్యగారి ప్రతి కథా ఒక వినూత్న తరహాలో వుంటూ కామేశ్వరి గారికి గల బాల సాహితీ కృషి వెల్లడవుతుంది. ❖

*Wishing the Centenary Celebrations*
*A Grand Success*

**Kabalavani Jewellers Private Limited**

Estd. 1964

1-1-244, Chikkadapally, Hyderabad - 500 020 (A.P.)
Phone : 91-40-27645674/66562633
E-mail : kabalavai@yahoo.com
***Manufactures :*** Exporters, Designers, Wholesale & Retail Dealers
Visit for all Your Jewellery Needs
***Purchase :*** Silver Articles & Gold Jewellery, Pearls & Gems by Joining 91.6 KDM

"SAVE & PURCHASE" MONTHLY SCHEME





(వ్యాసం - 1945 సెప్టెంబర్ బాల నుండి పునర్ముద్రణ)

# జపాను దేశం పిల్లలు

కామేశ్వరి - బాలక్కయ్య

మన హిందూ దేశం నుంచి తూర్పుగా అలా సముద్రం మీద వెళ్లగా వెళ్లగా పసిఫిక్ మహాసముద్రం వస్తుంది ఆ పసిఫిక్ మహాసముద్రంలో, మన ఆసియా ఖండానికి దగ్గరగా కొన్ని ద్వీపాలున్నాయి. ద్వీపం అంటే మీకు తెలుసునుకదూ? చుట్టూ సముద్రం, మధ్య భూమి ఉంటుందీ-అది, అక్కడ అటువంటి ద్వీపాలు కొన్ని ఉన్నాయి. అవే జపానుదేశం.

మీరు ఎప్పుడైనా జపాను పిల్లని చూశారా?-అయ్యో, చూడలేదూ! పచ్చనిదేహం, నల్లగా నిగనిగలాడే జుట్టు, చదునుగా కలకలలాడే ముఖం, చీలికగా ఉన్న చుఱుకైన కళ్లు, పొట్టిగా చాల తమాషాగా ఉంటారు అక్కడ పిల్లలు. ఆ దేశంలో ఆడపిల్లలు, మొగపిల్లలు కూడ ఒకే విధమైన బట్టలు తొడుక్కుంటారు. కాని సాధారణంగా ఆడపిల్లలు ఎర్రటి రంగు బట్టలు, మొగ పిల్లలు పసుపుపచ్చ బట్టలు తొడుక్కుంటారు. ఆ దేశంలో 'సిల్కు' చాల చవక, అందుచేత అక్కడ పిల్లలందరు సాధారణంగా పట్టుబట్టలే తొడుక్కుంటారు. పెద్ద పెద్ద జేబుల్తో చాల వదులుగా ఉంటాయి వాళ్ల దుస్తులు. ఆ జేబుల్లో చిన్న చిన్న బొమ్మలు, ఆట వస్తువులు, కాగితంతో చేసిన జేబు రుమాళ్లు దాచుకుంటారు. మనలాగే, ఆ దేశంలో ఆడపిల్లలకి పువ్వులంటే ఎంతో సరదా. ఆ దేశంలో ఎక్కడ చూసినా పూల తోటలే. రకరకాల పువ్వులుంటాయి. అక్కడ పిల్లలు చక్కగా జుట్టు నెత్తికి మధ్యగా ముడివేసుకుని, ముడిలో చిన్నచిన్న దువ్వెనలు పెట్టుకుంటారు. ముడిమీద కాగితంతో చేసిన చిన్న చిన్న విసనకఱ్ఱలు, రంగు రంగుల కాగితపు పువ్వులు అలంకరించుకుంటారు. అందరి చేతుల్లోను కాగితపు విసనకఱ్ఱలు ఎప్పుడూ ఉంటాయి. వాళ్లకి చిన్నప్పటినుండి విసనకఱ్ఱల్ని సరిగ్గా పట్టుకోడం, పువ్వులతో ఇళ్లని చక్కగా అలంకరించడం, 'టీ' తయారుచేసి అందరికీ ఇయ్యడం-ఇటువంటి పనులన్నీ నేర్పుతారు.

జపాను పిల్లలకి, వాళ్ల తల్లులు చిన్నప్పటినుంచీ దేశ భక్తి, దేశసేవ, పరిశుభ్రత, మర్యాద నేర్పుతారు. బిడ్డను ఉయ్యాల్లో జోకొట్టేటప్పుడు కూడా దేశాభిమానాన్ని పురిగొల్పే జోలపాటలే పాడుతారు. అందుచేతే అక్కడ పిల్లలు చాలా బుద్ధిమంతులు. వీళ్లకి అల్లరి అంటే తెలియనే తెలియదు. చిన్నప్పటి నుంచి ఎంతో మర్యాదగాను వినయంగాను ఉంటారు. తల్లి దండ్రులు, గురువు అంటే వీళ్లకి ఎంతో భక్తి. ఇంటికి ఎవరైనా స్నేహితులు, అతిథులు వస్తే, చిన్న పిల్లలుకూడా వాళ్లని ఎంతో గౌరవించి ఆదరిస్తారు. ఎప్పుడూ కళకళలాడుతూ, అందరి తోటీ స్నేహంగాను, కలుపుగోరుతనంగాను ఉంటారు.

శుభ్రతను గురించి చెప్పవలసివస్తే, యీ పిల్లల్ని చెప్పి, మరొకళ్లని చెప్పాలి. చిన్న పిల్లలు మొదలు పెద్దవాళ్ల వరకు ఎంతో శుభ్రంగా ఉంటారు. ప్రతీరోజు ఉదయం, సాయంకాలం, రోజుకి రెండుసార్లు పళ్లు తోముకుని స్నానం చేస్తారు. మురికి లేకుండా శుభ్రమైన బట్టలు తొడుక్కుంటారు. ఎవరింటికేనా, షాపుకేనా వెళ్లేరంటే, జోళ్లతో లోపలికిపోరు. జోళ్లు బయట వదలి, మేజోళ్లతో వెళతారు.

ఆ దేశంలో ఒక్క మనుషులే కాదు, వాళ్ల యిళ్ళుకూడా ఎంతో శుభ్రంగా ఉంటాయి. ఏమూల చూసినా మురికిగుడ్డలు, చెత్త, కాగితాలు, ఇటువంటివి లేక ఎంతో శుభ్రంగా ఉంటాయి వాళ్ల యిళ్లు. జపానుదేశంలో అగ్నిపర్వతాలు ఉండడం వల్ల, అక్కడ భూకంపాలు తరుచుగా వస్తూ ఉంటాయి. అందుచేత ఆ దేశస్థులు, కాగితాల్తోటే, వెదుఱుకఱ్ఱలతోటే ఇళ్లు కట్టుకుంటారు. భూకంపం వచ్చినా, ఇళ్లు కూలిపోకుండా తేలిగ్గా ఉండడానికని. వాళ్ల యిళ్లు చిన్నవిగా ఉన్నా, చూడ్డానికి ఎంతో ముచ్చటగా ఉంటాయి.

జపాను దేశంలో ఎన్నో స్కూళ్లు ఉన్నాయి. జపాను పిల్లలందరు తప్పకుండా బడికి వెళ్లి చదువుకోవలసిందే. ప్రతీ పిల్లకీ, వ్రాయడం, చదవడం వచ్చి తీరాలి. ఆడపిల్లలికికూడా చిన్నప్పటి నుంచీ చదువు చెప్పిస్తారు. ప్రతి అమ్మాయి స్కూలు ఫైనల్ వరకు అయినా చదువుకోవాలి. స్కూలు ఫైనల్ సర్టిఫికెట్టు ఉంటే, పిల్లకి మంచి పెండ్లి సంబంధం వస్తుందట. ఇంకో తమాషా ఏమిటంటే, జపానులో మామూలు స్కూళ్లేకాకుండా "పెళ్ళికూతుళ్ల స్కూళ్లు" అని ప్రత్యేకంగా బడులున్నాయి. ఆ స్కూళ్లలో ఇంటిని ఎలాగ శుభ్రంగా ఉంచడమో, ఎలాగ అందంగా అలంకరించడమో, ఇటువంటి ఇంటి సంబంధమైన విషయాలన్నీ చెప్తారు, రకరకాల బొమ్మలు వెయ్యడం, అనేక రంగులతో 'పెయింటు' చేయడం, సంగీతం కూడా నేర్పుతారు.

జపానుదేశంలో ఎక్కడ చూసినా బొమ్మల దుకాణాలే. ఆటవస్తువులన్నీ చాల చవక. అందుచేత బీదవాళ్ళు, గొప్పవాళ్ళు అందరు కూడా కొనుక్కోగలరు. మొగపిల్లల గాలిపటాలు, కఱ్ఱతో చేసిన కత్తులు, తుపాకీలు, బొంగరాలు, కొనుక్కుని ఆడుకుంటారు. ముఖ్యంగా గాలిపటాలు ఎగరవేయడం అంటే అక్కడ పిల్లలకీ పెద్దలకీ కూడా సరదావే. పెద్ద పెద్ద గాలిపటాలు, చేపల్లాగ, పక్షుల్లాగ, గబ్బిలాలు మాదిరిగా, చిత్రవిచిత్రమైన మనుషుల్లాగ, ఎన్నెన్నో రకాలుగా చేసి ఆడుకుంటారు.

జపాను ఆడపిల్లలు కూడా మన దేశంలో లాగే బొమ్మల కొలువులు పెడతారు. కొలువు రోజున, పెట్టెల్లో దాచిన బొమ్మలన్నిటినీ బయటికి తీస్తారు. వాళ్ళ అమ్మలవీ, అమ్మమ్మలవీ, నాయనమ్మలవీ, అన్ని బొమ్మలుతీసి, వాటికి మంచి మంచి బట్టలుకట్టి, బాగా అలంకరించి కొలువు పెడతారు. ఆ బొమ్మల ముందు పళ్ళు, బియ్యం, రొట్టెలు పెట్టి, బొమ్మల పెళ్ళిళ్ళూ, బంతులాటలు, రాజు రాణి ఆటలు, ఎన్నో ఆడుకుంటారు. బొమ్మల కొలువు వాళ్ళకు ఎంతో ముఖ్యమైన పండుగ.

ఇప్పుడు యుద్ధం అయిపోయింది గనుక, మనం జపాను వెళ్ళి ఆ దేశంలోని పిల్లల్ని చూద్దామా! *

*WITH BEST COMPLIMENTS FROM*





# "ఆమె అర్థమే...కానీ, అద్దం కూడా"

**వోలేటి పార్వతీశం**

"ఆదిదంపతులు" అన్నమాటకి గౌరీశంకరులను ఉదాహరణగా చెబుతాం. "ఆదర్శదంపతులు" అన్నమాటకి సీతారాముల్ని ఉదాహరణగా చెబుతాం. అలాగే 'అన్నదమ్ములు' అన్నమాటకి రామలక్ష్మణులును ఉదాహరణగా చెబుతాం. ఇది లోక సామాన్యమైన విషయం. సమాజంలో మనుషుల మధ్య ఉండే బంధానికి, దైవాలలో అదే బంధాన్ని ఎంచుకుని, ఆ దైవాలను ప్రతీకలుగా చెబుతాం. కానీ వాళ్లిద్దరి మధ్యావున్నది ఆదర్శవంతమైన దాంపత్యబంధమే. అయినా వాళ్ళని లోకం మాత్రం అన్నయ్య, అక్కయ్య అని సంబోధిస్తుంది. ఆయనగారు అన్నయ్య అయితే, ఆమె మనకు వదిన కావాలి. ఒకవేళ ఆమెగారు అక్కయ్యగారు అయితే, ఆయన మనకు బావ కావాలి. ఈ వరుసల్ని ప్రక్కనపెట్టి ఆశేష ఆంధ్రప్రజానీకం వాళ్ళని అన్నయ్య, అక్కయ్య అని పిలిచింది, రేడియో అన్నయ్యగా, రేడియో అక్కయ్యగా వాళ్ళకు గుర్తింపునిచ్చింది. ఈ కొండ గుర్తు మాటున అసలు పేర్లు మరుగునపడిపోయిన ఆ ఆలుమగలు పేర్లే శ్రీమతి న్యాయపతి కామేశ్వరి, శ్రీ న్యాయపతి రాఘవరావు. మనకు తెలిసినంతలో చరిత్రలో ఇటువంటి వైలక్షణ్యాన్ని లిఖించుకున్న ఏకైక జంట వీరిదే కావడం ఒక గొప్ప విశేషం. వాళ్ళల్లో వాళ్ళు ఒకరికొకరు వాగర్థాలవంటివారే, కానీ లోకంలో మాత్రం పిల్లల మనస్తత్వాన్ని ప్రతిఫలించే నిలువుటద్దాలు.

ఆ మధ్య అంటే సుమారు మూడు, నాలుగేళ్ళ క్రితం అన్నయ్య శతజయంతి జరుపుకున్నాం మనం. ఇప్పుడు అక్కయ్య వంతు వచ్చింది. ఇది ఆమె శతజయంతి తరుణం. అంచేత ఇప్పుడు నాలుగు ముచ్చట్లు ఆమె గురించి చెప్పుకోవడం చాలా అవసరమనిపిస్తోంది కదూ!

కళలకు కాణాచిలాంటి విజయనగరం అక్కయ్య జన్మస్థలం. తోటలో ఒక పువ్వు పుట్టగానే ఆ తోటంతా పరిమళిస్తుంది కదా! అలాగే పాండిత్యంతో పరిమళించే తోటలాంటి ఆ కుటుంబంలో ఆమె పుట్టగానే సహజసురభిళంలో ఆ తోట మరింత శోభించింది. భవిష్యత్తులో పిల్లలు వ్యక్తపరచే ఎన్నో ఆకాంక్షలను ఆమె నెరవేర్చగలదని, వాళ్ళడిగే చిట్టిచిట్టి కోర్కెలను ఆమె తీర్చగలదని, ఆమె అమ్మా నాన్నముందే ఊహించినట్టుంది. అందుకే ఆమెకు 'కామేశ్వరి' అని పేరు పెట్టినట్లుంది. ఆ చిన్న పిల్లల చిట్టిచిట్టి కోర్కెలకు ఆమె అధినాయిక కదా! ఆమె సార్థక నామధేయి. చిన్నప్పటినుంచీ చలాకీగా ఉండే కామేశ్వరి, విశాఖపట్టణంలోని క్వీన్‌మేరీస్ ఉన్నత పాఠశాలలో విద్యార్థినిగా చదువుకొనసాగించినా, కళాశాలస్థాయికి వచ్చేటప్పటికి విజయనగరం మహారాజా కళాశాలలోనే పట్టభద్రురాలైంది. విజయనగరం మహారాజా కళాశాలనుండి పట్టభద్రురాలైన తొట్టతొలి యువతి ఆనాటి కుమారి కామేశ్వరి. ఆ విధంగా విజయనగరం మహారాజా కళాశాలనుండి తదనంతరం పట్టభద్రులైన యువతులందరికీ, ఆనాడే ఆమె అక్కయ్య అయింది.

కళాశాలలో రాఘవరావుగారితో పరిచయం పరిణయంగా మారింది. మకాం మద్రాస్‌కు చేరింది. ఇదొక మేలిమలుపు. మద్రాస్ మహానగరంలో లేడి విల్లింగ్టన్ కాలేజీలో అధ్యాపక వృత్తి నిర్వహించేందుకుగాను, ఆమె గొప్ప సుశిక్షితురాలైంది. బాలికలకోసం ప్రత్యేకించిన నేషనల్ హైస్కూల్‌లో ఆమె కొంతకాలం అధ్యాపకవృత్తిని చేపట్టింది. అతితక్కువకాలంలోనే, పిల్లల మనస్తత్త్వాలను సాకల్యంగా అధ్యయనంచేసి, అపారమైన అనుభవాన్ని గడిచింది. తల్లీ బిడ్డల మధ్య బంధానికి క్రొత్త నిర్వచనాలు ప్రవచించింది.

సాధారణంగా దంపతుల మధ్య, వృత్తిబేధాలో లేక వ్యక్తిగత అభిప్రాయబేధాలో ఉండటం కద్దు. ఇది సహజం. కానీ న్యాయపతి రాఘవరావు, కామేశ్వరి దంపతుల విషయంలో వాళ్ళ వ్యక్తిగత అభిప్రాయాలు, అభిరుచులు, వృత్తి గత జీవితంలోని సారూప్యత, ఇవన్నీ ముప్పేటలగా కలసి ఒక్కటైపోయాయి. ఆదర్శవంతులైన ఆలుమగలు, అఖిలాంధ్రావనికి అన్నయ్య, అక్కయ్యలైపోయారు. లోకమంతా వారికి ఇల్లైపోయింది. అందుండే బాలలంతా వాళ్ళకు పిల్లలైపోయారు. పిల్లలే వాళ్ళ ప్రపంచం. వాళ్ళ ఆలోచనలన్నీ పిల్లల గురించే. 'నేటి బాలలే రేపటి పౌరులు' అన్న సూక్తి ఆ ఇద్దరికీ వేదవాక్కైపోయింది. వారి జీవితగమనమే మారిపోయింది. అన్నయ్య చేసే ప్రతి ఆలోచనకు అక్కయ్య కార్యాచరణ ప్రణాళిక అయ్యింది. వాగర్థాలు ఆచరణ బద్ధులయ్యాయి.

పిల్లలకోసం ఊహించిన తొలిపత్రిక 'బాల'కు ఒక ఆకృతి ఏర్పడింది. అక్కయ్య నెఱపిన సహసంపాదకత్వం ఆ పత్రికను ఒక పుత్రికలా తీర్చిదిద్దింది. అందులో "అక్కతో ఐదు నిమిషాలు" అన్న శీర్షిక శైశవస్రవంతిలా ప్రవహించింది. ఈ దంపతుల

ప్రవేశంతో ఆకాశవాణి చిలుకపలుకులు నేర్చుకుంది. శ్రవ్య మాధ్యమం గొంతు సవరించుకుంది. ఎన్ని కథలు, ఎన్నెన్ని కబుర్లు, ఎన్ని ఆటలు, ఎన్నెని పాటలు, తమకంటూ ఒక లోకం ఏర్పడడంతో ఆంధ్రదేశంలో ఎటుచూసినా పిల్లల మనస్సులన్నీ పులకించిపోయాయి. వారాంతాలన్నీ బాలానందాలైపోయాయి. బాలలకోసం, వారిదైన ఒక లోకాన్ని నిర్మించాలనే అన్నయ్య, అక్కయ్యల ఆలోచనకు 1940లోనే అంకురార్పణ జరిగింది. ఆ అంకురమే ఆంధ్ర బాలానంద సంఘమై తదనంతరం కాలానికి ఒక మహావృక్షమై ఎదిగింది. అటు ఆకాశవాణిలోను, ఇటు బాలానంద సంఘాలలోనూ అక్కయ్య హస్తవాసిలో రేకువిప్పిన బాలసుమాలెన్నో వున్నాయి. భవిష్యత్తులో అవి సుమహారాలుగా శోభించి, సమాజాన్ని పరిమళింపజేసిన సన్నివేశాలున్నాయి. 'మొక్క తిన్నగా పెంచితే, మాను సంపన్నమై ఎదుగుతుందని' ఆమె నమ్మకం. ఆ విశ్వాసానికి అనువుగానే బాలల సంపూర్ణ వికసనం కోసం, ఆమె పరిశ్రమించింది అహరహం. పిల్లలు సమగ్రమైన పౌరులుగా ఎదగాలంటే, అనేక విషయాలపైన వారికి అవగాహన కలిగించాలి, వాళ్ళు ఆయా అంశాలపైన కూలంకషమైన అధ్యయనం సాగించాలి, అందుకోసం పిల్లలకు ప్రత్యేకమైన వాతావరణం కల్పించాలని కలలుగనేవారు అన్నయ్య, అక్కయ్య. ఒక జవహర్ బాలభవన్, ఒక బాలల అకాడమీ వారి కలలకు సాకారమే. ఈ రెండు వ్యవస్థల ఆవిర్భావానికి మూల నమూన రచించడంలో కీలక భూమిక వహించిన ధీమాన్య అక్కయ్య. ఒక మహాక్రతువులా సాగిన ఈ రెండు వ్యవస్థల ఏర్పాటులో అన్నయ్య వెన్నంటి నడిచిన అక్కయ్య ఒక గొప్ప సహచరి.

"భూ జనానికి ప్రాణశక్తి బీజంనుంచే సంక్రమిస్తున్నట్లే పిల్లల పెరుగుదల తల్లులనుబట్టే వుంటుందని ఆమె గ్రహించారు. అందుకే అక్కయ్యగారు మహిళలపట్ల ముఖ్యంగా తల్లులైన మహిళలపట్ల ప్రత్యేక శ్రద్ధ కనబరిచారు. మహిళలను చైతన్య వంతం చేయడానికి గమనార్హమైన కృషి చేశారు. తన కృషికి ఆకాశవాణిని ఒక గొప్ప సాధనంగా మలచుకున్నారు. సహాయ నిర్మాత హోదాలో ఆమె ఆకాశవాణిలో పనిచేసే కాలంలో ఆమె మహిళావిభాగానికి సారధ్యం వహించారు. 1969లో ఆమె పదవీ విరమణ చేసేంతవరకు ఆమె సారధ్యం ఆమె హోదాలో కొనసాగింది. ఇది ఆమెకు ఒక సువర్ణ అవకాశా న్నిచ్చింది. మహిళలను జాగృతంచేసే ఎన్నో కార్యక్రమాలకు ఆమె రూపకల్పన చేశారు. కేవలం పిల్లల పెంపకం విషయంలోనే కాదు, తల్లిగానూ, గృహిణిగానూ ఇంట, మహిళగా బయట, దక్షత కలిగిన నిర్వహణచాతురిని, అనేక కార్యక్రమాలద్వారా స్త్రీలోకానికి ఆమె చాటిచెప్పారు. అంతేకాదు, స్వయంశక్తిని సాధించి ముందడుగువేసే మహిళలకోసం ఎన్నో సలహాలు, సూచనలు, ఈ శ్రవ్యకార్యక్రమాలద్వారా అందించేవారు. రేడియో మహిళామండళ్ళను నిర్వహించడంలో ఆమె అగ్రగణ్య. రేడియో మహిళా మండళ్ళ అభివృద్ధి కార్యకలాపాలను ఏకీకృతం చేసేందుకు ఆమె ఒక ఫెడరేషన్‌ను ఏర్పాటుచేశారు. ఈ ఫెడరేషన్ ద్వారా మధ్య, బలహీనవర్గాల మహిళల అభ్యున్నతికోసం ఆమె సలిపిన కృషిని ఆనాటి సమాచారప్రసారశాఖల మంత్రివరేణ్య, శ్రీమతి ఇందిరాగాంధీ సహితం ప్రశంసించడం, మనం గమనించదగ్గ విశేషం. అలాగే రాష్ట్ర సాంఘిక సంక్షేమసంఘం సలహామండలి కన్వీనర్‌గా గ్రామీణ మహిళల స్వయంఉపాధికి ఆమె చేసిన కృషి అభినందనీయం. ముఖ్యంగా గ్రామీణమహిళ లను ఆర్థికంగా శక్తిమంతులను చేయడానికి, ప్రతి జిల్లాలో గ్రామీణ ప్రాంతాలలో సంక్షేమకేంద్రాల ఏర్పాటుకోసం అక్కయ్య చేసిన కృషి విస్మరింపరానిది.

ఒక వంక పిల్లలకోసం, మరొక వంక తల్లులకోసం ఒక వంక పిల్లలలోని ప్రతిభాపాటవాలు సరైన మార్గంలో పెట్టేందుకు ప్రేరణకోసం, మరొకవంక మహిళాలోకం సాధికారత సాధించే సంస్కరణలకోసం, ఆమె చేసిన కృషి చిరకాలం స్మరణీయం. **రాఘవరావుగారి వెనుక కామేశ్వరిగా ఆమె అర్ధాంగి, అన్నయ్యతోపాటు అక్కయ్యగా ఆమె పూర్ణాంగి.** ఈనాడు సమాజంలో పరిపాలనా రంగంలో, కళారంగంలో తేజో మూర్తులై వెలుగుతున్న ఆనాటి చిన్నారులే ఆ రేడియో అక్కయ్య ప్రతిభకు కొలమానం. ఆమె జ్ఞాపకాలకు మళ్ళీ ఒక శతమానం.

*



# అక్కయ్య జీవన గమనం - చిత్రాలలో



కాలేజీ విద్యార్థినిగా



విజయనగరం మహారాజా కాలేజీ
తొలి మహిళా పట్టభద్రురాలు



తొలిరోజులలో మహిళా కార్యక్రమాలు
నిర్వహిస్తూ



వైవాహిక జీవితం ప్రారంభించిన
తొలి రోజుల్లో





బాల పత్రిక సంపాదకురాలిగా



అక్కయ్య అన్నయ్య మదరాసులో
నివసించిన మొదటి ఇల్లు

అక్కయ్య - అన్నయ్య కుటుంబ సభ్యులు - దీనిలో అన్నయ్యగారి తల్లి, చెల్లెలితో పాటు అక్కయ్య అన్నయ్యల పెంపకంలో పెరిగి, ఆంధ్ర బాలానంద సంఘం అన్ని కార్యక్రమాలలో చురుకుగా పాల్గొన్న శ్రీయుతులు పి. సూరిబాబు (అక్కయ్య తమ్ముడు), మేనల్లులు జి.ఎల్. నరసింహం (బుచ్చిబాబు), జి. రామకృష్ణారావు (మమ్ములు), జి. బాలకృష్ణారావు (కుందు) మేనకోడళ్ళు శ్రీమతులు పి. కమల, కె. శ్యామల, వై. లలితగార్లను చూడవచ్చు





మదరాసు రేడియోలో బాలల కార్యక్రమం నిర్వహిస్తూ

శ్రీమతి కృష్ణ హతీసింగ్ (శ్రీ జవహర్‌లాల్ నెహ్రూ సోదరి) బాలానంద సంఘానికి విచ్చేసిన సందర్భంలో కార్యకర్తలు, అన్నయ్యతో





బాలానంద సంఘాల ఉద్యమాన్ని విస్తరింప చేయడానికి మదనపల్లి వెళ్ళిన సందర్భంలో తీసిన చిత్రం



శ్రీ యస్.బి.పి. పట్టాభిరామ్ (మంత్రివర్యులు), శ్రీ వావిలాల గోపాలక్రిష్ణయ్యలతో బాలానంద సంఘాల గురించి చర్చిస్తూ



గ్రామీణ ప్రాంతాలలో అక్కయ్య నిర్వహించిన సంక్షేమ శిబిరం ప్రారంభోత్సవంలో పాల్గొన్న డా॥ దుర్గాబాయి దేశ్‌ముఖ్, శ్రీ సి.డి.దేశ్‌ముఖ్, అన్నయ్యలతో

గ్రామీణ ప్రాంతంలో బాలానంద సంఘం
స్థాపించిన సందర్భం





బలహీనవర్గాలు నివసించే ప్రాంతాలలో
బాలానంద సంఘాల స్థాపన,
దాని ఆవశ్యకత, కావలసిన
నిధుల గురించి శిశు సంక్షేమ
అధికారికి వివరిస్తూ

శ్రీమతి మేరీక్లబ్‌వాలా జాదవ్
(శిశు సంక్షేమ శాఖ) గారికి
గ్రామీణ బాలల అవసరాలు వివరిస్తూ





శిశు సంక్షేమ సెంటరులో
శ్రీమతి చెన్న ఘంటమ్మగారితో



గుంటూరులో నిర్వహించిన బాలల
మహాసభలకు విచ్చేసిన
ముఖ్యమంత్రి శ్రీ దామోదరం
సంజీవయ్యగారిని ఆహ్వానిస్తూ



కేంద్ర శిశు సంక్షేమ
అధికారులతో



గ్రామీణ బాలలతో రేడియో కార్యక్రమం
నిర్వహిస్తూ



హైదరాబాదులో జరిగిన బాలల
మహాసభలో ముఖ్యమంత్రి
శ్రీ నీలం సంజీవరెడ్డి, ఇతర ప్రముఖుల
సమక్షంలో ప్రసంగిస్తూ



శ్రీ పాలగుమ్మి విశ్వనాథం,
శ్రీమతి రతన్‌ప్రసాద్, శ్రీ నండూరి విఠల్
తదితరులతో రంగవల్లి స్త్రీల కార్యక్రమం
నిర్వహిస్తూ



శ్రీమతులు పాకాల సావిత్రి.
వి.బి. కనకదుర్గ. శ్రీయుతులు పాలగుమ్మి
విశ్వనాథం. నేతి శ్రీరామశర్మగార్లతో
'మహిళా సమాజం' రేడియో
కార్యక్రమంలో సంగీత రూపకం ప్రసారం
అవుతున్న సందర్భం



రేడియో మహిళా మండలి
ప్రారంభోత్సవంలో శ్రీమతి సరోజిని
పుల్లారెడ్డి (మేయర్)గారితో



ప్రముఖ సంఘసేవిక
శ్రీమతి సంగం లక్ష్మీబాయమ్మగారితో



శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారు,
హైదరాబాదు ఆకాశవాణికి విచ్చేసిన
సందర్భంలో శ్రీ మునిమాణిక్యం
నరసింహారావుగారు,
అక్కయ్య తదితరులు



అక్కయ్య ఎంతో సరదాపడి నిర్వహించే
'ఆనందబజార్' కార్యక్రమంలో
శ్రీమతి కందా పాపాయమ్మ,
శ్రీమతి సుగుణమణి, ఇంకా ఇతర
సభ్యులతో...



ప్రతీ ఏటా జరిగే రేడియో రంగస్థల
వారోత్సవాలలో రంగస్థలంపై రేడియో
కార్యక్రమం నిర్వహిస్తూ



ఆకాశవాణిలో తన సహోద్యోగులైన
అన్నయ్య, శ్రీ స్థానం నరసింహారావు,
శ్రీ దేవులపల్లి కృష్ణశాస్త్రి, శ్రీ త్రిపురనేని
గోపిచంద్, శ్రీ దాశరథి,
శ్రీ మంచాళ జగన్నాథరావు,
శ్రీ మంచాళ పురుషోత్తమరావు
ఇంకా ఇతర ప్రముఖులతో



రేడియో వారోత్సవాలలో ప్రదర్శించిన
"పేరంటం" అనే నాటికలో
ముఖ్యపాత్రలో నటిస్తూ



దేశరక్షణ నిధికి రేడియో
మహిళా మండలి సభ్యుల ద్వారా
విరాళాల సేకరణ గురించి
శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి
(ముఖ్యమంత్రి)గారికి వివరిస్తూ



అక్కయ్య ప్రేరణతో దేశరక్షణ నిధికి విరాళం
ప్రకటిస్తున్న శ్రీమతి తిమ్మారెడ్డి,
శ్రీ తిమ్మారెడ్డి (మంత్రివర్యులు)



అక్కయ్య ప్రోత్సాహంతో రక్షణానిధికి
మహిళామండలి సభ్యులు సమర్పించిన
బంగారు ఆభరణాలు తూకం వేస్తున్న
ప్రభుత్వ ఉద్యోగులు, రేడియో మహిళా
మండలి సమాఖ్య కార్యవర్గ సభ్యులు



అక్కయ్య ప్రేరణతో దేశరక్షణ నిధికి
తమ వంతు విరాళాల్ని సేకరించి
అందచేస్తున్న వీధిబాలలు



మధ్యతరగతి మహిళలకు జంటనగరాలపై అరగంట "విమానయాత్ర" అవకాశం కలుగజేసి, వారి అనుభూతులను స్త్రీల కార్యక్రమంలో ప్రసారం కొరకు బేగంపేట విమానాశ్రయంలో రికార్డు చేస్తూ



నారాయణాగూడా బాలనందం భవనంలో జరిగిన చేతికళల ప్రదర్శన గురించి ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డిగారికి, వారి సతీమణి శ్రీమతి రాఘవమ్మగారికి వివరిస్తూ



బాలానంద సంఘాలు, రేడియో మహిళా మండలి సమాఖ్య కార్యక్రమాల గురించి గవర్నరు సతీమణి శ్రీమతి శ్రీనగేష్‌గారికి వివరిస్తూ



మహిళల కళాప్రతిభను ప్రోత్సహించే "మణిమంజరి" కార్యక్రమాన్ని "రంగవల్లి" స్త్రీల కార్యక్రమం ద్వారా ప్రసారం చేస్తూ



డెన్మార్క్ నుండి బాలానంద సంఘాల గురించి తెలుసుకోవడానికి వచ్చిన వనితల బృందంతో



రవీంద్రభారతిలో జరిగిన బాలానందం వార్షికోత్సవానికి అతిథులుగా విచ్చేసిన శ్రీ బ్రహ్మానందరెడ్డి దంపతులను ఛలోక్తులతో ఆహ్వానిస్తూ

మంత్రివర్యులు శ్రీ యం.ఆర్. అప్పారావుగారికి బాలానంద సంఘం కార్యక్రమాలు వివరిస్తూ





నవచైతన్య బాలానంద సంఘం సీతాఫలమండి ప్రారంభోత్సవ సందర్భంగా తీసిన చిత్రం

రాఖీ పౌర్ణమి సందర్భంగా శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డిగారికి రాఖీ కడుతూ





అప్పటి సమాచార శాఖ మంత్రిగా ఉన్న శ్రీమతి ఇందిరాగాంధీకి రేడియో మహిళామండలి సమాఖ్య కార్యవర్గ సభ్యులని పరిచయం చేస్తూ



ఆంధ్ర యువతీ మండలి హాలులో శ్రీమతి ఇందిరాగాంధీని రేడియో మహిళా మండలులు సత్కరించిన సందర్భంలో ప్రసంగిస్తున్న శ్రీమతి ఇందిరాగాంధీ, వేదికపై అక్కయ్య, శ్రీ కాసుబ్రహ్మానందరెడ్డి దంపతులు, శ్రీమతి సుగుణమణి తదితర ప్రముఖులు



శ్రీమతి భానుమతీ రామకృష్ణగారికి సాహిత్య అకాడమీ పురస్కారం లభించిన సందర్భంలో రేడియో మహిళా మండలి సమాఖ్య తరుపున రవీంద్రభారతిలో ఆమెను సత్కరిస్తూ

శ్రీ టి. అంజయ్య (ముఖ్యమంత్రి)
నారాయణగూడా, ఆంధ్ర బాలానంద
సంఘానికి విచ్చేసిన సందర్భంలో
సాదరంగా ఆహ్వానిస్తూ





అన్నయ్య అక్కయలను బాలానంద
సంఘాలు సత్కరించిన సందర్భం



మహిళలతో నదీ విహారయాత్ర



డిల్లీ రాష్ట్రపతి భవన్‌లో జరిగిన విందులో రాష్ట్రపతి శ్రీ వి.వి.గిరితో అక్కయ్య - అన్నయ్య



శ్రీమతి నందిని శతపధి (కేంద్ర సమాచార శాఖ మంత్రి) గారికి మహిళా మండలి కార్యకర్తలను పరిచయం చేస్తూ



రవీంద్రభారతిలో జరిగిన బాలానంద సంఘం కార్యక్రమంలో శ్రీ తెన్నేటి విశ్వనాథంగారితో



నారాయణగూడా ఆంధ్ర బాలానంద
సంఘం హాలు ప్రారంభోత్సవంలో
శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి దంపతులు,
డా॥ దుర్గాబాయి దేశ్‌ముఖ్, శ్రీ ఠాకూర్
వి. హరిప్రసాద్, ఇతర ప్రముఖుల
సమక్షంలో ప్రసంగిస్తూ



బాలానంద సంఘం
వార్షికోత్సవానికి
విచ్చేసిన శ్రీ మండలి
వెంకట కృష్ణారావు
(మంత్రివర్యులు) డా॥
అక్కినేని
నాగేశ్వరరావు
ఇతర ప్రముఖులతో
అన్నయ్య, అక్కయ్య



1974లో హైదరాబాదులో జరిగిన
తెలుగు బాలల మహాసభలో ప్రభుత్వంచే
ఘనసత్కారం. వేదికపై
శ్రీ జలగం వెంగళరావు (ముఖ్యమంత్రి),
శ్రీ మండలి వెంకట కృష్ణారావు, ప్రభావతి
దంపతులు



బాలల మహాసభలు దిగ్విజయంగా ముగిసిన తరువాత బాలానందం హాలులో కార్యకర్తలకు ఇచ్చిన విందులో పాల్గొన్న శ్రీ జలగం వెంగళరావు, శ్రీ మండలి వెంకట కృష్ణారావు, ఇతర ప్రముఖులతో అన్నయ్య అక్కయ్య



బాలానంద సంఘం మొదటి అంతస్తులో కట్టిన హాలు ప్రారంభోత్సవ సందర్భంలో శ్రీ భాట్టం శ్రీరామమూర్తి (మంత్రివర్యులు), శ్రీ బాలాంత్రపు రజనీకాంతారావు ఇతర ప్రముఖులతో



బాలల అకాడమి స్థాపించిన తరువాత వారి ఆధ్వర్యంలో 1976లో జరిగిన బాలల మహాసభ సందర్భంగా శ్రీ మండలి వెంకటకృష్ణారావు, బాలసభ్యులు, కార్యకర్తలతో



మదరాసులో "ముత్యాలముగ్గు" చిత్ర నిర్మాణ బృందం, శ్రీ బాపూ, శ్రీ ముళ్ళపూడి రమణ, అక్కయ్య, అన్నయ్యలకు చేసిన సత్కార సభలో ప్రసంగిస్తూ



అక్కయ్య జీవితకాలంలో జరిగిన చివరి బాలానంద సంఘ వార్షికోత్సవంలో శ్రీ ఎన్.టి.రామారావు, శ్రీ యం.వి. నారాయణరావుగార్ల సమక్షంలో ప్రసంగిస్తూ



అక్కయ్య మరణించే కొద్దిరోజుల ముందు తీసిన ఆఖరి చిత్రం





# అక్కయ్యతో అనుబంధం

**టి. సీతామహాలక్ష్మి**

ఈ ఏడు పదుల వయస్సులో అక్కయ్యగారిని గుర్తు చేసుకొంటుంటే ఎన్నో మరెన్నో తీపి జ్ఞాపకాలు ఉరకలు వేస్తున్నాయి.....ఒకటా...రెండా...ఎన్నో...మరెన్నో. రాయమంటుంటే ఏదని రాయను? ఎక్కడ మొదలెట్టను...? అక్కయ్యగారి యొక్క ప్రభావం నా మీద అంతా ఇంతా కాదు...మొత్తంగా నా వ్యక్తిత్వానికి సానపట్టారావిడ. ఇప్పుడు శారీరకంగా కానీ, మానసికంగా కానీ, ఉత్సాహంగానూ. ఉల్లాసంగానూ. కులాసాగానూ ఉన్నానంటే అది అక్కయ్యగారి ప్రోత్సాహం, ఆమె ఇచ్చిన బలమే అనాలి.

అక్కయ్యగారితో నా పరిచయం అరవై ఏళ్ళ నాటిది. నా 8-9వ ఏటనే నేను రేడియోలో ఆవిడ కార్యక్రమాలు వినటం, ఉత్తరాలు కూడ రాయటం చేసేదాన్ని. ఆ తరువాత హైదరాబాదు వచ్చాక మేము ఇసామియా బజార్‌లో ఉండటంతో నారాయణగూడలోని బాలానంద సంఘానికి నా పిల్లల్ని తీసుకుని వెళ్ళాను. అక్కడ వాళ్ళందరూ కూడా సభ్యులే. రోజూ స్కూల్ నుంచి రాగానే వెళ్ళిపోయేవారక్కడికి. అన్ని కార్యక్రమాల్లోనూ ఎంతో ఉత్సాహంగా పాల్గొనేవారు అందరూ. పండగైనా, ఏదైనా పెద్ద కార్యక్రమమైనా, అక్కడ జరిగితే, వాళ్ళంతా నే కాకుండా, నేనూ అక్కడే ఉండేదాన్ని, ఎందులోనో అందులో పాల్గొంటూ; ముఖ్యంగా మహిళా కార్యక్రమాల్లో. అక్కయ్యగారితో అనేదాన్ని "నేను 15-20 ఏళ్ళ తరవాత కానీ పుట్టి ఉంటే వీళ్ళందరితో పాటూ పాల్గొనేదాన్ని, వీళ్ళని చూస్తుంటే ఒక్కో మాటు అసూయగా అనిపిస్తుంది అని" ఆవిడ ఆ మాట మైక్‌లో కూడా చెప్పేసేవారు. వీటన్నింటితో పాటు నా పిల్లలు చదువుల్లో కూడా ఎప్పుడూ First గానే ఉండేవారు. కాబట్టి బాలానందానికి వెడితే కాలక్షేపమే కాకుండా ఎంతో విజ్ఞానం, వినోదం, ఆనందం, సరదా, వ్యక్తిత్వ వికాసం కలుగుతాయి. ఎందుకంటే వాళ్ళంతా కూడ ఎంతో ఉత్తమమైన వ్యక్తులుగా, ఎంతో ఉన్నతస్థాయికి, స్థానానికీ ఈవాళ ఎదిగారంటే ఆ వేళ అక్కయ్య అన్నయ్యగార్ల సహవాసమే. మా ఈ చిన్న కుటుంబంలో ఎన్నో సార్లు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొన్నా, నా పిల్లలందరూ ఎంతో ఉన్నత పదవుల్లో ఉంటూ, ఉన్నత స్థాయికి రావటానికి నేను అక్కయ్యగారి స్ఫూర్తితో వారి కూడా ఉండి, స్వేచ్ఛగా ఎవరభిప్రాయాల కనుగుణంగా వారు జీవితాల్ని దిద్దుకునేలా చేయగలిగానంటే అది అక్కయ్యగారిచ్చిన నేర్పరితనమే. మరి ఇదంతా కూడ అక్కయ్యగారితో నాకున్న పరిచయం, అనుబంధం, ఆచరణలో పెట్టగలిగిన మధురమైన అనుభూతులు.

అక్కయ్యగారు, మిగిలిన ఆడవాళ్ళందరం కలిసి ఒకసారి రేగిపళ్ళు కొనుక్కుని జరీచీర కొంగుల్లోనే పోసుకుని, అవన్నీ తినుకుంటూ సరదాగా గడపటం ఎంతో బాగా గుర్తు వస్తుంది. నేను పిల్లల చదువులమీద చూపే శ్రద్ధ, ఆర్థిక ఇబ్బందులు తెలీకుండా ఓపిగ్గా అందరికీ అన్నీ చేసిపెట్టే తీరు ముఖ్యంగా అక్కయ్యగారెంతో మెచ్చుకుని అందరికీ చెబుతూ ఉండేవారు. ఉన్నంతలోనే సంతోషంగా ఉండాలి. సరదాగా కాలం గడపాలి. దీని కోసం డబ్బు అడ్డంకి కాకూడదు అన్నది అక్కయ్యగారితో గడిపిన క్షణాలు మధురంగా తెలియచేస్తాయి.

నా పిల్లల్ని ఢిల్లీ, మద్రాసు, కర్నూలు, వరంగల్‌లాంటి ప్రదేశాలకి బాలానందం తరపున ఎన్నో మరెన్నో పోటీల్లో పాల్గొనటానికి తీసుకెళ్ళటం నాకెంతో శక్తిని, ఉత్సాహాన్ని ఇచ్చేది. ఒక సంవత్సరం నాకు ముగ్గుల పోటీల్లో First Prize వచ్చింది. మా రాంబాబుకి ఉత్తమ నటుడిగా అక్కినేని నాగేశ్వరరావు Rolling Shield, అలాగే Fancy Dress లో "Photo negaitive" గా మా బాజ్జీకి 2nd Prize, మా రాజేశ్వరికి పాటల పోటీల్లో Prize వచ్చాయి. అన్నయ్యగారు రవీంద్ర భారతి Stages మీద మాకందరికీ Prizes ఇస్తూ "మొత్తం అందరికీ Prize వచ్చింది కాబట్టి వెంకట్రావుగారిని (మా ఆయన) కూడ పిలిచి ఒక Prize ఇచ్చేద్దాం" అంటూ ఎంతో మెచ్చుకున్నారు. మా చిన్నవాడు, సుధాకర్‌కి కూడ ఏదో Prize వచ్చిందారోజు.

మరోసారి అక్కయ్యగారు బాలానందంలో ఏదో పండగ సందర్భంగా మాట్లాడుతూ "మీరు అందరూ నాకు కూతుళ్ళలాటివారే, 'సీతామహాలక్ష్మి' మాత్రం నాకు "ముద్దుల



కూతురు" అని అన్నారని ఎంతోమంది నన్ను "అక్కయ్యగారి MK అంటూ వేళాకోళం చేస్తూ ఉండేవారు.

60ల్లో ఇసామియా బజార్‌లో మహిళామండలికి ఒక శాఖ ఏర్పరచారు. దాంట్లో నేను సహాయకార్యదర్శిగా ఉండే దాన్ని. రకరకాల అంశాలపై అక్కయ్యగారు ఎన్నో కార్యక్రమాలు చేయించేవారు. ఆ రోజుల్లో "ఇద్దరు లేక ముగ్గురు పిల్లలు చాలు" అనే ఇందిరాగాంధీ నినాదం ఉండేది. అదే కాకుండా నా చేత చదివించారు - "తిరిగి చదువు మొదలుపెట్టిన తల్లులు" అన్న అంశం మీద. ఇదెందుకంటే నేను నా పిల్లలతో పాటు చదువుకున్నాను. మా సూరిబాబు 10th తో పాటు నేనూ గుంటూరులో మెట్రిక్ రాసి పాసయ్యాను. హైదరాబాదులో PUC రాసాను. B.A మాత్రం పూర్తి చేయలేకపోయాను కానీ కొన్నాళ్ళు డ్రైవ్ కూడ నేర్చుకున్నాను.

ఈ వయస్సులో ఇంత ధైర్యంగా. ఉత్సాహంగా, ఆరోగ్యంగా మనుమలందరి అభివృద్ధి కూడ చేస్తున్న నాకు అక్కయ్యగారిచ్చిన ప్రోత్సాహమే ఈ ఉన్నత శిఖరాలు ఎక్కించింది. నా చిన్ననాటి నుంచి ఈనాటి వరకూ జీవితపు మెట్లు ఎంతో సమర్ధవంతంగా ఎక్కానంటే ఆనాటి ఆ అభయ హస్తమే నాకు స్ఫూర్తిదాయకం. జీవితంలో ఇవన్నీ కూడ బాలానందం తరపున కలిగిన ఎన్నో మరెన్నో తరగని లాభాలే!!

**డా॥ యం. విజయకుమార్**

బాలానందం అనగానే సర్వసాధారణంగా మీకే గాదు అందరికీ గూడ ఒక వినోదం Entertainment యిచ్చే సంస్థ అనిపిస్తుంది.

బాలల ఆటపాటలు వారికేగాక చూస్తున్న అందరికీ వినోదంగానే ఉంటుంది.

కాని రేడియో అక్కయ్య అనే న్యాయపతి కామేశ్వరిగారు, రేడియో అన్నయ్య అనే న్యాయపతి రాఘవరావుగారి సంస్థ బాలానందం కేవలం వినోదమే కాదు విజ్ఞాన వికాసాలకి పుట్టినిల్లు.

నా ఏడవ ఏట నుంచి నారాయణగూడాలో ఉన్న బాలానందం సభ్యుడిని. మా అమ్మగారైన శ్రీమతి పేరిందేవిగారి ద్వారా మా కుటుంబమంతా బాలానందానికి రావటం మొదలుపెట్టాము. మొదట అక్కయ్యగారు బాలానందం Members తో బొమ్మలకొలువు లక్కిడిప్పు పెట్టేవారు. గెలిచిన వారికి పావలా అర్ధరూపాయో బహుమతి వచ్చేది. బాలానందం బొమ్మలకొలువులోకి బొమ్మలు, యింటినించి ఒక్కొక్కరు పేర్చరు పిండివంటలు తీసికొచ్చి పెట్టేవారు. ఆ బొమ్మల కొలువుతో పిండివంటల అమ్మకం కూడా జరిగేవి. అక్కయ్యగారు మిగిలిన మహిళామండళ్ళతో చక్కగా దసరా బొమ్మల కొలువులు, శ్రావణమాసం పేరంటాలు బాలానందంలోనేకాక రేడియోలో కూడా జరిపేవారు. మా చిన్నత్తయ్య మాకు మధ్యమధ్యలో అల్పాహారాలందించేవారు. అలా నేను మా అక్కలతో అమ్మతో అక్కయ్య, అన్నయ్యగార్ల వద్ద చాలా గారాబంగా పెరిగాను.

అక్కయ్యగారి ఊరి బావి ముచ్చట్లు రేడియోస్టేషన్లో వేసిన స్టేజి నాటకం బహుప్రజాదరణ పొందింది.

అక్కయ్యగారి అన్నయ్యగార్ల వద్ద Training పొందడం మా పూర్వజన్మ సుకృతం. అన్నయ్యగారి దగ్గర కొంత చనువుతో భయం లేకుండా ఏ డ్రామా అయినా, పౌరాణిక నాటకాలైనా 'ఏదైనా' చేయగలము అని ధైర్యముండేది. కాని అక్కయ్యగారి 'డిసిప్లిన్' చూసినవారికే తెలుస్తుంది. కాని ఆమెకి అన్నింట Perfection, Organising, Planning యిష్టం. ఏదో సర్దుకు పోదాం అనే తత్వం కాదు.

కాని అలా ప్రేమగా, చనువుగా, కొద్దిపాటి భయంగా అక్కయ్యగారి వద్ద నేర్చిన పాఠాలు మాకు తరువాతి జీవితంలో చాలా ఉపయోగపడ్డాయి అని నిస్సందేహంగా చెప్పచ్చు. ఎందుకంటే ప్రేమ వేరు. Perfection వేరు. అలా ఏదైనా Attempt చేసేటప్పుడు ముందుగానే Perfect గా చేయాలి అనే మనోధైర్యం, స్ఫూర్తి అక్కయ్యగారి చలవే. మాకు అలా అక్కయ్య, అన్నయ్యగార్ల వద్ద నుండి రెండూ లభించాయి.

అక్కయ్య, అన్నయ్యగార్లు కారణజన్ములు. వారి జీవితమంతా పిల్లల వికాస, వినోద, విజ్ఞానానికే సమర్పించారు.

**కె. పద్మావతి**

మేము నారాయణగూడాలో వుండేవాళ్ళము. ఒకరోజు నేను నల్లకుంట వెళ్ళుతూ బాలానందం బోర్డు చూచాను. నాకు బాలానందంలో చేరాలని చాలా కోరికగా వుండేది. కానీ నాకు అక్కడ ఎవరూ తెలియదు ఎలా వెళ్ళాలి అని అనుకునేదానిని, మా పిల్లలు సురేంద్ర, కల్పకం వాళ్ళ Friends తో వెళ్ళి బాలానందంలో చేరారు. అక్కడ అక్కయ్యగారు, అన్నయ్యగారు లలిత అక్కయ్య అందరూ వున్నారని చాలా గొప్పగా చెప్పేవాళ్ళు. ఇదే సమయంలో అన్నయ్యగారి మేనకోడలు శ్రీమతి లలితగారికి వివాహం అయి అత్తవారింటికి వెళ్ళిపోయారు. బాలానందంలో సాయంత్రం పిల్లలను చూచుకుని ఆట వస్తువులు, పుస్తకాలు ఇవ్వటానికి ఎవరయినా వుంటే కావాలని అన్నారుట. శ్రీమతి M.G. Shyamala Devi గారు నన్ను పిలుచుకుని బాలానందం వచ్చి అక్కయ్యగారికి నన్ను పరిచయం చేశారు. అక్కయ్య గారితో

నా పరిచయం నాకెంతో ఆనందాన్ని ఇచ్చింది. నేను రోజు సాయంత్రం 4 గం॥లకు వెళ్ళి పిల్లలకు Library Books ఇవ్వటం, Membership Collect చేయటం చేసేదాన్ని.

నాకు క్రొత్తలో చాలా భయంగా వుండేది. అక్కయ్యగారు ఎంతో ధైర్యము చెప్పి మీకేమి భయము లేదు మేమందరము వున్నాముగా అనేవారు. కొద్ది రోజులకు నేను అక్కయ్యగారితో బాగా కలిసిపోయాను. ఇంకా నేను, శ్రీమతి కమలగారు, వాళ్ళ పిల్లలతో ఎంతో ఆనందంగా గడిపేదాన్ని. శ్రీమతి కమలగారు నాకు Office పనులన్ని నేర్పేవారు. నేను రోజు సాయంత్రం 4 గం॥ వెళ్ళేదాన్ని, ఎప్పుడన్నా కొంచెము లేటుగా వెళ్ళితే అక్కయ్యగారు అలిగేవారు. మీరు లేటుగా వచ్చారు అందుకు మీతో మాట్లాడను అని అనేవారు. తరువాత నేను Full Time Work చేసేదాన్ని. నేను వెళ్ళేటప్పటికి అక్కయ్యగారు ఆ రోజు చేయాల్సిన పనులన్నీ List రాసి వుంచేవారు. అక్కయ్య ఎప్పుడూ బాలానందానికి డబ్బులు ఎలా సంపాదించాలి అని అనుకునేవారు. ఎవ్వరైనా Guest ను పిలిచితే వాళ్ళు ఏ విధంగా బాలానందానికి సహాయపడగలరు అని ఆలోచించేవారు. రోజూ మేమిద్దరం కలిస్తే ఒక గంటయినా మా కబుర్లు తెమిలేవి కాదు. 'అన్నయ్యగారు వచ్చి ఇంకా ఆమెని వదలిపెడతావా ఏ పని చేయనీయవు' అనేవారు. అక్కయ్యగారు ఎక్కడికి వెళ్ళినా నేను కానీ కమలగారు గానీ వుండాల్సిందే. అక్కయ్య గారికి నేనంటే చాలా ఇష్టం. పండగలు ఎన్నో చేసేవాళ్ళము. అక్కయ్య అనేవారు, ఈవిడకు కమలకూ ఇంత కాఫీ ఇస్తే చాలు ఎంతో పని చేస్తారు అనేవారు. బాలానందానికి ఎవరు వచ్చినా మా పద్మావతిగారు అని చెప్పేవారు. అక్కయ్యగారికి జ్వరం వచ్చినా చక్కగా Dress చేసుకుని కూర్చునేవారు, నేను వెళ్ళగానే ఆ అలమారులోని నెక్లెస్సు తీయండి వేసుకుంటాను అనేవారు. ఆమె వస్తువులు ఏమేమి వున్నాయో అన్నీ నన్ను చూడమనేవారు. ఎప్పుడన్నా కోపము వచ్చి కేక వేసినా, తరువాత ఆమె ఏడ్చేసేవారు. ఎక్కడ మేము నొచ్చుకుంటామో అని బాధపడేవారు. ఎప్పుడైనా నేను ఊరు వెళ్ళాలంటే అక్కయ్యగారు మీరు వేగంగా వచ్చేయండి అని అనేవారు. అక్కయ్యగారిది చాలా సున్నితమైన మనసు. ఇంక బాలానందంలో ఏ Function జరిగినా నేను శ్రీమతి జె. రాజ్యలక్ష్మిగారు బజారుకి వెళ్ళి పూసలు Makeup సామాన్లు, అన్నీ కొనుక్కుని వచ్చేవాళ్ళము. ఎంతో ఓపికగా కూర్చుని ఈ పూస గుచ్చండి ఈ దండ ఇలా కట్టండి అని చెపుతూనే వుండేవారు.

రోజు సాయంత్రం పూట బైట అరుగుమీద కూర్చుని Members అందరితో ఎంతో సరదాగా కబుర్లు చెప్పేవారు. నేను పిల్లలకు Makeup చేసేదాన్ని. అక్కయ్యగారు కూడా నా చేత Makeup చేయించుకున్నారు బూరెల మూకుడు డ్రామాలో. పిల్లలను పిలుచుకుని సినిమా Shooting కు నేను అక్కయ్యగారు, అన్నయ్యగారు వెళ్ళేవాళ్ళము. అక్కయ్య గారంటే నాకు చాలా ఇష్టము. ఈ రోజుకీ నేను బాలానందానికి ఉదయం వెళ్ళితే నాకు మా ఇల్లు పిల్లలు ఏవీ గుర్తుకురావు. బాలానందమే మా ఇల్లు, అక్కడి వాళ్ళు నావాళ్ళు అని భావిస్తాను. ఇంక బాలానందంలో అందరూ నన్ను Teacher గారు అని పిలిచేవారు. అక్కయ్యగారు పద్మావతిగారూ అని పిలిచేవారు. అక్కయ్యగారితో నా అనుభూతులు ఎన్నో వున్నాయి. అక్కయ్యగారి దగ్గిర నేను ఎన్నో మంచి విషయాలు నేర్చుకున్నాను. అందరితో ప్రేమగా మాట్లాడాలని, అందరి చేత మంచి అని అనిపించు కోవాలని కోరుకునేదాన్ని.

అక్కయ్యగారు చనిపోయాక నాకు చాలా రోజులు అక్కయ్యగారు లేని వెలితి తెలిసేది. అయినా అక్కయ్యగారిని తలుచుకుంటూ అన్ని పనులు చూచుకునే దాన్ని. తల్లి కంటే మిన్ననైన అక్కయ్యగారి పరిచయం నా భాగ్యంగా భావించు కుంటూ వుంటాను.

అక్కయ్యగారికి నా నమస్సుమాంజలు అర్పించు చున్నాను.

**అచ్యుతుని రాజశ్రీ**

మా అమ్మమ్మ తాతగారు, మా అమ్మ నాన్నగార్ల తర్వాత నేను గౌరవించే అభిమానించే దంపతులు రేడియో అక్కయ్య అన్నయ్యలు ! నాకు తెల్సిన అక్కయ్యగారు వెండి తీగెల్లాంటి జుట్టుతో, తెల్లని ఖద్దరు చీరెలో ఉంటే, "అమ్మా! ఆవిడ అమ్మమ్మలా ఉన్నారు కదా? అక్కయ్య అంటావేంటి?" అని చిన్నగా గొణిగాను. "తప్పు, ఆవిడ అక్కయ్యే, ఆయన అన్నయ్య" అంటూ ఓ ఆజానుబాహు వ్యక్తిని పరిచయం చేశారు మా నాన్నగారు. "ఏమ్మా! నీవెందుకు పాడలేదు?" అని వీపుమీద చరుపు చరిచారు. "పోన్లేండి పాపం చిన్నపిల్ల!" అని దగ్గరకు తీసుకున్నారావిడ. అనాడే నిశ్చయించుకున్నా రేడియోలో ప్రోగ్రాంలివ్వాలని. అలా పిల్లల ప్రోగ్రాంలకి లెటర్స్ రాసేదాన్ని. మా నాన్నగారు తనతోపాటు హైదరాబాద్ తీసుకు వచ్చినప్పుడల్లా తప్పకుండా రేడియోస్టేషన్‌కి తీసికెళ్ళేవారు. ఆనాటి స్టేషన్ బిల్డింగ్ ఎంతో మారింది. అందులో అడుగు పెట్టడమే గొప్పగా ఫీలయ్యేదాన్ని. నేను, మా తమ్ముళ్ళు అన్నయ్యగారి వలన రేడియోలో ప్రతి విభాగం చూసి, వాటి ప్రోగ్రాం నిర్వాహకులు, ఎనౌన్సర్స్‌ని చూసి గొప్పగా, మా నాన్నగారు ఉద్యోగం చేసే ఊళ్ళల్లో టముకు కొట్టేవాళ్లం. శని, ఆదివారాలు, రేడియో

ప్రోగ్రాం కోసం చెవులు రిక్కించి రేడియో రచనలు పంపటం, ఆ పై స్త్రీల ప్రోగ్రాంలలో పాల్గొన్నాను. అక్కయ్య యువవాణి, నాకు స్ఫూర్తిదాత, మార్గదర్శి. "నీవు చక్కగా టీచర్‌వి అయి నల్గురికీ చదువు చెప్పు. పిల్లల్తో ప్రోగ్రాంలిప్పించు" అన్నారు అక్కయ్య. అంటే బి.ఇడి. "ఆంధ్ర మహిళా సభ"లో చేస్తూ యువవాణిలో పాల్గొనేదాన్ని. ప్రస్తుతం అధ్యాపకురాలిగా స్కూలు పిల్లల్ని, కాలనీ పిల్లల్ని పోగేసి రేడియో పిల్లల ప్రోగ్రాంలో పాల్గొనేలా తర్ఫీదు ఇస్తున్నా. మహిళా మండలి ప్రోగ్రాంకి స్క్రిప్టురాసి స్త్రీలని ప్రోత్సహిస్తున్నా. ఇంకా టి.వి. ఛానెల్స్‌లో స్త్రీలు పాల్గొనేలా ప్రేరణ సహాయం అందిస్తున్నా. దానికి కారణం అక్కయ్య వేసిన బీజం, ఆమె ఇచ్చిన ప్రేరణయే. మేము సైదాబాద్ కాలనీలో ఉన్నప్పుడు "శాంతినికేతన్" స్కూలుకి ఆ దంపతులు వచ్చారు. అప్పటికప్పుడు నాచేత మేకపిల్ల వేషం గాత్రధారణ చేయించారు. అన్నయ్య తోడేలు ("చంపేస్తా నిన్ను చంపేస్తా మేకపిల్ల") గా నేను మేకపిల్లగా, గాత్రాభినయం చేయటం, అక్కయ్య ఇచ్చిన స్పీచ్‌తో సైదాబాద్ కాలనీ అంతా నేను బాగా పాపులర్ అయిపోయాను. ఇక, కనీసం నెలకోసారన్నా వెళ్లి ఆ దంపతుల్ని చూడందే నాకు తోచేది కాదు. సైదాబాద్ కాలనీలో కొంతమంది పిల్లల్తో నేను ఒక చిన్న నాటకం రాసి, డైరెక్టు చేసి ఆంధ్ర బాలానంద సంఘంలో ప్రదర్శించి ప్రైజు పొందటం నా జీవితంలో ఇంకో మరపురాని మధురస్మృతి !

నేను (బాలానంద సంఘంలో) డైరెక్టుగా అక్కయ్యగారి బెడ్రూంలోకి వెళ్లిపోయేదాన్ని. "రా తల్లీ ! నా ప్రక్కలో కూచో" అని అక్కయ్య మంచం పై పడుకునే నన్ను పలకరిస్తే నేను, ఆమె మంచంపై హాలులో దగ్గరగా కూచుని కబుర్లు చెప్పేదాన్ని. తాను పళ్లు తింటూ "ఇంద తీసికో, తిను" అని బలవంతంగా తిన్పించిన ఆ అమృతమూర్తిని ఎలా మరువ గలను? ఒకసారి, అక్కయ్య అన్నయ్య బొమ్మల్ని పలకపై చెక్కి ఇస్తే వారెంత సంతోషించారో మాటల్లో వర్ణించలేను. నేను దేశనాయకుల చిత్రాలన్నీ ఒక కర్టెన్‌పై కుట్టాను. అందులో రేడియో అన్నయ్య, అక్కయ్య చిత్రాల్ని కూడా కుట్టాను. రెండు మూడు చోట్ల ఎగ్జిబిషన్స్‌లో నాకు ప్రైజులు కూడా వచ్చాయి. అలా భద్రంగా ఆ కర్టెన్‌ని దాచుకున్నాను. వారు ఇంకా బాలానంద సంఘ మెంబర్స్‌తో నేను, మా అమ్మ దిగిన గ్రూపు ఫొటో ఇప్పటికీ నా ఆల్బంలో ఉంది. నాకు ఆకాశవాణిలో ఆర్టిస్టుగా, ఉద్యోగినిగా కావాలని మహాకోరిక ఉండేది. అలా కాలేక పోయినా ఒక ఫ్రీలాన్సర్‌గా, టీచరుగా, ఒక మహిళా మండలి మెంబర్‌గా నేను ఆకాశవాణి ప్రోగ్రాంలో పాల్గొంటున్నానంటే దానికి ప్రేరణ అక్కయ్యగారే ! వారిలాగా మహిళా మండలి బాలానందం సంఘం నడపాలనే నా కోరిక ఒక విధంగా తీరినట్లే. పంక్చువాల్టీ, కరెక్టు టైంకి మనం వెళ్లాలి అనే వారు అక్కయ్య. ఇప్పటికీ నేను ఠంచన్‌గా ఆ టైంకి ఉంటాను. "చిన్న కవితలు, కథలు రాయాలంటే బాగా పుస్తకాలు చదవాలి" అనేవారు ఆమె. అదే శిరోధార్యంగా భావించి ఈ రోజుకీ నేను లైబ్రరీకి వెళ్తా. హిందీ, ఆంగ్ల, తెలుగు పుస్తకాలు చదువుతా. అక్కయ్య అన్నయ్య భౌతికంగా నాకు దూరమైనా నా మదిలో అలా ఉండి నాకు ప్రేరణనిస్తున్నారు.

**సి. జయశ్రీ సారధి**

అక్కయ్యగారితో నా పరిచయం–1960వ సంవత్సరంలో మొదలైంది. 1958వ సంవత్సరంలో–నా వివాహం, శ్రీ సి.పి. సారధిగారితో జరిగింది. నా భర్తకు, అక్కయ్య, అన్నయ్యలతో పరిచయం, అంతకన్నా చాల ముందుగానే నన్ను పరిచయం చేయగానే, వారిద్దరు చిరునవ్వుతో, ఆప్యాయతతో పలకరించారు. "నువ్వు బాలానందానికి వస్తూ ఉండాలమ్మా!" అని మరీ మరీ చెప్పారు.

నాకు ఆకాశవాణిలో–మాట్లాడేందుకు మొదటి అవకాశం యిచ్చినవారు అక్కయ్యే ! స్త్రీల అంశాలకు సంబంధించిన ప్రసంగాలు యెన్నో చేసాను. నా ప్రసంగాలను, అన్నయ్య, అక్కయ్య యిద్దరూ మెచ్చుకునేవారు. అన్నయ్యగారు, యెందుకు–నా ప్రసంగాలు బాగున్నాయో చెప్పేవారు, నీ ప్రసంగాల్లో యెక్కువ Matter ఉంటుంది. విశ్లేషణ ఉంటుంది అంటూ నా ప్రసంగాలు తప్పనిసరిగా వినేవారు. ఆ రోజుల్లో యీ దూరదర్శన్, లెక్కలేని Channels లేవుగా! అందరూ ఆకాశవాణికే ప్రాధాన్యత యిచ్చేవారు, నేను బాలానందంలో చాలా సంవత్సరాలు కార్యనిర్వాహకవర్గంలో కూడ ఉండి వీలైనంత పని చేసాను. దానిని సేవ అనలేను. మా రెండవ కుమారుడు మురళీమోహన్, చిన్నప్పట్నుంచీ బాగా పాడేవాడు. వాడిని ప్రోత్సహించడాన్కి బాలానందం నిర్వహించే పాటల పోటీకి తీసుకెళ్లేదాన్ని. మా యిల్లు బాలానందానికి చాల దగ్గర్లో ఉండేది. నాది అక్కయ్యగారి ఊరు ఒకటే! విజయనగరం, అక్కయ్యగారు వేణును అంటూండేవారు మా తర్వాత, మీరే, యీ బాధ్యతలు పంచుకోవాలి" అని.

నా కళ్లముందూ, యిప్పటికీ మెదిలే సంఘటన వ్రాస్తే నాకు తృప్తి. ఆ సంవత్సరం గుర్తు లేదు. శ్రీమతి అధికార్ల సత్యవతి (విజయనగర వాసి) తన భజన బృందంతో వచ్చి, బాలానందం హాలులో, తమ గానామృతాన్ని వినిపించారు.

ఆమె కంఠంలోని మాధుర్యం, భక్తిభావం, ఆనాడు అందరినీ అలరించింది. భక్తిపారవశ్యంతో అందరూ తన్మయులైనారు. అక్కయ్యగారు, ముందు సీటులో కూర్చుని తమ కళ్ల వెంబడి వచ్చే నీటిని, తుడుచుకుంటూ వచ్చే ఏడుపును, ఆపుకుంటున్నారు తన చీర కొంగుతో. సత్యవతిగారి కంఠం ఆమె పాటలు, పద్యాలు ఆలపించిన విధానం, అత్యంతమైన భక్తి, ఆర్ద్రత, స్పందన ఉండే ప్రతి మనిషినీ ఏడిపిస్తుంది.

నేను, మా వారు, యింకా న్యాయవాద వృత్తితో జీవిస్తున్నాం. సేవాభావంతో, మానవతాదృక్పథంతో మా విధులను నిర్వహిస్తున్నాం. అక్కయ్య అన్నయ్యల ద్వారా స్ఫూర్తి పొందాం. వారిరువురు మరువలేని, మరుపురాని మానవతా మూర్తులు. బాలానందం, యిప్పటికీ ఒక ఉత్తమ సంస్థగా వర్ధిల్లుతుందంటే దానికి, అక్కయ్యగారు బాలానందం కార్యకర్తలకు సతతమూ అందించే ఆశీస్సులే !

## వింజమూరి లక్ష్మి

రేడియో అక్కయ్య శ్రీమతి న్యాయపతి కామేశ్వరి రేడియో అన్నయ్య శ్రీ న్యాయపతి రాఘవరావుగార్లు "అక్కయ్య అన్నయ్య" లుగా తెలుగు మాట్లాడే ప్రతీ ఆంధ్రునికి అనుంగు సోదర సోదరీమణులు.

ఆనాడు నన్ను బాలానందం కార్యక్రమాలలో అనేక పాటలు పాడించారు. సుందరేశ్వర స్ట్రీట్‌లో ఉన్నప్పుడు అనేక ప్రత్యేక కార్యక్రమాలు జరిగేవి. గురజాడ అప్పారావుగారి పుత్తడి బొమ్మ పూర్ణమ్మ, ఇంకా గాంధీ, నెహ్రూగార్ల జయంతుత్సవాలలో నాకు ప్రత్యేకంగా లలిత సంగీతం ప్రోగ్రాములు ఏర్పాటు చేసేవారు. అన్నయ్యగారి మేనకోడలు కమలకు అక్కయ్యగారి తమ్ముడు సూరిబాబుతో పెళ్లి జరిపించి V.P. హాలులో రిసెప్షన్‌కు లలితగేయాలు ఆకాశవాణి బృందంతో పాడే అవకాశం ఇచ్చారు. ఆరోజు యావదాంధ్రకు బాలలకు వీరిద్దరే అక్కయ్య–అన్నయ్య. ఆనాడు ఎందరో చిత్రసీమ, సంఘంలో పెద్దలు, మంత్రులు వచ్చారు. కార్యక్రమం మధ్యన అన్నయ్యగారు నన్ను పిలిచి నాగయ్యగారికి పరిచయం చేశారు. ఆయన నాకు "నా ఇల్లు" సినిమాలో రెండు పాటలు పాడటానికి అవకాశం ఇచ్చారు. అప్పటినుంచే లలితగేయాలు పాడే అవకాశాలు ఎక్కువ వచ్చాయి.

అక్కయ్య అన్నయ్యల ద్వారా నాటి ఆకాశవాణిలో నిలయ విద్వాంసురాలిని అవటమేకాక ప్రోగ్రామ్ ఎగ్జిక్యూటివ్‌గా రిటైరు అయి అనేక కార్యక్రమాలు. కచేరీలు ఈనాటికి పాడు తున్నాను. తిరుపతి దేవస్థానములో కూడా పాడే అవకాశం లభించింది. ఎందరో ఆహ్వానితుల ముందు ఈ రోజుకీ కర్నాటక లలిత సంగీత కచేరీలు చేస్తున్నానంటే అదంతా అక్కయ్యగారు అన్నయ్యగార్ల "నేర్పు, ఓర్పు" వారి తర్ఫీదువలననే సాధ్యమైంది. నాటినుండి నేటివరకు ఆంధ్ర బాలానందం ఇంతింతై వటుడింతై కల్పవృక్షం కామధేనువుల మాదిరి బాలలకు వరాలు అందిస్తోంది.

మౌనంగా ఎదగడం, ఎదిగిన కొద్దీ ఒదగడం, 50 సంవత్సరాల క్రితమే అక్కయ్య అన్నయ్యల దగ్గర మేం నేర్చుకున్న పాఠం.

## Baru Babu Rao

I first heard the voice of Radio Akkayya fifty three years ago on All India Radio, Madras as was known in those days In Balananadam program. Her sweet and what I call divine voice inspired thousands of telugu children towards greater heights in life through her children's dramas, songs, skits authored by her. Her voice was enthralling and soothing. Modern parents and even pediatric psychologists have lessons to learn as to how to deal with tender hearts and direct them to achieving their dreams in life. I was fortunate to meet her on November I, 1956, Andhra Pradesh Formation Day at Balavinodam program of Hyderabad station of All India Radio. Consequently I joined Andhra Balananda Sangham the same day.

The part of life I spent in Andhra Balananda Sangham was detrimental in driving me to establish several student and youth activities later and to what I am today as Honorary Secretary and Director of AWARE, an international and biggest Non Government Organization in Asia.

Other organizations I started thanks to the inspiration provided by Radio Akkayya, are Telugu Bhasha Sangham, an organization to train youth in social service, YMCA Vaktrutwa Kala Samithi, an organization to train youth in communication skills in telugu., In addition , I was also convener of Hyderabad Gandhi Peace Foundation, and was actively involved in other social organisations.

I can proudly say that Akkayya and Annayya played a major role in my life inspired me through our my life.

## జనమంచి జాహ్నవి

ఆంధ్ర మహిళా సభ - ఆంధ్ర బాలానందం ఈ రెండూ అపురూపమైన సంస్థలు. మహిళాసభ వాళ్ళకి బాలానందం - బాలానందం వాళ్ళకి ఆంధ్ర మహిళా సభతో అత్యంత అన్యోన్య సంబంధం. నాకు మహిళా సభతో సంబంధం వున్నా, రేడియో అక్కయ్యగారు, అన్నయ్యగార్లతో కూడ పరిచయం, అనుబంధం వుంది. ముఖ్యంగా నేను 1968 నుండి 1972 వరకూ హైదరాబాదులో వుండడం నాకు సాక్షరతా భవనంతో సంబంధం కలిగి ఉండడం కారణంగా తరచు అక్కయ్యగారిని అన్నయ్యగారిని కలుసుకోవడం జరిగేది. అప్పుడు మా బాబు రవిప్రకాష్‌కి 3 ఏళ్ళు. వాడికి సరదాగా వుంటుందని తరచూ బాలానందంకి తీసుకువెడుతూ వుండేదాన్ని. నాకు బాలానందం కార్యక్రమాలు చూడడం వల్ల ఎంతో అనుభవాన్ని, ప్రేరణ కలిగించింది. 'బాలానందం' అంటే అతిశయోక్తి గాదు.

ముఖ్యంగా అన్నయ్య అక్కయ్యగార్లు పిల్లల విషయంలో తీసుకునే శ్రద్ధ నన్ను ఎంతగానో ఆకర్షించి, నా ఉద్యోగంలో నేను చేసే కార్యక్రమాలకు పునాది వేశాయి. అందరిని ఎంతో ఆప్యాయంగా, ఆదరణగా పలకరించే అక్కయ్యగారి గొంతు యిప్పటికీ నా చెవులలో రింగుమంటూ వుంటుంది. ఆ నిండైన విగ్రహం, పెద్ద బొట్టు ఆమె హుందాతనం మా తరంవారికి ఎంతో ఆదర్శం.

ఆఖరిగా ఒక్క విషయం. 1972లో ఆఖరిసారి భోగి పళ్ళు మా బాబుకు బాలానందంలో, అక్కడి పిల్లలతో కలిసి ముగ్గురమ్మలు, కలిసి పోశారు. వారు ఎవరనుకుంటున్నారు, కామేశ్వరమ్మగారు, పాపాయమ్మగారు, సుగుణమ్మగారు. వారి దీవెనలే నేడు మా బాబు వున్నతికి కారణం. అటువంటి అమృత హృదయంగల మాతృమూర్తులను స్మరించుకోవడం నా అదృష్టం. రేడియో అక్కయ్య శతజయంతి వుత్సవాలు జయప్రదం కావాలని ఆ పరమేశ్వరుని ప్రార్థించుదాము.

## నెమిలి కమల

నన్ను బాలానందంకు పరిచయము చేసినది దువ్వూరి రాధ. మేము ఇద్దరము మద్రాసు ఇప్పటి Chennai లో Kesari High School చదివిన Classmates. అప్పుడు అన్నయ్య గారు, అక్కయ్యగారు నన్ను బాలానందం ప్రోగ్రాముకు రమ్మని ప్రోత్సాహించి నాకు ఒక అణా (5 పైసలు) ఇచ్చి Train లో వెళ్ళమని చెప్పారు. అది మరువలేనిది. నేను మా ఇంటికి వచ్చి మా అమ్మమ్మను అడిగి ప్రోగ్రామ్‌కు వెళ్ళుతానని చెప్పాను. అమ్మమ్మ ఒప్పుకోలేదు. అప్పుడు మా ఇంటికి అక్కయ్యగారు వచ్చి మా అమ్మమ్మను సమాధానపరిచి ఒప్పించారు. మాది చాల చాంధస కుటుంబము. అక్కయ్యగారు అమ్మమ్మను ఒప్పించి నాకు అవకాశము ఇప్పించారు.

నేను శనివారం ప్రోగ్రాముకి వెళ్ళేదాన్ని. నన్ను అక్కయ్యగారు అన్నయ్యగారు ప్రోత్సహించి నాకు నాటకాలలో పరిచయము చేసినారు. అది ప్రధమము. తిరిగి నన్ను ఆదివారం ఆటవిడుపుకు ప్రోత్సహించినారు. Group సంగీతంలోను నాటకాలలోను నాకు చాలా అవకాశాలు ఇప్పించినారు. నన్ను తీర్చిదిద్దినవారు. శ్రీ అన్నయ్యగారు అక్కయ్యగారు. నాటకాలలో పాల్గొనేదాన్ని. సంగీతం ప్రోగ్రాంలలో కూడ నాకు చాల అవకాశం ఇప్పించినారు. నేను పాల్గొన్న నాటకాలకు ప్రశంశా ఉత్తరాలు వచ్చేవి. నేను, చి॥కుంద పాల్గొన్న ఒక నాటకంకు Shield వచ్చింది. ఆ నాటకంలో నటించినందుకు ఒక వెండి కప్పు బహుమతి వచ్చింది. ఇప్పటికి అది నా దగ్గర వున్నది. అది నా జీవితంలో మరువలేనిది. మమ్మల్ని సినిమాలకు రేడియో స్టేజి నాటకాలకు ఎంతో ప్రోత్సాహించినారు. మమ్మల్ని తల్లిదండ్రుల్లాగా ఆదరించి మమ్మల్ని తీర్చిదిద్దినారు.

అక్కయ్యగారు మా వివాహానికి వచ్చి ఇచ్చిన బహుమతి ఇప్పటికీ దాచుకున్నాను. నా జీవితంలో మరువలేనిది. నా బాలానందం ప్రోగ్రాంలు. నన్ను ఇంతగా ఆదరించి ప్రోత్సహించి అన్నింటా నాకు అవకాశం కలిపించినందుకు నేను సదా కృతజ్ఞత చెప్పుకుంటున్నాను. ఈ అనుభవాలు నా జీవితంలో మరువలేనివి. నేను బతికున్నంత కాలమువారి ఆశీస్సులు కోరుకుంటున్నాను.

అక్కయ్యగారు మమ్మల్ని ఆదరించి మమ్మల్ని ప్రతి ప్రోగ్రాంలో అవకాశం ఇప్పించి మమ్మల్ని ప్రోత్సహించి బహుమతులు గెలుచుకున్నట్లు మమ్మల్ని తీర్చిదిద్దినారు. నా జీవితంలో మరువలేనిది.

నన్ను నా తల్లిదండ్రులు, నా చిన్నతనంలో అక్కయ్యగారు నన్ను ప్రోత్సహించారు. నేను బతికున్నంత కాలము నన్ను తీర్చిదిద్దిన అక్కయ్యగారికి సదా కృతజ్ఞతలతో నమస్సులు అర్పించుచున్నాను.

నన్ను వారిద్దరు పైనుంచి దీవించవలెనని కోరుకుంటున్నాను.

## శ్రీమతి అచ్యుతుని లక్ష్మీ కనకవల్లి

1947 నుంచి మద్రాస్ ఆకాశవాణినించి ప్రసారమయ్యే పిల్లల కార్యక్రమాలు వినేదాన్ని. అంతబాగా తెనాలికి విన్పించేవి కావు. మొద్దబ్బాయి, చిలకమ్మ పెళ్లి పాట నాకెంతో ఇష్టం. ఆంధ్రప్రదేశ్ ఏర్పడినాక రేడియో అన్నయ్య, అక్కయ్య హైద్రాబాద్





రేడియోలో మహిళా సమాజం, రంగవల్లి, బాలానందం నిర్వహించేవారు. మావారు శ్రీవీరరాఘవస్వామి తాశీల్దారుగా తెలంగాణా పల్లెల్లో పని చేసేవారు. కరెంటులేని ఆ పల్లెల్లో మేము బ్యాటరీ రేడియో కొనుక్కుని (40 ఏళ్ళ క్రితం నాటి మాట) ప్రతి ప్రోగ్రాం విని ఉత్తరాలు రాస్తుండేదాన్ని. 1961లో మేము నాగార్జునసాగర్‌లో ఉన్నాం. అప్పుడు రేడియో అన్నయ్యగారు "మేము సభ్యులతో సాగర్ వద్దామనుకుంటున్నాం. మాకు తగిన ఏర్పాటు చేయగలరా?" అని మా వారికి ఉత్తరం వ్రాశారు. హైస్కూల్లో ఉండటానికి, భోజనానికి తగిన ఏర్పాటు చేస్తామని మావారు లేఖ రాశారు. అలా ఆదిదంపతులైన వారిద్దరూ మా ఇంటికి వచ్చారు. నాగార్జునసాగర్‌లో అదే మా తొలిముఖ పరిచయం. వాళ్లు వచ్చిన తర్వాత నేను వంటింట్లో వంట పని చేస్తుంటే, అక్కయ్య శ్రీమతి న్యాయపతి కామేశ్వరిగారు ఎంచక్కా ఒక పీట వాల్చుకుని కూచుని కబుర్లు చెప్పారు. అది నాకు అందమైన మరపురాని సంఘటన. అంత పెద్ద వ్యక్తి కనీసం కుర్చీలో కూడా కూచోకుండా నాతో కన్న తల్లిలా కబుర్లాడటం మధురస్మృతి సుమా!

భోజనాలు కూడా చక్కగా మాతోపాటు పీటలపై కూర్చునే తిన్నారు. అన్నయ్యగారు నవ్వుతూ ఆడుతూపాడుతూ కబుర్లు చెప్పారు. మర్నాడు హైస్కూల్లో పిల్లల్తో ప్రోగ్రాం జరిపారు. పాలగుమ్మి విశ్వనాథంగారు, చెల్లాయ్‌గారు మొదలైన వారంతా వచ్చారు. మావారు స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్‌గా హైద్రాబాద్‌కి రావటం, నేను ఆంధ్ర బాలానందం సంఘంలో మెంబర్ని అయి ప్రతి ఫంక్షన్స్‌లో, పోటీల్లో పాల్గొనేదాన్ని. ముగ్గుల పోటీలో పాల్గొన్నా, ఇంకా సంక్రాంతి భోగిపేరంటం, అప్పుడప్పుడు మీటింగ్స్‌కి వెళ్లటం, శ్రీమతి పద్మావతిగారు, కమలగార్లు, సూరిబాబుగారి పరిచయం ఇవన్నీ మేము వృద్ధ దంపతులం అయినా ఇప్పటికీ గుర్తు చేసుకుంటాం. మా అబ్బాయి లిద్దరూ రేడియోలో పద్యాలు, శ్లోకాలు పాడారు. డెబ్బై దాటిన ఈ పండు వయస్సులో మా దంపతులం ఇంకా రేడియో వింటాం. మాతరం, మా పిల్లలతరంకి రేడియో దంపతులు తెల్సు. కానీ మా మనవలకి అలాంటి భాగ్యం లేనందుకు బాధపడ్తు ఉంటాం. ఒక అమృతమూర్తిగా దేవతా స్వరూపిణిగా అక్కయ్య గోచరించేవారు. "నా పేరు రాఘవరావు, మీ పేరు రాఘవస్వామి" అని అన్నయ్య మా వారితో ఛలోక్తి విసిరేవారు. ఆ దంపతుల్తో 1978 ప్రాంతంలో మేము తీయించుకున్న గ్రూప్ ఫొటో ఇప్పటికీ మా ఆల్బంలో ఉంది. మా మనవలకు చూపి సంతోషపడ్తుంటాను.

## జి. అనసూయాదేవి

"ఆంధ్ర బాలానంద సంఘం"వారు నన్ను గుర్తుంచుకుని రేడియో "అక్కయ్య"గారి శతజయంతి వుత్సవాల సందర్భంగా నా అనుభూతుల్ని, ఆనందాన్ని నెమరు వేసుకుంటూ వ్రాయ మనడమే నాకొక గొప్ప అవకాశం. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ టూకీగా వ్రాస్తున్నాను.

ఆ రోజుల్లో 'ఆంధ్ర బాలానంద సంఘం' అప్పటి మద్రాసు, యిప్పటి చెన్నైలో ఒక ప్రఖ్యాతి గాంచిన పెద్ద కుటుంబ సంస్థ అని చెప్పుకోవాలి. రేడియో 'అక్కయ్య' అన్నయ్యగారు అంటే తెలియని వారు లేరు. వారు చేసిన కృషి, ఆ సంస్థ యింతటి పేరు ప్రఖ్యాతులు గాంచిందంటే వారికి జోహారులు. మా నాన్నగారు పద్మశ్రీ సి. నరసింహంగారు మద్రాసు కార్పొరేషన్ కమీషనర్‌గా వుండేవారు. నేను మద్రాసు 'సేవాసదన్'లో చదివే దాన్ని. (1950లో) మా అన్నయ్య శ్రీ సి. నాగేంద్రప్రసాద్‌గారు బాలానంద సంఘంలో చాలా active గా వుండేవారు. రేడియో అక్కయ్య, అన్నయ్యగార్లను బాలానందం, ఆటవిడుపు కార్యక్రమాలకు నన్ను పరిచయం చేసింది వారే. శని, ఆదివారాల్లో మా యింటిల్లపాది అక్కయ్య, అన్నయ్యల మధుర కంఠాలను, వారి వాత్సల్యపూరిత మాటలను వినడానికి రేడియో చుట్టూ మూగి కూర్చునేవాళ్లం. వారి జోకులు మమ్మల్ని అలరించేవి. 'ఆటవిడుపు' కార్యక్రమాలలో పాడటానికి నేను ఒక ఆదివారం వెళ్లాను. సినిమాపాటలు పాడకూడదని తెలియక 'ఓ బావా నా బావా' అని మల్లీశ్వరి పాట మొదలుపెట్టాను. రేడియో అన్నయ్యగారు 'ఓ పిల్లా, నా పిల్లా ఆ పాటొద్దే' అని నవ్వించారు. అప్పటికప్పుడు నేను శ్రీ గణనాథసింధూర" పాట పాడితే అన్నయ్యగారు పియానో వాయించేరు. మా నాన్నగారు, మా అమ్మగారు, అన్నయ్యలు, అప్పచెల్లెళ్లూ అందరూ విన్నారు. ఇంటికి రాగానే మా నాన్నగారు పాడి వినిపించమన్నారు. అప్పటి వరకూ నేను పాడగలనూ అని నేననుకోలేదు. అవకాశం దొరికినప్పుడల్లా వెళ్లి ఆటవిడుపులో పాడేదాన్ని. శ్రోతలు మళ్లీ కొన్ని పాటలు నేను పాడినవి వినిపించమనడం అక్కయ్యగారు నన్ను రమ్మనడం జన్మలో మరచిపోలేను.

మా అన్నయ్య ప్రసాద్ శ్రీ కోకా రాఘవరావుగారిని పరిచయం చేసాక నాకు కొన్ని పాటలు వారు నేర్పించారు. పలు బాలానంద కార్యక్రమాలలో పాల్గొనే అవకాశం కలిగింది. మా అన్నయ్య శ్రీ సి.ఎన్.రావుగారు (Retd. Consevator of Forests) కూడా నాటకాలలో పాల్గొన్నారు. ఆంధ్రప్రదేశ్ అవతరణ, మా నాన్నగారు స్పెషల్ ఆఫీసర్‌గా కర్నూలు రావడం,

మళ్లీ హైద్రాబాద్ రాజధాని అవడం మేము హైద్రాబాద్ షిఫ్ట్ అయ్యాము.

నేను Vizag A' University లో B.Sc.,(Hons.) చేశాను. నా వివాహం 1963లో శ్రీ జి.జి. చౌదరిగారు Electrical Engineer తో జరిగింది. 1964లో ఇద్దరం U.S.A. వెళ్లాము. దాదాపు 18 సం॥లు అక్కడే వుండి (షికాగోలో) హైద్రాబాద్ వచ్చి సెటిల్ అయ్యాము. షికాగోలో 'University of Ilinius' లో Medical Technology (Chemistry) Lab Supervisorగా నేను. మావారు Vice-President Cousole, Tounsand అనే కంపెనీలో పనిచేశారు. ప్రస్తుతం నేను J. Hills Ladies Club President గా వున్నాను. Lions Club తో పాటు మేము పలు సేవా కార్యక్రమాలు, Cultural Programmes arrange చేస్తూ busy గానే వున్నాను.

శ్రీ జి.జి. చౌదరిగారు "Sri Solar Power Projects"కు President గా వున్నారు. మాకు ఒక్కడే కొడుకు. Singapore 'Alcatel' సంస్థలో పని చేస్తున్నారు. మా కోడలు సి.ఎన్.ప్రసాద్ గారి అమ్మాయే. ఒక్క మనవరాలు, మనవడు.

రేడియో అన్నయ్యగారి శతజయంతిలో పాల్గొనలేక పోయాను. రేడియో అక్కయ్యగారి శతజయంతి సందర్భంగా నాకు ఈ వ్యాసం రాసే అదృష్టం కలిగించినందుకు ఆంధ్ర బాలానంద సంఘంవారికి నా కృతజ్ఞతలు.

## డా॥ స్వర్ణబాల

అసలు 'బాలానందం' అన్నమాట చాలు మనని మన తీపి గురుతుల 'బాల' జీవితానికి తీసుకుపోవటానికి. అది ఏ వయస్సులోనైనా జరగటానికి వీలుంది - కుమారి అయినా సరే, అమ్మాయి అయినా సరే, అమ్మ అయినా సరే, అత్త అయినా సరే, పెద్దమ్మ అయినా సరే, అమ్మమ్మ అయినా సరే, బామ్మ అయినా సరే...ఏ వయసైనా "A direct ticket to childhood memories" అంటే అతిశయోక్తి కాదు.

నాకు "బాలానందం" అంటే అన్నయ్య అక్కయ్యగార్లు నడిపిన నారాయణగూడలోని సంస్థ గురించీ వినటమే తప్ప వాళ్ళతో కలిసి ఉండే భాగ్యం కలగలేదు చాన్నాళ్ళు. అక్కడ ఉందని తెలుసు, వెళ్ళాలని ఉండేది మా అమ్మ అంటూ ఉండేది. "పంపాలని ఉందమ్మా, చిక్కడపల్లిలో ఉంటే కుదిరేది" మేము చార్మినార్, మలక్‌పేటలో ఉన్నప్పుడు.

అయితే నేను కొంచెం పెద్దయ్యాక, బస్సులు ఎక్కటం, తమ్ముళ్ళని, చెల్లెలిని తీసుకుని ఒంటరిగా వెళ్ళటం తెలిసాక- ప్రతి ఆదివారం "బాలానందం" రేడియో ప్రోగ్రామ్‌కి తీసుకెళ్ళే దాన్ని అక్కడ అక్కయ్యగారు "మహిళా కార్యక్రమాల్లోకి" వెళ్ళిపోయి శారదా శ్రీనివాసన్‌గారు, అన్నయ్యగారు కలిసి నడిపే 'బాలానందం'లో పాల్గొనేవాళ్ళం. మా అమ్మ అక్కయ్యగారి రేడియో కార్యక్రమాలద్వారా విని ఎంతో ప్రభావితమయ్యేది. ఎన్నో కథలూ, పాటలూ చెప్పేది మాకు. తనే సొంతంగా రాసి, సంగీతం నేర్పేది. వాళ్ళని తీసుకెళ్ళగానే ఆవిడ ఎప్పుడూ "నువ్వు ఏదో ఒకటి కొత్తది తెస్తావ్, ఏదీ ఇలా తీసుకురా" అని ముగ్గురికీ కూడ అవకాశం ఇస్తూ ఉండేవారు. ఇదండీ నాకు చిన్నప్పుడు 'బాలానందం'తో సూటిగా కాకపోయినా పెనవేసుకున్న బంధం.

అయితే పేరిం దేవమ్మగారు మా అమ్మ అప్పలకి చెప్పి డా॥ రాంబాబుతో పెళ్ళి జరగటానికి దోహదం చేసారు. కాబట్టి చాలా Indirect గా నేను బాలానందంతో ముడిపడ్డాను - "రాంబాబు భార్య స్వర్ణగా" పరిచయం అయ్యానక్కడ. కొన్నేళ్ళు తరువాత నా పిల్లలను పంపాలని ఉండేది. కానీ... మళ్ళీ మామూలే. ఉద్యోగం దూరం. ఇల్లు మరో మూల. స్ఫూర్తి మాత్రం ఎక్కడికి పోతుంది !! వాళ్ళని "జవహర్ బాల్‌భవన్"లో చేర్చి ఎండాకాలం దింపి, సాయంత్రం తెచ్చుకునేదాన్ని. అయితే నారాయణగూడలోని సంస్థలో జరిగే "భోగిపళ్ళు" కార్యక్రమానికి ఎప్పుడూ తీసుకెళ్ళే వాళ్ళం మేమంతా ఎన్నో functions కి అత్తయ్యగారు తప్పకుండా తీసుకెళ్ళేవారు. క్రొత్త building కట్టాక మేము regular గా సభ్యులమయ్యాము.

ఒకరోజు అత్తయ్యగారు ఫోన్‌చేసి "బాలానందం"లో భరతనాట్యం పోటీలవుతున్నాయి. న్యాయనిర్ణేతగా వెడతావా" అన్నారు. అంత మంచి అవకాశం "బాలానందం"తో అనుబంధం పెంపొందే విధంగా 'సరే' అన్నాను. రాంబాబు భార్యగానే కాకుండా నా యొక్క ప్రతిభతో నా ఉనికిని చూపే అవకాశం. నెమ్మదిగా ప్రతీ ఏడాదీ వెళ్ళటం మొదలయింది. ఇప్పటి Modern అక్కయ్య కార్యదర్శి "కామేశ్వరి" (పాప) గారితో పరిచయం, అనుబంధం ఏర్పడి Executive Member గా రావటం జరిగిపోయింది. అన్నయ్యగారి శతజయంతి ఉత్సవాల్లో పాల్గొని ఎంతో ఆనందం పొందాం. పుస్తకాలు, కాసెట్స్ కొనుకున్నాం, చదివాం, విన్నాం. ఎంతో enjoy చేసాం. పరిచయం మరీ దగ్గరయింది. అయితే మా అత్తయ్యగారు, సీతామహాలక్ష్మిగారితో నాకు స్నేహసంబంధం కూడ ఉంది. అత్తగారే కాకుండా సాహిత్యం, కళలులాంటివి కూడ చర్చించు కుంటాం. కాబట్టి ఆవిడ నాకు బాలానందం విశేషాలు, విషయాలు వీరందరి అనుభూతులూ, అనుభవాలూ,

అక్కయ్యగారితో ఆవిడ పరిచయం వగైరా విశేషాలన్నీ కూలంకషంగా నేనెప్పుడూ బాలానందంతో లేనన్నదే అనిపించ కుండా చెబుతూ ఉంటారు. నేనూ ఒక భాగంగానే అనుకుంటూ ఉంటాను.

అన్నయ్యగారి దగ్గర కళాత్మకమైనటువంటి విషయాల గురించి, అక్కయ్యగారి దగ్గర event management గురించి నేర్చుకోని పాతతరం వ్యక్తులూ ఎవరూ ఉండరేమో!! అనిపిస్తుంది. అక్కడికి వచ్చినప్పుడల్లా. అక్కయ్య, అన్నయ్యగార్లు వారి స్ఫూర్తితో ఇంకా అక్కడ ఆ కార్యక్రమాలన్నీ సజావుగా జరిపిస్తున్న భావనే మెదలుతుంది మనస్సులో. ఆ వ్యక్తిత్వ వికాసం ఇంకా చెక్కుచెదరక కొనసాగుతూనే ఉంది ఆ ప్రదేశంలో అని అనిపిస్తూ ఉంటుంది నాకు.

### డా॥ తల్లాప్రగడ రాంబాబు

పిల్లలకి వినోద విజ్ఞాన కార్యక్రమాలు వేదికలు, అతి తక్కువ ఉన్న రోజుల్లో రేడియో అన్నయ్య అక్కయ్యగార్లు చేసిన సేవ ఆరోజుల్లోనేకాక ఈనాటి వరకు మరెవ్వరూ చేయ లేదనడంలో అతిశయోక్తి లేదు. వారు నాడు నాటి పెంచిన మొక్కలు ఈనాడు వృక్షాలైన మన దేశంలోనే కాక ప్రపంచ మంతా విస్తరించి, ఎంతో అభివృద్ధి సాధించి అనేక రంగాలలో విశిష్టులు, విజ్ఞులుగా ఆరితేరి ఉన్నారు. వీరెవరిని అడిగినా వారి విజయానికి కారణాలలో బాలానందం influence ముఖ్యంగా అన్నయ్య అక్కయ్యగార్ల ప్రభావం ఉందని చెప్పడం విశేషం.

బాలానందంలో చిన్నతనం నుంచే తప్పటడుగులు వేసిన అనేకుల్లో నేనూ ఒకడిని. నా వ్యక్తిత్వం develop అవడంలో బాలానందం చాలా effective role పోషించింది. మా తల్లి దండ్రులు ముఖ్యంగా మా అమ్మ శ్రీమతి సీతామహలక్ష్మిగారికి చాలా interest ఉండడం వలన మేము పిల్లలం అందరం బాలానంద కార్యక్రమాలలో తరచూ పాల్గొనేవాళ్ళం. బడి అవగానే ఇంక బాలానందమే. బాలానందంలో చేరి చదువులో కాని జీవితంలో కాని వెనకబడిన వాళ్ళెవరూ లేరు.

ఆ రోజుల్లో బాలానందంకి అనేక శాఖలుండేవి. మా ఇసామియా బజారుశాఖ బాగా active గా ఉండి అనేక ప్రైజులు సంపాదించేది. నేను నా తొలి ప్రదర్శన (ఆ నాటిక పేరు తొలిమలుపు) లోనే best actor గా డాక్టర్ అక్కినేని నాగేశ్వరరావుగారి rolling shield సంపాదించడం నాకు పెద్ద మలుపు.

ఇంక అన్నయ్య, అక్కయ్యల influence నా character personality development పై చాలా ఉంది. ఢిల్లీ (రెండు సార్లు) వరంగల్, కర్నూల్ వంటి నగరాలలో ప్రదర్శనలు ఇవ్వడానికి వెళ్ళాల్సినప్పుడు చాలా రోజులు వారితో గడపాల్సి వచ్చింది. నా తీపి గుర్తులు ఏమిటంటే వారు మాతో పిల్లల్లా కలసిపోవడం Nick Names పెట్టడం etc., నేను గ్రహించిన దేమిటంటే అన్నయ్యగారు సాహిత్య సాంస్కృతిక విషయాలలో ఖజానా అయితే అక్కయ్యగారు గొప్పవక్త, knowledge లో పెద్ద గని. అన్నయ్యగారికి humour spontaneity ఉంటే అక్కయ్యగారికి clarity of thoughts, strategy ఎక్కువ. అప్పటి ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డిగారి దగ్గరనుంచి జవహర్ బాల భవన్ నిర్మాణానికి spontanious గాహామీ పొందడం ఆవిడ చాకచక్యానికి గొప్ప ఉదాహరణ. Personal Relations, Human Relations లో ఆవిడ దిట్ట. రవీంద్రభారతి కార్యక్రమాలలో ఆవిడ speeches ఎంతో clearగా అనర్గళంగా ఉండేవి. Right person for right job ఆవిడకి తెలిసినట్లు మరెవ్వరికీ తెలియదు. "ఆనంద బజార్" organise చేయడం దీనికి గొప్ప example.

నా వ్యక్తిత్వ వికాసంలో వారిద్దరి influence చాలా ఉంది. ఒకప్పుడు ఉండే stage fear బాలానంద కార్యక్రమాల వలన పోవడమే కాదు. ఈ రోజు ఏ కారణం వలన అయినా stage పై మాట్లాడవలసివస్తే నాకొచ్చే compliments కి బాలానందం training ముఖ్యకారణం. ముఖ్యంగా moulding stages లో మంచి coaches ఉంటే ఎంత సత్ఫలితాలు వస్తాయో బాలానందం life great example. ఒక బాలానంద కార్యక్రమం తర్వాత ఆనాటి ముఖ్యఅతిథి స్వాతంత్ర్య సమర యోధులు శ్రీ తెన్నేటి విశ్వనాథంగారు నన్ను compliment చేయడం ఈనాటికీ best compliment గా భావిస్తూ ఉంటాను.

క్లుప్తంగా చివరి నాలుగు వాక్యాలు. మేము tours కి వెళ్ళినప్పుడు అక్కయ్యగారు సున్నితంగా, సునిశితంగా (మేమైనా తప్పులు చేస్తే కార్యక్రమాలలోకాని, బయటకాని) చెప్పడం చాలా గుర్తు. ఒక అమ్మాయికి plate లో spoon తో చప్పుడు చేయకుండా తినడం soft గా మాట్లాడం (etiquity) సున్నితంగా చెప్పడం నాకు ఇప్పటికీ నాకు గుర్తు. Time management, Punctuality Logistics లో ఆవిడ అందరికీ గొప్ప ఆదర్శం. అప్పటి రాష్ట్రపతి శ్రీ వి.వి. గిరిగారు ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధీగార్ల ఇంటికి వెళ్ళి ఆశీర్వచనాలు పొందడం ఎంత గొప్పో అన్నయ్య అక్కయ్య సాన్నిహిత్యం కూడా అంతే అదృష్టంగా భావిస్తుంటాను.

ఈ రోజుల్లో వారిద్దరిలోటూ మరింత ప్రస్ఫుటంగా కనిపిస్తూ ఉంది.

ఆ పుణ్యదంపతుల guidance లో పెరిగిన మేము పూర్వజన్మలో ఎంతో పుణ్యం చేసికొని ఉంటామని భావిస్తున్నాను. నన్ను తీర్చిదిద్దిన టీచర్లలో వారి కంటే గొప్పవారు ఎవరుంటారు?

## పి. ప్రకాశ్

ఆంధ్ర బాలానంద సంఘములో అక్కయ్య-అన్నయ్య గార్ల ఆధ్వర్యములో నేను దాదాపు 8 సంవత్సరములు సభ్యుడిగా ఉన్నాను. ఈ ఎనిమిది సంవత్సరముల అనుభవము వ్రాయాలంటే ఎన్ని కాగితములయినా సరిపోవు. నేను నేర్చుకున్నవి ఎన్నో ఉన్నాయి. ప్రత్యేకముగా వీరిద్దరూ ఇచ్చిన శిక్షణ వలన నాకు భయము అనేది లేకుండా అనేక కార్యక్రమములలో విజయవంతముగా పాల్గొంటిని.

బాలానందము కార్యక్రమములో నేను పాల్గొనకపోయినా, అక్కయ్యగారి మాటలు వినుటకు ఉదయం 7-30 గం॥ల నుండి 8-00 గం॥ల వరకూ రేడియో కార్యక్రమములు వింటూ ఉండేవాళ్ళం. అవి మాకు ఎంతో స్ఫూర్తినిస్తూ ఉండేవి.

అక్కయ్యగారు చూపించిన ప్రేమ, వాత్సల్యములు నేనెప్పుడూ మరచిపోలేను. మేము ఎప్పుడు బాలానందము వెళ్ళినను మాకు సరియైన మార్గదర్శకమిచ్చి, సహకరించి ప్రోత్సాహం ఇచ్చేవారు.

అక్కయ్యగారు మాకు ఇచ్చిన స్ఫూర్తి మాకు ఎంతో ప్రేరణ కలిగించినది. ఏ విషయముగురించి అడిగిననూ ఏ మాత్రము కోపగించుకొనకుండా సందేహములు తీర్చేడివారు. వారితో గడిపిన ఆ మధుర క్షణములను నేనెప్పుడూ మరచిపోలేను.

నేను ప్రస్తుతము ఆయిలు కంపెనీలో మార్కెటింగ్ ఆఫీసరుగా రిటైరు అయి భిలాయిలో స్థిరపడితిని. నా భార్య శ్రీమతి ఉషా కూడా లెక్చరరుగా చేసి రిటైరు అయినారు. అక్కయ్య అన్నయ్యగార్ల ప్రోత్సాహము, మార్గదర్శకములవలన నాకు జంకు అనేది లేకుండా పూర్తిగా ఉత్తర హిందు స్థానములో పెద్దపెద్ద అధికారులతో కలిసి అనేక కార్యములు సాధించి సంస్థానముల మెప్పుపొందితిని. రోటరీ క్లబ్బులో ఎనిమిది సంవత్సరములలో ప్రెసిడెంటు అయి అనేక కార్యక్రమములు విజయవంతముగా నెరవేర్చితిని.

ప్రత్యేకముగా నేను బాలానందము కార్యక్రమములో శ్రీ అశోక్‌తో చేసిన మ్యాజిక్ కార్యక్రమములు మంచి పేరు సంపాదించినవి. అనాడే ఇదే విధముగా శ్రీ మదన్‌గారితో వేసిన "లంకిణి-హనుమంతుడు" నాటకము ఎప్పటికీ మరచిపోలేను. "బూరెల మూకుడు" నాటకములో నేను "శెట్టి"గాను, శ్రీ ఐసోలగారు "శాస్త్రి"గాను, శ్రీ మదన్‌గారు భూత వైద్యుడుగాను వేసి నాటకము విజయవంతమయి, నేను చాలా మెప్పు పొందితిని.

నా జీవితాంతము అక్కయ్యగారినీ, అన్నయ్యగారినీ, వారు చూపించిన ఆదరప్రేమాభిమానములను ఎప్పటికీ మరచిపోలేను.

## ఎ. మృణాళిని

మద్రాసు ఆకాశవాణిలో రేడియో అక్కయ్య వాళ్ళు నిర్వహించిన బాలల కార్యక్రమాల తియ్యటి అనుభవాలు నెమరు వేసుకోవడం అంటే 65 యేళ్ళు వెనక్కిపోయి నేను ఓ చిన్నపిల్లగా మారిపోవడమన్నమాట! నాకప్పుడు వయస్సు పదేళ్ళు. మొదట్లో మా అన్నయ్యా, నేనూ కలిసి వెళ్ళేవాళ్ళం. అన్నయ్యకు బాలల కార్యక్రమాలలో పాల్గొనే వయస్సు దాటిపోయాక, నాతో బాటు మా తమ్ముడు వచ్చేవాడు.

ఆ రోజుల్లో అక్కయ్య, అన్నయ్య మా యిళ్ళకు వచ్చి రేడియో స్టేషనుకు తీసుకెళ్ళేవారు. అక్కయ్యావాళ్ళు van ఎప్పుడొస్తుందా అని ఎంతో ఆత్రుతతో ఎదురుచూసేవాళ్ళం. మాకందరికీ సభ్యత్వం కార్డులుండేవి. ఆదివారాలొస్తే యింటిల్లిపాదీ (ఇరుగూపొరుగూ కూడా) రేడియో చుట్టూ గుమిగూడేవారు.

అక్కయ్యది ఆప్యాయంగా చనువుతో పలకరించే విలక్షణమైన గొంతు. ఆ గొంతులో అందరిపట్ల ప్రేమ తొణికిసలాడుతుండేది. అందు మార్దవం అందరినీ మంత్రముగ్ధులను చేసేది.

రేడియోలో పుట్టినరోజు శుభాకాంక్షలందించేవారు. రేడియోలో మా పేర్లు వినడం ఓ అపురూపమైన అనుభవం. ఒళ్ళంతా చెవులు చేసుకుని మరీ ఎదురుచూసేవాళ్ళం. అక్కయ్య పిల్లల్ని ఎంతగానో ప్రోత్సహించేవారు. బెరుకు లేకుండా నలుగురితో కలిసి మాట్లాడటం, సాంఘిక కార్యక్రమాలలో ఉత్సాహంగా పాల్గొనడం, మాలో ఆత్మవిశ్వాసం పెంపొందేలా చేసింది. కాంటిన్‌లో పిల్లలందరం ఎంతో సరదాగా నేనంటే నేనని వడ్డించడానికి తహతహలాడేవాళ్ళం. అక్కయ్య సాహచర్యంలో నేర్చుకున్నవి మా వ్యక్తిత్వ వికాసానికి ఎంతో తోడ్పడింది.

అప్పట్లో వేసిన నాటకాలలో నాకు బాగా గుర్తున్నది. రెడ్ రైడింగ్ హుడ్. బాలల కార్యక్రమాలలో పాల్గొనడం వలన, ఆలిండియా రేడియోవారు నిర్వహించిన యితర నాటకాల్లో పాల్గొనే అవకాశం కూడా నాకు లభించింది.

అప్పుడు అక్కయ్యావాళ్ళు మాచేత పాడించిన పాటలే తర్వాత ప్రాచుర్యం పొంది క్యాసెట్లు రూపం సంతరించుకున్నాయి.

పెళ్ళయి హైద్రాబాదు వచ్చాక కూడ మాజీ మెంబర్ల ప్రోగ్రాం మూలంగా అక్కయ్య, అన్నయ్యలను కలుసుకునే భాగ్యం నాకు కల్గింది.

బాలల కార్యక్రమాలలో పాల్గొన్న ప్రతిఒక్కరి హృదయంలో మా అక్కయ్యపట్ల ప్రేమాభిమానాలు పెల్లుబుకుతాయి. బాలల కార్యక్రమాల నిర్వహణలో అక్కయ్య నిర్వహించిన పాత్ర ఆకాశవాణి చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందనడంలో అతిశయోక్తి లేదు.

## వల్లూరి (తురగా) శకుంతల
(అలనాటి చిట్టి మరదలు)

రేడియో అక్కయ్యగారి గురించి వ్రాసే అవకాశం వచ్చినందుకు చాలా సంతోషంగా వుంది. మా చిన్నప్పటి నుంచి అక్కయ్యగారు, అన్నయ్యగార్లతో మాకు చాలా సాంగత్యం, అనుబంధాలు వున్నాయి. చిన్నపిల్లల రేడియో ప్రోగ్రాంలకి నేను, మా అక్కయ్య సావిత్రి, మా తమ్ముడు రామం మద్రాసులో ప్రతి ఆదివారం, తరువాత శని, ఆదివారాలు కూడా తప్పకుండా మానకుండా వెళ్ళేవాళ్ళం. రేడియో ప్రోగ్రాంలకి ఎలాగ వెళ్ళే వాళ్ళమో, అలాగే ఆంధ్ర బాలానంద సంఘంకి కూడా రోజూ సాయంత్రం వెళ్ళేవాళ్ళం. మా పుట్టుక, చదువు అంతా Madras లోనే. స్కూలు అవగానే first ప్రోగ్రాం అక్కయ్యగారింటికి వెళ్ళేవాళ్ళం. అక్కడ అందరం ఒకే కుటుంబంలాగ ఎంతో సరదాగా గడిపేవాళ్ళం. నేను వెళ్తూంటేను, అక్కయ్యగారికి నా నవ్వు వినిపించేదట, వెంటనే అక్కడ వాళ్ళలో అదిగో నవ్వులరాణి శకుంతల వస్తోంది అని అనేవారు. నన్ను దగ్గరగా కూర్చో పెట్టుకుని, ఎప్పుడూ ఇలాగే నవ్వుతూ వుండు అని అనేవారు. అక్కయ్యగారు కొన్ని సార్లు కొంచెం serious గా కనిపించినా, పెద్ద బొట్టు పెట్టుకుని మాకు ఒక దేవతామూర్తిలాగ కనిపిస్తూ వుండేవారు. అన్నయ్యగారు ఎప్పుడూ చాలా అమాయకంగా నవ్వుతూ వుండేవారు. కాని, అక్కయ్యగారు మాత్రం ఏ విషయాన్నైనా క్షుణ్ణంగా ఆలోచించిగాని మాట్లాడేవారుకారు. చాలా క్రమశిక్షణ వున్న ఆవిడ. అక్కయ్యగారు, అన్నయ్యగారు మమ్మల్ని బెజవాడ, కాకినాడలకి ప్రోగ్రాంలకని తీసుకెళ్ళేరు. నిజంగా వాళ్ళతో ఆ ఊర్లు వెళ్ళటం, మాకెంతో ఆనందాన్ని, అనుభవాన్ని మిగిల్చాయి. మళ్ళీ అలాంటి అవకాశం రమ్మన్నా రాదు. అక్కయ్యగారు పిలిచేరనే మా అమ్మ, నాన్నగార్లు వెంటనే పంపించేరు. ఎక్కడికెళ్ళినా అక్కయ్యగారికి, అన్నయ్యగారికి అలాంటి గౌరవం, మర్యాదలు వుండేవి.

నేను చిట్టిమరదలు, పొట్టిబావలలో చిట్టిమరదలుగా గొల్లభామ-గొల్లవాడులో గొల్లభామ పాట పాడేను. ఇలాగ చాలా పిల్లల పాట రికార్డులలో పాడేను. మల్లేశ్వరి సినిమాకి చిన్నమల్లికి play-back పాడేను. ఇలాంటి అవకాశాలన్ని, నా talent ని గుర్తించి, ఇప్పించిన అక్కయ్యగారిని అన్నయ్యగార్లని ఎప్పటికి మరచి పోలేను. పుత్తడిబొమ్మ పూర్ణమ్మలో పూర్ణమ్మకి నా చేత పాడించేరు అన్నయ్యగారు. అప్పుడు నేను కొన్ని చరణాలు పాడ్తూంటే, అక్కయ్యగారు కళ్ళలో నీళ్ళు పెట్టుకుని, ఎంతో భావయుక్తంగా పాడేనని చాలా మెచ్చుకునేవారు. ఈ రోజున ఇంత గుర్తింపు నాకు రావటానికి కారకులు అక్కయ్యగారు, అన్నయ్యగారు. అక్కయ్యగారు ఎప్పుడూ నన్ను 'చిట్టిమరదలు' అనే పిలిచేవారు. చాలా సరదాగా, ఉత్సాహంగా గడిపేము అక్కయ్యగారితో. అక్కయ్యగారు మమ్మల్నందరిని తన సొంతపిల్లలకంటె ఎక్కువగా చూసుకునేవారు. అలాంటి మంచి వ్యక్తిని మళ్ళీ చూడబోము.

అక్కయ్యగారితో మాకున్న అనుబంధాన్ని గురించి ఆవిడతో గడిపిన ఆ మధురానుభూతుల్ని ఎంత వ్రాసినా చాలదు. అలాంటి అక్కయ్యతో మాకు ఏర్పడిన సాంగత్యం మాకు కలిగిన గొప్ప అవకాశం, అదృష్టం.

సుమారు 60 ఏళ్ళనాటి నుంచి వున్న అక్కయ్యగారితో మా అనుబంధాన్ని మేము ఎలాగ మరచిపోతాము! ఇప్పటికీ, నేను, బుచ్చిబాబు, సావిత్రి, కమల, శ్యామల, లలిత, రామకృష్ణ (మమ్ములు), కుందు, దువ్వూరి రాధ, కల్పకం, కృష్ణకుమారి, మృణాళిని, వింజమూరి లక్ష్మి, సరస్వతి, తాయారు, గిడుగు పాప, గిడుగు సావిత్రి, వారణాసి సుబ్రమణ్యం ఇలాగ మేమంతా కూడా ఈనాటికి తరచూ కలుసుకుంటూ అక్కయ్యగారు, అన్నయ్య గారి కబుర్లు చెప్పుకుంటూ చాలా సరదాగా గడుపుతాము. Madras నుంచి కూడా ఇక్కడికి హైదరాబాదుకి మా అక్కయ్య సావిత్రి, మా తమ్ముడు రామం కూడా బాలానందం function కి వస్తూ వుండటం, పాత members అందరం సరదాగా, ఆనాటి ముచ్చట్లు చెప్పుకుని చాలా సంతోషంగా గడుపుతాము. ఇలాంటి సదవకాశాలన్ని మాకు అన్నయ్యగారు, అక్కయ్యగారి మూలంగానే కదా!

ముఖ్యంగా ఇప్పటికి బాలానందాన్ని నిత్యనూతనంగా తీర్చిదిద్దగలిగినది మన పాపే! అక్కయ్యగారి పేరే పెట్టేరు 'కామేశ్వరి' అని పాపకి! ఇంత చక్కగా, అక్కయ్యగారిని మరపించేటంత గొప్పగా బాలానంద సంఘాన్ని పాప నడుపు తున్నందుకు పరమానందంగా వుంది. సుగుణమణిగారు అక్కయ్య గారికి చిరపరిచితురాలు, అత్యంత ప్రియమైన స్నేహితురాలు, ఆవిడ ఆధ్వర్యంలో కూడా చాలా చక్కగా ముందంజ వేస్తోంది మా బాలానందం. ఆవిడ ఆశీస్సులు మాకు ఈ రోజుకీ వుండటం అక్కయ్యగారి చలువవల్లే! అలాగే మలపాక పూర్ణచంద్రరావు బాలానందానికి చేస్తున్న సేవ ప్రశంసనీయం. మమ్మల్ని అన్ని functions కి మరచిపోకుండా ఆహ్వానిస్తూ, ఇంత మంచి అవకాశాల్ని ఇచ్చిన పాపని అభినందిస్తున్నాను. నేను ఆనాడు పాడిన పాటలన్ని బాలానందంలో, సినిమాలలోకూడా చిన్న పిల్లలకి పాడిన పాటలు, 'మల్లేశ్వరి'లో చిన్నమల్లికి నేను పాడిన పాటలు (పెద్ద మల్లిగా ప్రముఖ నటి, గాయని భానుమతి పాడేరు) అవన్ని ఆ రోజుల్లో Cassette రూపంగా వున్నవి, ఈ రోజు C.D. లుగా మార్చుకొని దాచుకున్నాను. అన్ని విధాలా ఇంతటి గుర్తింపు కలిగించిన అక్కయ్యగారిని, అన్నయ్యగారిని మరచిపోలేను. అక్కయ్యగారి, అన్నయ్యగారి ఆశీస్సులు ఎప్పుడూ మాకందరికి వుండాలని ఆశిస్తున్నాను.

## మోక్షగుండం (వావిలికొలను) కృష్ణకుమారి

తొలిసారిగా, నాకు ఏడేళ్ల వయస్సు వున్నప్పుడు, ఆటవిడుపు ప్రోగ్రాంలో "మందరదారె" అన్న గీతం పాడాను. అప్పుడే అక్కయ్యగార్ని (అన్నయ్యగార్ని) కూడా మొదటిసారిగా చూశాను. మా నాన్నగారికి వేరే వూరు transfer అవటం వలన మేము మదరాసు నుంచి వెళ్లిపోయాం.

నాకు పన్నెండేళ్ళ వయస్సు వున్నప్పుడు మళ్లీ మదరాసు వచ్చేశాం. నన్ను school లో వేయడం కుదరలేదు. అందుకని స్నేహితులు లేరు. ఇరుగుపొరుగు ఇద్దరు తప్ప. అప్పుడు మా అమ్మగారు నన్ను అన్నయ్య, అక్కయ్యగార్ల దగ్గరికి తీసుకొని వెళ్లారు. అప్పటినుంచి, ఆటవిడుపు ప్రోగ్రాములలోను, ఆంధ్ర బాలానంద కార్యక్రమాలలో పాల్గొనడం-సాంస్కృతిక ప్రదర్శనలు, చిన్న చిన్న picnics - తరువాత విజయవాడ AIR లో బాలల programme start చెయ్యడానికి న్యాయపతి దంపతులు (అదేనండి అక్కయ్యగారు, అన్నయ్యగార్లు) మమ్మల్ని (ఓ పదిమంది పిల్లల్ని) - విజయవాడ తీసుకొని వెళ్లారు. అలాగే మదరాసులో...ఆరోజులలో "బొమ్మల పెళ్లి" పాట HMV recording కి తీసుకొని వెళ్లారు.

ఇప్పటికీ, నేను, ఎంతో స్పష్టంగా, చక్కగా తెలుగు మాట్లాడుతాను అని అందరు అంటారు. దానికి ముఖ్యకారకులు, న్యాయపతి దంపతులు, కీ॥శే॥ శ్రీ పన్యాల రంగనాథరావుగారు (మా బావగారు) పూజ్యులు శ్రీ బాలాంత్రపు రజనీకాంతరావుగారు- ఆటవిడుపు ప్రోగ్రాములలో. అక్కయ్యగారు (అంటే అన్నయ్యగారు కూడా, వాళ్లు విడదీయరాని జంట) చెప్పినది ఒక్కటే - పాటకి చక్కని శృతి చూసుకొని పాడటం కాదు, మాటకు కూడా శ్రుతి చూసి ఇంపుగా మాట్లాడాలి అని. దీనిని voice modulation అని కూడా అంటారు. భావానుకూలంగా ఎలా మాట్లాడాలి, ఎలా నవ్వాలి, ఏడవకుండా (అంటే కంట్లో నీరు లేకుండా) ఎలా గాద్గదికంగా మాట్లాడాలి, అంటే కంఠంలో ఏడుపు, బాధ ధ్వనించేట్టు ఎలా acting చెయ్యాలి అని మాకూ చక్కగా నేర్పారు. Voice training వల్ల నాకు ఆకాశవాణిలో (మద్రాసు) నాటకాలలో పాల్గొనే అవకాశం దొరికింది - దీని పర్యవసానమే నాకు సినిమా డబ్బింగ్ ఛాన్సులు కూడా వచ్చాయి-నా కాలేజి రోజులలోనే కీ॥శే॥ శ్రీ ఆరుద్రగారి రాసిన "క్షమించాలి" అనే radio నాటిక (అది ఒక Social satire) లో నేను పిచ్చుక వేషం వేశాను. అది విన్న ఆరుద్రగారు నన్ను వెతుక్కొంటూ మా ఇంటికి వచ్చారు. రాజ్‌కపూర్ తయారుచేస్తున్న "AAH" (ప్రేమలేఖలు అనే తెలుగు సినిమాకి (అంటే అందరు తెలుగే మాట్లాడారు, రాజ్‌కపూర్, నర్గీస్ వగైరాలు) ఆరుద్రగారు dialogues రాశారు. అప్పుడు ఆరుగురి కంఠాలు Nargis వేషానికి recording తీసి Bombay పంపారు. అందులో నన్ను select చేశారు Nargis గారు, ఆరుద్రగారి మాట మీద.

నేను కాలేజిలో వుండబట్టి, Bombay రాను అన్నాను. తుదకు RK Sound Unit, మదరాసు తరలివచ్చి, dubbing అంతా మదరాసులోనే జరిపారు. మరి నా విజయానికి కారకులు అక్కయ్యగారే. ఆటవిడుపు నాటకాలలో అబ్బాయిలకి అన్నయ్యగారు training ఇస్తే, ఆడపిల్లలకు అక్కయ్యగారు training ఇచ్చేవారు. ఆ రోజులలో ఆటవిడుపు ప్రోగ్రాంలలో పాటలకు వల్లూరి శకుంతల, మాటలకు వావిలికొలను కృష్ణకుమారి అని అనేవారు. నాకు 15 ఏళ్ళ వయస్సుకి నేను ఆటవిడుపు, బాలానందం, మానేశాను. బాల్యావస్థ తీరిపోయింది కనుక !

తరువాత College చదువు, పెళ్లి, పిల్లలు, బొంబాయి నివాసం. పదేళ్ల తరువాత మళ్లీ Hyderabad కి మకాం మార్చడంతో, ఆంధ్ర బాలానంద సంఘంలో Life member గా అయ్యాను. కొంతకాలం Jt. Secretary గా వున్నాను. All India Child Welfare Associations Seminar, New Delhi లో జరిగితే నన్ను delegate గా అక్కయ్యగారు select చేసి పంపారు. అప్పుడు ప్రధానిగా శ్రీమతి ఇందిరాగాంధీ వున్నారు. నాకు ఆమె అంటే ఎనలేని admiration. అందరు delegates తరుపున ఆమెకి పూలహారం వేసే సదవకాశం నాకు దక్కింది. ఆమెతో రెండు పలుకులు మాట్లాడే వీలుకూడా కలిగింది. మరి ఈ నా అదృష్టానికి కారకురాలు అక్కయ్యగారే కదా మరి.

ప్రోగ్రాంకి వెళ్లే వాళ్ళము regular గా పదిమంది ఆడపిల్లలం. అక్కయ్యగారు మమ్మల్ని కంటికి రెప్పలా చూసుకునే వారన్న ధైర్యంతోటే మా అమ్మ నాన్నగార్లు మమ్మల్ని పంపేవారు. ఇప్పుడు డెభ్బైయి పడిలో వున్నా, నాకు అక్కయ్యగారు ఇచ్చిన సలహాలు, నేర్పిన మంచి బుద్ధులు మరపురాని మధురస్మృతులు.

## రాయప్రోలు కస్తూరి

బాల్యం ఒక తీపిగుర్తులు. నాకు నాలుగేళ్ళు. అన్నయ్యలు చెల్లెలు మరీ చిన్నవాళ్లు. మేము వైజాగ్ దగ్గర ధర్మవరంలో వుండేవాళ్లం. మా నాన్నగారు డాక్టరు. అప్పుడు ఎవరి ఇళ్లల్లోను రేడియోలు కూడ లేవు. ఒక్క వకీలుగారి (లాయరు) ఇంట్లో ఉండేది. ఆయన శనివారం వచ్చింది అంటే పిల్లల దగ్గర ఒక్కొక్కరికి నాలుగు అణాలు తీసుకొని మమ్మల్ని లైనుగా నించో పెట్టి కరెక్ట్‌గా పిల్లల ప్రోగ్రామ్ టైమ్‌కి రారండోయి అంటూ మా చేత పాడిస్తూ లైనుగా కూర్చోపెట్టేవారు. పిల్లల ప్రోగ్రామ్ అయ్యాక మాచేత రేడియోలో ఏం చెప్పారో మా చేత చేయించి మా అందరికి బిస్కట్స్ కాని చాక్‌లైట్లుగాని ఇచ్చేవారు. అలా చిన్నతనం గడిపాము.

మేము హైదరాబాదు 56వ సం॥లో వచ్చాము. అప్పుడు నా వయసు 6 సం॥. మా అమ్మగారికి రేడియో అక్కయ్యగారు అన్నయ్యగారు హైదరాబాద్ వచ్చేసారు అన్న వార్త విని ఆనందానికి అంతులేదు. ఎడ్రసు కనుక్కొని నారాయణగూడాలో వున్న బాలానంద సంఘానికి మమ్మల్ని తీసుకొని వెళ్లింది. అప్పుడు మేము కూడా మాడపాటి స్కూల్లో చదవడం వలన రోజూ బాలానందానికి వచ్చి అక్కయ్యగారితో చాలాసేపు కూర్చొని ఆవిడ చెప్పే కథలు, మంచి మంచి మాటలు వినేవారం. ఏదైనా ప్రోగ్రామ్ వస్తే మా అందరిచేత ఏదో ఒకటి చేయించేవారు. అవకతవకగా పనిమీద శ్రద్ధపెట్టి చెయ్యకపోతే ఆవిడకి కోపం వచ్చేది. అయినా ఆవిడకి వుండే ఓర్పు, నేర్పు రెండు ఎవరికి ఉండవేమో. ప్రతివారికి పిల్లలు, ఇద్దరు, ముగ్గురు అయితే, అక్కయ్యగారికి బాలలందరు తన పిల్లలే మరి.

అందరి మధ్యన కూర్చుని అక్కయ్యగారు అన్నయ్యగారు కూర్చుని చుట్టు పిల్లలని పెట్టుకొని కూర్చుంటే వారి ముఖంలో ఆనందం ఇంతా అంతా కాదు. కామేశ్వరి (పాప) అప్పుడు చాలా అందంగా వుండేది. ఆ వాలుజడ పెద్దబొట్టు పెట్టుకొని అటు ఇటు తిరుగుతూ వుండేది. ప్రతి దానిలోను వుండేది. అప్పటి పుత్తడిబొమ్మ పూర్ణమ్మగా వేసిన కామేశ్వరిని చూస్తే ఎంతో ఆశ్చర్యంతోపాటు అసూయకూడా వుండేది. మా అందరినీ కూడా ఎక్కడో ఒక చోట పెట్టేవారు.

బాలల ఆనంద నిలయం బాలానందం. ఎన్నో వింతలు విశేషాలతో నవ్వించడం, అక్కయ్యగారు అన్నయ్యగార్లతో గడపడం చాలా ఆనందం అనిపించేది. లలిత, పాప అందరం ఒకే school. లలిత నేను ఒకే class అయినా groups వేరు.

అప్పటినుండి ఇప్పటి వరకు మేము బాలానందానికి వస్తూనే ఉన్నాము. మధ్యలో పెళ్లిళ్లు అయి 15 సం॥రాలు రాలేకపోయాము. మధ్యమధ్యలో వచ్చి కలిసేవారం. ఇప్పుడు మళ్ళీ 30 సం॥ల నుండి బాలానందానికి రావడం మొదలైంది. మా పిల్లలందరూ ప్రతి ప్రోగ్రామ్‌లో వుండేవారు. Next మా మనవలు. ఇలా మా అమ్మ దగ్గర నుండి మా మనవల వరకు బాలానందంలో అక్కయ్యగారితో వుండే అనుబంధం మరచిపోలేని బంధం, అక్కయ్యగారు కబుర్లు ఎన్నో చెప్పుకోవడం తరచూ జరిగే విషయం.

ఇప్పటికీ బాలానందం Hall లో ఏదో తెలియని అనుభూతి, అనుబంధం. ఎందుకంటే మేము కమిటీ మెంబర్స్ అంతా కూర్చుని Hall లో ఏ function గురించి మాట్లాడినా ప్రతి function ఎంతో దిగ్విజయంగా జరిగిపోతూ వుంటాయి. ఎంతో క్రమశిక్షణతో ప్రతి కార్యక్రమము జరగడం ఒక విశేషం. ఏ కార్యక్రమము అయినా అనుకోవడం సరి, ఆ పని జరగదు అన్న అనుమానం లేదంటే అతిశయోక్తి కాదు. పాప ప్రతి పని ముందుగా plan చేసుకొని, ఆలోచించి ఆచరణలో పెట్టడం, మా అందరికి duties వేసి, Time ప్రకారం కార్యక్రమాలు జరుగుతున్నాయా లేదా అని ఆలోచించి ఆచరణలో పెట్టడం ఇది మామూలు విషయం కాదు. ఇంత పెద్ద సంస్థ, ఇంత పేరు ప్రఖ్యాతులతో ఉంది అంటే అక్కయ్యగారి, అన్నయ్యగారి ఆశయాలు ఆదర్శాలు వాళ్ళ యొక్క కృషి, పట్టుదలే ఇందుకు కారణం. అక్కయ్యగారి దగ్గర పెరిగిన (పాప) కామేశ్వరి ఈ సంస్థని ఇంకా వృద్ధిలోకి తెస్తుందని, అక్కయ్యగారి ఆశయాలను, ఆదర్శాలను అందరం కలిసి ఇంకా వృద్ధిలోకి తెస్తామని ఆశిద్దాం.

ఇప్పుడు బాలానందంలో వున్న మెంబర్లు అక్కయ్యగారికి అతి సన్నిహితులవడం మా అదృష్టం. ఇటువంటి ఆదిదంపతులు పిల్లల కోసం వారి జీవితాలను అంకితం చేసారు. బాలల ఆనందం తమ ఆనందం అనుకొని ధృవతారలుగా నిలిచిపోయేరు. ఎన్ని సంవత్సరాలు అయినా, ఎన్ని యుగాలయినా **బాలానందం** చిరస్థాయిగా నిలవాలని కోరుకొంటున్నాను. బాలానందం కోసం మా కృషి ఎప్పటికీ ఇలాగే వుంటుంది.

**వ్యాకరణం కామేశ్వరమ్మ**

నాకు అక్కయ్యగారు అంటే ఎనలేని అభిమానం హైదరాబాద్‌కి అక్కయ్యగారు అన్నయ్యగారు వచ్చేరన్న వార్త నాకు ఎనలేని ఆనందాన్ని తెచ్చింది. అక్కయ్యగారితో పరిచయం అయ్యాక, ఎంతో దగ్గర ఆత్మీయులం అయ్యాం. అక్కయ్యగారు స్త్రీల కార్యక్రమాలు రేడియోలో ప్రోగ్రామ్ చేయించేవారు. అప్పుడు పాడుపు కార్యక్రమం గురించి నేను రేడియోలో పాల్గొన్నాను. ఇలా యింకా చాలా స్త్రీల కార్యక్రమాలు ఆంధ్ర యువతి మండలిలో జరిగే కార్యక్రమాలలోను పాల్గొనేవాళ్లం. అక్కయ్యగారు స్త్రీల కార్యక్రమాల గురించి వెళ్ళిన ఎన్నో ప్రదేశాలకు ఆవిడతో కూడా వెళ్లేదాన్ని. మా పిల్లలందరూ బాలానందం మెంబర్లు. పిల్లల కార్యక్రమాలలో పాల్గొనేవారు.

అక్కయ్యగారు, దుర్గాబాయ్ దేశ్‌ముఖ్, సుగుణమణిగారు, పేరిందేవిగారు, నేను మేమంతా ఒక వయసువారమే. పేరిందేవి గారు హార్మోనియం వాయిస్తూ వుంటే పిల్లల చేత పాటలు పాడించడం, అన్నయ్యగారి నోటితో మ్యూజిక్, అక్కయ్యగారు మధ్యలో ఏవో మార్పులు చేర్పులు చేయడం. అప్పటి రోజులు అప్పటి అభిమానం వేరు.

ఎంతో ఆప్యాయంగా రండి రండి కామేశ్వరమ్మగారు అంటూ అభిమానంతో పిలవడం నన్ను మరీ దగ్గర చేసింది. సుగుణమణిగారు, బాలానందం ప్రక్కనే ENT Doctor గారి భార్య (పేరు గుర్తులేదు). ఇంక ఎంతో మంది కబుర్లు చెప్పుకోవడం, స్త్రీల కార్యక్రమాలలోను, వినాయకచవితి,

శ్రీరామనవమి ఉత్సవాలలో పాల్గొనడం ఆనందాన్నిచ్చేది. ఏదైన తీరిక దొరికితే అక్కయ్యగారి దగ్గరకే వెళ్లేదాన్ని. ఇప్పుడు నా వయస్సు 92 సం॥లు. మా అమ్మాయి కస్తూరి బాలానందానికి చాలా కావలసిన అమ్మాయి. సుగుణమణిగారు, కమలగారు, పద్మావతిగారు అందరు కలుస్తూ వుంటాము. ఇప్పటికి అందరు నన్ను అభిమానంగా పలకరిస్తారు. బాలానంద కార్యక్రమాలకు నన్ను పిలుస్తూ వుంటారు. నాకు ఆరోగ్యంగా వుంటే తప్పకుండా వెడతాను.

అక్కయ్యగారి ఆశయాలకు తగ్గట్టుగా కామేశ్వరి (పాప) ఇంకా చాలామంది మెంబర్లు, అక్కయ్యగారి శతజయంతి ఉత్సవాలకు ఇంకా బాగా కృషి చేసి ఇంకా మంచి పేరు తెచ్చుకోవాలని కోరుకుంటున్నాను. ఇంకా ఇంకా బాలానంద సంఘం వృద్ధిలోకి రావాలని, పిల్లలు అక్కయ్యగారి ఆశయాలను నెరవేర్చాలని ఈ సంస్థ ఇంకా కలకాలం వర్ధిల్లుతుందనీ ఆశిస్తున్నాను. ఆశీర్వదిస్తున్నాను.

## వారణాసి సుబ్రమణ్యం

రేడియో అక్కయ్యగారు (న్యాయపతి కామేశ్వరమ్మ) నాకు ఆదర్శ మార్గమూర్తి. ఆవిడకు ఆవిడే సాటి. నా అమ్మగారు, నా భార్య నాయునమ్మ, నూజివీడు పూర్వీకము. వారు చెప్పగా విన్నాను. ఆ రోజులలో జమీందారుల బంగళాలో English కొన్ని subjects teach చేసేవారు. Special గా అక్కయ్యగారు సరస్వతీ స్వరూపమని నా భార్య నాయునమ్మ అనేవారు. ఆమె పేరు కూడా కామేశ్వరమ్మ. అక్కయ్యగారికి అన్నయ్యగారితో వివాహము నూజివీడులోనే పెద్దల సమక్షమున తీర్మానమయినది.

ఆదివారము వస్తే నేను అక్కయ్యగారు, అన్నయ్యగారింటికి ఉదయమే వెళ్ళడము వాళ్ళింట్లో భోజనము చేయడము నాకు నచ్చిన character select చేసుకోవడము. అక్కయ్యగారి ఒడిలో నేను కూర్చుని Van లో Radio Station కు ప్రయాణించడము కొన్ని నాకు చిరస్మరణీయములు.

సుబ్రహ్మణ్యం సుబ్రహ్మణ్యం అంటూ పిలిచి పిలిచి నన్ను చేరతీసి జీవితమును ధైర్యముగా ఎదుర్కొను శక్తి నాకు ఆమె వలననే సాధించడము అయినది.

## S. తాయారమ్మ

రేడియో అన్నయ్య, అక్కయ్య...ఆ పేర్లు వింటుంటే పాతరోజులు జ్ఞాపకం వస్తాయి. అన్నయ్యగారు (న్యా. రాఘవరావుగారు) మా బంధువు అవడం చేత మా తల్లిదండ్రుల చేత మమ్మల్ని (అన్నయ్య, చెల్లెళ్ళు) బాలానంద సంఘంలో సభ్యులుగా చేర్పించారు. మేము కూడ సరదాగా అన్ని ప్రోగ్రామ్స్‌కి వెళ్ళేవాళ్ళం. ముఖ్యంగా నేను తప్పక వెళ్ళేదాన్ని. ప్రతి ఆదివారం ఆటవిడుపు ప్రోగ్రాంకి వెళ్ళేదాన్ని. అక్కయ్య, అన్నయ్య నన్ను ప్రోత్సహించి రేడియోలో పాటలు, చిన్న చిన్న నాటకాలలో ఒక పాత్ర ఇచ్చి చేయించేవారు. పాడించేవారు. నేను కొంచెం భయపడితే దగ్గరుండి భయం లేదమ్మా చక్కగా పాడుతున్నావు పాడు అని ఎంతో ఆప్యాయంగా చెప్పేవారు. అక్కయ్య ఐతే సరేసరి. అక్కయ్యకి మా పెద్దక్క కేసరి హైస్కూల్లో టీచరు బి. సీతారాం (ఇప్పుడు లేరు). మా అక్క అంటే అక్కయ్యగారికి చాల ప్రేమ, అభిమానం. అలాగే అందరినీ నవ్వుతూ కొంచెం కూడ విసుక్కోకుండా ప్రోత్సాహించేవారు. పిల్లల్లో ఉన్న సృజనాత్మకతను పైకి తీసుకురావాలని వారి కోరిక. అది మద్రాస్‌లో ఉండే తెలుగు పిల్లలకి మంచి అవకాశంగా ఉండేది. విచిత్రవేషధారణ, నాటకాలు, బొమ్మలపెళ్లి, ఇవన్నీ వార్షికోత్సవాలలో ప్రదర్శన చేయించేవారు. అందరికి ఏదో ఒక చిన్న ఛాన్స్ ఇచ్చి వాళ్ళని ప్రోత్సహించేవారు.

బాలానందం ప్రోగ్రామ్స్ అంటే తెలుగు పిల్లలందరం ఒక చోట చేరేవారం. సరదాగా గడిపేవారం. ఇప్పటికి, ఎప్పటికి మద్రాస్‌లో ఉన్న తెలుగువారు అక్కయ్యగారిని మరచిపోలేరు. ప్రస్తుతం నేను మద్రాస్ (T. Nagar) లో ఉన్న బాలానందం స్కూల్లో పనిచేస్తున్నాను. స్కూలో ప్రోగ్రామ్స్‌కి అక్కయ్య వ్రాసిన ధాన్యలక్ష్మి. డాన్స్ మా ప్రిన్సిపాల్ దామెర్ల పద్మావతి అనుమతితో చేయించాను. అందరూ చాలా బాగుందన్నారు. ఈ విధంగా నేను అక్కయ్యగారిని తలుస్తుంటాను. పద్మావతి కూడ అందరికి ఈవిడ చిన్నప్పటి బాలానందం సంఘం సభ్యురాలు అని పరిచయం చేస్తుంటారు. ఇలాగ అందరి (ముఖ్యంగా మద్రాస్‌లోని తెలుగువారి) మనసుల్లో ఒక ప్రత్యేక స్థానం ఏర్పరచుకున్న అక్కయ్య (న్యా. కామేశ్వరి) ఎంత ధన్యురాలో ! అటువంటి అక్కయ్యగారి శతజయంతి అయినా కూడ ఆమెను ఎవరూ మరచిపోలేరు.

## వల్లూరి రామం

నా చిన్నప్పటినించి, నేను ఆంధ్ర బాలానంద సంఘం సభ్యుడిని. నేను, నా సోదరీమణులు వల్లూరి సావిత్రి, వల్లూరి శకుంతల (చిట్టిమరదలు) కూడా రేడియో ప్రోగ్రాములు, సంఘం కార్యక్రమాలలో సరదాగాను, ఉత్సాహంతోనూ పాల్గొనేవాళ్ళం.

రేడియో అక్కయ్యగారు, రేడియో అన్నయ్యగారు అని ముందుగా అక్కయ్యగారి పేరు రావటమే సబబు అని నా అభిప్రాయం. నిర్వాహణా చాకచక్యంలో అక్కయ్యగారిదే పై చేయి. అన్నయ్యగారు పాటలు, పద్యాలు, నాటకాలు రాసేవారు. పాత్రధారుల దుస్తులు, మేక్అప్ (Makeup) మొదలైనవి





చూసేవారు. కానీ నాటకాలలో పాత్రలు ధరించడానికి ఎవరికి ఏ వేషం ఇవ్వాలి అని నిర్ణయించడంలో అక్కయ్యగారు సిద్ధహస్తురాలు. మాట ఉచ్చారణ, ఒత్తులు పలకటంలో ఆవిడ చాలా జాగ్రత్త తీసుకొనేవారు. నాటక దర్శకత్వ బాధ్యత ఆవిడదే అనవచ్చును. సంభాషణలు చెప్పేటప్పుడు మాటలు మింగేయటం ఆవిడకి నచ్చదు. "పెళ్ళికి తరలి వెళ్ళారు" అనే బదులు "పెళ్ళికి తల్లి వెళ్ళారు" అని ఒక అబ్బాయి చదివినప్పుడు అక్కయ్యగారు అతడిని కోప్పడి తల్లి వెళ్ళడం కాదురా, తరలి వెళ్ళడం అని సరిగ్గా పలికేవరకు వదలలేదు.

బాలానంద సంఘానికి నిధులు వసూలు చెయ్యవలసిన సందర్భాలలో అక్కయ్యగారే ముందుండేవారు. ఉదారశీలత, దాతృత్వము కలిగినవారిని కలిసి, విజయం సాధించేవారు. అన్నయ్యగారు ప్రతిదీ తేలికగా తీసుకునేవారు కాని దానికి సరిగ్గా వ్యతిరేకంగా ఉండేవారు అక్కయ్యగారు. నాకు తెలిసి వారిద్దరి వయస్సులలో ఎక్కువ తేడా లేదు. అయినా అక్కయ్యగారి సలహా తీసుకోనిదే అన్నయ్యగారు ఏ పని చేసేవారు కాదు.

మా చిన్నతనంలో పగలు స్కూలు టైము తప్ప సాయంత్రాలు, శెలవురోజులు ఆంధ్ర బాలానంద సంఘంలోనే గడిపేవాళ్ళం. ఆ రోజులు మళ్ళీ తిరిగిరావు. అక్కయ్యగారు, అన్నయ్యగారు ఇద్దరూ కూడా పిల్లలకి మంచి నడవడిక, punctuality, స్నేహశీలత మొదలైన ఎన్నో సుగుణాలు నేర్పించి, వాళ్ళ భవిష్య జీవితాలను తీర్చిదిద్దిన మహానుభావులు.

## G. సుశీల

అక్కయ్యగారితో మొట్టమొదటిసారిగా నాకు పరిచయం రేడియో ఆటవిడుపు ప్రోగ్రాంలో. వారిని గురించి తెలపాలంటే ఎన్నో సందర్భాలున్నాయి. ఒకటా, రెండా. మరపురాని సంఘటనలున్నాయి. నేను రెండూ మూడు సంవత్సరాలుగా ఆటవిడుపు ప్రోగ్రాంలు వినేదాన్ని. ఎలా వెళ్ళి కలుసుకోవాలా అని తాపత్రయపడేదాన్ని. అప్పుడు నేను 8వ తరగతి చదువుచుంటిని. మా పెద్దవాళ్ళని ఎంతో కష్టం మీద ఒప్పించి వెళ్ళాను. అప్పుడు రేడియో Station Egmore లో ఉండెను. లోపలికి వెళ్ళి అక్కయ్యతో నా పేరు చెప్పాను. కొత్త మెంబర్ల list లో వ్రాసుకొని పేరు చదివి మేము చెప్తాము అని అడిగితే బెరుకుతో వెళ్ళి పద్యం చెప్పాను. వరుసగా యెన్నో వారాలు వెళ్ళాను. నాకు ఒక కొత్త మెంబర్ల list గాని పుట్టినరోజు పండుగలు చేసుకొనేవారి పేర్లు చదవమని చెప్పేవారు. నాకు కోపంగా ఉండెను. అక్కయ్యను నాకు నాటకాలలో chance అడిగాను అక్కయ్యగారి నవ్వుతూ చూడు తల్లి నీ తెలుగు మద్రాసు తెలుగు అరవం కలిపి మాట్లాడుతున్నావు. భాష బాగా నేర్చుకో అప్పుడు chance ఇస్తాను అన్నారు. అదే పనిగా practice చేసుకొని మాట్లాడాను. దానితో నాకు నాటకాలలోనే కాక group songsలో కూడ అవకాశాలు కల్పించారు. దువ్వూరి రాధ కల్పకం, వల్లూరి సావిత్రి, శకుంతల, వింజమూరి లక్ష్మి వీళ్ళందరితో కలిసి పాడేదాన్ని.

అలా అలా ఉండగా అన్నయ్య అక్కయ్యగారు ఆంధ్ర బాలానంద సంఘాన్ని ఏర్పరచారు. (వాళ్ళు George Town లో ఒక Branch open చేసి అందులో నన్ను secretary గా వేస్తూ అక్కడ ఉన్న శ్రీమతి కమలాదేవిని నాకు పరిచయం చేసి మా ఇద్దరిని కలిసి అక్కడ సంఘాన్ని జరిపించమన్నారు. నాకు సంతోషం అయింది. నాకు పెళ్ళి కాలేదు. ఆ రోజుల్లో ఆడపిల్లలను యెక్కువ బయటికి పంపేవారుకాదు. ఏ మగవాళ్ళతో మాట్లాడ కూడదు. మా వాళ్ళు కాస్త forward కాబట్టి చేయగలిగాను.

దసరా పండుగలప్పుడు రెండు రోజులు నాటకాల పోటీలు, పాటల పోటీలు, నృత్య పోటీలు జరిపించేవారు. వాటికి మా branch నుండి తర్ఫీదు చేయించి తీసుకెళ్ళే దాన్ని నేను పాల్గొనేదాన్ని. రిహార్సల్‌కి వెళ్ళేవాళ్ళము. అక్కడ అందరు గోల పెట్టేవాళ్ళం అయినా అక్కయ్యగారు "చూడండి పిల్లలారా అరవకండర్రా. చూదు భోజనాలకు time అయింది వెళ్ళి భోం చేసిరండి అనేవారు. ఆ ఇల్లు పెండ్లిళ్ళులాగా ఉండేది. అక్కడికి వెళ్ళితే ఇల్లే మరచిపోయేవారం. అక్కయ్యగారి చమత్కారములు అన్నయ్యగారి నవ్వులతో మాటలు మమ్మల్ని మరిపించేసేది. ముఖ్యంగా చెప్పుకోవలసింది నాకు అవకాశం కల్పించిన అక్కయ్యగారిని మరువలేను. "పుత్తడిబొమ్మ పూర్ణమ్మ" గేయ నాటకంలో నాకు ముసలిమొగుడు వేషం ఇచ్చారు. దువ్వూరి రాధ పెండ్లి కూతురిగా నటించింది. ఆ నాటకం బాగా popular అయింది. మద్రాసులో కాక కర్నూలు, Hyderabad లో కూడా వేశాము. అక్కయ్యకి నా మీద బాగా ప్రేమ కలిగింది.

మమ్మల్ని Tonakala Camp కి, హైదరాబాద్ Excursion కి తీసుకెళ్ళారు. అన్నిటికి నన్ను దగ్గరకు తీసుకొని పనులను పురమాయించేవారు. మా చెల్లెలు, తమ్ముడు కూడ అక్కయ్యతో బాగా కలిసిపోయారు. మా చెల్లెలు సరస్వతి Dance బాగా చేసేది. మా తమ్ముడు కూడ నాటకాలలో Group Dance లో పాల్గొన్నారు. ఇది కాక అక్కయ్య అన్నయ్య "బాలానందం" అని ఒక Picture తీసారు. అందులోను పాల్గొన్నాము. అప్పుడు మాకు సినిమావాళ్ళతో కూడ పరిచయం అయింది. జి. వరలక్ష్మి, భానుమతి రామకృష్ణ, జమున వీళ్ళందరితో పరిచయమే కాదు, భానుమతిగారింటికి తీసుకెళ్ళారు. అలా చాలామంది ఇండ్లకి భోగిపండ్లు పోసిన సందర్భంలో వెళ్ళాము. అక్కయ్యగారంటే మాకు ప్రాణం. వాళ్ళు మద్రాసునుండి వెళ్ళిపోతుంటే మా సొంత అక్కయ్య వెళ్ళిపోతుంటే ఎంత బాధగా ఉండేదో అంతకన్నా రెట్టింపు.

అక్కయ్యగారి వల్ల నాకు Stage Fear పోయింది. సంఘ సేవలో పాల్గొనేందుకు అవకాశాలు కలిగాయి. School లో Pupil leader గా నన్ను ఎన్నుకొన్నారు. కాలేజిలో Telugu Association లో President గా ఎన్నుకోబడ్డాను. Cultural Programes Conduct చేశాను. ఇప్పుడు నాకు 74 ఏండ్ల వయసు. అయినప్పటికి సంఘ సేవలో పాల్గొంటున్నాను.

నేను Telephones లో 27 ఏండ్లు work చేశాను. అక్కడ కూడ అన్ని రంగాలలో పాల్గొన్నాను. ఇప్పుడు 15 సం॥లుగా దైవకార్యంలో పాల్గొంటున్నాను. ఆ రోజు "Geetha Mandiram" లో Executive Committee లో ఉంటూ చందాలు వసూలు చేసి ఇవ్వడం, ఉత్సవాలల్లో పాల్గొని అన్ని కార్యక్రమాలు జరిపించడం ఇవన్నీ యెవరి ప్రోత్సాహం అంటే ఆ రోజుల్లో అక్కయ్యగారు ఇచ్చిన ప్రోత్సాహం ధైర్యసాహసాలు అనే చెప్పాలి... ముఖ్యంగా చందాలు సేకరించడంలో ఆరితేరాను అక్కయ్యగారి వలన.

మొట్టమొదటిసారిగా చందా వసూలు ఎవరి దగ్గర తెలుసా "కామరాజునాడార్" B.V. Krishnaiah ఆయన PA to Kamaraj అని తెలియదు. వాళ్ళ పిల్లలు బాలానందం మెంబర్లు. అయినా కూడా వాళ్ళ ఇంటికి వెళితే ఆయన్ని "Daddy Mummy" అని పిలిచేదాన్ని. వాళ్ళు నా మీద చాలా ప్రేమ చూపేవాళ్ళు. ఆయన PA అన్న సంగతి నా పెండ్లిలోనే తెలిసింది. ఆయనతోబాటు పోలీసు సిబ్బంది వచ్చినారు. భాస్కరరావునాయుడు I.C.F. మా నాన్నగారి friend. ఆయన Krishnaiah కి పరిచయం చేశారు. మాకు ఇన్ని రోజులుగా తెలియదు మా అమ్మాయికి friend అన్నారు మా నాన్నగారు.

ఇంకొక తమాషా ఏమంటే మా వివాహానికి ముఖ్యులు. బాలానంద సంఘమే అని చెప్పాలి. అక్కయ్య, శకుంతలమ్మ, జోగులాంబగారు వీరందరు కారకులు.

నేను మా వారు Retire అయి దైవకార్యాలలో పాల్గొంటున్నాం. అది మా కాలక్షేపం. మా అబ్బాయి France (Paris) Imferial Tobacco Co. లో One of the Regional Director గా ఉన్నాడు. 3 Years కు ఒకసారి వెళ్ళి వస్తూ ఉంటాము. గీతామందిరంలోకి వెళ్ళి అక్కడ అన్ని విషయాలలో సహాయపడుతున్నాము.

అక్కయ్యగారి గడిపిన క్షణాలన్ని మరపురానివి. నెమరు వేసుకుంటున్నాము. ఇప్పటికి ఆమె బ్రతికి ఉన్నట్లే, మాకున్నది ఎక్కడికో దూరదేశాలకి వెళ్ళారనే మా ఊహ. మా ధైర్య సాహసాలకి మా పురోభివృద్ధికి వారి సలహాలే కారణం అనాలి. వారి అడుగు జాడలలోనే నడుస్తున్నాము.

**Dr. గిడుగు విజయశంకర్, B.V.SC.**
(రేడియో మిరపకాయ)

ఆంధ్ర బాలానంద సంఘం రేడియో అన్నయ్యగారు, అక్కయ్యగారు మద్రాసులో ప్రారంభించినప్పుడు నాకు పదేళ్ళు. మొట్టమొదట నేను మా అక్కయ్యలు, లీల, వల్లూరి సిస్టర్స్, వల్లూరి రాము, చిత్రకారుడు బాపు, ముళ్ళపూడి వెంకట రమణ ఇంకా ఎంతోమంది బాలానంద సంఘంలో చేరాం. ఆ సంఘంలో చాలా మంది బాలబాలికలు చేరి ఆలిండియా రేడియోలో "ఆటవిడుపు" చిన్నపిల్లల కార్యక్రమంలో పాల్గొనే వాళ్ళం. రేడియో అక్కయ్యగారు చిన్నచిన్న నాటకాలు వ్రాసేవారు. నాటకాలు, పొడుపుకథలు, చిక్కు ప్రశ్నలు, పాటలు, పద్యాలు ఎన్నో వ్రాసి మా అందరిచేత వేయించేవారు.

నేను చిన్నప్పుడు సన్నగా, చిన్నగా ఉండేవాడిని. అందరితో గబగబా మాట్లాడుతూ ఎవరు ఏమి అడిగినా వాళ్ళకి తగ్గ సమాధానాలు చెపుతూ ఉత్సాహంగా, చురుకుగా అందరి మధ్య తిరిగేవాడ్ని. నా మాటలు చురుకుదనం చూసి అక్కయ్య గారు "రేడియో మిరపకాయ" అని పేరు పెట్టారు. అప్పటినుంచి నన్ను అందరూ రేడియో మిరపకాయ్ అని పిలిచేవారు.

రేడియో అన్నయ్యగారు నాటకాలు వ్రాసేవారు. రేడియో అక్కయ్యగారు మమ్మల్ని అందర్ని చుట్టూరా కూర్చోపెట్టుకుని ఎవరు పాత్రలు వారికి చెప్పి మా అందరిచేత చెప్పించేవారు. రేడియో అక్కయ్యగారు మా అందరిచేత ఏయే పాత్రలు ఎలా మాట్లాడాలి, సంభాషణలు ఎలా మాడ్యులేషన్‌తో ఎలా చెప్పాలో నేర్పించేవారు. సంభాషణలు ఎలా పలకాలో నేర్పి ఎవరైనా సరిగ్గా చెప్పలేకపోతే కష్టపడుతూంటే వారికి తగ్గట్లు ఎడమచేతితో (Left Hander) గబగబా మార్చి వ్రాసేసి వెంటనే వారిచేత చెప్పించేవారు.

ఆవిడ పిల్లలకి డిసిప్లెయన్‌గా ఉండడం నేర్పి క్రమశిక్షణగా అందరూ ఉండేటట్లు, అదే సమయంలో సరదాగా ఉండేటట్లు చూసేవారు. పిల్లలో భేదాభిప్రాయములు, అలకలు, ఈర్ష్యలు ఉండేవికావు. అక్కయ్యగారు, అన్నయ్యగారు పిల్లలలో ఉన్న టాలెంట్‌ను పైకి తీసుకువచ్చి దాన్ని ఎక్స్‌పోజ్ చేశారు. పిల్లలు పదిమందితో ఎలా మాట్లాడాలి, ఎలా నడుచుకోవాలి, వారివారి అభిప్రాయాలు ధైర్యంగా ఎలా తెలియపర్చాలో నేర్పారు.

శనివారం, ఆదివారం వస్తోందంటే అందరికి సరదా. అందరం రేడియోస్టేషన్‌కి వెళతాం, ఆటపాటలతో సరదాగా ఉంటామని, అక్కయ్యగారు, అన్నయ్యగారు రేడియో స్టేషన్‌కి తీసుకువెళ్తారని ఎదురుచూసేవాళ్ళం. వేసవి సెలవుల్లో మద్రాసులో వాణిమహల్ ప్యారిస్ కార్నర్‌లో సైంట్ మేరిస్ హాల్‌లో నాటకాలు, డ్యాన్సులు, జానపద గేయ నృత్యాలు

వేయించేవారు. 'బూరెలమూకుడు', 'శ్రావణ భాద్రపదాలు' అనే నాటకాలు, బుజబుజరేకుల పిల్లుందా అనే డ్యాన్సులు చేయించేవారు. బూరెలమూకుడు నాటకంలో నాకు మొట్టమొదట డాక్టరు పాత్ర ఇచ్చారు. ఆ నాటకంలో ప్రధాన పాత్రధారి వెంకయ్య. ఆయన భార్య మౌనంగా ఉన్నప్పుడు వారిని ఎగ్జామిన్ చేయాలని స్టెతస్కోప్ ఇచ్చి ఎలా టెస్ట్‌చేయాలో నేర్పించారు. స్టేజీమీద వారికి స్టెతస్కోపు ఛాతీమీద పెట్టకుండా పొట్టమీద పెట్టాను. ప్రేక్షకులు గొల్లున నవ్వారు. వెంటనే సరిదిద్దుకున్నాను.

బాలానంద సంఘంలో మొట్టమొదట డాక్టరు పాత్ర నాకు అక్కయ్యగారు ఇవ్వడం వలన ఏమో నేను నా లైఫ్‌లో డాక్టరు అయ్యాను. (Veternary Surgeon) ఎన్నో సర్జికల్ ఆపరేషన్స్ చేసి డిపార్టుమెంటులో మంచి పేరు సంపాదించుకున్నాను. నేను మా అక్కయ్య కూతురు, లీల, 'పాములవాడు, పాములది' డ్యాన్స్ చేసేవాళ్ళం. డ్యాన్స్‌కి అక్కయ్యగారు, అన్నయ్యగారు మేము ఏమైనా తప్పులు చేస్తే సరిదిద్ది బాగా డ్యాన్స్ చేసేటట్టు ప్రాక్టీసు చేయించి ఎన్నో స్టేజి ప్రోగ్రాములు ఇచ్చి అందరిచేత మెప్పులు, బహుమతులు పొందాము. మేము అలా మెప్పులు, బహుమతులు పొందామంటే అంతా ఆవిడ చలవే.

ఆ కాలంలో బాలానంద సంఘంలో ఉన్నవాళ్ళు చాలామంది ఇప్పటికి అదే మిత్రభావంతో ఎక్కడ కనిపించినా, కలుసుకున్నా ఆప్యాయంగా ఆ తీపిజ్ఞాపకాలని మన్నన చేసుకుంటూ మాట్లాడుకుంటాం.

రేడియో అక్కయ్యగారు, అన్నయ్యగారు పిల్లలకి మంచి స్ఫూర్తినిచ్చి జీవితంలో ముందంజ వేయడానికి ఎంతో తోడ్పడ్డారు. వారు ఆదర్శదంపతులే కాదు, ఆది దంపతులు కూడా!

అక్కయ్యగారి గురించి వారితో నాకున్న అనుబంధం అభిమానం గూర్చి వ్రాయడానికి నాకు అవకాశమిచ్చిన బాలానంద సెక్రటరి శ్రీమతి కామేశ్వరి (పాప)కి నా అభినందనలు, కృతజ్ఞతలు తెలియపర్చుకుంటున్నాను.

## ఇవటూరి చెల్లాయి

అక్కయ్యగారి 'శతజయంతు'త్సవాలు జరుగుబోతున్నాయని వినగానే, ఒక్కసారి నా మనస్సుని కొద్దిసేపు 60 సం॥ వెనక్కి Revind చేసి, అక్కయ్యగారితో నా అనుభవాలు, అనుభూతులు పదేపదే నెమరువేసుకుంటూ ఆనందించాను.

ఆ రోజుల్లో ప్రతి ఆదివారం "ఆటవిడుపు" పిల్లల కార్యక్రమాలు అక్కయ్య, అన్నయ్యగార్లు నిర్వర్తించేవారు. మేమంతా, అంటే మా చెల్లెళ్ళు (పాప, సావిత్రి, భారతి) క్రమం తప్పకుండా ఒక్క ఆదివారం కూడా miss కాకుండా ఒకళ్లతో మరొకరు పోటీపడుతూ వెళ్లేవాళ్ళం. సరిగ్గా 1గం॥కల్లా van వచ్చేది, అంతకుముందే 11 గం॥కే ready అయిపోయి, van కోసం ఎదురుచూస్తూ వుండేవాళ్లం. Van horn వినగానే నేను మా చెల్లెళ్లు పరుగులు పెడుతూ తోసుకుంటూ, van లో అక్కయ్యగారి ప్రక్కన కూర్చోడంకోసం ఆరాటపడేవాళ్లం. అంత ఆనందంగా వుండేది. ఆమె ఒడి ఒక పెద్ద రత్నసింహాసనంలా అనిపించేదిమాకు. రా! చెల్లాయి, రామ్మా అంటూ ఆప్యాయంగా, ప్రేమగా తలనిమురుతూ, నన్ను ప్రక్కనే కూర్చోబెట్టుకునేవారు. అప్పుడు మేంపొందే ఆనందం, తృప్తి, సరదా జెప్పలేనిది. ఒకతల్లిలాగా, ప్రేమించి, లాలించిన అమృత మూర్తి, ప్రేమమూర్తి మా అక్కయ్య.

ఆటవిడుపు కార్యక్రమంలో క్రమం తప్పకుండా opening song "రారే చిట్టి తల్లులార" అనే పాట నేను మా చెల్లెళ్ళు, యింకా తదితరులు, అందరం పాడాల్సిందే. నేను సంగీతం నేర్చుకునే ఆ రోజుల్లో, బాగా పాడేవాళ్లమని, మాచేత కార్యక్రమాలన్నింటిల్లోను పాడించేవారు.

ఇంకా చెప్పాలంటే, చిన్న పిల్లలంటే, అక్కయ్యగారికి మరీ ముద్దు. వాళ్లని పొగుడ్తూ, వాళ్ల చిన్ని చిన్ని కబుర్లు వింటూ మురిసిపోతూ, వాళ్లల్లో ఒక చిన్నపిల్లలా అయిపోయి వాళ్లని ఆకట్టుకునేవారు. పిల్లలందరికీ అక్కయ్య ఒక అయస్కాంతం.

ఇక్కడ ఒక విషయం గుర్తు నాకు. మా చెల్లెలు సావిత్రి చాలా చిన్నది. ఎంతో బాగుండేది. పెద్దజుట్టు (తలకట్టు) వుండేది. ఆదివారం తలస్నానం చేసుకుని, ఆ జుట్టు విరబోసుకుని, మంచి గౌను వేసుకుని ఆదివారం, కార్యక్రమానికి వస్తుంటే చూసి, తల్లి పిల్లల అందంచూసి మురిసినట్లు "ఓసోస్, అబ్బా, అబ్బా, విక్టోరియారాణీ వస్తోంది చూడండర్రా" అంటూ ముద్దులు కురిపించేవారు అక్కయ్య. అంతటి అవ్యాజమైన ప్రేమ, యిష్టం పిల్లలంటేనూ!

ఇలా కొన్ని సంవత్సరాలు అక్కయ్య అన్నయ్యగార్లు జరిపించే ప్రోగ్రాంలో పాల్గొంటూ ఆనందంగా రోజులు గడిచాయి.

నా వివాహానంతరం, నేను హైదరాబాద్ వచ్చేశాకా కూడా అక్కయ్యగారు నన్ను మరువలేదు. వారు కూడా ఉద్యోగ రీత్యా (All India Radioలో) హైదరాబాద్ వచ్చారు. ఇక్కడ కూడా, పిల్లల కార్యక్రమాలు మహిళా కార్యక్రమాలు నిర్వర్తించేవారు. అప్పుడు కూడా నేను యిక్కడ వున్నానని తెలిసి మహిళా కార్యక్రమాల్లో పాల్గొనాలని, పాడించి, మహిళా సమాజ కార్యక్రమాలు నాచేత నిర్వర్తింపచేశారు. అంత అభిమానాన్ని నాపై జూపి, ప్రోత్సహించేవారు.

ఇవి ఎప్పటికి మరుపురాని మధురస్మృతులు ఇంకా తల్చుకున్న కొద్ది నాకేమనిపిస్తోందంటే. మేమంతా అప్పటి చిన్న పిల్లల్లాగా అయిపోయి. ఒక్కసారిగా మళ్లీ కొన్ని సంవత్సరాలు వెనక్కివెళ్లిపోయి. అక్కయ్యగారు స్వర్గం నుంచి దిగివచ్చి, మాచేత కార్యక్రమాలు చేయించి సరదాగా. ఆడించి. పాడించాలనిపిస్తోంది. అది. యిలా అమాయకంగా. చిన్నపిల్లలా అయిపోయి పాత మధురజ్ఞాపకాలు నెమరువేసుకున్నాను. అది సాధ్యమా! ప్రేమమూర్తులు. అమృతమూర్తులైన మా అక్కయ్యగార్కి అన్నయ్యగార్కి నా నిత్యనీరాజనాలర్పిస్తూన్నాను.

**గిడుగు సావిత్రి**

అక్కయ్యగారి శతజయంతి వుత్సవాలు జరుపుతున్నట్లుగా పంపిన ఆహ్వానపత్రిక అందుకోగానే నేను ఎంతో సంతోషించాను. ఆమెతో నాకున్న 40 సంవత్సరాలు అనుబంధం, అనుభవాలు. అనుభూతులు ఒక్కసారిగా గుర్తుకువచ్చాయి. ఆంధ్ర బాలానంద సంఘ కార్యకలాపాల్లోనూ ఆలిండియా రేడియో బాలల కార్యక్రమాల్లోనూ నేను మా అక్కలు. చెల్లాయి, భారతి, చెల్లెలు పాప, తమ్ముడు విజయశంకర్ (రేడియో మిరపకాయ) అందరం సరదాగా ఉత్సాహంగా పాల్గొనేవాళ్లం. ఆరోజులు తలుచుకుంటే చాలా ఆనందంగా వుంటుంది. అవి మరపురాని రోజులు.

అక్కయ్యగారు మాకు కలిగించిన స్ఫూర్తి, ప్రేరణ, ధైర్యం, ఇంతా అంతాకాదు. బాలానంద సంఘ కార్యక్రమాల్లో పాల్గొని మేము ఎంతో నేర్చుకున్నాం. ఆమె వ్యక్తిత్వం చాలా గొప్పది. మాటల్లో ఆదరణ. ఆత్మీయత. ఆప్యాయత వుట్టిపడేవి. ఆమెలో అందర్నీ ఆకర్షించే అయస్కాంత శక్తి వుండేది. పిన్నలు, పెద్దలు అందర్నీ ఆకట్టుకునేవారు. అక్కయ్యగారు రాగానే మేమందరం ఆమె చుట్టూ బిలబిలమంటూ చేరేవాళ్లం. అందర్నీ ఆప్యాయతగా నవ్వుతూ పలకరించేవారు. మేమందరం ఆమెతో చాలా చనువుగా వుండేవాళ్లం. ఎంత చనువుగా వుండేవాళ్లమో అంత భయమూ, భక్తి, గౌరవమూ వుండేది. ఏదైనా చెప్పదలచుకున్నపుడు ఎంతటి వాళ్లతోనైనా ఎలాంటి విషయాన్నైనా నిర్భయంగా నిక్కచ్చిగా చెప్పగలిగేవారు. పిల్లల్లో వున్న శక్తి సామర్థ్యాలను, వాళ్ల ప్రతిభను, తెలివితేటలను గుర్తించి తగినట్టుగా ప్రోత్సహించేవారు, తీర్చిదిద్దేవారు.

నేను సహజంగా మితభాషిని. ఎక్కువగా మాట్లాడేదాన్ని కాదు. సిగ్గు భయం వల్ల నలుగురిలోకి వెళ్లడానికి జంకేదాన్ని. అలాగే మా అక్కలతోపాటు బాలానందం, ఆటవిడుపు కార్యక్రమాలకి వెళ్లేదాన్ని. కాని ఎక్కువగా పాల్గొనే దాన్ని కాదు. అయితే అక్కయ్యగారే నాకు ధైర్యం చెప్పి తగిన శిక్షణ ఇచ్చి ప్రోత్సహించేవారు. క్రమంగా అన్ని కార్యక్రమాల్లోనూ పాల్గొనే టట్లు చేశారు. ఆమె దృష్టిలో అందరూ సమానమే. ఎప్పుడు కుల ప్రశక్తి వారి నోటి వెంటరాలేదు. అక్కయ్యగారు అన్నయ్యగారు ఇద్దరూ కలిసి పిల్లలకోసం ఎంతో పాటుపడ్డారు, బాలల పత్రిక నడిపారు. మమ్మల్ని అందర్నీ పైవూళ్లకి తీసుకెళ్లి ప్రోగ్రాములు ఇప్పించేవారు. పైవూళ్లకి పంపడానికి తలిదండ్రులు వెనుకాడేవారు కాదు. నిస్సందేహంగా నిర్భయంగా వారి వెంట పంపేవారు. పిల్లలందరం క్రమశిక్షణతో మెలిగేవాళ్లం. పిల్లల ఒక్కొక్కరి మనస్తత్త్వం, ఎవరి మనస్తత్త్వం ఎటువంటిదో ఆమె బాగా గ్రహించేవారు. అక్కయ్యగారు నన్ను ఎప్పుడూ "ఓహో! ఓహో! వస్తోంది. విక్టోరియా మహారాణి వస్తోంది" అనేవారు. "నిండుకుండ" అనేవారు. అది నేను ఇప్పటికీ మర్చిపోలేను.

ఒకసారి మేమందరం "బూరెలమూకుడు" నాటకం వేశాం. అందులో నా పాత్ర మాంత్రికుడు. నెత్తిమీద పెద్దజుట్టు ముడి, నుదుట విబూధిరేఖలు, రుద్రాక్షమాలతోవున్న నన్ను చూసి పిల్లలంతా నవ్వారు. వెంటనే నేను "ఈవేషం నాకు వద్దు. నేను వెయ్యను" అని మొరాయించాను. వెంటనే అక్కయ్యగారు నన్ను ఒక గదిలోకి తీసుకెళ్లి ఎంతో చక్కగా నచ్చచెప్పారు, ఒప్పించారు. "వాళ్లకేమీ రాదు. నువ్వే బాగా వెయ్యగలవు. ఈ వేషంలో నువ్వు ఎంతో బాగున్నావు. నీకే బహుమతి వస్తుంది. ఎంత బాగున్నావో చూడు" అంటూ ముసిముసి నవ్వులు నవ్వుతూ తియ్యగా మాట్లాడి నన్ను మైమరపించి ఒప్పించేశారు. ఆ నాటకం ఎన్నోసార్లు వేశాం. నేను ఎప్పుడు ఆ నాటకంలో మాంత్రికుడుగానే స్థిరపడిపోయాను. ఆరోజుల్లో ఆదివారం ఎప్పుడు వస్తుందా, van చప్పుడు ఎప్పుడూ వినిపిస్తుందా అని ఎదురుచూసేవాళ్ళం. అందరూ van లో సర్దుకోవాలి కదా అంచేత ఎవరో ఒకరు అక్కయ్యగారి ఒళ్ళో కూర్చోవాల్సి వచ్చేది. శిశువుతల్లి ఒడిలో కూర్చుని కేరింతలు కొడుతూ ఎంత ఆనందం పొందుతుందో అక్కయ్యగారి ఒడిలో కూర్చునే chance వచ్చినవారు అలాగే ఉప్పొంగిపోయేవారు. ఆమె అంతటి మాతృప్రేమ మామీద చూపించేవారు.

అప్పట్లో మా batch లో ఉన్నవాళ్ళంతా మంచి position లో ఉన్నారు. అందరం ఇప్పటికీ కలుస్తూనే ఉంటాం. ముళ్ళపూడి రమణ, బాపు, దేవగుప్తాపు అనసూయ, వీణచిట్టిబాబు, వల్లూరి సావిత్రి, శకుంతల, రామం, గాదె కమల (మేం ఇద్దరం ఒకళ్ళని విడిచి ఒకళ్ళు ఉండేవారం కాదు) దువ్వూరి రాధ, కృష్ణకుమారి ఇలా ఎంతోమందితో ఈ రోజుకీ స్నేహబంధం కొనసాగుతోంది.

ఇన్ని కార్యక్రమాలు మాచేత జరిపిస్తున్నా "చదువు" విషయం వచ్చేటప్పటికి అక్కయ్యగారు చాలా strict గా ఉండేవారు. "చదువు తరువాతే ఏ ఆటపాటలైనా" అని చెప్పేవారు. మా చదువులు ఎలా సాగుతున్నాయి అని, మా మార్కులు అవీ చూస్తూ ఉండేవారు. దానితో బాలానందంలో ఎంత busy గా





ఉన్నా, చదువుల్లో career లో మాత్రం అందరం పైకి వచ్చామనే చెప్పాలి.

నేను టీచరుగా చాలా సంవత్సరాలు పనిచేశాను. స్కూల్లో పిల్లలచే నాటకాలు వేయించడం వక్తృత్వ పోటీలు, విచిత్రవేష ధారణ, ఆటలపోటీలు ఇంకా ఎన్నో సమర్ధవంతంగా నిర్వహించ గలిగాను. అందుకు తగిన శక్తి, ఆసక్తి, సమర్ధత నాలో కలిగిందంటే అందుకు కారణం బాలానంద సంఘ కార్యక్రమాల్లో పాల్గొనడం వల్లనే.

మా శ్రీవారు శ్రీ దేశిరాజు సుందరశివరావుగారు నిజాం షుగర్ ఫ్యాక్టరీలో జనరల్ మేనేజరుగా పనిచేశారు. ఉద్యోగ రీత్యా ఊళ్లు తిరిగాము. ఇపుడు బెంగుళూరులో స్థిరపడ్డాం. ఏవూరు వెళ్లినా అక్కడ ఒక లేడీస్ క్లబ్ వుండేది. కాలనీలో ఎంతో మంది పిల్లలుండేవారు. క్లబ్ సెక్రెట్రీగా నన్ను ఎన్నుకునే వారు. పిల్లలకు పెద్దలకు అందరికీ పోటీలు నిర్వహించగలిగే దాన్ని. పిల్లలచే నాటికలు, విచిత్రవేషధారణలు వేయించాను. క్లబ్‌ను సమర్ధవంతంగా నిర్వహించగల శక్తి సామర్థ్యాలు నాలో కలిగియుంటే అది అక్కయ్య, అన్నయ్యగార్ల చలవే వారిచ్చిన శిక్షణే. మేమే కాదు మా తర్వాత మా పిల్లలు కూడా సంఘ కార్యక్రమాల్లో పాల్గొంటూ వచ్చారు. ఎన్నో బహుమతులు తెచ్చుకున్నారు.

అక్కయ్యగారు ఆలిండియా రేడియోనుండి పదవీ విరమణ సందర్భంగా యువతీ మండలిలో ఆమెకు గొప్ప సన్మానం జరిగింది. శ్రీమతి దుర్గాబాయమ్మగారు అధ్యక్షత వహించారు. అక్కయ్యగారిని గురించి, శ్రీమతి దుర్గాబాయమ్మగారిని గురించి మా అక్క మనవరాలు శ్రీమతి మంత్రిప్రగడ వరలక్ష్మి (అప్పుడు ఆమెకు 7 సంవత్సరాలు) సోది చెప్పింది. చాలా ధైర్యంగా స్పష్టంగా చెప్పగలిగింది. దుర్గాబాయమ్మగారు ఆశ్చర్యపోతూ వరలక్ష్మిని పిలిచి "ఇలా రా, ఇంత బాగా ధైర్యంగా చెప్పావు. నువ్వు ఎవరమ్మాయి?" అని అడిగారు. "గిడుగు లక్ష్మీకాంతమ్మ గారి మనవరాలిని" అని సమాధానం చెప్పింది. శ్రీమతి దుర్గా బాయమ్మగారు "ఆఁ... అలా చెప్పు అందుకే అంత ధైర్యంగా చక్కగా చెప్పావు" అన్నారు. ఈ విధంగా మా పిల్లలకు కూడా ధైర్యంగా సంఘకార్యకలాపాల్లో పాల్గొనే స్ఫూర్తి, ధైర్యంకలిగి ఆటపాటల్లో పాల్గొనేవారు.

అన్నయ్య అక్కయ్యగార్ల తదనంతరం ఆంధ్ర బాలానంద సంఘం శాఖోపశాఖలై విజయవంతంగా వృద్ధిలోకి రావడమనేది గర్వకారణమనే చెప్పాలి. వారు మన అందరి హృదయాల్లో వుండి, ఆంధ్ర బాలానంద సంఘాన్ని దిగ్విజయంగా నడిపిస్తున్నా రనిపిస్తోంది.

అక్కయ్య అన్నయ్యగార్ల ఆత్మకు శాంతి కలుగుగాక !

## యమ్. మదన్‌మోహన్

అక్కయ్య అనేమాట అక్క చెల్లి లేక అక్కా, తమ్ముడి మధ్య ఉండే తియ్యని అనుబంధాన్ని తెలిపేది. మరి రేడియో అక్కయ్య అనగానే మన హృదయాన్ని సున్నితంగా తట్టుతూ, ఆప్యాయాన్ని, అనురాగాన్ని కురిపించి మురిపించే అమృతమయి మన మనోవీధిలో నిలుస్తుంది. వయోభేదాన్ని అధిగమించి, పిల్లలనీ, పెద్దలనీ కూడ తమ వ్యక్తిత్వంతో ఆకర్షించి, దగ్గరకు చేర్చుకుని అలరించే "అక్కయ్య" ఆవిడ.

అది 1957వ సంవత్సరం. "మద్రాసు నుండి రేడియో అక్కయ్య, అన్నయ్యగార్లు హైదరాబాద్ వచ్చి మనింటి దగ్గరే ఉంటున్నారు. పిల్లలందరికీ ఇంక ఆటాపాటలకి లోటులేదు" అంటూ మా అమ్మగారు (శ్రీమతి పేరిం దేవమ్మగారు) నన్ను, మా తమ్ముళ్ళనీ, అక్కయ్యలనీ, బాలానందానికి తీసుకెళ్ళారు. అంతవరకు మేము మద్రాసునుండి బాలానందంవారు ప్రచురించే "బాల" మాసపత్రిక చదువుతుండేవాళ్ళం. అందులో అక్కయ్యతో "5 నిమిషాలు" అనే శీర్షిక ఎంతో చక్కగా ఉండేది. ఆ అక్కయ్య గారినీ, అన్నయ్యగారినీ ప్రత్యక్షంగా చూస్తుంటే మా అందరికి ఎంతో సంతోషంగా ఉండేది. మా చిన్నతనంలో అక్కయ్య, అన్నయ్య హైదరాబాద్ వచ్చి, ఇక్కడ బాలానందం స్థాపించడం మా అదృష్టంగా భావిస్తున్నాము.

బాలానందం నిజంగానే సంగీత, నృత్య, నాటకాది కళలకి వెలసిన "ఆనంద నిలయం". ఇక్కడ అక్కయ్యగారు, అన్నయ్య గారు పిల్లలలో ఉన్న సహజ కళలని తమ ప్రోత్సాహంతో, guidance తో వెలికితీసి అనేక కార్యక్రమాలు వాటికి తగ్గట్టుగా రూపొందించేవారు. వారు కేవలం బాలానంద సంఘంలోనే కాక, రేడియోలో కూడ పిల్లల కార్యక్రమాలు ఎంతో బాగా నిర్వహించారు. వారు పిల్లలతో పిల్లలైపోయి, వారి స్థాయికి తగ్గట్టు ఎన్నో పాటలు వాటి tunes తో సహా అన్నయ్యగారు compose చేస్తే అక్కయ్యగారు ఎంతో చక్కగా నిర్వహిస్తుండేవారు. నేను, మా కుటుంబ సభ్యులు కూడా ఎన్నో నాటకాలలోను, ఆటల్లో పాల్గొనేవాళ్ళం.

నేను నామకరణం, బూరెలమూకుడు మొదలైన నాటకాలలో participate చేసాను. అలాగే మాతో (నేను, P. Prakash Rao లతో) హనుమంతుడు, లంకిణీ పాత్రలను అన్నయ్య, అక్కయ్యగార్లు వేయించారు. అలాగే గోకులవిహార్, ఈగా-సాలీడు, పాములవాళ్ళు, శ్రీరామజననం వంటి నృత్య నాటికలలో మా తమ్ముడు Dr. Vijaya Kumar & పాప (Smt. జె.వి.కామేశ్వరి) కలిసి participate చేసారు. మా అన్నయ్య చిత్తరంజన్, అక్కలు సౌభాగ్యం, శాంత సంగీత నాటికలలో గానం చేసేవారు.

స్కూలునుంచి వచ్చిన తర్వాత సాయంకాలాలు మాకు బాలానందంలో activities ఒక విధంగా All round Personality Develop చేసుకోవడానికి ఎంతో దోహదం చేశాయని నా నమ్మకం. అక్కయ్యగారి సారధ్యంలో బాలానంద సంఘం ఆవరణలో ఉగాది పండుగనాడు "ఆనందబజార్", "లక్కీడిప్పు", సంక్రాంతినాడు ముగ్గుల పోటీ, దసరా రోజుల్లో "బొమ్మల కొలువు" జరిపేవారు. అలాగే శ్రీరామనవమి వేడుకలు జరిగేవి. ఇవన్నీ మరచిపోలేనివి. అక్కయ్యగారు అక్కయ్యగారిగానే కాక, ఆవిడ మాకు మాతృసమానురాలు, పూజ్యులు. బాలానందంతో నాకున్న అనుబంధమెలాంటిదంటే, నేను ఉద్యోగరీత్యా Vizag లో ఉన్నా, సంఘం 60 ఏళ్ళు పూర్తి చేసుకొన్న సందర్భంగా జరుపుకున్న వేడుకలలో, ముఖ్యంగా old members, ప్రస్తుత సభ్యులందరూ కలసి పాడిన పాటలో పాల్గొనేందుకు ప్రత్యేకంగా అక్కడినుండి ఎంతో సంతోషంగా వచ్చాను. మనుష్యులమధ్య పరస్పరం సుహృద్భావమే తప్ప అన్యభావాలకు తావులేని ఒక సమైక్య సంఘం మన బాలానందం.

"పిల్లలే భావిపౌరు" లంటూ వేదికలెక్కి ఉపన్యాసాలు చేసేవారినే మనం అడుగడుగునా చూస్తున్నాం, వింటున్నాం. కాని వారి కోసమే తమ జీవితాలను అర్పించి, అంకితం చేసి, ప్రత్యక్షంగా వారే తామై, వారి ప్రగతికోసం, ఎటువంటి ప్రతి ఫలాపేక్ష లేకుండ, ఒక సంస్థని కూడ స్థాపించి, ఎనలేని సేవ చేసిన అక్కయ్యగారు, అన్నయ్యగారు ఎంత త్యాగశీలురో, ఎంత శ్లాఘనీయులో మాటలలో చెప్పలేను. మనదేశంలో యిలాంటి సంస్థ యిది ఒక్కటే నంటే మనస్సు గర్వంతో, ఆనందంతో పరవశిస్తుంది. వారిని మనస్ఫూర్తిగా స్మరిస్తూ, వారు చూపిన అడుగుజాడల్లో నడుస్తూ, కొద్దో గొప్పో అలాంటి సేవ ప్రతివారు చేయగలిగితే అదేవారికి మనం యివ్వగలిగే కృతజ్ఞతా పారితోషికం.

## గిడుగు పాప

**నా** పేరు గిడుగు పాప. పేరు పాపయినా నా పరిచయం "ఆంధ్ర బాలానంద సంఘంతో" దాదాపు 60 సం॥లు దాటాయి అంటే నమ్మరేమో! అంటే యిప్పటికీ ఆ బంధం కొనసాగుతూనే వుంది ఆ సంస్థతో. Recent గా September 29th, 2008 నాడు జరిగిన General Body Meeting కు కూడ attend అయ్యాను.

ఇంక రేడియో అక్కయ్య అన్నయ్యలకు మొట్టమొదటి సారిగా 1944వ సం॥ అనుకుంటాను. మా Cousin Brother అంటే మా పెదనాన్నగారి కుమారుడు (గిడుగు సీతాపతిగారు) మమ్మల్ని అంటే మా అక్కయ్యల్ని, నన్నువారి వద్దకు మొట్టమొదటిసారిగా తీసుకువెళ్లారు. అపుడే బయటి ప్రపంచానికి వచ్చి నలుగురితో మెలగడం, కొత్త, భయం అనిపించేది. మొట్టమొదటిసారిగా అక్కయ్యగారిని చూడగానే కొంచెం సీరియస్‌గా కనిపించినా చిరునవ్వుతో "రా అమ్మరా! నీ పేరేమిటి? అని చక్కగా నవ్వుతూ ప్రేమతో పలకరించడంతో నా భయం అంతా సగంపోయింది. ఇంక అక్కడి సంగతి, రేడియో అక్కయ్య, అన్నయ్యలతో వున్న పిల్లల వాతావరణం నన్ను రోజూ బాలానందం సంఘానికి వెళ్లాలనిపించేదిగా చేసింది. నాకేకాదు, మా అమ్మగారి (కీ॥శే॥ శ్రీమతి గిడుగు లక్ష్మీకాంతమ్మ) ప్రోత్సాహం కూడ నన్ను మా అక్కయ్యల్ని బాలానందం సంఘంలో జరిగే కార్యక్రమాలకి వెళ్లడానికి దోహదం చేశాయి.

ప్రసుతం ఈ బాలానంద సంఘానికి President గా వున్న శ్రీమతి సుగుణమణిగారు, మా అమ్మగారు మంచి స్నేహితులు. సమకాలికులు – ఆంధ్ర మహిళా సభ సభ్యులుగా వుండేవారు.

"ఆటవిడుపు రేడియో ప్రోగ్రాం ప్రతి ఆదివారం వుండేది మధ్యాహ్నం 2 గం॥కి. అన్ని పండుగల కంటే "ఆటవిడుపు ఆదివారమే" మాకు పండుగ అనిపించేది. రేడియో ప్రోగ్రాం నాటికల్లో, పాటల్లో పాల్గొనేవాళ్లం. ఆదివారం వస్తే చాలు. Radio Van ఎప్పుడొస్తుందా అని ప్రొద్దున్నుండీ తయారయి కూర్చునేవాళ్లం.

రేడియో అక్కయ్య, అన్నయ్యలలో, అన్నయ్యగారంటే చనువు. అక్కయ్యగారంటే కొంచెం భయం, ఎక్కువ భక్తి, అభిమానం. ఎందుకంటే ఆమె క్రమశిక్షణకు పెట్టింది పేరు. రేడియో అక్కయ్యగా పిలవకముందు ఆవిడ ఒక పేరొందిన మద్రాసు Girls High School లో Teacher గా పనిచేశారు. అందుకే కాబోలు ఆవిడ క్రమశిక్షణకు ప్రాధాన్యం యిచ్చేవారు. ఆవిడ ఎంత క్రమశిక్షణ పాటించేవారో అంతటి ప్రేమాభిమానాలు కూడ పిల్లల పట్ల చూపేవారు.

నాతో వల్లూరి శకుంతల, దువ్వూరి రాధ, దువ్వూరి కల్పకం, గంటి సూర్యకాంతం ఇలా పేర్లు రాసుకుంటూపోతే ఎంతోమంది. మేం అంతా ఆరోజుల్లో అక్కయ్య అన్నయ్యలతో వెడుతూ కాకినాడ, నెల్లూరు (ఇంకా కొన్ని వూళ్లు) places లో నాటకాలు వేశాం. స్టేజి ఎక్కాం అంటే script ను బట్టీ కాకుండా, స్వంత సంభాషణలతో నేనూ వల్లూరి శకుంతల స్టేజి వదిలే వాళ్లంకాదు. అక్కయ్యగారు స్టేజి ప్రక్కనుండి "వచ్చేయండి అని అంటూ కళ్లతో బెదిరించారంటే అంతే! ఒక్క ఉదుటన తప్పుకునే వాళ్లం. మళ్లీ లోపలికి వెళ్లగానే మాతో పాప! శకుంతలా! ఎంత బాగా చేశారే! అనేవారు. అపుడు "బూరెలమూకుడు" నాటకంలో నేను వెంకమ్మపాత్ర, శకుంతల వెంకయ్య పాత్ర. ఒక్కమాట ఆవిడ మెచ్చుకుంటే ఎంతో పొంగిపోయేవాళ్లం.

ఆ రోజుల్లో సినిమారంగానికి పంపించడానికి చిన్నవారినైనా, పెద్దవారినైనా వారివారి తల్లిదండ్రులు పంపేవారుకాదు. సినిమా అన్న తరువాత చిన్నచిన్న పిల్లలపాత్రలు కూడ వుంటాయి కదా! ఆంధ్ర బాలానంద సంఘం రాకపూర్వం సినిమా తీసే వాళ్లకిది చాల కష్టంగా వుండేది. బాలానంద సంఘం అవతరించాక సినిమా నిర్మాతలు రేడియో అక్కయ్యగారిని, అన్నయ్యగారిని ఆశ్రయించేవారు. వారిలో శ్రీ చిత్తూరి నాగయ్యగారు, తాతినేని ప్రకాశరావుగారు యిలా చాలామంది నిర్మాతలు వుండేవారు.

అపుడు "త్యాగయ్య" సినిమాకి చిత్తూరు నాగయ్యగారు స్వయంగా వారి వద్దకు వచ్చి అడిగితే talent వున్నవాళ్లని ఎంపిక చేసుకున్నాను. నేను, వల్లూరి సావిత్రి, శకుంతల, పాలూరి లీల ఇంకా మొత్తం 8మంది వున్నాం. రాధాకృష్ణ గోపికలు కూచిపూడి నాట్యం అది. నాగయ్యగారు ఎంత మురిసిపోయారో! అక్కయ్య, అన్నయ్యగార్లను ఎంతో అభినందించారు. అంతేకాదు మీరు నమ్మరేమో! మాకు "త్యాగయ్య" అని ఒక్క బంగారు గొలుసు డాలర్‌తో సహా అందరికీ బహుమతిగా యిచ్చారు. అది యీ నాటికీ దాచుకున్నాం. ఎన్ని నగలున్నా ఆ గొలుసుతో మాకు ఏదీ సాటిరాదు. నాకిద్దరు మనుమరాళ్లు. ఆ యిద్దరిలో ఎవరికి Cultural Talent వుందో వాళ్లకి ఆ గొలుసు యిస్తాను. కాబట్టి ప్రస్తుత బాలబాలికలకు నేను చెప్పేదేమిటంటే బాలానంద సంఘం నుండి ఏ బహుమతి వచ్చినా పదిలంగా అది ఒక మహావస్తువుగా దాచుకోండి.

త్యాగయ్యలోనేకాక, యింకా పల్లెటూరి పిల్ల, రత్నమాల వగైరా కొన్ని చిత్రాలలో చేసి గొప్ప నటీమణులనుకుని సంబర పడేవాళ్లం. అందుకే యింక వయసు వచ్చినా సినిమా కబుర్లు అన్నా సినిమా విషయాలన్నా ఆసక్తితో వింటాం.

ఆ తరువాత మద్రాసులో చదువుపూర్తి, ఆ తర్వాత పెళ్లి. వేరువేరుచోట్ల ఉద్యోగరీత్యా వెళ్లిపోయాం. నేను కూడ 30 సం॥ "College Lecturer" గా పనిచేశాను. ముఖ్యంగా అక్కయ్యగారి అనుబంధం వల్లనేనేమో క్రమశిక్షణ విషయంలో ఆవిడలాగే పాటించాను. అంతేకాదు మంచి exposure వుండటం వల్ల Lecturer గా రాణించడం, బాలానందంలో నాకబ్బిన Cultural activites కాలేజీ పిల్లలచేత చేయించేదాన్ని. College Lecturer గా Cultural activites incharge గా వున్నాను. నాకు మంచి గుర్తింపువల్ల నాకు felicitation కూడ చేశారు. ఆరోజంతా నేను నిజంగా feel అయినది, కృతజ్ఞత చెప్పుకొన్నదీ అంతా రేడియో అక్కయ్యగారి చలవవలనే అనీ, ఆవిడ వలననే ధైర్యంగా ముందుకురావడం, మంచి Vocabulary అన్నీ వచ్చాయి అని యీనాటికీ అనుకుంటాను. నేను ఎక్కడ వున్నా ఆవిడ దీవెనలు కావాలని కోరుకుంటాను.

ఇపుడు మా వారు స్థాపించిన "Simco" Engineering Consultancy సంస్థని Asst. Managing Directorగా వుండి నడుపుతున్నానంటే అదంతా అక్కయ్యగారు నేర్పిన విద్య, క్రమశిక్షణే. రేడియో అక్కయ్యగారు నాకు జీవితంలో దారి చూపించిన "దేవత"గా భావిస్తాను.

ఆవిడ శతజయంత్యుత్సవ సావనీర్‌కి ఎంతో ఆనందంతో, నాకు తోచిన యీ నాలుగు విషయాలు రాయడానికి నన్ను ప్రోత్సహించిన పాప (చిన్న కామేశ్వరి తనకీ ఇప్పటికీ ఆ పేరే!) ఆమెకి నా Thanks చెప్పుకుంటూ యీ విషయాలింక ముగిస్తాను. రాయాలంటే ఒక్క పుస్తకం వ్రాయవచ్చు. మా అనుబంధం అక్కయ్యతో, బాలానంద సంఘంతో ఎంత వుందో అని.

## శ్రీమతి మంత్రిప్రగడ (గిడుగు) కనకదుర్గాంబ

అక్కయ్యగారు సుమారు 40 ఏళ్ల క్రితం మద్రాసు రేడియో స్టేషన్‌లో మహిళామండలి ద్వారా మా అమ్మగారైన గిడుగు లక్ష్మికాంతమ్మగారిచే పరిచయం చేయబడ్డారు. వారిద్దరూ సన్నిహితులుగా వుండేవారు. అక్కయ్యగారు అన్నయ్యగారు అప్పటి రోజుల్లో మద్రాసులో ఆంధ్ర బాలానంద సంఘం నడిపించేవారు. పిల్లల విజ్ఞాన వికాస సాంస్కృతిక కార్యక్రమాలు వారి భావిభవిష్యత్తులను తీర్చిదిద్దేవి. మద్రాసు బాలానంద సంఘంలో మా చెల్లెళ్లు గిడుగు చెల్లాయి, గిడుగు భారతి, గిడుగు సావిత్రి, గిడుగు పాపాయమ్మలు ఆటపాటలతో అనేక కార్యక్రమాలలో పాల్గొంటూ వుండేవారు. త్యాగయ్య సినిమాలో నృత్యనాటికలో ఆంధ్ర బాలానంద సంఘ పిల్లలు నటించారు.

ఆ తరువాత మన బాలానంద సంఘం ఆంధ్రప్రదేశ్ హైదరాబాదుకు తరలివచ్చింది. ఆంధ్రావతరణలో అక్కయ్యగారిని హైదరాబాద్ రేడియో స్టేషన్‌లో కలుసుకోవడం తటస్థించింది. అప్పటికే నేను తెలుగు డ్రామా ఆర్టిస్టుగా ఆలిండియా రేడియోలో వుండేదాన్ని. ఆ పరిచయం వల్ల ఆంధ్ర బాలానంద సంఘంలో మా పిల్లలు నండూరి సీతామహాలక్ష్మి, కేతరాజు వరలక్ష్మిలను చేర్పించాను. వినోద కార్యక్రమాలలో మా పిల్లలు పాల్గొనేవారు. వారు వారి కళానైపుణ్యాన్ని అభివృద్ధి చేసుకోవడానికి ఈ సంఘ కార్యక్రమాలు ఎంతో తోడ్పడ్డాయి. అంతేకాక సభ్యతా సంస్కారాలు, సంఘీభావ సఖ్యతానుభవాలతోపాటూ సత్ప్రవర్తన, పెద్దలందు గౌరవాభిమానాలు, విద్యాబుద్ధులు, సంగీత సాహిత్యాలు అభివృద్ధి చెందాయి. వారి భవిష్యత్తుకి ఎంతో దోహదమిచ్చింది. ఇప్పటివారి జీవితానికి సంగీత సాహిత్యాలు ఎంతో తోడ్పడి ఉద్యోగవృత్తిలో కూడా పేరు ప్రఖ్యాతులు తెచ్చుకుంటున్నారు.

బాలానంద సంఘంలో మా అమ్మాయి సీతామహాలక్ష్మి "ఈగసాలీడు" అనే నృత్యనాటికలో వేసి అందరి మెప్పు

పొందింది. అప్పటినుండి అక్కయ్యగారు మా అమ్మాయిని 'ఈగమ్మా' అని ఎంతో ప్రేమతో పిలిచేవారు. ఒక ఫంక్షన్‌లో అప్పటి ముఖ్య మంత్రిగారైన శ్రీ బ్రహ్మానందరెడ్డిగారికి సోదిచెప్పి బహుమతి తెచ్చుకుంది. మా రెండో అమ్మాయి వరలక్ష్మి 'రావణాపరం' అనే నాటికలో 'బెస్టుయాక్టర్'గా రోలింగ్ షీల్డు తెచ్చుకుంది. అంతేకాకుండా అక్కయ్యగారు ఆలిండియా రేడియోనుండి పదవీ విరమణ చేసిన సందర్భంగా ఆంధ్ర యువతీమండలిలో, అన్ని మహిళామండలులు కలసి అక్కయ్యగారికి గొప్పగా సన్మానం చేశారు. ఆ సన్మాన సభకి శ్రీమతి దుర్గాబాయి దేశ్‌ముఖ్‌గారు అధ్యక్షత వహించారు. ఆ సన్మాన సభలో గిడుగు లక్ష్మీకాంతమ్మ గారు, సుగుణమణిగారు, అప్పటి ఆలిండియా రేడియో డైరెక్టర్ గారు, తదితర పెద్దలు విచ్చేశారు. ఆ సభలో అక్కయ్యగారికి దుర్గాబాయమ్మగారికి సోది చెప్పింది. ఆరేళ్ల వయస్సులో ఎంతో ధైర్యంగా, మంచి వాగ్ధాటితో చెప్పిన వరలక్ష్మిని చూసి ముచ్చట పడి దుర్గాబాయమ్మగారు దగ్గరకి పిలిచి 'నువ్వు ఎవరమ్మాయి వమ్మా' అని అడిగారు. 'గిడుగు లక్ష్మీకాంతమ్మగారి మనవరాల్ని' అని చెప్పేసింది. అక్కయ్యగారు 'ఎవరనుకున్నారు మా బాలా నందం మెంబరు' అని చెప్పి వరలక్ష్మిని దగ్గరకు తీసుకున్నారు. 'ఆ...అలా చెప్పండి'. అందుకే అంత ధైర్యంగా చెప్పగలిగింది అని చెప్పి నవ్వేశారు. ఈ సంఘటన నా మనసులో ఇప్పటికీ మెదులుతోంది.

అక్కయ్యగారిలో వున్న మాటల ఆకర్షణా శక్తి పిల్లల్ని ఆకట్టుకుని, వారి టాలెంట్స్‌ని వెల్లుబికింపచేసేది. బెల్లం చుట్టూ మూగిన ఈగల్లాగా పిల్లలందరూ ఆమె చుట్టూ చేరేవారు. ఆమె మాటల్లో అంత మాధుర్యం, ఆత్మీయత, మాతృప్రేమ నిండివుండేది. ఎదుటివారి మాటల తీరులోనే వారి స్వభావం కనిపెట్టేసి, బుగ్గన చెయ్యి పెట్టుకుని ముసిముసి నవ్వులు నవ్వే వారు. నేను అక్కయ్యగారితో చాలా సన్నిహితంగా వుండేదాన్ని. ఆమె నాకు అప్పచెప్పిన పనులు నిర్వహించి ఆమెకు సహకరించే దాన్ని. ఆమెతో నేను గడిపిన సన్నిహిత మధురక్షణాలు ప్రేమాను రాగాలు ఆమె చూపే ఆప్యాయత మర్చిపోలేనివి.

ఒకసారి అన్నయ్యగారు, అక్కయ్యగారు, నేను మరికొంత మంది పెద్దలు కలిసి 'బూరెలమూకుడు' నాటకం వేశాం. అందులో నేను భూతవైద్యుణ్ణి. అక్కయ్యగారు సోమిదేవమ్మ, అన్నయ్యగారు సోమయాజులు. అక్కయ్యగారు చేతినిండా గాజులు, కచ్చాపోసి ప్లేటుంచు చీర, అంచు రవికె, ఇంత పెద్ద బొట్టుతో మహాలక్ష్మిగా తయారయ్యారు. ఆ అందమైన నిండు విగ్రహాన్ని నేనూ కళ్లారా చూసి 'సోమిదేవమ్మగారు ముద్దు ముక్కెరతో పాటు ఓ చిన్ని అడ్డబాస వుండాలికదమ్మా' అంటూ తెచ్చాను. ముక్కకు ఎలాగో పట్టించాను. ఈ లోపల సోమయాజులుగారు మెడలో రుద్రాక్షలు, విబూధిబొట్లు, గోచీ కట్టు పంచె, పిలకతో తయారై 'ఇదుగో చూడండి నా వేషం ఎలా వుందో' అని అన్నారు. ఈ నాటకంలో భూతవైద్యుని వేషంలో వున్న నేను కథా సందర్భంగా సోమిదేవమ్మ వేషంలో అక్కయ్యగారిని బెదిరించి కొట్టబోతూ వుండగా సోమయాజులు (అన్నయ్యగారు) రోషంతో లేచి 'నా భార్యని కొడతావా' అని చేయి పైకెత్తి మాంత్రికుణ్ణి కొట్టబోయారు. మా ముగ్గురి సంభాషణలు, యాక్షన్లు, గొడవలు కేకలతో నాటకం రక్తికట్టగానే పిల్లలు, పెద్దలు కేకలతో, నవ్వులతో చప్పట్లతో హాలంతా దద్దరిల్లింది. ఆ దృశ్యాన్ని గుర్తు చేసుకుంటే మేమందరం నాటకాలు వేశాం. 40 మంది పిల్లలకి మేకప్పు చేసి ప్రైజు తెచ్చుకున్నాను.

ఆ విధంగా పిల్లలతో విందులు వినోదాలతో, ఆటలు, నాటికల, పాటల పోటీలతో బాలానంద సంఘం కళకళ లాడుతూ వుండేది. అక్కయ్య అన్నయ్యగార్లచే స్థాపింపబడిన ఈ ఆంధ్ర బాలానంద సంఘం దేశమాతకు మణికిరీటం. ఆంధ్ర బాలానంద సంఘం స్థాపించి, పిల్లల భవిష్యత్తుకి పురోభివృద్ధికి తోడ్పడిన అక్కయ్య అన్నయ్యగార్లు చిరస్మరణీయులు, ఆదర్శ దంపతులు. వారికి నా శతకోటి నమస్కారాలు.

**దువ్వూరి రాధ**

మా అమ్మా నాన్న అంటే నాకంత భయంగా వుండేదో లేదో గాని అక్కయ్యగారంటే మాత్రం చాలా భయం భక్తీ వుండేది. ఎందుకంటే ఆవిడ ఏ పని చేసినా చాలా పద్ధతిగా, చాలా క్రమశిక్షణతో కరెక్టుగా చేసేవారు. అంతేకాకుండా బాలానందానికి వచ్చే పిల్లలందరూ కూడా అలాగే పద్ధతిగా క్రమశిక్షణతో వుండాలని ఆవిడ అభిమతం, ఆవిడ రూలు కూడా. ఏ కార్యక్రమం అయినా సరే ఆవిడ అందరికీ అన్నీ చెప్తూ (కాస్త గట్టిగానే) అంతా పూర్తయేవరకు అన్నీ చాలా కట్టుబాటుగా పద్ధతిగా నడిపించి కార్యక్రమం జయప్రదంగా జరిపించేవారు. ఎవరయినా పొరబాటు చేస్తే మాత్రం ఎవరు, ఎక్కడ అనేది కూడా చూడకుండా కేకలే వేసేవారు. ఆ భయంతోనే మేమంతా స్టేజి మీద ప్రోగ్రామయినా, రేడియోలో బాలానందం ఆటవిడుపు ప్రోగ్రాములయినా ఆవిడ చెప్పినట్టు విని ఎలా చెయ్యమంటే అలా చేసేసేవాళ్లం. అందుకే ఆవిడని బట్టే అన్ని కార్యక్రమాలు బాగా జరిగేవి. మాకావిడంటే ఎంత హడలున్నా మేము ఆవిడ మాట వింటూనే చాలా ఆనందంగా సరదాగా ప్రోగ్రాములు జరుపుకునేవాళ్లం. ఆవిడ మాత్రం నవ్వుతూ, బాగా చేసిన వాళ్లని దగ్గిరికి పిల్చి మెచ్చుకునేవారు. ఎవరయినా అంత బాగా చేయలేదనిపిస్తే ఎలా చేస్తే బాగుండేదో చెప్పేవారు కానీ కోప్పడే వారు కాదు. అందుకే అక్కయ్యగారంటే ఎంత భయం వున్నా

ఎంత హడలయినా అంత కంటే భక్తి ప్రేమ రెండూ వుండేవి ఆవిడంటే నాకు.

నా చిన్నప్పటి అనుభవం ఒకటి బాగా గుర్తుండిపోయింది నాకు. ఒకసారి అక్కయ్యగారు నన్ను పిలిచి రెండు మెంబర్‌షిప్ ఫారాలు యిచ్చి మా తమ్ముళ్లిద్దరి పేర్లూ పుట్టినతేది వివరాలు నింపి తీసుకురమ్మన్నారు. ఇంటికెళ్లాక మా పెత్తమ్ముడు (సూరి), బుల్లతమ్ముడు (రామ్) వాళ్ల పూర్తి పేర్లు అవీ రాసాక వాళ్ల పుట్టిన రోజు తారీఖులు అవీ సరిగా తెలియక నేను మా అమ్మని అడిగాను వాళ్లెప్పుడు పుట్టారని. ఆవిడ "ఏమో నాకేం జ్ఞాపకమే. నీకు తెలిసిందేదో రాయి" అంది. ఆ పుట్టినరోజు వివరాలు రాసి ఆ ఫారాలు పట్టుకెళ్లి అక్కయ్యగారికిచ్చాను. మర్నాడు మళ్లీ వెళ్లినప్పుడు ఆవిడ "రాధా యిలారా" అని పిల్చారు. ఎందుకో బాబోయ్ అని హడిలిపోతూ అని వెళ్తే ఆవిడ నవ్వుతూ "మీ పెత్తమ్ముడి పుట్టినరోజు 20 డిశెంబరు 1943 అని వుంది. మీ బుల్లతమ్ముడి పుట్టినరోజు 4 మార్చి 1944 అని వుంది. వాళ్లిద్దరూ మూడు నెలల్లో ఎలా పుట్టారంటావు" అని గట్టిగా నవ్వి "నీకు తోచింది కాదు, యింట్లో కనుక్కొని మళ్లీ సరిగ్గా రాసి తీసుకురా" అన్నారు. బతికాను అక్కయ్యగారు కోప్పడ లేదు అని నేను సంబరపడిపోయి యింటికెళ్లి అమ్మకిచెప్తే "హవ్వ మూడు నెలల్లో యిద్దరెలా పుడతారే. నీకసలు బుద్ధుందా" అని ఆవిడ తిట్టింది. ఇలాంటివెన్నో సిల్లీవి, ఆలోచనలేని (బుద్ధిలేని) పన్లు చేయడం అక్కయ్యగారి దగ్గిర (అమ్మచేత) తిట్లు తినడం ఆ రోజుల్లో నాకలవాటే. కానీ, అవి తిట్లు కావు నిజానికి. మంచి క్రమశిక్షణకి పునాదులు. మంచీ చెడ్డా తెలుసుకునే గుణపాఠాలు.

ఆ రోజుల్లో మేమంతా చిన్నపిల్లలం. మెడ్రాసులో వుండడం, ఆ లోకం తెలియని బాల్యంలో అక్కయ్యగారు అన్నయ్యగారి ప్రోగ్రాముల్లో పాల్గొనడం యాదృచ్ఛికం కాదు. మా పూర్వ జన్మ సుకృతం. అక్కయ్యగారు అన్నయ్యగారు మాకిచ్చిన ఆ ప్రోత్సాహం, మాకు కల్పించిన ఆ సత్కాలక్షేపం, తద్వారా మాకు కల్గిన ఆ విజ్ఞానం, ఆ మహదానందం మాకు దేముడిచ్చిన (వారి రూపంలో) ఒక గొప్ప వరం. ఆ రోజులు మళ్లీ వస్తే ఎంత బాగుండును అని ఎప్పుడూ అనిపిస్తూనే వుంటుంది నాకు. టీవీలు కంప్యూటర్లు యింకా ఎన్నో ఆధునిక పరికరాలు ఎన్ని వున్నా బాలానందం మాకు యిచ్చిన ఆ ఆనందం, యీ తరం పిల్లలకి రాదు దొరకదు. ఆ అదృష్టం మాదే. బాలానందంలో మేము పొందిన ఆ ఆనందం, ఉత్సాహభరితమైన ఆ బాల్యం గురించీ ఎంతయినా రాయవచ్చు. ఎంత రాసినా ఎంత చెప్పుకున్నా తనివితీరదు. అంతువుండదు.

అక్కయ్యగారు అక్కయ్యగారే, అన్నయ్యగారు అన్నయ్యగారే. వారికి వారే సాటి. న్యాయపతి కామేశ్వరమ్మగారు (అక్కయ్యగారు) న్యాయపతి రాఘవరావుగారు (అన్నయ్యగారు) ఆ మా బాలానందం 'న భూతో న భవిష్యతి"

**ఆర్. రాజేశ్వరి**

బాలానందంతో మా అనుభవాన్ని ఎన్నిసార్లు వ్రాసినా, ఎన్నిసార్లు చెప్పినా యింకా ఎన్నో ఉంటూనే ఉంటాయి. మేము Radio Programmes, సాంస్కృతికరంగంలో particpate చేయడంవల్ల, ఆ రంగాల్లోనే కాకుండా మా వ్యక్తిత్వం మీద కూడా ప్రభావం ఉందని చెప్పక తప్పదు. ఏ విషయంలోనైనా బాధ్యత తీసుకోవడం, ఖచ్చితంగా పొరపాట్లు లేకుండా నిర్వర్తించడం యిలాంటివన్నీ బాలానందంవల్లే నేర్చుకొన్నామని చెప్పాలి. సాంస్కృతికంగా కళాభిరుచులు అన్నయ్యగారి దగ్గరి నుంచి తెలుసుకుంటే, నిర్వహణా సామర్థ్యం అక్కయ్యగారి దగ్గరే నేర్చుకొన్నాం. నేను వారి ద్వారా నేర్చుకొన్న కొన్ని విషయాలు మీతో పంచుకొంటున్నాను.

మనం కొన్ని functions లో చూస్తుంటాం. కొందరికి ఆపిల్స్ పంచుతారు, మరికొందరికి బత్తాయిలు, యింకొందరికి అరటి పళ్ళు. కాని అక్కయ్యగారు సభ్యులందరికీ ఎటువంటి తారతమ్యం లేకుండా అంటే వీళ్ళు ధనికులు, వీళ్ళు సామాన్యులు అనేది లేకుండా అందరినీ సమానంగా చూసేవారు. అందరినీ ఎంతో ఆదరంగా పలకరించి వారి మంచిచెడ్డలు విచారించేవారు. బాలానందం అంటే ఒక ఉమ్మడికుటుంబం. ఆ కుటుంబానికి పెద్దదిక్కులాగా ఉండి వాళ్ళవాళ్ళ సమస్యలకు తగిన పరిష్కారాలను చూపుతూ మార్గదర్శకులుగా ఉండేవారు అక్కయ్యగారు. ఆ రకంగా అందరి మనస్సులను ఆకట్టుకొనేవారు. అందరినీ సమానంగా చూడడం, వారి సమస్యలను వినడం, వాటికి solutions చూపడం అనేది నేను వారి దగ్గర నేర్చుకున్న సూత్రాల్లో ఒకటి.

అక్కయ్యగారికి Chinese Checkers ఆడడం అంటే యిష్టం. ఒకసారి నేనూ, అక్కయ్యగారు ఆడుతున్నాం. ఇంతలో పాపక్క (J.V. Kameswari) వాళ్ళు బజారునుంచి తెచ్చిన కొత్తబట్టలు తీసుకొచ్చి అక్కడ పెట్టింది. (అప్పుడు వాళ్ళింట్లో ఏదో function అనుకుంటాను) అక్కయ్యగారు అందరినీ పిలిచి వారివారికి నచ్చినవి తీసుకోమని చెప్పి మిగిలిన వాటిలోంచి తను తీసుకొన్నారు. అప్పుడు ఆవిడ నాతో అన్న మాటలివి "చూడూ రాజేశ్వరీ మనం ఎవరికైనా ఏదైనా యివ్వాలను కొన్నప్పుడు వారికి నచ్చినవి యిచ్చి మిగిలినవే మనం తీసుకోవాలి,

అందులోనే ఆనందం ఉంది". ఈ సూత్రాన్ని నేను ఈ రోజుకీ పాటిస్తున్నాను అంటే అతిశయోక్తి కాదు.

నేను నేర్చుకొన్న యింకొక విషయం 'delegation of work'. అక్కయ్యగారు ప్రతివారికీ వారివారి సామర్థ్యాన్ని బట్టి బాధ్యతలు అప్పగించేవారు. ఎవరెవరికి ఏ బాధ్యతలు అప్పచెబితే నేర్పుగా నెరవేరుస్తారో వారికి ఆ బాధ్యతలు అప్పచెప్పి, ఆ రకంగా అందరిచేత పని చేయించేవారు. ఇంక ఆ function grand success అవకుండా ఎలా ఉంటుంది?

ఇంక ఇంటి విషయానికి వస్తే అమ్మ (శ్రీమతి సీతామహాలక్ష్మి) ఏ ముఖ్యమైన విషయమైనా అక్కయ్యగారి సలహా తీసుకోకుండా చేసేదికాదు. 31 సంవత్సరాల మాట. మా పెళ్ళిచూపుల దగ్గరినుంచీ, పెళ్ళివరకు అన్నీ అక్కయ్య-అన్నయ్య గార్ల సలహా సంప్రదింపుల ద్వారానే జరిగాయి. నా నిశ్చితార్థం రోజున అక్కయ్యగారు నాతో అన్నమాటలు ఎన్నటికీ మరువలేను. "రాజేశ్వరీ! నువ్వు యిప్పుడు ఒక పెద్ద కుటుంబంలోంచి ఇంకో పెద్దకుటుంబంలోకి వెళ్తున్నావు. కుటుంబం అన్నాక మంచీ ఉంటుందీ, ఒడుదుడుకులూ ఉంటాయి. అన్నిటినీ సమర్థవంతంగా దిద్దుకోవాలి" అని.

ఇలా చెప్పాలంటే ఎన్నో, ఎన్నెన్నో విషయాలు. వారి దీవెనలు మనందరిపై నిరంతరం కొనసాగాలని మనసా, వాచా కోరుకుంటున్నాను. వారికివే నా అక్షర నీరాజనాలు. *

## ఆకెళ్ల వెంకటసుబ్బలక్ష్మి

"అమ్మ" అనంగానే అందరికీ గుర్తు వచ్చే వ్యక్తి ఒక్కరే. "మదర్‌థెరీసా". అలాగే "అక్కయ్య" అనంగానే అందరికీ గుర్తు కొచ్చే వ్యక్తి "రేడియో అక్కయ్య" ఆవిడే కామేశ్వరి. పెద్దా, చిన్నా, చితకా అందరికీ "అక్కయ్యే". చివరికి భర్త కూడ అదే పిలుపు (రేడియోలో). చాలా తమాషా విషయం. అందరికీ అక్కలా ఆత్మీయత పంచిన వ్యక్తి.

అయితే విషయం ఏమిటంటే పిలుపుకు "అక్కయ్య" అయినా ఆదరణ చూపటంలో మాత్రం "అమ్మ" ఎవరు తినండి లేక బాధపడుతున్నా, అనారోగ్యంతో ఉన్నా, గిలగిల్లాడిన మనిషి తనకు ఇది కొద్దిపాటి అయినా వారి కష్టాలను, ఆకలిని తీర్చటానికి ఎంతో తాపత్రయపడే 'అమ్మ' లాంటి మనస్సున్న అక్కయ్య.

"కంటేనే అమ్మ అనీ అంటే ఎలా" అన్న డా॥సి.నారాయణ రెడ్డిగారి పాటను ఋజువు చేసిన మనిషి. అమ్మగాని అమ్మ అయి, అక్క అయి పిల్లలను, పెద్దలను ఆదరించి, ప్రేమించి, ఆత్మీయత పంచిన "అమ్మలాంటి అక్క".

డబ్బున్నా పెట్టు గుణం ఉండదు, మాతృత్వం పండినా మనస్సులో మార్దవం ఉండదు కొందరికి. కానీ ఆ రెండు అబద్ధం చేస్తూ సమన్వయపరిచిన వ్యక్తి కామేశ్వరిగారు.

ఆ రోజుల్లో స్త్రీకి స్వతంత్ర్య ఆలోచనలు, వ్యక్తిత్వము ఉంటే సాధారణంగా ఇంట్లో ఎంతో కొంత కలతలు రేగేవి. కానీ 'అక్కయ్య' విషయంలో అలా జరగలేదు సరికదా, ఆమె తన ఆశయాలు నెరవేర్చుకుంటూనే (మహిళాప్రగతి మరో ఆశయం) ఇంటిని చక్కగా తీర్చిదిద్దుకుంటూ తన ఆశయాలు, భర్త ఆశయాలు పండటానికి కృషిచేసిన వ్యక్తి ఉత్తమ ఇల్లాలు.

సాధారణంగా పిల్లలు లేకుంటే లేరని చెప్పుకోవటానికి సిగ్గుపడటమో లేదా బాధతో క్రుంగిపోవటమో జరిగి నిర్వేదంలో కాలం గడుపుతూ వృధాచేస్తారు. (ముఖ్యంగా స్త్రీలు) కానీ అక్కయ్య అలా చెయ్యలేదు. అన్నయ్యగారు ఎవరైనా పిల్లలెంత మంది అని అడిగితే "కోటిమంది" అనే వారు హాస్యంగా. అలాగే ఇద్దరూ అందరి పిల్లలని తమ పిల్లలుగా చూసుకుంటూ లాలించి, బుజ్జగించి, ప్రేమించి, ఖర్చు పెట్టారు. అది సామాన్య విషయం కాదు. ఎవరి పిల్లలను వాళ్లు చూసుకోవటమే కష్టమయిన విషయం. అల్లాంటిది అందరి పిల్లలని సొంత పిల్లలుగా చూడటం ప్రేమించటం, ఖర్చు పెట్టుట అసామాన్యం

అందుకే అక్కయ్య ధన్యజీవి. *



# తెలుగుదేశంలో బాలల ఉద్యమం

**(1974 అఖిల భారత తెలుగు బాల మహాసభల ప్రత్యేక సంచిక కొరకు వ్రాసిన వ్యాసం పునర్ముద్రణ)**

**'కామేశ్వరి అక్కయ్య'**

"బాలానంద సంఘం" అంటే – ఈ రోజుల్లో పిల్లలకు తెలుసుగానీ, మా చిన్నతనంలో – అంటే 60 ఏళ్ళ క్రితం – మాకెవ్వరికీ తెలియదు – ఆ రోజులు వేరు–ఈ రోజులు వేరు.

ఆ రోజుల్లో, పిల్లలందరు పొద్దున్నే లేచి, స్నానం చేసి, ముస్తాబై, చద్దెన్నం తిని, బడికి వెళ్ళి చదువుకోడం, సాయంత్రం ఇంటికి రాగానే, ఆ స్కూలు బట్టలు వదిలేసి, ఇంట్లో దుస్తులు వేసుకొని, ఏదో అమ్మ పెట్టిన అప్పచ్చులు తినేసి, ఇరుగు పొరుగు పిల్లలతోను, ఆ వీధిలోఉన్న పిల్లలతోను, సాయంత్రం చీకటిపడేదాక, వీధి గుమ్మంలోనో, నాలుగిళ్ల వాకిలి ఉన్న ఏ యింట్లోనో ఆడుకొనే వాళ్లం–ఆ వీధి లోకంతా, మా యిల్లే కొంచెం పెద్దదీ. నాలుగిళ్ళ వాకిలి ఉన్నదీ అవడంవల్ల, నా స్నేహితులందరూ, మా యింటికేవచ్చి ఆడుకునేవారు. "నాలుగు స్తంభాలాట" "కాకీ నీ చెరువులోబుడుంగ్" "చెమ్మ చెక్క" "వానా వానా వల్లప్ప" "దొంగాట" "సింగి సింగి గోళ్లు–సింగరాయ గోళ్ళు"–ఇలాగ ఎన్నో ఆటలు ఆడుకునేవాళ్ళం.

ఇంక, సెలవులొచ్చాయంటే, అమ్మచేత బొమ్మరిల్లు కట్టించుకునేవాళ్ళం. గుజ్జనగుళ్లు, బొమ్మల పెళ్లిళ్లు–ఆటలు ఆడుకొని ఆనందించేవాళ్ళం. పిల్లలందరూ ఒంతులాటకు తలా ఒకరు, అటుకులు, వేయించిన కందిపప్పు, బెల్లం, బటాణీలు, శనగలు–అవన్నీ తెస్తే, అవి లక్కపిడతల్లో ఉత్తుత్తి వంటలు చేసుకుని, తినేవాళ్ళం. "గుజ్జన్న గుళ్లు" చిన్న చిన్న గిన్నెలతో నిజంగానే వంటలు (మా అమ్మ సహాయంతో) చేసుకునేవాళ్ళం, ఇటువంటి ఆటల్లో మా అమ్మ కూడ మాతో ఎంతో సహకరించేది.

ఇవే కాకుండా గవ్వలు, గచ్చకాయలు, పచ్చీసు పాళీ, చింతపిక్కలు, వైకుంఠపాళీ–ఆడుకునే వాళ్ళం. ఇంక పండగ లొస్తే భోగి, సంక్రాంతికి భోగిపళ్ళు, దసరా రోజుల్లో బొమ్మల కొలువులు, అట్లతదియకి గోరింటాకూ, ఉయ్యాలలూగడం, దీపావళికి టపాకాయలు–ఈ సరదాలన్నీ పిల్లలికి ఎప్పుడూ ఉండేవే. ఈ వివిధ రకాల ఆటలు, పాటలు, పండుగలు, పబ్బాలు, వేడుకలన్నీ ఆడపిల్లలంతా ఒక జట్టుగాచేరి చేసుకునే వారు. అవన్నీ తలచుకుంటే అప్పటి రోజుల్లో "బాలానంద సంఘం" అన్న పేరు తెలియకపోయినా, మా జట్టు పిల్లల మంతా కలిస్తే, అదే ఒక బాల సంఘమని చెప్పుకోవచ్చు. 60 ఏళ్ళ క్రిందట, మా పసితనంలో కలిసిమెలసి ఆడుకున్న స్నేహితులలో ఇప్పటికీ కొందరున్నారు. మేమందరం ఎప్పుడేనా కలుసుకుంటే, మా చిన్ననాటి 'బాలానందం' కబుర్లన్నీ చెప్పు కుంటాం–ఆనాటి ప్రాణస్నేహం ఎన్నటికీ మరువరానిది–అది చిరస్మరణీయం.

ఆ రోజుల్లో ఆడపిల్లల బృందం వేరుగాను, మొగపిల్లల బృందం వేరుగాను ఆడుకొనేవారు. ఆడపిల్లలు ఏ నాలుగిళ్ళ వాకిట్లోనో ఆడుకుంటూంటే, మొగపిల్లలు వీధుల్లో "బిళ్లా–కర్రా" బొంగరాలు, గోళీకాయలు, చెడుగుడు వంటి ఆటలు ఆడుకొనేవారు. ఇంక, చిన్నచిన్న చిట్టి పొట్టి తమ్ముళ్ళుంటే, వాళ్ళని మేము చేరదీసి, మాతోటే ఆడించేవాళ్ళం. ఆ రోజులు తలుచుకుంటే, అదొక ఆనందం–మరుపురాని చిన్నతనపు రోజులవి!

సరే, తరువాత రోజులు మారాయి, తల్లులు విద్యావంతు లయారు. తమ పిల్లలకు విద్య, విజ్ఞానం అవసరమని నాటి తల్లులు, పిల్లలను శ్రద్ధగా బడికి పంపేవారు. చదువు చెప్పించే వారు. కాని, బడిలో చదివే చదువు వేరు. సాయంత్రం ఇంటికి వచ్చాక, పిల్లలకు కావలసిన విజ్ఞాన వినోద వికాసాలను సమకూర్చే కాలక్షేపాలు ఆ రోజుల్లో లేవు. పిల్లల అభిరుచులను తెలుసుకొని, వారికి ఆటపాటల ద్వారా ఏ విధంగా మానసిక వికాసం కలిగించాలో తెలుసుకునే శ్రద్ధ, అనుభవం, తల్లులకు అంతగా లేకపోయేది.

ఈలోటును ఆవశ్యకతను "అన్నయ్య" నేను, గుర్తించి ఏం చేయడమా అని ఆలోచించేవాళ్ళం. సాయంత్రం పిల్లలు బడి నుంచి ఇంటికి రాగానే యిరుగు పొరుగు పిల్లలందర్నీ కాలక్షేపానికి మా యింటి దగ్గర చేర్చి, వారికి కథలు, కబుర్లు, ఆటలు, పాటలు–అన్నీ నేర్పేవాళ్ళం. దాంతో పిల్లల్లో ఒక విధమైన ఉత్సాహం రేకెత్తింది. ప్రతిదినం సాయంత్రం పిల్లలందరూ వచ్చి "అన్నయ్య–అక్కయ్యల" చుట్టూ చేరి, ఎన్నో కొత్త కొత్త విషయాలు నేర్చుకునేవారు. ఆటలు, పాటలు, అభినయ గేయాలు, నాటికలు–మొదలగు వాటిలో శిక్షణ పొందేవారు. రోజు రోజుకి ఈ పిల్లల సంఖ్య పెరుగుతూ వచ్చింది.

అది 1938-39 సంవత్సరం-మదరాసు ఆలిండియా రేడియో స్టేషనులో పిల్లలకు ప్రత్యేక రేడియో ప్రోగ్రాములు ప్రసారమౌతున్న రోజులవి-ఈ పిల్లల ప్రోగ్రాములు రేడియోలో ప్రసారం చేయమని ఆకాశవాణి వారికి పిలుపు వచ్చింది. ఇంకేం! పిల్లలకు ఇదొక మంచి అవకాశం దొరికింది. కథలు, నాటికలు, పాటలు, పద్యాలు పిల్లలకు చక్కగా నేర్పి, పిల్లల చేత ప్రసారం చేయించేవారం. ప్రతి శనివారం, ఆదివారం, పిల్లలకు ఒక పండుగ; అదే రేడియో పండుగ-క్రమంగా ఆ పిల్లల బృందం సంఖ్య వందల్లోకి పెరిగింది. వారందరికీ కేవలం రేడియో ప్రోగ్రాములే కాక, వారి అభిరుచులకు అనుగుణంగా దినవారీ కార్యక్రమాలుకూడ ఏర్పాటు చేయవలసిన ఆవశ్యకత కలిగింది.

పిల్లలకు, ఆడుకోడానికి క్యారమ్సు, చైనీస్ చెక్కర్సు, వైకుంఠపాళీ ఇంకా ఎన్నో ఆట వస్తువులు తెప్పించాము. నాటకాల్లో వేషాలు వేయడానికి కావలసిన కొన్ని దుస్తులు, హంగులు అమర్చాము. ఇవన్నీ తెప్పించడానికి ఆర్థికసహాయం, సహకారం పిల్లల తల్లిదండ్రుల నుంచి లభించింది. కాని అంతటితో సరిపోలేదు. పిల్లల సంఖ్య ఎక్కువయింది. ఆట వస్తువుల సంఖ్య తక్కువయింది. ఆలోచించాం. పెద్దల సహకారంతో ఒక బాల సంఘం ఏర్పాటు చేయాలీ అని నిశ్చయించుకున్నాం. ఆ రోజుల్లో మదరాసులో గానీ, మన ఆంధ్రదేశంలో కానీ, బాలలకు ఒక ప్రత్యేక సంఘం అన్నది లేనే లేదు. అటువంటి పరిస్థితులో, మదరాసులో, పుట్టింది ఒక బాలానంద సంఘం - అదే ఆంధ్ర బాలానంద సంఘం. అదే మొట్టమొదటిసారిగా రిజిస్టరు అయిన బాలానంద సంఘం. ఈ సంఘమునకు సంఘ సంస్కర్తలు, బాల శ్రేయోభిలాషులు అయిన పెద్దలు కార్యవర్గ సభ్యులుగా నియమింపబడినందున, వారి కృషి ఫలితముగా ఆ సంఘము దినదినాభివృద్ధి చెంది, ఎన్నెన్నో కార్యకలాపాలను నిర్వహిస్తూ వచ్చింది. ఇది 1947 నాటి ముచ్చట.

ఆ తరువాత 1956 సం॥లో ఆంధ్రప్రదేశ్ అవతరణకు ముందుగానే ఆంధ్ర బాలానంద సంఘం సెంట్రల్ ఆఫీసు హైదరాబాదుకు మార్చడం జరిగింది. హైదరాబాదులో ఆంధ్ర బాలానందసంఘానికి శ్రీమతి దుర్గాబాయిదేశ్‌ముఖ్‌గారు ప్రారంభోత్సవం చేశారు. అప్పటి ముఖ్యమంత్రి అయిన కీ॥శే॥ బూర్గుల రామకృష్ణారావు, మాడపాటి హనుమంతరావుగార్ల ఆశీస్సులు పొందింది బాలానందం. ఆ తరువాత క్రమక్రమంగా హైదరాబాదు బాలసంఘ కార్యకర్తల అవిరళకృషితో, పెద్దల సహకారంతో, ప్రభుత్వ సహాయముతో, తన కార్యక్రమాలను నిర్విఘ్నముగా జరిపించుకుంటోంది బాలానంద సంఘం.

**బాల సంఘంలో పిల్లలకు ఏమిటి కావాలి?**

1. ఆటలు ఆడుకోడానికి ఆటవస్తువులు వారి వారి వయస్సుకు తగినట్లుగా బోలెడు కావాలి.
2. పిల్లలకు విజ్ఞానం కలిగించే బాల గ్రంథాలయం కావాలి.
3. సంగీతం, నృత్యం, నాటికలు మొదలగు లలిత కళల యందు అభిరుచి కలవారికి శిక్షణ యిచ్చే అధ్యాపకులు కావాలి.
4. పిల్లల ఫిల్ములు చూపించడానికి 16 మీ.మీ॥ ప్రొజెక్టరు కావాలి.
5. పిల్లలు సినిమాలో నటించాలని అభిలాషపడితే, అర్హతకల వారికి అవకాశాలు కలిగించాలి.
6. పిక్నిక్‌లకు, విహారయాత్రలకూ వెళ్లాలని వుంటే, వారికి అన్ని విధాలా సహాయపడాలి.
7. ఇవన్నీ కాక పండుగలూ, పబ్బాలు ఏర్పాటు చేయాలి.
8. లలిత కళల్లోనూ, ఆటల్లోనూ అప్పడపుడు పోటీలు పెట్టి, బహుమతులు ఇవ్వాలి.
9. ఈ కార్యకలాపాలన్నీ నిర్విఘ్నంగా జరిపించుటకు తగిన వసతి కావాలి. అంటే ఒక భవనం కావాలి.
10. అన్నిటికంటే ముఖ్యమైనది. ఆర్థిక సహాయం. బాలానంద సంఘ కార్యక్రమాలన్నీ విజయవంతం కావాలంటే, తల్లిదండ్రులు, పెద్దలు, ప్రభుత్వం సహకరించాలి.

హైదరాబాదు బాలానంద సంఘ కార్యవర్గ సభ్యులు ఎంతో శ్రమపడి, కార్యకలాపాలకు కావలసిన పరికరాలన్నీ సమకూర్చుకున్నారు. అందుకు, ప్రభుత్వం, సాంఘిక సంక్షేమ సంస్థ, ఆర్థికంగా చేస్తున్న సహాయము, తల్లిదండ్రుల ప్రోత్సాహము, కళాకారుల సహకారం, దాతల విరాళాలు-ఇవన్నీ మూల కారణాలు. ఏ ఉద్యమానికైనా ప్రచారం కావాలి కదా! బాలల ఉద్యమానికి 1945లో స్థాపించబడిన "బాల" పత్రిక మంచి ప్రచారాన్ని ఇచ్చింది. ఊరూరా బాలసంఘాలు ఏర్పడ్డాయి,

ఉత్సాహవంతులైన యువకులు, యువతులు, ఉదారవంతులైన పెద్దలు కలిసి, కార్యవర్గమును నియమించుకొని, సంఘ కార్యక్రమాలను నిర్వహించారు. వీటిలో కొన్ని కొన్ని బాల సంఘాలు చాలా బాగా పని చేస్తూవచ్చాయి. కొన్ని కొన్ని లేచిన చోటే పడుకొని ఉన్నాయి. బాగా పనిచేస్తున్న ఆదర్శనీయమైన బాలసంఘాల సంఖ్య వేళ్ళమీద లెక్కపెట్టవచ్చును.

కొన్ని కొన్ని బాలసంఘాలు క్షీణించడానికి కారణ మేమిటి? నాకు తోచినదేమిటంటే

1. ముఖ్యంగా కార్యకర్తలు తమ పేరు కోసం ప్రాకులాడడం తప్ప, బాలల సేవే తమ ధ్యేయంగా భావించి, కార్యకలాపాలను జరిపించలేకపోవడం.

2. కార్య నిర్వాహకవర్గంలో ఐకమత్యము లేక భేదాభిప్రాయాలు కలిగి, బాల సంఘక్షేమమునకు అంతరాయం కలిగించడం.

3. ఏదో లాభముంటుదని ఒక బాలసంఘం ఏర్పాటు చేసుకొని, దానివలన ప్రతిఫలం లేదని తెలుసుకున్నప్పుడు, వెంటనే విడిచి పెట్టడం.

ఇటువంటి ఊహలు. ఉద్దేశాలతో ప్రారంభించే బాల సంఘాలు ఎలా అభివృద్ధిలోకి రాగలవు?

ఆ విధంగా కుంటుపడిన బాల సంఘాలను పైకి తీసుకు రావాలి అంటే, బాలసంఘం కార్యకలాపాలు, ఏ బాలారిష్టాలు ఎదుర్కొనకుండా, నిర్విఘ్నంగా కొనసాగాలి అంటే, ప్రభుత్వ సహకారం చాలా అవసరం.

ప్రభుత్వ ఆధ్వర్యంలో స్త్రీ సంక్షేమ కేంద్రాలు, శిశు సంక్షేమ కేంద్రాలు, ప్రభుత్వోద్యోగులు నిర్వహిస్తున్నారు. కానీ, వారి ఆశయాలు పరిమితం. పంచాయితీలలో బాల్వాడీలు నడిపిస్తున్నారేగాని అక్కడ జీవకళ శూన్యం.

బాలల పసిహృదయాలల్లోనే భగవంతుడున్నాడని, ఆ బాలలకు సేవ చేస్తే, భగవంతుని సేవించినట్లే అని భావించి, ప్రతిఫలాపేక్ష లేకుండా, ఆ బాలలను ఆదర్శ భావి భారత పౌరులుగా తీర్చిదిద్దే బాధ్యత ముఖ్యంగా స్వచ్ఛంద సేవకులపైనే ఆధారపడి వుందనడం అతిశయోక్తి కాదు.

ఆదర్శనీయమైన పరిసరాలలో, సుశిక్షణలో పెరిగిన బాలలు ఆదర్శ భావిపౌరులై, దేశోద్ధారకులై, పేరుప్రఖ్యాతులు పొందడానికి, సరియైన బాట చూపేవి ఈ బాలసంఘాలే!

బాల సంఘం బాలలు జాతి మత భేదములను వదలి, సంఘీ భావంలో "అంతా ఒక్కటే-మనమంతా ఒక్కటే" అను సమైక్యతా భావంతోను, విజ్ఞాన వినోద వికాసములతోను పెరిగి, పెద్దవారై దేశదేశాల్లో కీర్తి సంపాదిస్తున్నారు. అంతేకాదు. వారి పిల్లలు కూడా ఆదర్శనీయమైన బాటలో పెంచగలుగుతున్నారు.

ఇటువంటి బాల సంఘాల అభివృద్ధికి, ప్రజలు, ప్రభుత్వం కలిసిమెలిసి పనిచేస్తే, విజయం తప్పక సాధించగలము.

బాలలు, బాల సంఘాలు అంటే, ఇదివరలో, ప్రభుత్వం ఏదో చిన్నచూపు చూసేదన్న అభిప్రాయం ప్రజల్లో ఏర్పడింది. కాని యీనాడు, ఆ అభిప్రాయమును మనం మార్చుకొనేటట్లు చేస్తోంది మన ప్రభుత్వం. బాలలకు ముఖ్యమైన ఈ దసరా పండుగ రోజుల్లో, కేవలం ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న బాలలనే కాక, అఖిల భారత తెలుగు బాలలను ఒక చోట రాజధాని నగరమైన హైదరాబాదులో చేర్చి, నాలుగు రోజులపాటు (1974 సం॥ అక్టోబరు 23వ తేదీ నుంచి 28వ తేదీ వరకు) తెలుగు బాలల మహోత్సవాలు ఎంతో వైభవంగా జరిపిస్తున్నారంటే, తెలుగు పిల్లలందరికీ ఎంత గర్వకారణమో చూడండి! భారతదేశంలో ఉన్న ఇతర రాష్ట్రాలలో ఎంతోమంది తెలుగుబాలలు ఉత్సాహంగా హైదరాబాదుకి వచ్చి, ఉత్సవాల్లో పాల్గొంటున్నారు. ఇదే తొలిసారిగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జరుపుతున్న బాలల మహోత్సవం. వివిధ రాష్ట్రాల నుంచి వచ్చే బాలలందరు ఒకరితో ఒకరు పరిచయం చేసుకోవడానికి, వారి ఆశలు, ఆశయాలు వ్యక్తపరచుకోడానికి, తెలుగు పిల్లలందరూ ఒకే కుటుంబంగా కలసిమెలసి ఆడుతూ పాడుతూ ఆ నాలుగు రోజులూ ఆనందంగా గడపడానికి అవకాశ మిచ్చింది మన ప్రభుత్వం. అందుకు పిల్లలలోకం, మన విద్యామంత్రి శ్రీ మండలి వెంకటకృష్ణారావుగారికి హృదయ పూర్వక కృతజ్ఞతలు అందజేస్తోంది. తొలిసారిగా ప్రారంభించిన ఈ బాలల ఉత్సవాలు, యిక ముందు కనీసం రెండేళ్ళకు ఒకసారి అయినా ప్రభుత్వం జరిపిస్తే, తెలుగు బాలలంతా కలుసుకొనుటకు అవకాశం లభిస్తుంది.

**"తెలుగు దేశపు తెలుగు పిల్లలూ**
**తెలుగు వెలుగులండా !**
**తెలుగు బాలురూ - తెలుగు బాలికలు**
**తెలుగు సొమ్ములండీ !"**

*

# బాపు ఊహాల్లో "అక్కయ్య"

